

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 18

సంచిక: 154

ఆదివారం 24-8-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వాన వెలిసినా... ముసిరే వ్యాధులు


- 11లో



అతి వేడి ఆరోగ్యానికి హానికరం

- 13లో


RAJENDRA NAGAR, HYDERABAD
RERA NO: P02400009910;
PERMIT NO. 0474/GHMC/SWBP/CHR1/2025
Live the indulgent life you were meant for
with a 6-level palace-themed clubhouse.
6967 Sq. Mt.
(75,000 Sq. Ft.) Clubhouse
Royal Arrival
Experience
Plentiful Podium
Amenities
Regally Curated
Landscapes
Artist's impression for representation purpose only.
PREMIUM 2, 3 & 4 BHK HOMES STARTING AT ₹1.09 CR*
SCAN TO KNOW MORE
9986791518 / 9513443798
Godrej | PROPERTIES
RERA Registered. RERA No: P02400009910; Project: Godrej Regal Pavilion, Permit no. 0474/GHMC/SWBP/CHR1/2025; Survey No: 253/P, 254, 255, 256/P, 259/P at Gagan Pahad, Rajendranagar, Ranga Reddy, 500052; Website: https://rera.telangana.gov.in/
The images contain artist's impressions. No warranty is expressly or impliedly given that the completed development will comply in any degree with such artist's impression as depicted. The furniture, accessories, paintings, plantations, landscaping, items, electronic goods, additional fittings/fixtures, decorative items, false ceiling including finishing materials, specifications, shades, sizes and colour of the tiles, etc. shown in the image are only indicative in nature and are only for the purpose of illustrating/indicating a conceived layout and do not form part of the standard specifications/amenities/services to be provided in the unit and/or the Project. The Sale is subject to terms of Application Form and Agreement for Sale. All specifications of the unit shall be as per the final agreement between the Parties. Recipients are advised to apprise themselves of the necessary and relevant information of the project prior to making any purchase decisions. The official website of Godrej Properties Ltd. is www.godrejproperties.com. Please do not rely on the information provided on any other website. T&C Apply.


'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 18 | సంచిక: 154

SUNDAY Special | ఆదివారం 24-8-2025


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



నేటి నుంచి యూఎస్ ఓపెన్ సింగిల్స్

యూఎస్ ఓపెన్‌లో ప్రధాన ఈవెంట్ సింగిల్స్‌లో నేటి నుంచి పోటీలు ప్రారంభం కానున్నాయి. పురుషుల విభాగంలో అల్‌కరాజ్, యానిక్ సినెర్ మధ్య ప్రధానంగా పోటీ ఉంది.

- వివరాలు 12లో



అం'తరాలు'!

జనరేషన్-జడ్.. పెద్దలను గౌరవిస్తారు. కానీ ఒంటరి వారని, తమపై ఆధారపడతారన్న చులకన భావమూ ఉంటోందని హెల్పేజ్ ఇండియా' దేశవ్యాప్తంగా చేసిన అధ్యయనం చెబుతోంది.

- వివరాలు 14లో



కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్ట్

మనీ లాండరింగ్ కేసులో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర 'పప్పీ'(50)ని ఈడీ అధికారులు సిక్కింలో అరెస్ట్ చేశారు.

వివరాలు 6లో ▸



ఆ తీర్పు నా ఒక్కడిది కాదు

సల్వాజుడుంను వ్యతిరేకిస్తూ సుప్రీం తీర్పు ఇవ్వగా ఆ తీర్పు కాపీని తానే రాసినా.. ఆ అభిప్రాయం తనది కాదని సుదర్శన్‌రెడ్డి చెప్పారు.

వివరాలు 6లో ▸



'ధర్మస్థల' ఫిర్యాదుదారు అరెస్ట్

ధర్మస్థలలో వందలాదిగా హత్యలు, అత్యాచారాలు జరిగాయని, బాధితులను పాతిపెట్టారన్న ఫిర్యాదిదారును సిట్ అరెస్ట్ చేసింది.

వివరాలు 6లో ▸



అమెరికా రాయబారిగా గొర్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వీర విధేయుడిగా పేరున్న సెర్గియో గొర్(38) భారత్ రాయబారిగా నియమితులయ్యారు.

వివరాలు 6లో ▸



అనంతపురంలో డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

సర్కారు డ్రామా..

ఎరువులు భ్రమ

యూరియా తీవ్ర కొరతతో చిన్న, సన్నకారు రైతులు లబోదిబో

మూతపడిన సొసైటీ కేంద్రాలు..ఆర్‌ఎస్‌కేల్లో నో స్టాక్ బోర్డులు

ఇప్పటికే ఆర్బీకేలు నిర్వీర్యం.. వాటికి రావాల్సిన స్టాకు అటు నుంచి అటే బ్లాక్ మార్కెట్‌కు మళ్లింపు

వ్యాపారుల నుంచి కమీషన్లు తీసుకుని అధిక ధరలకు విక్రయించేందుకు కూటమి నేతలు గ్రీన్ సిగ్నల్

దీంతో కృత్రిమ కొరత సృష్టించి రైతుల జీవితాలతో ఆడుకుంటున్న వైనం

సరఫరా క్రమబద్ధీకరణ చేయలేక పోతున్న కూటమి ప్రభుత్వం

పొంతన లేని లెక్కలతో కాలక్షేపం.. రైతుల గోడు పట్టించుకోని వైనం

వర్షాధార పంటలకు అదునుకు యూరియా అందక రైతుల అగచాట్లు

పంటలు ఎండుముఖం.. దిగుబడిపై తీవ్ర ప్రభావం

3లో

అధికంగా వాడేస్తున్నారంటూ రైతులపై ప్రభుత్వం నెపం

అక్రమ నిల్వలపై చోద్యం.. చర్యలు తీసుకోవడంలో విఫలం

అధికార పార్టీ నేతల మళ్లింపుపై ఏమీ చేయలేని సీఎం చంద్రబాబు

పైకి మాత్రం సీరియస్ అయినట్లు ఎల్లో మీడియా వేదికగా డ్రామాలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత

ఆందోళనకరం

కేవలం ఈ 14 నెలల్లోనే రూ.1,86,361 కోట్లు అప్పు చేసిన కూటమి ప్రభుత్వం

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో ఇది ఏకంగా 56%
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019–24 మధ్య చేసిన అప్పు రూ.3,32,671 కోట్లు
- మీ అవినీతి వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- ఆదాయాలు తగ్గి.. ఆకాశాన్ని అంటేలా అప్పులు పెరగడం ఆందోళనకరం.. 2023–24తో పోల్చితే 2024–25లో రాష్ట్ర సొంత ఆదాయ వృద్ధి కేవలం 3.08 శాతమే
- అదే సమయంలో దేశ జీడీపీ 9.8 శాతం ఉంటుందని అంచనా
- కేంద్ర ప్రభుత్వ సొంత ఆదాయం వృద్ధి 12.04 శాతం
- రాష్ట్ర జీఎస్‌డీపీ 12.02 శాతం సాధించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం
- అలాంటప్పుడు రాష్ట్ర సొంత ఆదాయం వృద్ధి 3.08 శాతమేనా?

2లో



- టీడీపీ కూటమి ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందనడానికి ఇదే నిదర్శనం
- ఇప్పటికైనా తమ విధానాలపై రాష్ట్ర సర్కారు పునరాలోచించాలి

చంద్రబాబు సర్కార్ ఆర్థిక విధానాలను కడిగిపారేసిన మాజీ సీఎం వైఎస్ జగన్

న్యూస్‌రీల్

దెందులూరులో పేట్రేగుతున్న పచ్చమూకలు



ఏలూరు జిల్లా దెందులూరులో పచ్చమూకల దౌర్జన్యకాండ శృతిమించుతోంది. నిన్న మొన్నటి వరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడ్డ టీడీపీ కూటమి నేతలు తాజాగా వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని టార్గెట్ చేసి పేట్రేగిపోతున్నారు.

వివరాలు 5లో ▸

మీ పాపాలే.. శాపాలుగా మారతాయి



కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాజ్యాంగేతర శక్తులుగా మారారని నెల్లూరు శ్రీపొట్టిశ్రీరాములు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. నేడు వారు చేస్తున్న పాపాలే, రేపు వారికి శాపాలుగా మారతాయని హెచ్చరించారు.

వివరాలు 10లో ▸

శ్రీకాంత్ పెరోల్‌కు సిఫార్సు లేఖ ఇచ్చిన మాట వాస్తవమే



నెల్లూరు కేంద్ర కారాగారంలో జీవిత ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్‌కు తాను సిఫార్సు లేఖ ఇచ్చిన మాట వాస్తవమేనని నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒప్పుకున్నారు.

వివరాలు 5లో ▸

రంగా విగ్రహాలకు అవమానం



ఏలూరు జిల్లాలోని కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో దివంగత ఎమ్మెల్యే, కాపు నేత వంగవీటి మోహనరంగా విగ్రహాలకు శుక్రవారం మాస్కులు ధరించిన ఇద్దరు దుండగులు పేడపూసి అవమానించారు.

వివరాలు 5లో ▸

ఇదండీ సంగతి



వాళ్లకు 'ఆధార్' ఆధారమవుతుందని అనుకోలేదా్సర్!

కక్షసాధింపులకే లిక్కర్ స్కాం సృష్టి

సిట్ విచారణపై ఎల్లో మీడియా అభూతకల్పనలు



- బ్రహ్మాండం బద్దలైనట్లు ఎల్లో మీడియా రాసుకుంది
- నాకు లేని ల్యాప్‌టాప్‌ను ఎలా స్వాధీనం చేసుకుంటారు?
- మా హయాంలో అత్యంత పారదర్శకంగా మద్యం విధానం
- పాలనా వైఫల్యాలను పక్కదోవ పట్టించేందుకే బాబు కుట్రలు
- ఆరోగ్యం సరిగా లేని నాపైనా కుయుక్తులు
- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆగ్రహం

5లో



పరదాల మాటున సీఎం పర్యటన

పెద్దాపురంలో పాదయాత్ర మార్గాన్ని పరదాలతో మూసేసిన వైనం

3లో

అత్యంత ధనిక సీఎం చంద్రబాబు

- రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అగ్రస్థానం.. రేవంత్‌రెడ్డికి ఆస్తుల్లో ఏడో ర్యాంకు.. క్రిమినల్ కేసుల్లో టాప్
- క్రిమినల్ కేసుల్లో తర్వాతి స్థానాల్లో స్టాలిన్, చంద్రబాబు.. కేవలం రూ.15 లక్షలతో అత్యల్ప ఆస్తులున్న సీఎం మమతా బెనర్జీ
- అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ తాజాగా నివేదిక వెల్లడి

2లో

మైక్రోసాఫ్ట్‌కు పోటీగా మాక్రోహార్డ్



కొత్తతరహా కృత్రిమ మేధ కంపెనీని ప్రకటించిన ఎలాన్ మస్క్

మైక్రోసాఫ్ట్ కథ కంచికేనని పరోక్ష వ్యాఖ్యలు

ఏఐ సాఫ్ట్‌వేర్‌తో నేరుగా అనుసంధానం కావొచ్చన్న మస్క్

పెద్ద సంఖ్యలో సిబ్బందికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని వెల్లడి

2లో



ఇబ్బందైతే కొనకండి

భారత్ నుంచి ముడి చమురు సహా పలు రకాల శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనడం మీకు ఇబ్బంది అనుకుంటే కొనొద్దని ట్రంప్ సర్కార్‌కు భారత విదేశాంగ మంత్రి తెగేసి చెప్పారు.

6లో



అమెరికాకు తపాలా సర్వీసులు తాత్కాలికంగా బంద్

ఈ నెల 25 నుంచే అమల్లోకి

100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ పంపొచ్చు

6లో



భారత అంతరిక్ష కేంద్రం మాడ్యూల్ స్వరూపం..


'స్పేస్ లీడర్' ఇండియా

- 2047 నాటికి అగ్రస్థానంలో భారత్
- అంతరిక్ష ప్రయోగాల్లో మనకు తిరుగులేదు.. వెల్లడించిన 'గగన్‌యాన్' వ్యోమగాములు
- భారతదేశ అంతరిక్ష ప్రయోగాల్లో స్వర్ణయుగం.. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా స్పష్టీకరణ

6లో

అంతరిక్ష రహస్యాలు ఛేదించాలి

యువత వ్యోమగాములుగా మారాలి: మోదీ



ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లు

దేశంలో ఈ ఏడాది మార్చి 31 నాటికి మొత్తం 19,53,264 రూట్ కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లు (ఓఎఫ్‌సీ) వేశారు. ఒక రూట్ కిలోమీటర్ ఓఎఫ్‌సీ అంటే.. ఒక కి.మీ. దూరంలో ఉన్న రెండు పాయింట్ల మధ్య వేసిన కేబుళ్లు. (ఒకటికి మించి ఎక్కువ సార్లు వేసినా పాయింట్ల మధ్య దూరాన్ని మాత్రమే పరిగణిస్తారు). టాప్ రాష్ట్రాలు...

రాష్ట్రం	మొత్తం ఓఎఫ్‌సీ (రూట్ కిలోమీటర్లు లక్షల్లో)
కేరళ	1.91
మహారాష్ట్ర	1.69
తమిళనాడు	1.68
తెలంగాణ	1.57
యూపీ	1.50
ఆంధ్రప్రదేశ్	1.38
గుజరాత్	1.36
పంజాబ్	1.14

ఆధారం: కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ

క్లుప్తంగా...

పెట్టుడు కనుగుడ్డు తీసి సిబ్బంది చేతిలో పెట్టిన దివ్యాంగురాలు

కృష్ణాజిల్లాలో ఘటన




పెట్టుడు కన్నును చూపుతున్న నాగమణి

కోడూరు: కూటమి ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు కూడా పింఛన్లు రద్దు చేస్తోంది. పింఛన్లు తొలగించినట్లుగా అధికారులు ఇచ్చిన నోటీసులతో వారు మండల పరిషత్ కార్యాలయాలు, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలోనే కృష్ణాజిల్లా కోడూరు పంచాయతీకి చెందిన భూపతి నాగమణికి పింఛను తొలగిస్తూ నోటీసు ఇచ్చారు. నాగమణికి ఒక్క కన్ను మాత్రమే ఉండడంతో ఆమెకు దివ్యాంగ పెన్షన్ రూ.6 వేలు వచ్చేవి. సదరం సరిఫికెట్‌లో 40శాతం అంధత్వం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల వైద్య పరీక్షల్లో 40శాతం లోపే ఉందంటూ పెన్షన్‌ను తొలగించారు. అధికారులు ఇచ్చిన నోటీసులతో కోడూరు–1 సచివాలయానికి వెళ్లిన నాగమణి తనకు ఒక్క కన్ను మాత్రమే ఉందని, రెండోది పెట్టుడు కన్ను అంటూ కన్ను గుడ్డు తీసి సచివాలయ వెల్ఫేర్ సిబ్బంది చేతిలో పెట్టింది. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. తన బాధను చెప్పుకోవడం కోసమే కన్ను తీసి సచివాలయ ఉద్యోగి చేతిలో పెట్టినట్లు బాధితురాలు వాపోయింది.

ప్రతి పార్లమెంట్ స్థానానికి 34 మందితో టీడీపీ కమిటీ

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతి పార్లమెంట్ స్థానంలో 34 మందితో కమిటీలను ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి శనివారం సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో అధ్యక్షుడితో పాటు ఏడుగురు ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులతో మొత్తం 34 మంది సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యాలయ కార్యదర్శి, సోషల్ మీడియా, మీడియా కార్యదర్శులకు పార్లమెంట్ కమిటీలో స్థానం కల్పించాలని నిర్ణయించారు. వీటికి తోడు 28 మందితో పార్లమెంట్ స్థాయిలో అనుబంధ విభాగాల కమిటీలపైనా సీఎం చంద్రబాబు పార్టీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ జరిపారు.

మైక్రోసాఫ్ట్‌కు పోటీగా మాక్రోహార్డ్



కొత్తతరహా కృత్రిమమేధ కంపెనీని ప్రకటించిన ఎలాన్ మస్క్

వాషింగ్టన్: సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా కొనసాగుతున్న మైక్రోసాఫ్ట్‌ను తలదన్నేలా అధునాతన కృత్రిమమేధ సంస్థ 'మాక్రోహార్డ్'ను ప్రారంభిస్తున్నట్లు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శుక్రవారం ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ పేరులోని మైక్రో్,సాఫ్ట్ పదాలకు పూర్తి విరుద్ధమైన మాక్రో, హార్డ్ పదాలతో మస్క్ తన కొత్త కంపెనీకి పేరు పెట్టడం గమనార్హం. మైక్రోసాఫ్ట్ కంటే తన సంస్థ అద్భుతంగా ఎదగబోతోందని అర్థం వచ్చేలా గతంలోనే మస్క్ Macrohard >> Microsoft అని 'ఎక్స్'లో పోస్ట్ చేసిన విషయం తెల్సిందే. ఎక్స్ ఏఐ సంస్థ సారథ్యంలో ఇకపై మాక్రోహార్డ్ సంస్థను పనిమొదలుపెడుతుందని మస్క్ శనివారం ప్రకటించారు. ''ఇకపై సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ తదితరాల కోసం విడిగా హార్డ్‌వేర్‌లను కర్మాగారాల్లో తయారుచేయాల్సిన పనిలేదు. ఇకపై అంతా ఆన్‌లైన్‌లోనే కృత్రిమమేధతో పని జరిగిపోతుంది. సాఫ్ట్‌వేర్ అనేవి అంతా ఆన్‌లైన్‌లోనే ఇన్‌స్టాల్ అవుతాయి. ఈ లెక్కన ఒకరకంగా మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల్లో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, డివైస్‌లు, ఉపకరణాల విభాగ వ్యాపారం మూలకు పడినట్లే. యావత్ సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఏఐతో భర్తీచేస్తా. హ్యూమన్ స్పీచ్, టెక్స్ట్ సహా పరస్పర సమాచార బదిలీని సాధ్యంచేసే చాట్‌బాట్ వంటివన్నీ ఇకపైనేరుగా సాఫ్ట్‌వేర్‌తోనే జరిగేలా చేస్తా. ఇది వేలాది మంది శ్రామికులు చేసే పనిలో సమానం. భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్ శ్రామికశక్తిని మా ఏఐ క్లోన్ భర్తీచేస్తుంది. మాక్రోహార్డ్ అనేది పూర్తిగా ఏఐ సాఫ్ట్‌వేర్ కంపెనీ''అని మస్క్ చెప్పుకొచ్చారు.

ఒకేసారి సమాంతర వ్యవస్థ

''ఇకపై వేలాదిగా స్పెషలైజ్డ్ కోడింగ్, ఇమేజ్, వీడియోలను సృష్టించే, అర్థంచేసుకునే కంప్యూటర్ ప్రోగ్రామ్‌లను అభివృద్ధిచెందించాల్సి ఉంది. ఇవన్నీ ఒకేసారి సమాంతరంగా పనిచేస్తాయి. దీంతో యూజర్లు తమకు కావాల్సిన ఏదైనా సమాచారం, అంశంపై నేరుగా సాఫ్ట్‌వేర్‌తోనే మాట్లాడొచ్చు, సంప్రతించవచ్చు. వర్చువల్ మెషీన్లే సాధారణ యూజర్లు అడిగే ఎలాంటి సమాచారాన్ని అయినా క్షణాల్లో ఇస్తాయి. ఇదంతా ఊహించనంత స్థాయిలో జరగబోతోంది. దీనిని ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ కర్మాగారంగా చెప్పొచ్చు''అని మస్క్ చెప్పారు. మస్క్‌కు చెందిన ఎక్స్‌ఏఐ సంస్థ ఆగస్ట్ ఒకటో తేదీన అమెరికా పేటెంట్ ఆఫీస్‌లో 'మాక్రోహార్డ్'పేరిట పేటెంట్ కోసం దరఖాస్తు చేసింది. గతంలోనే మస్క్ ఏఐ ఆధారిత వీడియో గేమ్స్ రంగంలో అడుగుపెట్టాలని భావించారు. ఇప్పుడు కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలన్నట్లు దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఉత్పత్తుల రంగంలో అగ్రగామిగా ఉన్న మైక్రోసాఫ్ట్ ఏకఛత్రాధిపత్యాన్ని కూలదోసేందుకు కొత్త తరహాలో ఏఐ సాఫ్ట్‌వేర్ తయారీకి మస్క్ నడుంబిగించారు. అయితే ప్రతి కంప్యూటర్‌లో కనిపించే మైక్రోసాఫ్ట్ వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్ వంటి సాఫ్ట్‌వేర్‌లకు దీటుగా అంతకుమించిన సౌకర్యాలుండే అన్ని రకాల సాఫ్ట్‌వేర్ సేవలను అందించడం మస్క్‌కు కత్తిమీద సాము చేయడంతో సమానమని సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు చెబుతున్నారు. దిగ్గజ ఎన్‌విడియా నుంచి తెప్పించిన లక్షలాది గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్(జీపీయూ)లతో అమెరికాలోని మెంఫిస్‌లో మస్క్ ఇప్పటికే భారీ కేంద్రాలను ఏర్పాటుచేసి కొలోసస్ సూపర్‌కంప్యూటర్‌లతో పని మొదలెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే తరహాలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని సంతరించుకునేందుకు సిద్ధమైన ఓపెన్‌ఏఐ, మెటా వంటి పెద్ద సంస్థలతో మస్క్ సంస్థ పోటీపడాల్సి ఉంది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరం



చంద్రబాబు సర్కార్ ఆర్థిక విధానాలను కడిగిపారేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: చంద్రబాబు కూటమి ప్రభుత్వం వైఫల్యాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ నమ్మబలికిన టీడీపీ, జనసేన కూటమి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తంగా మార్చేసిందని తూర్పారబట్టారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలను ఉటంకిస్తూ చంద్రబాబు కూటమి సర్కార్ ఆర్థిక విధానాలను కడిగిపారేశారు. ఈ మేరకు వైఎస్ జగన్ శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో ఇంకా ఏమన్నారంటే..

Particulars	First four months of FY 2023-24	First four months of FY 2025-26	Compounded Annual Growth Rate (over two year period)
State Goods & Services Tax	10,131.50	10,769.55	3.10%
Stamps & Registration	3,218.19	3,587.56	5.58%
Land Revenue	6.02	2.44	-36.34%
Sales Tax	6,333.03	5,875.10	-3.68%
State Excise Duty	4,918.96	5,681.62	7.47%
Other Taxes	1,745.16	1,791.56	1.32%
State's own tax revenues	26,352.86	27,707.83	2.54%
States Non-tax revenues	1,794.82	1,803.20	0.23%
States own revenues	28,147.68	29,511.03	2.39%
Funds from Central Government	30,306.29	19,541.95	-19.70%
Tax devolutions	12,526.31	17,343.17	17.67%
Grants in aid from CG	17,779.98	2,198.78	-64.83%
Revenue Receipts	58,453.97	49,052.98	-8.39%
Capital Expenditure	14,844.99	8,579.86	-23.98%

కాగ్ వివరాల మేరకు 2023-24 ఆర్థిక ఏడాది తొలి 4 నెలల్లో వచ్చిన ఆదాయం.. ఇప్పుడు 2025-26లో తొలి 4 నెలల్లో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయ వివరాలు.. సీఏజీఆర్ శాతం

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019–24 మధ్య అప్పటి విపక్షాలు తెలుగుదేశం, జనసేన పార్టీలు పదే పదే అసత్యాలు ప్రచారం చేస్తూ, ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా పని చేశాయి. ప్రభుత్వ విధానాల వల్ల అప్పులు విపరీతంగా పెరుగుతున్నాయని, మరోవైపు కీలక రంగాల్లో మూల ధన వ్యయం బాగా తగ్గడం వల్ల ప్రభుత్వ ఆదాయం దారుణంగా తగ్గుతోందని.. దీని వల్ల రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, అది ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తోందని నిందించాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టించి, రాష్ట్ర ఆదాయాన్ని చాలా వేగంగా పెంచడంతో పాటు, అప్పులు పెరగకుండా చూస్తామని గత ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు హామీ ఇచ్చాయి.
- కానీ.. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును ఒకసారి పరిశీలిస్తే, కఠోర వాస్తవాలు కనిపిస్తాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024–25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయంలో (పన్నులు, పన్నేతర వసూళ్లు), అంతకు ముందు ఏడాది (2023–24)తో పోల్చి చూస్తే కేవలం 3.08 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అదే సమయంలో దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 9.8 శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేస్తే, కేంద్ర ప్రభుత్వ సొంత ఆదాయంలో 12.04 శాతం పెరుగుదల నమోదైంది. మరి ఇక్కడ టీడీపీ కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నట్లుగా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 12.02 శాతం ఉంటే, ప్రభుత్వ సొంత ఆదాయం అత్యల్పంగా 3.08 శాతం వృద్ధికే ఎందుకు పరిమితమైంది?
- గత ఏడాది రాష్ట్ర ఆదాయం దారుణంగా పడిపోయినప్పటికీ, ఈ ఆర్థిక సంవత్సరం 2025–26లో పరిస్థితి మారుతుందని అంతా భావించారు. కానీ, ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో అదే ఆర్థిక అస్తవ్యస్త పరిస్థితి ప్రస్ఫుటమవుతోంది. గత ఏడాది ఇదే సమయంతో పోల్చి చూస్తే, వస్తు సేవల పన్ను (జీఎస్టీ), అమ్మకం పన్నుల ఆదాయంలో ఇప్పటికే తగ్గుదల కనిపిస్తోంది. ఇదే సమయంలో 2023–24లో తొలి నాలుగు నెలల్లో వచ్చిన ఆదాయంతో, ఇప్పుడు 2025–26లో మొదటి నాలుగు నెలల్లో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని (సీఏజీఆర్) పరిగణనలోకి తీసుకుంటే అది కేవలం 2.39 శాతం మాత్రమే పెరిగింది. వాస్తవానికి అది కనీసం 10 శాతం ఉండాల్సి ఉంది.
- మరో అత్యంత ఆందోళకర అంశం రాష్ట్ర అప్పులు విపరీతంగా పెరగడం. వైఎస్సార్‌సీపీ హయాంలో 2019–24 మధ్య రాష్ట్ర ప్రభుత్వ మొత్తం రుణాలు (పబ్లిక్ డెట్, పబ్లిక్ ఎక్కౌంట్, ప్రభుత్వ గ్యారెంటీతో కార్పొరేషన్ల అప్పులు, ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా చేసిన కార్పొరేషన్ల అప్పులు) రూ.3,32,671 కోట్లు. కాగా, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం ఈ 14 నెలల్లో చేసిన మొత్తం అప్పులు ఏకంగా రూ.1,86,361 కోట్లు. అంటే గత ప్రభుత్వం మొత్తం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 56 శాతం రుణాలను కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల్లోనే చేసింది. ఒకవైపు రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉండడం, మరోవైపు అప్పులు ఆకాశాన్ని అంటే విధంగా పెరగడం అత్యంత ఆందోళనకరం. అందుకే ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం, తమ విధానాలను పునరాలోచించాలి. ఎందుకంటే ఇప్పటికే మీ విధానాల వల్ల తీవ్ర అవినీతితో ప్రభుత్వ ఆదాయానికి భారీగా దగండి పడింది.

Debt and Other Liabilities of the State Government (Rs Crs)

Particulars	As on State Bifurcation Date	As of 31st March, 2019	As of 31st March, 2024
Public Debt and Public Account (Direct Government Debt)	1,18,051	2,57,510	4,91,734
CAGR of Direct Government debt		17.51%	13.81%
Government guaranteed debt of public sector corporations (Contingent Liability)	14,028	55,508	1,54,797
CAGR of Government Guaranteed debt		32.92%	22.77%
Total State Government debt and State Government guaranteed debt	1,32,079	3,13,018	6,46,531
CAGR of Direct Debt & Other Contingent Liabilities		19.54%	15.61%
Non-guaranteed liability of State PSU (Power sector)	8,638	77,229	75,386
CAGR of Non-Guaranteed liabilities of State PSUs		54.98%	-0.48%
Grand Total of liabilities including guaranteed and non-guaranteed liabilities	1,40,717	3,90,247	7,21,918
Liabilities increase during periods of different regimes		2,49,350	3,32,671
CAGR of Govt. debt and guaranteed and non-guaranteed liabilities of PSUs		22.63%	13.57%

Source – CAG, annual reports of PSUs, State Government Budget documents

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల హయాంలో చేసిన అన్ని అప్పులు రూ.3,32,671 కోట్లేనని స్పష్టం చేసిన కాగ్ నివేదికలోని ఓ భాగం

అత్యంత ధనిక సీఎం చంద్రబాబు

రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అగ్రస్థానం



సాక్షి, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా నిలిచారు. రూ.931.83 కోట్ల ఆస్తులతో ఆయన అగ్రస్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో రూ.332.56 కోట్లతో అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, రూ.51.93 కోట్ల ఆస్తులతో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తాజా నివేదిక వెల్లడించింది. కేవలం రూ.15 లక్షల ఆస్తులతో అత్యల్ప ఆస్తులున్న పేద సీఎంగా పశ్చిమ బెంగాల్ సీఎంమమతా బెనర్జీ, ఆ తర్వాత స్థానంలో రూ.55 లక్షలతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఉన్నారు. ధనిక ముఖ్యమంత్రుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రూ.30 కోట్లకు పైగా ఆస్తులతో ఏడో స్థానంలో ఉన్నారు. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా రూ.5.31 కోట్ల ఆస్తులతో 19వ స్థానంలో ఉన్నారు.

30 మంది సీఎంల ఆస్తుల విలువ రూ.1,632 కోట్లు

దేశంలోని మొత్తం 30 రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఒక్కో సీఎం సగటు ఆస్తి రూ.54.42 కోట్లు అని ఏడీఆర్ నివేదిక తెలిపింది. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రులు దాఖలు చేసిన అఫిడవిట్లను ఏడీఆర్ సమీక్షించి ఈ నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక సీఎం సగటు స్వీయ ఆదాయం రూ.13,34,738గా ఉంది. అలాగే, దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తుల విలువ రూ.1,632 కోట్లుగా ఉంది. అయితే, అరుణాచల్‌ప్రదేశ్ సీఎం ఖండూకు అత్యధికంగా రూ.180 కోట్లకు పైగా అప్పులున్నాయి. సిద్ధరామయ్యకు రూ. 23 కోట్లకు పైగా, చంద్రబాబుకు రూ.10 కోట్లకు పైగా రేవంత్‌రెడ్డికి రూ.1.30 కోట్ల అప్పులున్నట్లు ఆ నివేదిక వెల్లడించింది.

క్రిమినల్ కేసుల్లో రేవంత్‌రెడ్డి టాప్

మరోవైపు.. అత్యధిక క్రిమినల్ కేసులున్న ముఖ్యమంత్రిగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిలిచారు. ఆయనపై మొత్తం 89 క్రిమినల్ కేసులు ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది. రేవంత్‌రెడ్డి తర్వాతి స్థానాల్లో 47 కేసులతో తమిళనాడు సీఎం స్టాలిన్, 19 కేసులతో చంద్రబాబు ఉన్నారు. ఇక 12 మంది (40%) ముఖ్యమంత్రులు వారిపై క్రిమినల్ కేసులను ప్రకటించుకున్నారని, 10 మంది (33%) వారిపై హత్యాయత్నం, కిడ్నాప్, లంచం, క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిన తీవ్రమైన క్రిమినల్ కేసులను ప్రకటించారని ఆ నివేదిక పేర్కొంది.

మొత్తం సీఎంలలో ఇద్దరే మహిళలు

ఇదిలా ఉంటే.. 30 మంది ముఖ్యమంత్రులలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన మమతా బెనర్జీ, ఢిల్లీకి చెందిన రేఖాగుప్తా ఇద్దరే మహిళలు ఉన్నారు. అలాగే, 30 మంది సీఎంలలో తొమ్మిది మంది గ్రాడ్యుయేట్లు, ఆరుగురు ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్లు, ఎనిమిది మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇద్దరు ముఖ్యమంత్రులు డాక్టరేట్ పట్టా పొందారు. అఫిడవిట్లు దాఖలు చేసే సమయానికి ఆరుగురు ముఖ్యమంత్రులు 71 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు కలు కాగా.. 12 మంది సీఎంలు 51 నుంచి 60 ఏళ్ల మధ్య వారని ఏడీఆర్ నివేదిక తెలిపింది.

పోలవరం పునరావాసం పనుల్లో కదలిక

- ఆరు ప్యాకేజీల కింద రూ.448.97 కోట్ల విలువైన పనులకు టెండర్లు

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 2024 మే నాటికి దాదాపుగా పూర్తి కావచ్చిన 2,279 ఇళ్లను పూర్తిచేసే పనులకు ఆరు ప్యాకేజీల కింద రూ.448.97 కోట్ల అంచనా వ్యయంతో శనివారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని నిర్దేశించింది. బిడ్ల దాఖలుకు సెప్టెంబర్ 8 తుది గడువు విధించగా.. అదే నెల 9న సాంకేతిక బిడ్.. 16న ఆర్థిక బిడ్ తెరిచి తక్కువ ధరకు కోట్ చేసిన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించనున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు 14 నెలలుగా ఒక్క ఇల్లు కూడా కట్టకపోవడం, పూర్తయిన 3,114 ఇళ్లను నిర్వాసితులకు ఇచ్చి పునరావాసం కల్పించకపోవడాన్ని ఎత్తిచూపుతూ '14 నెలలుగా పట్టలేదు.. ఒక్క ఇల్లూ కట్టలేదు' శీర్షికన ఈనెల 11న 'సాక్షి' కథనాన్ని ప్రచురించింది. దీనిపై ప్రభుత్వం స్పందించింది. 2024 మే నాటికి ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, దొరమామిడి, తాడువాయి, కొయ్యలగూడెం మండలం సరిపల్లి, జీలుగుమిల్లి మండలం ములగంపల్లి, కాకినాడ జిల్లా గోకవరం పునరావాస కాలనీల్లో దాదాపు పూర్తికావచ్చిన ఇళ్లు, మౌలిక సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇక 2024 మే నాటికే పూర్తయిన 3,114 ఇళ్లను నిర్వాసితులకు ఇచ్చేందుకు సిద్ధమైంది. పోలవరం ప్రాజెక్టులో 45.72 మీటర్ల ఎత్తు వరకూ నీటిని నిల్వ చేయాలంటే 373 ముంపు గ్రామాల్లోని 1,06,006 నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. అప్పుడే ప్రాజెక్టులో 194.6 టీఎంసీలు నిల్వ చేయడం సాధ్యమవుతుంది. కానీ.. 41.15 మీటర్ల ఎత్తు వరకే నీటిని నిల్వచేసేలా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసేందుకు అవసరమైన రూ.12,157.53 కోట్లు ఇచ్చేందుకు 2024 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు చంద్రబాబు ప్రభుత్వం తలూపింది. దీని వల్ల పోలవరం ప్రాజెక్టులో 115.44 టీఎంసీలు మాత్రమే నిల్వ చేయవచ్చు. అంటే.. పోలవరం రిజర్వాయర్‌ను టీడీపీ కూటమి ప్రభుత్వం బ్యారేజీగా మార్చేసిందనే విషయం స్పష్టమవుతోంది. ఇక పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తు వరకు నీటిని నిల్వ చేయాలంటే.. 121 గ్రామాల్లోని 38,060 కుటుంబాలకు పునరావాసం కల్పించాలి. ఇందులో 34,360 నిర్వాసిత కుటుంబాలు పునరావాస కాలనీల్లో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరగా, మిగతా 3,700 కుటుంబాలు డబ్బులిస్తే తామే కట్టుకుంటామని చెప్పాయి.

పంచాయతీ నిధుల బదిలీపై ఆలస్యం ఎందుకు?

- రాష్ట్ర ప్రభుత్వం తీరుపై కేంద్రం అసహనం
- వడ్డీతోసహా తక్షణం జమచేయాలని ఆదేశం
- ఎనిమిది నెలల క్రితం రూ. 1,121 కోట్ల గ్రాంట్లు
- ఇప్పటికీ ప్రభుత్వం విడుదల చేయని వైనం

సాక్షి, అమరావతి: గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి కేంద్రం గత ఏడాది డిసెంబర్‌లో గ్రాంట్లుగా ఇచ్చిన రూ. 1,121.20 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేయకపోవడాన్ని కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. కేంద్రం నుంచి నిధులు అందిన 10 పని దినాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థలకు బదిలీ చేయాల్సి ఉండగా.. ఇప్పటికీ ఎందుకు జమ చేయలేదో తెలపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ వస్తోందన్న వార్తల నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.

ఫిర్యాదుల నేపథ్యం..

'ఈ – గ్రామ్ స్వరాజ్ పోర్టల్'లో నిధుల బదిలీ జరిగినట్లు కనిపించకపోవడంతో పాటు పలు సర్పంచ్ సంఘాలు ఈ అంశంపై కేంద్ర పంచాయతీరాజ్ శాఖకు ఫిర్యాదు చేయడంతో కేంద్రం స్పందించింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రాంప్రతాప్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ.. ఇక ఎలాంటి ఆలస్యం లేకుండా సంబంధిత గ్రాంట్లను వడ్డీతో సహా తక్షణమే విడుదల చేయాలని సూచించారు. ఇందుకు రుజువుగా గ్రాంట్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని కూడా ఆ లేఖలో రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. కాగా, కేంద్రం లేఖ రాసి దాదాపు 20 రోజులు పూర్తవుతున్నప్పటికీ, ఈ నిధులను రాష్ట్రం ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం గమనార్హం.

కేంద్రం నిధుల విడుదల ఇలా..

- 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కేంద్రం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల పేరిట కేంద్రం గత ఏడాది డిసెంబర్ 16వ తేదీన రూ. 446.48 కోట్ల బేసిక్ (అన్ టైడ్) కేటగిరిలోనూ, అదే నెల మూడో వారంలో మరో రూ. 674.72 కోట్లు టైడ్ కేటగిరిలోనూ రాష్ట్ర ఆర్థిక శాఖకు విడుదల చేసింది.
- ఆ నిధులను గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్‌లకు 20 శాతం, జిల్లా పరిషత్‌లకు 10 శాతం చొప్పున లెక్కకట్టి సంబంధిత బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయాల్సి ఉంది.

సాక్షి ఎఫెక్ట్‌తో... ఏప్రిల్‌లో జీవోలు

ఈ వ్యవహారంపై ఈ ఏడాది ఏప్రిల్ 21వ తేదీన 'సాక్షి' ప్రధాన సంచికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో నిధులను విడుదల చేస్తున్నట్టు చెప్పుకోవడానికి అదే ఏప్రిల్ నెల 25వ తేదీన పంచాయతీరాజ్ శాఖ నుంచి బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్ (బీఆర్వోలు) పేరుతో రెండు జీవోలను విడుదల చేసింది. వాటి అమలు మాత్రం లేదు.

రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులపైనా ఆక్షేపణ

రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్‌ఎఫ్‌సీ) సిఫార్సుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి గ్రామీణ స్థానిక సంస్థలకు జరగాల్సిన చెల్లింపుల వాటాపైనా సంబంధిత లేఖలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆక్షేపించడం గమనార్హం. 4వ రాష్ట్ర ఆర్థిక సంఘం కాలపరిమితి 2024–25 ఆర్థిక సంవత్సరంతో పూర్తయినా తదుపరి ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయకపోవడాన్ని కేంద్రం తప్పుపట్టింది. ఐదవ రాష్ట్ర ఆర్థిక సంఘం 2023 మార్చిలోనే ఏర్పాటు అయినప్పటికీ, దాని నివేదికను రాష్ట్ర శాసనసభలో సమర్పించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఐదవ రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదిక వివరాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రం దృష్టికి తీసుకురావాలని ఆ లేఖలో ఆదేశించింది.

ఎరువుల కోసం పాట్లు


ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు


శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం బూర్జ గ్రామంలో ప్రైవేటు ఎరువుల షాపు షట్టర్ దించిన రైతులు


వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నియోజకవర్గం టెక్కలిలో యూరియా లేక ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణం దగ్గర క్యూ కట్టిన రైతులు

సర్కారు డ్రామా.. ఎరువులు భ్రమ

యూరియా తీవ్ర కొరతతో చిన్న, సన్నకారు రైతులు లబోదిబో

యూరియా విషయంలో ప్రభుత్వం పైకి చెబుతున్నది ఒకటైతే, గ్రామాల్లో కళ్లకు కనిపిస్తున్నది మరొకటి. మొన్నటి దాకా తగినన్ని నిల్వలు ఉన్నాయని చెప్పిన ప్రభుత్వ పెద్దలు.. ఇప్పుడు క్షేత్ర స్థాయిలో రైతుల ఆందోళనలు చూసి మాట మార్చారు. అక్రమంగా ఎలా తరలి వెళుతోందని.. అలా తరలి పోయిన యూరియా నిల్వలను తిరిగి స్వాధీనం చేసుకోండంటూ హూంకరిస్తున్నారు. దౌర్జన్యంగా, లోపాయికారిగా, అక్రమంగా యూరియా నిల్వలను తమ గోదాములకు తరలించుకుపోయింది కూటమి పార్టీల నేతలే. మరి వారి వద్ద నుంచి నిజంగా ఒక్కటంటే ఒక్క బస్తా అయినా అధికారులు స్వాధీనం చేసుకోగలిగారా? 'ముఖ్యమంత్రి సీరియస్..' అని ఎల్లో మీడియాలో డ్రామా వార్తలు మినహా ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదు. సర్కారు నిర్వాకంతో ఊరూరా చిన్న, సన్నకారు రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

సాక్షి, అమరావతి/సాక్షి నెట్‌వర్క్: రైతులకు యూరియా, ఇతర ఎరువులను సరఫరా చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం చేతులెత్తేసింది. 'యూరియాతో సహా ఎరువులన్నీ డిమాండ్‌కు సరిపడా నిల్వలున్నాయి. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు' అంటూ చేస్తున్న ప్రకటనలకు.. వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదు. ఇప్పటికే ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వ.. ఇప్పుడు ఆర్బీకేలను ఇంకా పతనావస్థకు తీసుకెళ్తూ.. ఇక్కడికి రావాల్సిన యూరియా స్టాకును అటు నుంచి అటే బ్లాక్ మార్కెట్‌కు మళ్లించేందుకు అధికార పార్టీల నేతలకు స్వేచ్ఛ ఇచ్చింది. దీంతో వారు వ్యాపారులతో కమీషన్లు తీసుకుని అధిక ధరలతో విక్రయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఇందుకోసం మార్కెట్‌లో యూరియాకు కృత్రిమ కొరత సృష్టించి రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. యూరియా దొరకడం గగనంగా మారడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. వచ్చిన స్టాక్‌ను వచ్చినట్లు టీడీపీ నేతలు దారి మళ్లించిన విషయాన్ని ఇటీవల 'సాక్షి' వెలుగులోకి తేవడంతో ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడ్డారు. అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయినా.. చర్యలు తప్పవంటూ ఎల్లో మీడియా వేదికగా సీరియస్ అయినట్లు డ్రామాలతో రైతులను మభ్యపెడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్)తో పాటు రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా సరఫరాను పెంచాలని రైతుల నుంచి డిమాండ్ వస్తోందని జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరో వైపు మార్క్‌ఫెడ్-ప్రైవేటు వ్యాపారులకు ఇప్పటివరకు ఉన్న 50:50 నిష్పత్తిలో జరువుతున్న ఎరువుల కేటాయింపులను ఇక నుంచి 70:30 నిష్పత్తిలో కేటాయిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటన ఇంకా ఆచరణకు నోచుకోలేదు.

స్టాకు లేక మూతపడిన సొసైటీలు

అధిక వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నీరు దిగిన మెట్ట పంటలతో పాటు ముంపునకు గురైన మాగాణి పొలాలకు యూరియా అత్యవసరం. వర్షాధారంతో సాగు చేసిన మెట్ట పైరులకు అదును దాటకముందే యూరియా బూస్టర్ డోస్ వెయ్యాలి. కానీ.. ఒక్క బస్తా యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొంది. మార్క్‌ఫెడ్ వద్ద చాలినంత స్థాయిలో యూరియా నిల్వల్లేని కారణంగా ఆర్ఎస్‌కేలతో పాటు మెజార్టీ సొసైటీలు శనివారం మూసివేశారు. నో స్టాక్ బోర్డులు పెట్టకపోయినప్పటికీ యూరియా నిల్వల్లేని కారణంగా రైతులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సొసైటీలను మూయాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. కొద్దిపాటి నిల్వలున్న సొసైటీల వద్ద రైతులు గంటల తరబడి పడిగాపులు పడుతున్న దృశ్యాలు అన్ని జిల్లాల్లోనూ కన్పిస్తున్నాయి.

80 శాతం ప్రైవేట్ డీలర్ల వద్దే..

రాష్ట్రంలో ఇప్పటివరకు 11.84 లక్షల టన్నుల ఎరువుల అమ్మకాలు జరగ్గా, దాంట్లో అత్యధికంగా యూరియా 4.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ 4.08 లక్షల టన్నులు, డీఏపీ 1.53 లక్షల టన్నులు, ఎస్ఎస్‌పీ 76 వేల టన్నులు, ఎంవోపీ 57 వేల టన్నులున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 6.23 లక్షల టన్నుల ఎరువులు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉన్న యూరియా కేవలం 1.50 లక్షల టన్నులు, డీఏపీ 84 వేల టన్నులు మాత్రమే ఉంది. 17 జిల్లాల్లో యూరియా, 11 జిల్లాల్లో డీఏపీ డిమాండ్ కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఉన్న నిల్వల్లో 80 శాతానికి పైగా ప్రైవేటు డీలర్ల వద్దే ఉన్నాయి. సొసైటీలు, ఆర్ఎస్‌కేల్లో అరకొరగా ఉండడంతో పంపిణీలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రైవేటు డీలర్ల వద్ద బస్తా రూ.350 నుంచి రూ.400 చొప్పున, డీఏపీ రూ.1,400 నుంచి రూ.1550 వరకు బ్లాకులో విక్రయిస్తున్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ సీజన్‌లో యూరియాతో పాటు ఎరువులు అధికంగా వాడేస్తున్నారంటూ ప్రభుత్వం తమను తప్పుపడుతుండడం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు.

బస్తా కూడా పట్టుకోలేని టాస్క్‌ఫోర్స్ బృందాలు

రైతుల ముసుగులో సొసైటీలు, రైతుసేవా కేంద్రాలకు సరఫరా అవుతున్న యూరియా నిల్వలను టీడీపీ నేతలు పక్కదారి పట్టించి, బ్లాక్‌లో విక్రయిస్తున్న ఘటనలు వెలుగు చూసినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు. వ్యవసాయేతర అవసరాలతో పాటు సరిహద్దు జిల్లాలు దాటి పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్న యూరియాను అడ్డుకునేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు బృందాలు మొక్కుబడి తనిఖీలకే పరిమితమయ్యాయి. టీడీపీ నేతల గోదాముల జోలికి మాత్రం పోవడం లేదని స్పష్టమవుతోంది. అధికార టీడీపీ నేతల గోదాములను తనిఖీ చేసి, పెద్ద ఎత్తున నిల్వ చేసిన యూరియా నిల్వలను ఒక్క చోట అయినా వెలికి తీశారా అని ఏపీ వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

అన్ని ఊళ్లలో అదే దుస్థితి

- నంద్యాల జిల్లా గోస్పాడు మండలం పసురపాడు గ్రామానికి వచ్చిన 266 బస్తాల యూరియాను గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలే పప్పుబెల్లాల్లా పంచుకున్నారు. మిగిలిన స్టాక్‌ను స్థానిక టీడీపీ నాయకుడు రూ.430 చొప్పున అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలియడంతో ప్రస్తుతం ఒక్కో రైతుకు కేవలం ఒక యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారు.


అనంతపురం డీసీఎంఎస్ వద్ద ఎరువుల కోసం బారులు తీరిన రైతులు

- ఉమ్మడి కృష్ణా జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోంది. పీఏసీఎస్‌లు, ప్రైవేట్ ఫెర్టిలైజర్స్ దుకాణాల వద్ద రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. పెడన మండలం నందమూరు విశాల సహకార పరపతి సంఘం వద్దకు అన్నదాతలు భారీగా తరలి రావడంతో పోలీసులను పిలిపించాల్సి వచ్చింది. గన్నవరంలో ఓ ఫెర్టిలైజర్ దుకాణం వద్ద రైతులు బారులు తీరారు. వ్యవసాయ శాఖ కొత్తగా పెట్టిన నిబంధనల మేరకు అన్నదాతలు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌బుక్, కౌలుకార్డు వెంట తీసుకుని వచ్చారు.
- శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో ప్రైవేటు ఎరువుల దుకాణం వద్ద శనివారం రైతులు పడిగాపులు కాశారు. ఇక్కడ కేవలం 120 బస్తాలు మాత్రమే ఉన్నాయని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ వైవీ పద్మావతి, వ్యవసాయ శాఖ ఏఓను నిలదీసి ఎరువుల షాప్ షట్టర్ దించేశారు. దీంతో పంపిణీ వాయిదా పడింది.
- అనకాపల్లి జిల్లా మునగపాకలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు ఆధ్వర్యంలో రైతులు పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎరువుల నిల్వలు ఏమయ్యాయో చెప్పాలని రైతులు నిలదీశారు.
- శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల రైతులు ఒడిశాకు వెళ్లి యూరియా తెచ్చుకుంటున్నారు. స్థానికంగా యూరియా కొనాలంటే అదనంగా జింకు, ఇతర మందులు కొనుగోలు చేయాలంటూ డీలర్లు తమపై ఒత్తిడి చేస్తున్నారంటూ రైతులు వాపోయారు.
- కాకినాడ జిల్లా సామర్లకోటలోని నీలమ్మ చెరువు వద్ద ఉన్న ప్రాథమిక సహకార సంఘం ద్వారా యూరియా పంపిణీకి టోకెన్లు పంపిణీ చేస్తుండగా తోపులాట జరిగింది. దీంతో సిబ్బంది టోకెన్లు పంపిణీ నిలిపి వేశారు.
- ఏలూరు జిల్లాలో యూరియా కొరతే లేదని కలెక్టర్ ప్రకటించారు. అయితే కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న శనివారపుపేట కోఆపరేటివ్ సొసైటీకి శనివారం సిబ్బంది తాళాలు వేశారు.

టీడీపీ అనుచరులకే యూరియా

విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మండాకురిటి గ్రామంలోని టీడీపీ నాయకులు వీఏఏ (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్) లేకుండానే దౌర్జన్యంగా ఆర్ఎస్‌కే తలుపులు తీసి తమ అనుచర వర్గానికి యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఆర్ఎస్‌కేకు వచ్చిన 450 యూరియా బస్తాల పంపిణీని శనివారం చేపట్టారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావు ఆర్ఎస్‌కేకు చేరుకుని టీడీపీ నేతలను నిలదీశారు. అప్పటికే 70 శాతం మేర యూరియా టీడీపీ కార్యకర్తలకు ఇచ్చేశారు. ఎరువుల అడ్డగోలు పంపిణీపై ఏం చర్యలు తీసుకుంటారని వీఏఏ ఎం. కుసుమను సర్పంచ్ ప్రశ్నించారు.

గోదాం వద్దకు వెళ్తుంటే తమ్మినేని అరెస్ట్



శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస రైల్వే గూడ్స్ గోదాం వద్ద నుంచి ఎరువులు పక్కదారి పడుతున్నాయనే సమాచారంతో శనివారం కుమారుడు చిరంజీవి నాగ్‌తో కలిసి అక్కడికి బయలుదేరిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను పోలీసులు అడ్డుకున్నారు. తమ్మినేని వాహనాన్ని అడ్డుకుని వెనుదిరగాలని కోరారు. తమ్మినేని వెనుదిరిగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పడంతో పోలీసులు ముందుకు కదలనీయలేదు. దీంతో ఆయన రోడ్డుపై బైఠాయించారు. అనంతరం పోలీసులు ఆయన్ను బలవంతంగా జీపు ఎక్కించి ఇంటికి తీసుకెళ్లి గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి నాగ్ వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావుతో మాట్లాడుతూ జిల్లాకు ఎన్ని బస్తాల ఎరువులు వచ్చాయి, ఎన్ని ఇచ్చారని ప్రశ్నించగా ఆయన కాకి లెక్కలు చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన అనంతరం తమ్మినేని విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలైనా ఎరువులు ఇవ్వలేదని తెలిపారు. రైతుల ఉసురు ప్రభుత్వానికి తప్పక తగులుతుందన్నారు. బహిరంగ మార్కెట్‌లోనూ ఎరువుల కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తన రాజకీయ చరిత్రలో ఇలాంటి దుస్థితి ఎప్పుడూ చూడలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే వేలాది మంది రైతులతో ప్రజా పోరాటం చేస్తామని ప్రకటించారు.

వ్యవసాయం చేయలేం



ప్రస్తుతం వరి పంటకు పొటాష్, యూరియా చాలా అవసరం. పొటాష్‌ను పెద్దాపురంలో బస్తాకు రూ.50 అదనంగా చెల్లించి కొనుగోలు చేశాను. కానీ యూరియా లభించడం లేదు. సొసైటీ వద్ద రైతుకు ఒక్కో బస్తా మాత్రమే ఇస్తున్నారు. నేను 20 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. ఇలాగైతే ఎలా?

– గుణ్ణం వీర్రాజు, రైతు, సామర్లకోట


కాకినాడ జిల్లా సామర్లకోట సొసైటీ వద్ద కూపన్ల కోసం రైతులు తోపులాట


విజయనగరంలోని ప్రైవేటు దుకాణం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

ఎన్నాళ్లీ అగచాట్లు


తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరంలో ఎరువుల కోసం పడిగాపులు పడుతున్న రైతులు


అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం మునగపాక పీఏసీఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు


ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు సొసైటీ వద్ద యూరియా కోసం రైతుల ఎదురుచూపు


నందమూరులో హాలులో కూర్చున్న వారిని టోకెన్ల వారీగా క్యూ లైనులోకి పంపిస్తున్న పోలీసులు


టెక్కలిలో యూరియా దొరకడం లేదంటూ ఆర్డీఓ కృష్ణమూర్తి ఎదుట వాపోతున్న రైతులు


ఏలూరు శివారు శనివారపుపేటలో ఎరువులు లేకపోవడంతో తాళాలు వేసిన సొసైటీ


నంద్యాల మండలం కానాల సమీపంలో యూరియా లేక గిడసబారిన వరి. పిలకలు సరిగా రావడం లేదని ఆవేదన చెందుతున్న రైతన్నలు


వైఎస్సార్ కడప జిల్లా సిద్దవటం వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు

పరదాల మాటున చంద్రబాబు పర్యటన

- రాకపోకలకు ప్రజల అవస్థలు
- పాదయాత్ర మార్గాన్ని పరదాలతో మూసేసిన వైనం


పోలీసుల ఆంక్షలతో నిలిచిపోయిన ట్రాఫిక్

పెద్దాపురం: సీఎం చంద్రబాబు నాయుడు పెద్దాపురం పర్యటన శనివారం కట్టుదిట్టమైన ఆంక్షల నడుమ, పరదాలమాటున సాగింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీకి చంద్రబాబు హాజరయ్యారు. ర్యాలీ అనంతరం అక్కడి డ్రెయిన్లను సీఎం పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఆంజనేయ స్వామి విగ్రహం సెంటర్ సమీపంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అధ్యక్షతన నిర్వహించిన ప్రజా వేదికలో ప్రసంగించారు.

పరదాల మాటున..

చంద్రబాబు ఆద్యంతం పరదాల మాటున పర్యటన నిర్వహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సామర్లకోట, పెద్దాపురం వెళ్లే రోడ్లను మూసి వేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వేల మంది పోలీసులతో రోడ్లను దిగ్బంధించడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు గ్రామాలకూ రాకపోకలు నిలిచిపోయాయి. ఎక్కువగా మఫ్టీలో పోలీసులు పహారా కాయడం విశేషం. చంద్రబాబు పాదయాత్ర చేసిన 100 మీటర్ల దూరం అంతా రెండు వైపులా ఫ్లెక్సీలతో మూసివేశారు. సభ ముగిసిన తర్వాత టీడీపీ కార్యకర్తల సమావేశానికి చంద్రబాబు వెళ్లే వరకు సుమారు 45 నిమిషాల పాటు సభా ప్రాంగణం నుంచి జనాన్ని బయటకు రాకుండా ఆంక్షలు విధించారు. దీంతో సభకు వచ్చిన జనం అక్కడే ఉండిపోయారు.

గత ప్రభుత్వంలో అరాచకం

- రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- సంపద సృష్టించడం నాకు తెలుసు
- పెద్దాపురం సభలో సీఎం చంద్రబాబు

పెద్దాపురం: గత ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తే, తాము మాత్రం సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెద్దాపురంలో శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ, చెత్త మాత్రం తీయలేదన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో అక్టోబర్ 2 నాటికి చెత్తా చెదారం తొలగిస్తామన్నారు. చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ఆలోచిస్తున్నానని తెలిపారు. ప్రజారోగ్యాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. పెద్దాపురంలో వంద పడకల ఆస్పత్రికి హామీ ఇస్తున్నానన్నారు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదన్నారు. తాను సూపర్ సిక్స్ పథకాలను ప్రకటిస్తే సాధ్యం కాదని విమర్శించారని, కానీ ఇప్పుడు చేసి చూపించానన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి 2027లో జాతికి అంకితం చేస్తామన్నారు. రాజధాని అమరావతి రూపురేఖలు మారుస్తామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూశామన్నారు. విశాఖకు రైల్వే జోన్ వస్తోందని తెలిపారు. జగన్‌కు తప్ప ఏ పార్టీ అధినేతకు టీవీ, పేపర్ లేదని, తప్పుడు వార్తలు రాసేందుకే ఆయన వాటిని పెట్టుకున్నారని విమర్శించారు.



సంతోషముగా నుండుటకంటెను తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుట కంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసి కొంటిని.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు భాద్రపద మాసం, **తిథి:** శు.పాడ్యమి ఉ.11.11 వరకు తదుపరి విదియ, **నక్షత్రం:** పుబ్బ రా.2.35 వరకు తదుపరి ఉత్తర, **వర్జ్యం:** ఉ.9.57 నుండి 11.37 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.36 నుండి 5.26 వరకు, **అమృత ఘడియలు:** రా.7.55 నుండి 9.34 వరకు.

సూర్యోదయం : 5.47
సూర్యాస్తమయం : 6.18
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సీపీ రాధాకృష్ణన్ (ఉప రాష్ట్రపతి అభ్యర్థి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మనవి కాని రోజులు కొన్ని ఉంటాయి. కచ్చితంగా అవి మన రోజులే అనుకుని, అవి తెచ్చిన ఆకూ వక్కల పళ్లేన్ని అందుకోవటానికి చేతులు చాస్తామా, హఠాత్తుగా అవి పక్కకు మళ్లిపోతాయి!

మోదీజీ నన్ను ఉప రాష్ట్రపతిగా అనుకోగానే మొదట నాకు... ఇలా దగ్గరి వరకు వచ్చి, అలా దూరంగా మళ్లిపోయిన రోజులే గుర్తొచ్చాయి.

అయితే నాకు ఒకటే నమ్మకం. మనవి కాని రోజులను కూడా మనవి అయ్యేలా చెయ్యగల శక్తిమంతులు మోదీజీ. లెక్కలైనా ఆఖరి నిమిషంలో అటూ ఇటూ అవొచ్చు. మోదీజీ లెక్క ఎటూ అవ్వదు.

రెండు సభల మొత్తం ఓట్లు 782. ఉప రాష్ట్రపతిగా నేను గెలవటానికి కావలసిన ఓట్లు 394. ఎన్డీయేకు ఉన్నవి 422. ఇక నేను ఉప రాష్ట్రపతిని కాకుండా ఎలా ఉంటాను?

ఉంటాను! ప్రతిపక్షాలకు ఉన్న 330 ఓట్లు, ఏ పక్షానికీ చెందని 30 ఓట్లు, ఎన్డీయే నుండి ఒకవేళ చీలిపోయే 35 ఓట్లు కలిస్తే నేను ఉప రాష్ట్రపతిని కాకుండా ఉంటాను.



కానీ... గోడ మీది ఈ కూడికలు, తీసివేతలు మోదీజీ అనే సింహం ముందు వట్టి పిల్లి మొగ్గల వంటివి. ఆయన ఒకరి పేరు చెప్పారంటే ఆ ఒకరు రాష్ట్రపతి భవన్ ఫోర్‌కోర్టులో ప్రమాణ స్వీకారం చేసినట్లే!

సెప్టెంబరు 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక! సెప్టెంబరు 9 అనగానే నాకు 25 ఏళ్లనాటి సెప్టెంబర్ 29 మనసులోకి వచ్చింది!

ఆ రోజు... ప్రధాని వాజ్‌పేయి. వరుసగా ప్రమాణ స్వీకారాలు చేయిస్తున్నారు. నా వంతు వచ్చింది. నా పేరు కూడా వచ్చింది. "రాధాకృష్ణన్ అనే ఆ గడ్డం మనిషి ఎక్కడ? ఆయన్ని పిలిపించండి" అని వాజ్‌పేయి, తన పక్కనే ఉన్న అద్వానీతో అన్నారు.

అయితే వాళ్లు పిలిపించింది సీపీ రాధాకృష్ణన్ అనే నన్ను కాదు. పి. రాధాకృష్ణన్ అనే వేరొకర్ని! నేను కోయంబత్తూరు ఎంపీని. ఆయన నాగర్‌కోయిల్ ఎంపీ. పొరపాటున నాకు బదులుగా ఆయన చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు!

ఎప్పుడూ గడ్డం ఉండే నాకు అప్పుడు గడ్డం లేక పోయుండాలి. లేదంటే, ఎప్పుడూ గడ్డం ఉండని పి.రాధాకృష్ణన్‌కు అప్పుడు గడ్డం ఉండి ఉండాలి.

"ఎవరైతే ఏంటీ, ఇద్దరూ జెమ్సే కదా" అన్నారట వాజ్‌పేయి! బీజేపీ ఎప్పుడూ అలానే ఆలోచిస్తుంది. జెమ్ ఏదైనా జెమ్మే అయినప్పుడు కోయంబత్తూరు జెమ్ కోసమే ఎందుకు చూడటం అంటుంది.

ఇంకోసారి 2014లో మోదీజీ ప్రధానిగా వచ్చినప్పుడు నా చేతికి రావలసిన ఆకూ వక్కల పళ్లెం చేజారి, మళ్లీ పి. రాధాకృష్ణన్ వైపే వెళ్లిపోయింది!

సీఎం జయలలిత ప్రిస్టేజ్‌గా తీసుకుని కోయంబత్తూరులో నాకు పోటీగా వాళ్ల క్యాండిడేట్‌ను గెలిపించుకోవటంతో, కన్యాకుమారిలో గెలిచిన పి.రాధాకృష్ణన్‌ను నా ప్లేస్‌లో (నేను గెలిచి ఉంటే) కేబినెట్‌లోకి తీసుకున్నారు మోదీజీ.

చేయలేకపోయిన సహాయాలను గుర్తు పెట్టుకుని, చేసిన సహాయాలను మర్చిపోయే మహనీయుడు మోదీజీ!

నాకు మంత్రి పదవి ఇవ్వలేక పోయి నందుకు ఆయన నన్ను పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌ని చేశారు. తెలంగాణ గవర్నర్‌ని చేశారు. జార్ఖండ్ గవర్నర్‌ని చేశారు. మహారాష్ట్ర గవర్నర్‌ని చేశారు. ఇపుడు భారత ఉప రాష్ట్రపతిని చేస్తున్నారు! ఒకటి ఇవ్వలేక పోయినందుకు వంద ఇస్తారు మోదీజీ!

మనవి కాని రోజులు ఉన్నట్లే, మోదీజీ తలచుకుంటే మనవి తప్ప వేరేవారివి కాని రోజులు కూడా ఉంటాయి. బహుశా అలాంటి రోజులలో ఒకటిగా 2027 జూలై 25 నా కోసం ఎదురు చూస్తూ ఉంటుందని నా నమ్మకం.

ద్రౌపదీ ముర్ము తర్వాత వచ్చే వారు భారతదేశ 16వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసే రోజు అది!

పరిపాలన మహాపతనం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

‘సుపరిపాలన – తొలి అడుగు’ అనే కార్యక్రమాన్ని ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇటీవల చేపట్టింది. తమ తొలి ఏడాది పాలనా ఫలితాలు ఎంత రమ్యంగా ఉన్నాయో యెల్లో మీడియా కళ్లద్దాల్లోంచి లోకానికి చూపాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ, ఆ రంగుటద్దాలను బద్దలు కొట్టుకొని మరీ రోజుకో యథార్థం బ్లాక్ అండ్ వైట్ చిత్రంగా బయటకొస్తున్నది. ఆ చిత్రాల్లో కంచే చేను మేస్తున్న వంచనోదంతం కనిపిస్తున్నది. అండగా నిలబడవలసిన ప్రజా ప్రతినిధుల కళ్లలోంచి జారుతున్న కీచక కిరణాలు కనిపిస్తున్నాయి. వాటి కంపరాన్ని తట్టుకోలేని ఆడబిడ్డల నిస్సహాయత కన్నీటి బొట్టు రూపంలో స్పష్టంగా కనిపిస్తున్నది. భూమినీ భూగర్భాన్నీ, యేటిలోని ఇసుకనూ, గట్టు మీది మట్టినీ కబళిస్తున్న కబంధ హస్తాలు కనిపిస్తున్నాయి.

‘ధిక్కారముల్ సైతుమా’ అంటున్న కంసమామల హింస రచన ఊరూవాడల్ని దాటి అడవులూ, కొండల్లోకి పాకింది. మంత్రుల పేషీలకి మూటలు మోసే బ్రోకరేజి పనులు చేయలేనన్నందుకు తనను శంకరగిరి మాన్యాలు పట్టించారని ఓ అధికారి ఆవేదనతో రాసుకున్న ఉత్తరం వెలుగులోకి వచ్చింది. ‘మా మంత్రిగారు పర్యటనకొస్తే స్టార్ హోటల్‌లో సేద దీరేందుకు ఏసీ రూమ్, పక్కనే ఇంకో రూమ్ పెట్టుకుని ఆ పనులకే పరిమితమవుతార’ని సొంత పార్టీ నాయకుడే సర్కార్ వారి ఛానల్‌లో దండోరా వేశాడు. ఇలాంటి కథలింకెన్నో! వెలుగు చూసిన వాటిలో మంత్రుల లీలలూ, ఎమ్మెల్యేల విన్యాసాలూ, ఇతర నాయకుల కళలూ డజన్లకొద్దీ ఉన్నాయి.

ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? అనేది మన పాత సామెత. ప్రభుత్వ యంత్రాంగంలోని దూడలన్నీ ఇప్పుడు చేలను చడతొక్కుతున్న దృశ్యమైతే అందరికీ కనిపిస్తున్నది. ఆవు గట్టున మేస్తే ఈ పరిస్థితి రాదు కదా! ఎమ్మెల్యేల మీద, నాయకులు, మంత్రుల మీద జుగుప్సాకరమైన ఆరోపణలు వస్తున్నా ముఖ్యమంత్రి నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. ఆయన ఫలానా వారి మీద చాలా సీరియస్ అయ్యారనీ, గట్టిగా మందలించారనీ యెల్లో మీడియాకు ‘విశ్వసనీయంగా’ తెలియవస్తుంది. కథ అంతటితో ముగిసిపోతుంది. ఒకరిద్దరు నేతలనైతే ‘వివరణ’ పేరుతో ముఖ్యమంత్రి పిలిపించినట్టున్నారు. వారు గట్టిగా ఎదురు తిరిగారనీ, దాంతో ఆయన... అయితే ఓకే అని పంపించారని మనకు కూడా విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఆ తదుపరి చర్యలేమీ లేకపోవడమే ఈ నిర్ధారణకు ఆధారం.

నైతికంగా, పాలనాపరంగా, రాజకీయంగా ఇంతగా దిగజారిన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూసి ఉండలేదు. ఈ వైపరీత్యాన్ని ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే యెల్లో మీడియా కూడా దాచిపెట్టలేకపోతున్నది. ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారని చెప్పడం కోసమైనా ఒకటి రెండు ఉదంతాలను వారే స్వయంగా వెలుగులోకి తెస్తున్న వింత పరిణామాన్ని చూస్తున్నాము. కూటమిలోని మూడు పార్టీలకు చెందిన కొందరు సీనియర్ నాయకులు సైతం దుర్గంధ భరితమైన ఈ ప్రభుత్వ పాలనపై బహిరంగంగానే నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పతనాన్ని స్థూలంగా మూడు భాగాలుగా మనం విభజించవచ్చు. 1. నేతల విచ్చలవిడి అవినీతి – విశృంఖల ప్రవర్తన, 2. పాలనా వైఫల్యం – వ్యవస్థల విధ్వంసం, 3. రాజకీయ అవకాశవాదం – రహస్య స్నేహాలు.

విచ్చలవిడి అవినీతి – విశృంఖల ప్రవర్తన

ఈ అంశంపై 14 నెలల కాలాన్ని సమీక్షించాలంటే ఓ గ్రంథమే రాయవలసి ఉంటుంది. ఒకటి రెండు వారాలుగా వెలుగు చూస్తున్న కొద్దిపాటి ఉదంతాలను పరికిస్తే చాలు. వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉండే ఆగ్రోస్ జీఎమ్‌గా పనిచేసి బదిలీ అయిన అధికారి ఈమధ్య చీఫ్ సెక్రటరీకి ఒక ఉత్తరం రాశారు. మంత్రిగారి (అచ్చెన్నాయుడు) పేషీలోని అధికారి ఒకాయన తనను పిలిచి ఆగ్రోస్ కొనుగోళ్లకు సంబంధించిన కమీషన్లను తమకు మాట్లాడిపెట్టే మధ్యవర్తిత్వం చేయాలని సూచించారని ఆయన ఉత్తరంలో ఆరోపించారు. ఈ పనికి తాను అంగీకరించకపోవడంతో తనను బదిలీ చేసి, అర్హత లేని ఒక జూనియర్ అధికారిని అక్కడ నియమించారని ఆయన సీఎస్‌కు ఫిర్యాదు చేశారు. కానీ, ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి చర్యా లేదు.

తిరుపతి వాస్తవ్యుడైన సుధాకర్‌రెడ్డి అనే సీనియర్ టీడీపీ నాయకుడు ఈ మధ్య ఏబీఎన్ టీవీ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్నారు. తమ జిల్లాకు రెగ్యులర్‌గా వచ్చే మంత్రి ఫైవ్‌స్టార్, సెవెన్ స్టార్ హోటళ్లలో దిగి తన రూమ్‌తోపాటు ఇంకో అనుబంధ రూమ్‌ను కూడా మెయిన్‌టెయిన్ చేస్తాడనీ, పార్టీ వారికి మాత్రం అందుబాటులో ఉండరని ఆరోపించారు. ఎమ్మెల్యేలను అదుపులో పెట్టవలసిన మంత్రులే ఇలా ప్రవర్తిస్తుంటే ఇక వారి సంగతి చెప్పడానికేముందని ఆయన వాపోయారు. నెల్లూరు జిల్లాకు చెందిన కరుడుగట్టిన రౌడీషీటర్, జీవిత ఖైదీ శ్రీకాంత్‌కు సంబంధించిన పెరోల్ వ్యవహారం పెద్ద సంచలనంగా మారింది. ఆయనకు పెరోల్ ఇవ్వాలని ఇద్దరు ఎమ్మెల్యేలు – కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పాశం సునీల్ ప్రభుత్వానికి లేఖలు రాశారట! జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి కొంతకాలం సమాజంలో గడపడానికి కాలపరిమితితో, షరతులతో కూడిన విడుదలనే ‘పెరోల్’ అంటాము. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు మాత్రమే ఇస్తారు. ఈయనకు గతంలో జైలు నుంచి పారిపోయిన రికార్డు కూడా ఉన్నది. అందువల్ల హోంశాఖ అధికారులు సిఫారసును తిరస్కరించారట! అయితే మంత్రిస్థాయిలో ఆమోదం లభించింది. ఎలా సాధ్యం? డబ్బులు చేతులు మారైనా ఉండాలి. మానవీయ కోణంతోనైనా ఆమోదించి ఉండాలి. లేదా అత్యున్నత స్థాయి ఆదేశాలైనా ఉండాలి. సుగాలి ప్రీతి మీద లేని మానవీయ కోణం రౌడీషీటర్ విషయంలో ఉంటుందా?



మంత్రులకు సంబంధించిన పై మూడు ఉదంతాలు చాలా తీవ్రమైనవి. ఆరోపణలు నిజం కాకపోతే సాక్ష్యాధారాలతో కూడిన వివరణలు వారు స్వయంగా ఇచ్చి ఉండవలసింది. ఇక్కడ అర్ధాంగీకారాలు ఉండవు. కనుక ఈ మౌనాన్ని పూర్తి అంగీకారంగానే జనం భావిస్తారు. ఎమ్మెల్యేల కథలైతే బేతాళ కథల మాదిరిగా అనంతం. శ్రీశైలం ఎమ్మెల్యే పుణ్యక్షేత్రం చెక్‌పోస్టు దగ్గర గిరిజన సామాజిక వర్గానికి చెందిన అటవీ అధికారులపై చేయి చేసుకున్న వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఎమ్మెల్యే అయినంత మాత్రాన ఇంత బరితెగింపు ఎలా వచ్చింది? ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవి తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య ఆరోపించారు. విసిగి వేసారిన ఆమె ఆత్మహత్యకు కూడా ప్రయత్నించారు. దాని మీద ఎమ్మెల్యే ఎదురుదాడికి దిగారు. కానీ, ఒక మహిళా ఉద్యోగికి ఎమ్మెల్యే రాత్రిపూట వీడియోకాల్స్ చేయవలసిన అవసరమేమిటనేదే కీలకమైన ప్రశ్న. చోడవరం ఎమ్మెల్యేపైనా, గుంటూరు ఎమ్మెల్యేపైనా వీడియోల సైతంగా ఇటువంటి ఆరోపణలే వచ్చాయి. రామాయంపేట పోర్టు పనుల కాంట్రాక్టర్‌ను కప్పం కోసం స్థానిక ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని యెల్లో మీడియానే రాసింది. ఇలా అనేకమంది ఎమ్మెల్యేలు దందాలు చేస్తున్నారని కూడా ఆ మీడియానే రాసింది. కొసమెరుపుగా అధినేత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని రాయడం మాత్రం మరచిపోలేదు. అయినా ఈ దందాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు.

రాష్ట్రమంతటా మద్యం ఏరులై ప్రవహిస్తున్నది. నాలుగు వేలకుపైగా లైసెన్స్‌డ్ షాపులకు అనుబంధంగా భారీ పర్మిట్ రూమ్‌లకు ఈమధ్యనే అనుమతులిచ్చారు. 75 వేలకు పైగా బెల్టు షాపులు ఇప్పటికే గలగలలాడుతున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం 24 వేల కోట్లయితే, మిగిలిన నాలుగేళ్లు నలభై వేల కోట్ల చొప్పున ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొత్తం లక్షా 84 వేల కోట్లు. నాయకుల కమిషన్ బెల్ట్ షాపుల్లో 20 శాతం, లైసెన్స్‌డ్ షాపుల్లో 5 శాతం, పర్మిట్ రూమ్‌లు ఇచ్చిన నేపథ్యంలో 10 శాతంగా చెబుతున్నారు. సగటున 10 శాతం లెక్క వేసినా 18 వేల కోట్ల పైచిలుకు సర్కారు వారి కోటా. ఒక్కో ఎమ్మెల్యే సామ్రాజ్యంలో వంద కోట్లకు పైగానే మద్యం గిట్టుబాటనుకోవాలి.

పాలనా వైఫల్యం – వ్యవస్థల విధ్వంసం

వాగ్దాన భంగం కూడా పాలనా వైఫల్యం కిందకే వస్తుంది. దానికదే ఒక పెద్ద పరిశీలనాంశం. మేనిఫెస్టోలో అగ్ర ప్రాధాన్యతగా ‘సూపర్ సిక్స్’ను కూటమి ప్రకటించింది. ఈ ‘సూపర్ సిక్స్’ సూపర్ హిట్ అయింది. అన్నీ అమలు చేశామని చంద్రబాబు చెబుతున్నారు. ఇది పూర్తిగా మోసపూరిత ప్రకటనగానే భావించాలి. రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా వ్యయమయ్యే రెండు ప్రధాన హామీల జోలికి ఆయన అసలు వెళ్లలేదు. 20 లక్షల మందికి ఉద్యోగాలు, నిరుద్యోగులందరికీ నెలకు మూడు వేల రూపాయల చొప్పున భృతిని అందజేస్తామని చెప్పారు. ఈ హామీని ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయింది. కొత్త ఉద్యోగాల సంగ తేమో కానీ ఉన్న ఉద్యోగాలకు అంటకత్తెర పడుతున్నది. మేని ఫెస్టో హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని కనీసం కోటిమందికి (రాష్ట్రంలో 1.6 కోట్ల కుటుంబాలున్నాయి) లెక్క వేసుకున్నా 14 నెలల్లో 42 వేల కోట్లు బకాయిపడ్డారు.

మరో ముఖ్యమైన హామీ ‘ఆడబిడ్డ నిధి’. 19 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలందరికీ నెలకు 1500 చొప్పున ఏటా రూ.18 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారు. రాష్ట్రంలో ఈ వయసుల్లో ఉన్నవారు సుమారు ఒక కోటి 80 లక్షలమంది (ఓటర్ల జాబితా లెక్కల ప్రకారం, 59 పై వయసు వారిని మినహాయించగా) ఉన్నట్టు అంచనా. వీరందరికీ తొలి ఏడాది 18 వేల రూపాయల చొప్పున ఎగనామం పెట్టినట్టే! ఇప్పుడు ఈ హామీ ప్రస్తావన కూడా తేవడం లేదు. మిగిలిన నాలుగు హామీలను అరకొరగా అమలు చేయడం తెలిసిందే. ‘అన్నదాత సుఖీభవ’ కోసం రాష్ట్ర ప్రభుత్వం వాటాగానే గత సంవత్సరం 20 వేలు, ఈ సంవత్సరం అందులో తొలి భాగంగా సగమైనా ఈపాటికి జమ చేసి ఉండవలసింది. కానీ ఇంతవరకు జమ చేసింది 5 వేలు మాత్రమే! ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు 14 నెలలు ఎగవేసి అనేక మినహాయింపులతో వారం రోజుల కింద ప్రారంభించారు. ‘తల్లికి వందనం’ తొలి సంవత్సరం రద్దు. రెండో సంవత్సరం కోతలతో అమలు చేశారు. హామీ ప్రకారం ఈపాటికి ప్రతి ఇంటికీ నాలుగు ఉచిత గ్యాస్ బండలు అంది ఉండాలి కానీ, చాలాచోట్ల ఒకటి మాత్రమే అందింది.

ఒక బస్తా యూరియా సంపాదించడం కోసం రైతన్నలు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు ఇంటి దగ్గరికి నడిచొచ్చిన జగన్ రోజులెక్కడ, ఈరోజులు ఎక్కడని జనం బేరీజు వేసుకుంటున్నారు. పెన్షన్ ఎగవేసి కడుపు కొట్టినందుకు ఆవేదనతో దివ్యాంగులు నడి రోడ్లపై ధర్నాలు చేయడం ఎప్పుడైనా చూశామా? కంటికి కనిపిస్తున్న అంగవైకల్యానికి సర్టిఫికెట్ ఇవ్వాలంటే లంచాలడుగుతున్న నికృష్టమైన అవినీతి వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నదని విమర్శించి 14 నెలల్లోనే ఆయన 60 నెలల్లో చేసిన అప్పులో 56 శాతం చేసేశారు. ప్రాథమిక వైద్య రంగాన్ని నిర్వీర్యం చేశారు. జగన్ ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో సహా వైద్యరంగాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి శరవేగంగా పావులు కదుపుతున్నారు. పేద పిల్లలను నాణ్యమైన విద్యకు దూరం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకొంటున్న అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనుల్లో పారదర్శకత లేదు. వాటిని లోతుగా పరిశీలించిన వారెవరికీ ఆ ప్రాజెక్టులు గట్టెక్కుతాయన్న నమ్మకం లేదు. మేము అధికారంలో ఉన్నంతకాలం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కానీయమని ప్రభుత్వ పెద్దలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికే ఆరు వేలమంది కార్మికులను తొలగించారు. 32 విభాగాలను ప్రైవేట్‌పరం చేయడానికి టెండర్లు పిలిచారు. ముడి పదార్థాల సరఫరా నియంత్రణ, విద్యుత్‌ను అందజేసే థర్మల్ ప్లాంట్లలో 44 విభాగాలు, బ్లాస్ట్ ఫర్నేస్‌కు సంబంధించిన కీలక విభాగాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ నవనాడుల్ని తెగ్గోసిన తర్వాత ఆ ఫ్యాక్టరీలో ఇంకా ఊపిరి మిగిలి ఉంటుందా? ఈ పద్నాలుగు నెలల కాలంలో ప్రజల పరిస్థితి దిగజారిపోయిందనడానికి జీఎస్టీ వసూళ్లే పెద్ద సాక్ష్యం. ఇక వ్యవస్థల విధ్వంసం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. పోలీసు యంత్రాంగాన్ని ఈ స్థాయిలో ప్రైవేట్ సేనగా మార్చేసిన దాఖలాలు గతంలో ఎన్నడూ లేవు. ఉన్నత న్యాయస్థానం కూడా ఈ ధోరణిపై పలుమార్లు చీవాట్లు పెట్టవలసి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏరకంగా భ్రష్టుపట్టిస్తున్నారో చూస్తూనే ఉన్నాము. ఐఏఎస్ అధికారులు తనకు ఎదురొచ్చి కుర్చీ వేయలేదని మండిపడ్డ ఒక

ఒక బస్తా యూరియా సంపాదించడం కోసం రైతన్నలు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు ఇంటి దగ్గరికి నడిచొచ్చిన జగన్ రోజులెక్కడ. ఈరోజులు ఎక్కడని జనం బేరీజు వేసుకుంటున్నారు. పెన్షన్ ఎగవేసి కడుపు కొట్టినందుకు ఆవేదనతో దివ్యాంగులు నడి రోడ్లపై ధర్నాలు చేయడం ఎప్పుడైనా చూశామా? కంటికి కనిపిస్తున్న అంగవైకల్యానికి సర్టిఫికెట్ ఇవ్వాలంటే లంచాలడుగుతున్న నికృష్టమైన అవినీతి వ్యవస్థ అమల్లోకి వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నదని విమర్శించి 14 నెలల్లోనే ఆయన 60 నెలల్లో చేసిన అప్పులో 56 శాతం చేసేశారు. ప్రాథమిక వైద్యరంగాన్ని నిర్వీర్యం చేశారు. జగన్ ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో సహా వైద్యరంగాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి శరవేగంగా పావులు కదుపుతున్నారు. పేద పిల్లలను నాణ్యమైన విద్యకు దూరం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటున్న అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనుల్లో పారదర్శకత లేదు. వాటిని లోతుగా పరిశీలించిన వారెవరికీ ఆ ప్రాజెక్టులు గట్టెక్కుతాయన్న నమ్మకం లేదు. మేము అధికారంలో ఉన్నంతకాలం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కానీయమని ప్రభుత్వ పెద్దలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికే ఆరు వేలమంది కార్మికులను తొలగించారు. 32 విభాగాలను ప్రైవేట్‌పరం చేయడానికి టెండర్లు పిలిచారు.

ఎమ్మెల్యేను చూశాము. ప్రభుత్వ అధికారులను బండబూతులు తిడుతున్న నాయకులను చూస్తున్నాము. అధికారులు తమకు కమీషన్ ఏజెంట్లుగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్న మంత్రుల పేషీలను చూస్తున్నాము. ప్రభుత్వ యంత్రాంగాన్ని చివరకు ఎక్కడిదాకా నడిపిస్తారో తెలియని అగమ్య గోచరంగా పరిస్థితి మారింది.

రాజకీయ అవకాశవాదం – రహస్య స్నేహాలు

చంద్రబాబు రాజకీయ అవకాశవాదాన్ని గురించి కొత్తగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఇతర రాజకీయ పార్టీలతో తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన పెళ్లిళ్లు, తీసుకున్న విడాకులు న భూతో న భవిష్యతి. ఎన్డీఏ ప్రభుత్వాల్లో ఆయన ఇప్పటికి మూడుసార్లు చేరారు. మొదటిసారి విడాకులు ఇచ్చినప్పుడు బీజేపీ మసీదులు కూల్చే పార్టీ అని విమర్శించారు. రెండో విడాకుల తర్వాత ప్రధాని మోదీని వ్యక్తిగతంగా దుర్భాషలాడటాన్ని కూడా గుర్తు చేసుకోవాలి. తొలి రోజుల్లో కమ్యూనిస్టులతో స్నేహం చేసి ఉమ్మడి రాష్ట్రంలో వారిని నిర్వీర్యం చేసేదాకా ఆయన నిద్రపోలేదు. ఇలా జెండాలు మార్చడం ఒక భాగమైతే, ఒక కూటమితో కాపురం చేస్తూ మరో కూటమితో రహస్య స్నేహం చేయడం రాజకీయ విలువల పతనానికి పరాకాష్ఠ. జగన్‌మోహన్‌రెడ్డి సొంత రాజకీయ పార్టీ పెట్టిన నేపథ్యంలో టీడీపీకి ఆగర్భ శత్రువైన కాంగ్రెస్‌తో రహస్య స్నేహం మొదలుపెట్టారు. 2012లోనే ఈ విషయంపై ‘రహస్య మిత్రులు?’ పేరుతో ‘ఇండియా టుడే’ కవర్ పేజీ కథనాన్ని ప్రచురించింది.

అప్పుడు మొదలైన స్నేహం పుష్కరకాలం దాటినా అవిచ్ఛిన్నంగా కొనసాగుతూనే ఉన్నది. 2018 తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు ఒక కూటమిగా కూడా పనిచేశాయి. నేరారోపణకు గురై 30 రోజులు కస్టడీలో ఉన్న ప్రధాని, ముఖ్యమంత్రుల పదవులు కోల్పోయేలా రూపొందించిన బిల్లుపై ఈమధ్య పార్లమెంట్‌లో తీవ్ర చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ చంద్రబాబును పదవిలోంచి తొలగించేందుకే ఈ బిల్లు పెట్టారని ఆరోపించడం ఆశ్చర్యాన్ని కలిగించింది. శత్రు కూటమిలో ఉన్న రహస్య మిత్రుడి కోసం ఇంకా కాంగ్రెస్ తాపత్రయపడుతూనే ఉన్నది. ఆ పార్టీ ఆంధ్ర, తెలంగాణ విభాగాలు ఇప్పటికే బాబు అభీష్టానికి అనుగుణంగా పనిచేస్తున్నాయనేది ఆ రాష్ట్రాల ప్రజలకు తెలిసిన సంగతే. బిహార్ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోగానే బాబు ‘ఇండియా కూటమి’లో చేరిపోతారని ఇటీవల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అల్కా లాంబా చేసిన ఉపన్యాసం కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ ఎం.పి. మల్లు రవి ఈమధ్యన ఒక విచిత్రమైన వ్యాఖ్యానం చేశారు. పార్టీ గుర్తు కోసం ఎన్టీఆర్ – చంద్రబాబుల మధ్య జరిగిన వివాదంలో తీర్పు చెప్పిన బెంచిలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కూడా ఉన్నారు కనుక అందుకు కృతజ్ఞతగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయనను బాబు సమర్థించాలని రవి విజ్ఞప్తి చేశారు. న్యాయమూర్తులు సాక్ష్యాలు, ఆధారాల ప్రాతిపదికన తీర్పులు చెబుతారు. అందుకు దశాబ్దాల తర్వాత కూడా కృతజ్ఞత చూపెట్టడం దేనికో... ఈ సందర్భంలో కాంగ్రెస్ నేతలు బాబుపై ఇలా కురిపిస్తున్న ప్రేమను చూస్తుంటే రాహుల్ – బాబుల మధ్యన హాట్‌లైన్ లేదంటే నమ్మశక్యమా?

vardhelli1959@gmail.com

ఎర్రకోట పెడుతున్న పరీక్ష!



అభిప్రాయం

గోపాలకృష్ణ గాంధీ

ఆగస్టు 15 వచ్చిందంటే చాలు ఢిల్లీలోని ఎర్రకోట పూర్వ వైభవాన్ని సంతరించుకున్నట్లు కనిపిస్తుంది. భారతదేశపు తొలి ప్రధాని నెహ్రూ 1947లో ఎర్రకోట బురుజులపై జాతీయ పతాకాన్ని ఎగురవేసినప్పటి నుంచి, భారత ప్రధానులకూ, ఎర్రకోటకూ ఒక అవినాభావ సంబంధం ఏర్పడిపోయింది. ఏటా ఆగస్టు 15న ఎర్రకోట పైనుంచి జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగించడం ఆనవాయితీగా మారింది. ఫ్రాన్స్ ఏటా జూలై 14న జాతీయ దినోత్సవం జరుపుకొంటుంది. ఆ రోజున 1790లో ఫ్రాన్స్ ప్రజలు బాస్టిల్ జైలును చుట్టుముట్టి దానిలో నిర్బంధించిన ఉద్యమకారులను విడిపించుకున్నారు. ఫ్రాన్స్ జాతీయ జీవనంలో బాస్టిల్‌కు ఎంత ప్రాధాన్యం ఉందో ఎర్రకోటకీ అంత ప్రాధాన్యం ఉంది. ఎర్రకోట మన గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి చెబుతుంది.

మొఘల్ చక్రవర్తి షాజహాన్ (1592–1666) ఈ కోటను 1639లో ప్రారంభించారు. దానిలోని దీవాన్–ఇ–కాస్ (ప్రత్యేక సభాసదుల హాలు) గోడలపై పర్షియన్‌లో ‘గర్ ఫిర్దౌస్ బార్ రు-ఏ- జమీన్ అస్త్, హమీన్ అస్తో, హమీన్ అస్తో, హమీన్ అస్త్’ అని రాసి ఉంటుంది. ‘ఈ భూమిపై స్వర్గం ఏదైనా ఉందీ అంటే అది ఇక్కడే ఉంది. ఇక్కడే ఉంది. ఇక్కడే ఉంది’ అని ఆ మాటలకు అర్థం. అవి ఇండియా గురించిన మాటలుగానే నేను భావిస్తాను. కశ్మీర్‌ను చూశాక షాజహాన్ మొదటిసారి ఆ మాటలను ఉపయోగించినట్లు చెబుతారు.

కానీ, ఎర్రకోట కథ అంత స్వర్గతుల్యమైనది ఏమీ కాదు. పైన చెప్పుకున్న మాటలకు పూర్తి విరుద్ధమైన సంగతులు ఎర్రకోటలో చోటుచేసుకున్నాయి. ‘ఈ భూమిపై నరకం ఏదైనా ఉందీ అంటే, అది ఇదే, అది ఇదే’ అనాలనిపిస్తుంది. మరో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు (1618–1701) తన పెద్ద అన్నయ్య దారా షికో (1615–1659) తలను నరికేయడానికి ముందు గొలుసులతో బంధించి, ఒక మురికి ఏనుగుపై కూర్చోపెట్టి, ఈ కోట నుంచే తీసుకెళ్ళి చాందినీ చౌక్ అంతటా తిప్పారు. నేటి పరిభాషలో చెప్పాలంటే, షికో సెక్యులర్ కావడమే దానికి కారణం. ఎర్రకోట నుంచి ఔరంగజేబు ఇచ్చిన ఆదేశాల మేరకే స్వేచ్ఛాపిపాసి సాధు సరమద్ (1590–1661), సిక్కుల గురువు తేజ్ బహదూర్ (1621–1675) తలలను వారి మొండాల నుంచి వేరు చేశారు. భారతదేశపు సామాజిక పొందికను ఛిద్రం చేస్తూంటే ఎర్రకోట సాక్షీభూతంగా నిలిచింది. దానిలాగానే, దేశాన్ని కూడా అదే పనిగా చీలికలు పేలికలు చేశారుకానీ, దేశం మళ్ళీ ఏకమవుతూ వచ్చింది.

ఫ్రాన్స్ జాతీయ జీవనంలో బాస్టిల్ కోటకు ఎంత ప్రాధాన్యం ఉందో మన ఎర్రకోటకీ అంత ప్రాధాన్యం ఉంది. ఎర్రకోట మన గతం, వర్తమానం, భవిష్యత్తు గురించి చెబుతుంది.



ఔరంగజేబు కాలగర్భంలో కలిసి సుమారు 150 ఏళ్ళు అయిన తర్వాత, బహదూర్ షా జాఫర్ (1775–1862) ఎర్రకోట యజమాని అయ్యారు. ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా, సిపాయిలు 1857లో తిరుగుబాటు చేసినపుడు చివరి మొఘల్ పాలకుడైన జాఫర్ అటు హిందువులు, ఇటు ముస్లింలు ఇద్దరికీ ఇరుసుగా మారారు. తర్వాత, దాదాపు 90 ఏళ్ళు గడిచాక, బ్రిటిష్ భారతీయ సైన్యం లోపల ఎగసిన తిరుగుబాటు ఎర్రకోటలోని గోడల లోపల ప్రతిధ్వనించింది. ఆ తర్వాత, 1945–1946 ప్రాంతంలో, కల్నల్ గురుబక్ష్ సింగ్ ధిల్లాన్ (సిక్కు), కల్నల్ ప్రేమ్ కుమార్ సెహగల్ (హిందువు), మేజర్ జనరల్ షానవాజ్ ఖాన్ (ముస్లిం) భారత మాత ముద్దు బిడ్డలుగా ప్రసిద్ధికెక్కారు. వారు ముగ్గురూ నేతాజీ నేతృత్వంలోని ‘ఇండియన్ నేషనల్ ఆర్మీ’కి చెందిన వారు. ‘బ్రిటిష్ చక్రవర్తికి వ్యతిరేకంగా యుద్ధానికి ఎగదోస్తున్నారం’టూ ఆ శౌర్యవంతులను ఎర్రకోటలోనే విచారించారు.

ఆ సమయంలో ‘లాల్ ఖిలాసే ఆయీ ఆవాజ్/ ధిల్లాన్, సెహగల్, షానవాజ్’ అంటూ ఎర్రకోట నుంచి ఒక నినాదం మిన్నుముట్టింది. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్చి కూర్చిన ఉద్దండులైన నెహ్రూ వంటి న్యాయవాదులు వారి తరఫున వాదించారు. ముగ్గురికీ దేశ బహిష్కార శిక్ష విధించారు. స్వాతంత్ర్యం లభించాక, కొద్ది రోజుల్లోనే వారిని విడుదల చేశారు.

‘హిందూ రాష్ట్ర’ లక్ష్య సాధనకు కృషి చేస్తున్న కొందరు... గాంధీజీ హత్య కేసులో నిందితులయ్యారు. వారిని ఎర్రకోటలోనే ప్రత్యేక కోర్టులో విచారించారు. వీరికి ప్రతిగా మరో వర్గం ఉంది. ఆ వర్గంవారు 2000 డిసెంబర్ 22న ఎర్రకోటలోకి చొచ్చుకువచ్చారు. ఆ రోజు కోటలోకి రాగలిగిన ఇద్దరు లష్కర్–ఏ–తోయిబా ఉగ్రవాదులు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ఇద్దరు సైనికులు, ఒక పౌరుడు మరణించారు. భారతదేశంలో మత విభజన తేవడమే ఆ టెర్రరిస్టుల లక్ష్యం. ఇలా ఎర్రకోట చారిత్రక చిహ్నం స్థాయిని మించి ఎరుపెక్కింది. అదే సమయంలో, నైతిక శక్తి వాహికగా కూడా మారింది. కనీసం, 2047 ఆగస్టు 15న ఎర్రకోటపై 100వసారి పతాకావిష్కరణ జరుగుతున్నపుడు, ప్రసంగించే ప్రధాని అయినా, ‘స్వర్గం ఇక్కడే ఉంది! నా తోటి భారతీయులారా! ఇక్కడే ఉంది, ఇక్కడే ఉంది. మనం పరస్పరం ద్వేషించుకోం, దేనికీ భయపడం, కలసి మెలసి శాంతియుత జీవనం సాగిస్తున్నాం’ అని ప్రకటించగలుగుతారా’?

వ్యాసకర్త పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నర్

(‘ది హిందుస్థాన్ టైమ్స్’ సౌజన్యంతో)

క్లుప్తంగా...

టంగుటూరికి వైఎస్ జగన్ నివాళి

సాక్షి,అమరావతి: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. 'భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్ పాలకులతో పోరాడిన యోధుడు, మన ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. తుది శ్వాస వరకు ప్రజల కోసం జీవించిన ఆ మహనీయుడి జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాను' అంటూ శనివారం వైఎస్ జగన్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఆంధ్రకేసరి స్ఫూర్తితో విశాఖ ఉక్కును కాపాడుకుంటాం

- ప్రతినబూనిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో టంగుటూరి జయంతి కార్యక్రమం



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పించిన నేతలు

సాక్షి,అమరావతి: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, ఆయన ఆలోచనలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వైఎస్సార్‌సీపీ నాయకులు వ్యాఖ్యానించారు. అందుకు ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని, టంగుటూరి స్ఫూర్తితో విశాఖ ఉక్కును కాపాడుకుందామని ప్రతినబూనారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ టంగుటూరి సేవలను కొనియడారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో ఆంధ్రకేసరి ఆలోచనా విధానాలతో సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర పాల్గొన్నారు.

విశాఖ జైలుకు జీవిత ఖైదీ శ్రీకాంత్

ఆరిలోవ (విశాఖ): నెల్లూరు కేంద్ర కారాగారంలో జీవిత ఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్‌ను అధికారులు శనివారం విశాఖ కేంద్ర కారాగారానికి తరలించారు. ఇటీవల ఆయన పెరోల్‌పై బయటకు వచ్చి వివాదాస్పదంగా నిలిచిన విషయం తెలిసిందే. దీంతో కూటమి ప్రభుత్వం ఆయన పెరోల్‌ను రద్దుచేసి తిరిగి నెల్లూరు జైలుకు పంపింది. ఇదిలా ఉండగా శ్రీకాంత్‌ను అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌లో భాగంగా జైళ్ల శాఖ అధికారులు నెల్లూరు కారాగారం నుంచి విశాఖ కేంద్ర కారాగారానికి తరలించారు. నెల్లూరు నుంచి ఎస్కార్ట్ పార్టీ ఆయనను ఉదయం 6.30 గంటలకు తీసుకువచ్చి అప్పగించినట్లు జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ సాయిప్రవీణ్ తెలిపారు. శ్రీకాంత్ 2007 నుంచి నెల్లూరు జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. మొదటిసారి 2014లో పెరోల్ మంజూరైంది. ఆ సమయంలో ఆయన పరారై సుమారు నాలుగేళ్లపాటు బాహ్య ప్రపంచంలో గడిపాడు. 2018 నుంచి శిక్ష అనుభవిస్తున్నాడు. ఇప్పుడు మరోసారి ఆయనకు మంజూరైన పెరోల్ వివాదంగా మారి కూటమి ప్రభుత్వం అభాసుపాలు కావడానికి దారితీసింది.

పోలీసుల అదుపులో శ్రీకాంత్ సోదరుడు సహా నలుగురు!

సాక్షి టాస్క్‌ఫోర్స్: నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో జీవిత ఖైదు అనుభవిస్తూ పెరోల్‌పై బయటకొచ్చిన రౌడీషీటర్ అవిలెలి శ్రీకాంత్ తన ప్రేయసి నిడిగుంట అరుణతో కలసి సాగించిన వ్యవహారాలు ఇంకా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. అరుణను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు రౌడీషీటర్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతోపాటు అతనితో పరిచయం ఉన్న వారిపైనా దృష్టి పెట్టారు. శ్రీకాంత్ జైలులో ఉన్న సమయంలో ఎవరితో కలసి మాట్లాడాడు. వారు బయటకు వచ్చిన తరువాత వారి ద్వారా ఎలాంటి సహాయం పొందాడనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం రౌడీషీటర్ శ్రీకాంత్ సోదరుడుతో పాటు మరో ముగ్గురిని బెంగళూరు ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. 2019లో సూళ్లూరుపేటలో జరిగిన ఓ వ్యక్తి హత్య కేసులో శ్రీకాంత్‌తోపాటు అతనికి సహకరించిన పలువుర్ని గుర్తించినట్టు తెలుస్తోంది.

రంగా విగ్రహాలకు అవమానం

కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో విగ్రహాలకు పేడపూసిన దుండగులు

- క్షీరాభిషేకం చేసి శుద్ధి చేసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలు
- కవ్వింపు చర్యలకు దిగిన కూటమి కార్యకర్తలు
- నిందితుల్ని తక్షణం అరెస్టు చేయకపోతే ఆమరణ దీక్ష చేస్తానన్న డీఎన్నార్

కైకలూరు/కలిదిండి: ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో దివంగత ఎమ్మెల్యే, కాపు నేత వంగవీటి మోహనరంగా విగ్రహాలకు అవమానం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి మాస్కులు ధరించిన ఇద్దరు దుండగులు కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో రంగా విగ్రహాలకు పేడపూసి అవమానించారు. పోలీసులు సేకరించిన సీసీ టీవీ ఫుటేజీలలో ఈ దృశ్యాలు నమోదయ్యాయి. కలిదిండి మూడు కూడళ్ల సెంటర్‌లో రంగా విగ్రహం వద్ద శుక్రవారం సినీ నటుడు చిరంజీవి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. శనివారం ఉదయం రెండు ప్రాంతాల్లో విగ్రహాలకు పేడ ఉండటాన్ని గమనించిన రంగా అభిమానులు కోపంతో రగిలిపోయారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేశారు. నిందితుల్ని గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. సీసీటీవీ ఫుటేజీలను సేకరించి.. నిందితుల్ని గుర్తించేందుకు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సాయంతో దర్యాప్తు చేపట్టారు.

పథకం ప్రకారమే..

ముదినేపల్లి మండలం ఈడేపల్లిలో రెండు, కైకలూరు మండలం ఆలపాడులో ఒకచోట స్థాపించిన రంగా విగ్రహాలను ఆయన తనయుడు వంగవీటి రాధా ఆదివారం ఆవిష్కరించనున్నారు. కలిదిండి, సానారుద్రవరం గ్రామాల మీదుగానే ఆయన వెళ్లాల్సి ఉంది. అందుకే దుండగులు ఈ మార్గాన్ని ఎన్నుకున్నట్టు తెలుస్తోంది. సీసీ టీవీ ఫుటేజీల్లో ఈ దుశ్చర్యకు పాల్పడిన ఇద్దరూ 18 ఏళ్లలోపు వారిగా కనిపిస్తున్నారు. మాస్క్ పెట్టుకుని ఒక యువకుడు విగ్రహానికి పేడ పూయగా, తర్వాత మరో యువకుడు బైక్‌పై రావడంతో అతనితో కలిసి పరారయ్యాడు. రాధా రానుండటంతో పక్కా పథకం ప్రకారమే విగ్రహాలకు పేడ పూసినట్టు స్థానికులు భావిస్తున్నారు.

విగ్రహాలను శుద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు

దుండగుల దుశ్చర్యను తెలుసుకుని శనివారం రంగా విగ్రహాలను శుద్ధి చేసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై కూటమి కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగారు. వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శనివారం కలిదిండిలోని రంగా విగ్రహం వద్దకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో వచ్చారు. రంగా



కలిదిండి సెంటర్‌లో రంగా విగ్రహానికి పూసిన పేడ

విగ్రహానికి క్షీరాభిషేకం చేయడానికి సిద్ధమవుతున్న సమయంలో కూటమి పార్టీకి చెందిన వ్యక్తులు డీజే వ్యాన్‌ను పెద్ద శబ్దంతో విగ్రహం వైపు తిప్పారు. అక్కడితో ఆగకుండా కూటమి కార్యకర్తలు బైక్‌లపై నినాదాలు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో డీఎన్నార్ సీఐ రవికుమార్‌కు ఫిర్యాదుచేశారు. కూటమి కార్యకర్తల కవ్వింపు చర్యలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా డీఎన్నార్ మాట్లాడుతూ..



కలిదిండి సెంటర్‌లో రంగా విగ్రహానికి అర్ధరాత్రి పేడ పూయడానికి వచ్చిన ఆగంతకుడి సీసీ టీవీ ఫుటేజీ

దుండగుల సమాచారమిస్తే బహుమతి

రంగా విగ్రహాలకు పేడ పూసిన దుండగుల సమాచారం చెబితే బహుమతి అందిస్తామని ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ శనివారం ప్రకటించారు. కలిదిండి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడానికే దుండగులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారని చెప్పారు.

నాలుగు రోజుల్లోగా దోషులను గుర్తించాలని, లేదంటే 3వేల మంది కార్యకర్తలతో కలిదిండిలో నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు.

ఎమ్మెల్యేను చుట్టుముట్టిన జనం

విగ్రహాలను అవమానించిన విషయం తెలుసుకున్న బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఘటనా స్థలాలను శనివారం పరిశీలించారు. దీంతో.. స్థానికులు ఆయనను చుట్టుముట్టారు. నిందితులను తక్షణమే పట్టుకోవాలని పట్టుబట్టారు. ఎమ్మెల్యే కామినేని ఐజీ జీవీజీ అశోక్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆంధ్రా–తెలంగాణ రాధా, రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కాళ్లపాలెం బుజ్జి మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కాగా.. సీఎం చంద్రబాబు కార్యాలయం 'ఎక్స్' వేదికగా స్పందించింది. ఈ ఘటనను సీఎం చంద్రబాబు తీవ్రంగా ఖండించారని, దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని పేర్కొంది.

కూటమి ఎమ్మెల్యేలు, నేతలకు దోపిడీ అధికారం

మీడియాతో శాసన మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ



మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ
చిత్రంలో వరదు కల్యాణి, కుంభా రవిబాబు

సాక్షి, విశాఖపట్నం: ''కూటమి ప్రభుత్వం మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు విచ్చలవిడిగా దోపిడీలు, దౌర్జన్యాలు చేసుకోమని పట్టా రాసిచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేల మీదే అవినీతి ఆరోపణలు వస్తున్నా చీమ కుట్టినట్టైనా లేకపోవడం దారుణం. కూటమి నేతల భూకబ్జాలను వైఎస్సార్‌సీపీ ఆధారాలతో సహా బయటపెడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు.''అని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ లాసన్స్‌బే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం బొత్స మీడియాతో మాట్లాడారు. 15 నెలల పాలనలో 16 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రధాని మోదీతో ఒక్కసారైనా ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కలిసొచ్చే కార్మిక సంఘాలు, పార్టీలతో కలిసి వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ను అమ్ముతామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఇప్పుడు ఢిల్లీలో ఏం చేస్తున్నారు..?'' అని బొత్స ప్రశ్నించారు. ''ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానిని కలుద్దామంటే అందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ నెల 30న విశాఖలో నిర్వహించనున్న జనసేన సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్టీ విధానం ఏమిటో చెప్పాలి'' అని బొత్స డిమాండ్ చేశారు. ''దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై పోరాటానికి వైఎస్సార్‌సీపీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. సమావేశంలో ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, కుంభా రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

దెందులూరులో పేట్రేగుతున్న పచ్చమూకలు

- మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిపై టీడీపీ కూటమి వేధింపులు
- ఎమ్మెల్యే చింతమనేని డైరెక్షన్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు



ఇటీవల అబ్బయ్య చౌదరి ఇంటి మీదకి దూసుకు వచ్చిన టీడీపీ శ్రేణులను వారిస్తున్న పోలీసులు

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఏలూరు జిల్లా దెందులూరులో పచ్చమూకల దౌర్జన్యకాండ శృతిమించుతోంది. నిన్న మొన్నటి వరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడ్డ టీడీపీ కూటమి నేతలు తాజాగా వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని టార్గెట్ చేసి పేట్రేగిపోతున్నారు. కొల్లేరు రైతుల ముసుగులో టీడీపీ శ్రేణులే రగడ సృష్టిస్తున్నారు. రెండ్రోజుల క్రితం పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని అబ్బయ్యచౌదరి ఇంటి వద్ద చేసిన రభసే ఇందుకు ఉదా హరణ. కానీ, పోలీసులు మాత్రం 15 మంది వైఎస్సార్‌సీపీ శ్రేణులపైనే ఎదురు కేసులు పెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నిస్సిగ్గుగా అమలుచేస్తున్నారు.

టీడీపీ శ్రేణుల కవ్వింపు చర్యలు..

నిజానికి.. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అరాచకానికి శ్రీకారం చుట్టారు. గతంలో కొల్లేరు రైతులకు అబ్బయ్య చౌదరి కుటుంబం డబ్బులు ఎగ్గొట్టిందని, వాటిని వెంటనే చెల్లించాలని చింతమనేని డిమాండ్ చేశారు. దీని కొనసాగింపుగా కొల్లేరు రైతులతో అబ్బయ్య చౌదరి ఇంటి వద్ద తరచూ ఆందోళనలు చేయిస్తున్నారు. తాజాగా.. అబ్బయ్య చౌదరి సొంత వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్, కోకో పంట కోయడాన్ని టీడీపీ కేడర్ అడ్డుకుని విధ్వంసం సృష్టించింది. స్థానిక సీఐ మొదలుకుని ఎస్పీ వరకు అబ్బయ్య చౌదరి పలుమార్లు ఫిర్యాదులు కూడా చేశారు. ఈ నేపథ్యంలో.. గురువారం అబ్బయ్య చౌదరి నాలుగు మండలాల నాయకులతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే.. టీడీపీ కేడర్ కూడా కవ్వించేందుకు అదేరోజు మాజీ ఎమ్మెల్యే ఇల్లు ముట్టడికి పిలుపునిచ్చింది. సెక్షన్–30 యాక్ట్ అమలులో ఉంది, ఆందోళనలు కుదరదని పోలీసులు ప్రకటించినప్పటికీ వందలాది మంది టీడీపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇంటి వద్దకు దూసుకొచ్చి రెచ్చిపోయారు. దీంతో.. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. పోలీసులు మాత్రం తమ విధులకు ఆటంకం కలిగించారని హెడ్‌కానిస్టేబుల్ ఫిర్యాదుతో వైఎస్సార్‌సీపీ శ్రేణులపైనే కేసులు నమోదుచేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, మాజీ ఎమ్మెల్యే సోదరులు చల్లగోళ్ళ ప్రదీప్, తేజ, ఉప్పలపాటి ప్రసాద్‌తోపాటు మరో 11 మందిపై కేసులు పెట్టారు. ఇదిలా ఉంటే.. టీడీపీ వీరంగం తర్వాత జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. అబ్బయ్య చౌదరిని పరామర్శించడానికి శుక్రవారం వచ్చిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నేతలు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు.

కక్షసాధింపులకే లిక్కర్ స్కాం సృష్టి

మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆగ్రహం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: చంద్రబాబు తన పాలనా వైఫల్యాలు, దుర్మార్గాల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి లేని లిక్కర్ స్కాంను సృష్టించారని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మండిపడ్డారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గంగాధర్ నెల్లూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మితో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కక్షసాధింపుల కోసమే లిక్కర్ పేరుతో బేతాళ కథను సృష్టించి తప్పుడు కేసులు పెడుతూ వైఎస్సార్ సీపీ నేతలను, మచ్చలేని రిటైర్డ్ అధికారులను అరెస్టు చేసి పైశాచికానందం పొందుతున్నారని నారాయణస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..!

76 ఏళ్ల వయసులో అనారోగ్యంతో ఉన్న నాపై కూడా చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. వృద్ధాప్యం, అనారోగ్యం వల్లే గత ఏడాది ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్నా. ఇలాంటి పరిస్థితుల్లోనూ నిన్న సిట్ వాళ్లు వచ్చి దర్యాప్తు పేరిట ఇబ్బంది పెట్టే యత్నం చేశారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలిచ్చా. ఐదేళ్లు ఎక్సైజ్ శాఖ మంత్రిగా చేశా. అన్నీ పారదర్శకంగానే జరిగాయని, ఎక్కడా అవకతవకలకు తావులేదని నేను చెప్పా. కానీ నాపైన ఉన్నవారే అన్ని నిర్ణయాలూ చేశారని నేను చెప్పినట్టు ఎల్లోమీడియాలో అబద్ధపు కథనాలు రాశారు. నా ఇంటికి సిట్ బృందం వచ్చినప్పటి నుంచి నన్ను అరెస్ట్ చేస్తున్నారని, మా ఇంట్లో ఉన్న డబ్బును లెక్కిస్తున్నారని, ఏదో స్వాధీనం చేసుకుంటున్నారంటూ గంట గంటకూ విద్వేషపూరిత బ్రేకింగ్‌లు, స్క్రోలింగ్‌లు వేశారు. నాపైన ఎప్పుడూ ఎటువంటి ఆరోపణలూ



లేవు. సిట్‌వాళ్లు కొత్తగా కనిపెట్టిందేమీ లేదు. అయినా ఎల్లో మీడియా కథనాలు రాస్తోంది. వాటినే సిట్ చార్జిషీట్లలో పేర్కొనడం చూస్తున్నాం. ఈ లిక్కర్ వ్యవహారం ఓ అక్రమ కేసని తేల్చిచెప్పడానికి ఇంతకన్నా రుజువులు అనవసరం.

నాకు ల్యాప్‌ట్యాప్ వాడకమే తెలియదు..

నాకు ల్యాప్‌ట్యాప్ లేదు. అయినా సిట్ వాళ్లు ల్యాప్‌ట్యాప్ స్వాధీనం చేసుకున్నట్టు ఎల్లో మీడియా తప్పుడు రాతలు రాసింది. నాకు ల్యాప్‌ట్యాప్ వాడడం కూడా తెలియదు. లేని ల్యాప్‌ట్యాప్‌ను ఎలా స్వాధీనం చేసుకుంటారు? సిట్ వాళ్లు నా ఫోన్ను తీసుకున్నారని కూడా రాశారు. ఫోన్ తీసుకుని వారేం చేస్తారు? ఏదో జరుగుతుందని ప్రజలను నమ్మించేందుకు ఎల్లోమీడియా, టీడీపీ పడరాని పాట్లు పడుతున్నాయి. మా ప్రభుత్వంలో లిక్కర్ వినియోగాన్ని తగ్గించాం. ప్రభుత్వ షాపులుపెట్టి మాఫియాను అరికట్టాం. పారదర్శకంగా మద్యం పాలసీని అమలు చేశాం. ఫలితంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, 2014–19తో పోలిస్తే పెరిగింది. మద్యం దుకాణాలను ప్రభుత్వమే లాభాపేక్ష లేకుండా నడిపినప్పుడు అక్రమాలకు తావెక్కడ? మాపై చేస్తున్నవన్నీ తప్పుడు ఆరోపణలే. 2014–19 మధ్య చంద్రబాబు హయాంలో మద్యంలో భారీ అవినీతికి పాల్పడ్డారు. ఇప్పుడు కూడా మద్యం పాలసీ పేరిట దోచుకుతింటున్నారు. 2014–19 మధ్య చంద్రబాబు ప్రివిలేజ్ ఫీజులను రద్దుచేసి, అధికార దుర్వినియోగం చేసి, రూ.5 వేల కోట్లకు పైగా ప్రభుత్వానికి నష్టం చేకూర్చారు. దీనిపై మా ప్రభుత్వ హయాంలో కేసూ నమోదైంది. ఆ కేసులో చంద్రబాబు బెయిల్‌పై ఉన్నారు. దాన్ని కప్పిపుచ్చడానికి మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

ఆరోపణలు నిరూపిస్తే విషం తాగి చనిపోతా

మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు నారాయణమూర్తి సమాధానాలిచ్చారు. ''ఎవరి దగ్గరైనా డబ్బు తీసుకుని పనులు చేసిపెట్టినట్టు నిరూపిస్తే విషం తాగి చనిపోతాను. లిక్కర్ పాలసీలో ఏం తప్పు జరిగిందని అప్రూవర్‌గా మారాలి? దళిత, బలహీనవర్గానికి చెందిన నాయకుడినైనే నా వ్యక్తిత్వాన్ని హననం చేసేలా తప్పుడు కథనాలు రాశారు. నా ఇంట్లో 8 కోట్ల రూపాయలు సిట్ అధికారులు లెక్కించి తీసుకుపోయారంటూ ఎలా ఎల్లో మీడియాలో స్క్రోలింగ్‌లు వేశారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నారని రాశారు. ఇది సమంజసమా? అన్ని అర్హతలు ఉన్న దివ్యాంగుల పెన్షన్ల లోనూ కోతలు పెడుతున్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. దీనిలో కేవలం అయిదు కేటగిరిలకే ఎందుకు పరిమితం చేశారు? వీటిపై మాట్లాడితే పోలీస్ వ్యవస్థను ఉపయోగించి వేధిస్తున్నారు. చివరికి జిల్లా కలెక్టర్ వద్దకు సమస్యలపై వెళ్ళినా ఏ పార్టీ అని రాస్తున్నారు.'' అని నారాయణ స్వామి ధ్వజమెత్తారు.

టీడీపీ 'ప్రేమఖైదీ'!

రూ.2కోట్ల డీల్ వెనుక పెరోల్‌తోపాటు సంక్రాంతికి విడుదలకూ కుట్ర

- హోంమంత్రి పేషీలో చక్రం తిప్పిన టీడీపీ నెల్లూరు ఎమ్మెల్యే
- దశాబ్దకాలంపైగా శ్రీకాంత్ సైన్యంతోనే ప్రజాప్రతినిధి దందాలు, సెటిల్‌మెంట్లు
- పోలీస్ నిఘావర్గాల విచారణలో విస్తుపోయే వాస్తవాలు



సాక్షి, టాస్క్‌ఫోర్స్: నెల్లూరు సెంట్రల్ జైల్లో జీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్ వెనుక భారీ డీల్ నడిచింది. దశాబ్దకాలం పైగా శ్రీకాంత్ సైన్యంతో నెల్లూరును నేరమయం చేసిన ఓ టీడీపీ ప్రజాప్రతినిధి పెరోల్ ద్వారా అతడిని బయటకు రప్పించేందుకు వ్యవహారం నడిపించాడని పోలీస్ నిఘా వర్గాల విచారణలో తేలినట్టు జోరుగా ప్రచారం సాగుతోంది. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ నాలుగు జిల్లాల్లో తన నేరసామ్రాజ్యాన్ని విస్తరించాడు. వంద మందికిపైగా సైన్యాన్ని కూడగట్టుకున్నాడు. వారి ద్వారానే సెటిల్‌మెంట్లు, దందాలు, బెదిరింపులు, చేయిస్తున్నాడని పోలీస్‌శాఖ విచారణలో తేలింది. నెల్లూరుకు చెందిన ప్రజాప్రతినిధి కనుసన్నల్లో శ్రీకాంత్ అతని సైన్యం నడుస్తున్నట్టు తేటతెల్లమైంది. నెల్లూరులో జరిగే సెటిల్‌మెంట్లు, సింగిల్ నంబర్ల ఆట, బెట్టింగ్, ఆర్థిక నేరాలు అన్నింటినీ అతని ద్వారానే నడిపిస్తూ నగరంలో ప్రజాప్రతినిధితో పెట్టుకుంటే నూకలు చెల్లినట్లే అనే భయాన్ని కలిగించినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఫలితంగా దశాబ్దకాలంగా నెల్లూరులో ఆ ప్రజాప్రతినిధిని చూస్తేనే నగరవాసులు వణికిపోయే పరిస్థితి నెలకొంది.

ఇద్దరు ఎమ్మెల్యేల సిఫార్సులతోనే..

శ్రీకాంత్ పెరోల్ విషయంలో సిఫార్సు లెటర్లు ఇచ్చినా రిజెక్ట్ చేశారంటూ ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నప్పటికీ వారి ఒత్తిడి, హోంమంత్రి అండతో హోంశాఖ పెరోల్ ఉత్తర్వులు ఇచ్చిందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. శ్రీకాంత్‌ను బయటకు రప్పించి మరిన్ని సెటిల్‌మెంట్లతో ప్రజాధనాన్ని దోచేసేందుకు పెరోల్ అస్త్రాన్ని బయటకు తీశారు. అధికారులు అడ్డుపడడంతో కీలక మంత్రికి రూ.2 కోట్ల డీల్ కుదిర్చారన్న ప్రచారం ఉంది. ఆ డబ్బుతోనే పెరోల్‌తోపాటు వచ్చే ఏడాది జనవరిలో సత్ప్రవర్తన కింద విడుదలయ్యే ఖైదీల జాబితాలో శ్రీకాంత్ పేరు చేర్చేలా ఒప్పందం చేసుకున్నారనే ప్రచారం సాగుతోంది.


అరుణ వ్యవహారంతోనే వెలుగులోకి..

ఇటీవల పెరోల్‌లో బయటకు వచ్చిన శ్రీకాంత్ తన సన్నిహితురాలు అరుణనురౌడీ సామ్రాజ్యానికి రాణిని చేసేందుకు తన సైన్యంతో సమావేశం పెట్టడం వల్లే అతని పెరోల్ వ్యవహారం లీకై నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆస్పత్రిలో శ్రీకాంత్‌తో అరుణ సన్నిహితంగా ఉన్న వీడియోలూ అతని సైన్యాధిపతి తీసినవేనని తెలుస్తోంది. ఎక్కడ తమ ఆధిపత్యం పోతుందోనని ఆ సైన్యాధిపతి లీకులు ఇచ్చారనే ప్రచారం ఉంది. ఈ వ్యవహారం ఎల్లో మీడియా వైఎస్సార్‌సీపీకి అంటగట్టేలా చేసిన యత్నాలు బూమ్‌రాంగ్ కావడంతో ప్రభుత్వం ఇరుకున పడింది. ఇదే అదనుగా కూటమిలోని ప్రజాప్రతినిధి వ్యతిరేక వర్గం ఎల్లో మీడియాలో ఓ వర్గాన్ని ప్రోత్సహించి వ్యవహారాన్ని బజారులో పెట్టేలా చేశారనే ప్రచారం తీవ్రంగా జరుగుతోంది.

శ్రీకాంత్ పెరోల్‌కు సిఫార్సు లేఖ ఇచ్చిన మాట వాస్తవమే

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు సిటీ: నెల్లూరు కేంద్ర కారాగారంలో జీవిత ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్‌కు తాను సిఫార్సు లేఖ ఇచ్చిన మాట వాస్తవమేనని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒప్పుకున్నారు. శనివారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకాంత్ పెరోల్ కోసం తనతో పాటు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ కూడా లేఖ ఇచ్చారని చెప్పారు. తమ లేఖల్ని జూన్ 16న రిజెక్ట్ చేసిన అధికారులు



పెరోల్ ఇవ్వలేమని చెప్పారన్నారు. జూలై 30న హోంశాఖ మంత్రి కార్యాలయం నుంచి పెరోల్‌కు అనుమతి ఇచ్చిందన్నారు. పెరోల్ విషయంలో తమకేం సంబంధం లేదన్నారు. ఇకపై తాను బతికుండగా పెరోల్ కోసం సిఫార్సు లెటర్లు ఇవ్వనని చెప్పారు. ఇది తనకు గుణపాఠం లాంటిదన్నారు. గత ప్రభుత్వంలో కూడా శ్రీకాంత్ పెరోల్‌కు సిఫార్సు లెటర్లు ఇచ్చానని అన్నారు. లేఖలు ఇవ్వడం సాధారణమన్నారు. అధికారులు నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.


దివ్యాంగుల పెన్షన్లపై బాబు సర్కార్ కర్కశత్వం

- మేరుగు నాగార్జున విమర్శ
- రేపటి గ్రీవెన్స్‌లో అధికారులతో చర్చిస్తామని ఉద్ఘాటన



సాక్షి, అమరావతి: దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వం జాలి, దయ లేకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, వెరిఫికేషన్ పేరుతో లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటించి వారి పొట్టకొడుతోందని వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ''అన్ని అర్హతలు ఉన్నా, దివ్యాంగుల పట్ల మానవత్వం లేకుండా వారి పెన్షన్లను ఉద్దేశపూర్వకంగా తొలగించడం దారుణం. దివ్యాంగుల పోరాటానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాలపై అధికారులతో మాట్లాడతారు. పార్టీ జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు అందిస్తారు. పింఛన్లు తీసేయలేదని చెప్పే కూటమి నాయకులు అదే నిజమని ఆధారాలతో నిరూపించాలి. గడిచిన 14 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఏకంగా 5 లక్షలకు పైగా పింఛన్లు తీసేసింది. 2014–19 మధ్య సీఎం చంద్రబాబు కేవలం 30 లక్షల పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 66 లక్షలకు పైగా పింఛన్లు పంపిణీ చేసి రికార్డు సృష్టించింది. వారం రోజులుగా పింఛన్లు తొలగిస్తున్నారనే బాధతో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా, ఈ ప్రభుత్వం మనసు కరగడం లేదు. బాపట్ల జిల్లాలో రెండు కాళ్లు లేని దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య, ఆ జిల్లాలో 3,860 దివ్యాంగుల పింఛన్లు తొలగించారని వారి తరఫున నిరసనకు దిగాడు. ఆర్డీవోకి వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన రామయ్యను పోలీసులు ఈడ్చుకుని వెళ్లి ఆస్పత్రిలో పడేశారు. వారికి అండగా నిలబడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు వెళితే 15 మంది మీద కేసులు పెట్టించారు'' అని పేర్కొన్నారు. ఇంతకన్నా దిగజారుడుతనం ఇంకోటి ఉండదని అన్నారు. పింఛన్ల తొలగింపుపై బహిరంగ చర్చకు కూటమి నాయకులు సిద్ధమా? అంటూ సవాలు విసిరారు. తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలని నాగార్జున డిమాండ్ చేశారు.

దేశంలో తొలి హైడ్రోజన్ రైలు సిద్ధం



సాక్షి, చెన్నై: దేశంలో తొలి హైడ్రోజన్ రైలును చెన్నై పెరంబూర్ ఐసీఎఫ్ రూపొందించింది. దీన్ని శనివారం సాయంత్రం ఢిల్లీకి పంపించినట్లు సమాచారం. 1200 హార్స్ పవర్‌తో కూడిన ఈ రైలుకు సంబంధించిన సమగ్ర వివరాలను రైల్వేశాఖ మంత్రి అశ్వినికుమార్ ఆదివారం వెల్లడిస్తారని తెలిసింది. ఇది రైల్వే సాంకేతిక చరిత్రలో ఓ కొత్త అధ్యాయం కానున్నట్లు సమాచారం.

అమెరికాకు తపాలా సర్వీసులు తాత్కాలికంగా బంద్

- ఈ నెల 25 నుంచే అమల్లోకి..
- 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ పంపొచ్చు
- అవి మినహా ఇతర పార్సిళ్ల బుకింగ్‌లు నిలిపివేత
- తపాలా శాఖ ప్రకటన

న్యూఢిల్లీ: అమెరికాకు కొన్ని రకాల తపాలా సేవలను ఈ నెల 25వ తేదీ నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు భారత తపాలా శాఖ ప్రకటించింది. పన్ను నిబంధనల్లో అమెరికా ప్రభుత్వం మార్పులు చేయడమే ఇందుకు కారణమని వెల్లడించింది. ప్రధానంగా పార్సిల్ సేవలను నిలిపివేయనున్నట్లు పేర్కొంది. 800 డాలర్ల వరకు విలువైన వస్తువులపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరిస్తున్నట్లు అమెరికా సర్కార్ జూలై 30న ఉత్తర్వు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆగస్టు 29 నుంచి అమల్లోకి తీసుకొస్తామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో అమెరికాకు పంపించే అన్ని రకాల పోస్టల్ ఐటమ్స్‌పై వాటి విలువతో సంబంధం లేకుండా ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) టారిఫ్ ఫ్రేమ్‌వర్క్ కింద కస్టమ్స్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. 100 డాలర్ల దాకా విలువైన బహుమతులపై ఎలాంటి పన్ను ఉండదు. యూఎస్ కస్టమ్స్ విభాగం నుంచి అనుమతి పొందినవారు పోస్టల్ షిప్‌మెంట్స్‌పై పన్ను వసూలు చేసి, అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు ఈ నెల 25 నుంచి అమెరికాకు పోస్టల్ పార్సిళ్లను పంపించడం ఆపేస్తున్నట్లు విమానయాన సంస్థలు ప్రకటించాయి. తపాలా శాఖ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 100 డాలర్ల దాకా విలువైన లేఖలు, డాక్యుమెంట్లు, గిఫ్ట్ ఐటమ్స్ మినహా ఇతర పార్సిళ్ల బుకింగ్‌ను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. పార్సిళ్లను అమెరికాకు పంపడానికి ఇప్పటికే సొమ్ము చెల్లించినవారు రీఫండ్ పొందవచ్చని సూచించింది. ఆయా పార్సిళ్లను తిరిగి పొందాలని పేర్కొంది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని ఒక ప్రకటనలో వివరించింది. అమెరికాకు అన్ని రకాల పోస్టల్ సేవలను సాధ్యమైనంత త్వరగా పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేసింది. అమెరికా పన్ను నిబంధనల్లో మార్పుల కారణంగా భారత్‌తోపాటు స్కాండినేవియా, ఆస్ట్రియా, ఫ్రాన్స్, బెల్జియం తదితర దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆయా దేశాలు అమెరికాకు పార్సిల్ డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన తర్వాత విదేశాలపై టారిఫ్‌ల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇండియా సహా పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. ఇందులో భాగంగానే పోస్టల్ సేవలపై పన్నురహిత మినహాయింపులను ఉపసంహరించారు.

ఇబ్బందైతే కొనకండి!

చమురు ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్‌కు తెగేసి చెప్పిన విదేశాంగ మంత్రి జైశంకర్

- స్వప్రయోజనాలతో కూడిన అధికారిక వ్యాపారం మీది!
- మాది వ్యాపారమంటారా?
- ట్రంప్ విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరం
- ముందు సొంతిల్లు దిద్దుకోండి
- అమెరికాకు పదునైన చురకలు


జైశంకర్

న్యూఢిల్లీ: భారత్ నుంచి ముడి చమురు సహా పలు రకాల శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనడం మీకు ఇబ్బంది అనుకుంటే అస్సలు కొనొద్దని ట్రంప్ సర్కార్‌కు భారత విదేశాగ మంత్రి జైశంకర్ తెగేసి చెప్పారు. ట్రంప్ పాలనాయంత్రాంగం అనుక్షణం స్వప్రయోజనాలతో వాణిజ్యంచేస్తూ భారత్ సైతం అదేపనిచేస్తుంటే తప్పుబట్టడం హాస్యాస్పదంగా ఉందని జైశంకర్ వ్యాఖ్యానించారు. పలుదేశాలపై ఎడాపెడా పన్నుల పిడిగుద్దులు కురిపించే ట్రంప్ అవలంభించే విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరంగా తయారైందని ఎద్దేవాచేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో ఆయన అతిథిగా పాల్గొని పలు అంశాలపై నిర్మొహమాటంగా మాట్లాడారు. ''మా సరుకు కొనాలని మీపై ఒత్తిడి చేయట్లేదు కదా. మీరు భారతీయ చమురు ఉత్పత్తులను కొనకపోతే వేరే దేశాలు కొంటాయి. సరుకులను యూరప్ అమ్ముతుంది. అమెరికా కూడా అమ్ముతుంది. భారత్ సైతం అమ్ముతుంది. మావి వద్దనుకుంటే, సమస్య అనుకుంటే కొనకుంటే సరిపోతుందికదా''అని జైశంకర్ వ్యాఖ్యానించారు.'అమెరికా సంప్రదాయక విదేశాంగ విధానానికి ట్రంప్ తిలోదకాలిచ్చారు. ఏ దేశం గురించి ఆయన ఏం అనుకుంటున్నారో ఎవ్వరికీ తెలీదు. అసలు ట్రంప్ సారథ్యంలో అమెరికా విదేశాంగ విధానం అగమ్యగోచరంగా, అధ్వానంగా తయారైంది. ఇలాంటి విదేశాంగ విధానాన్ని, ఇంత బాహాటంగా అమలుచేసిన అమెరికా అధ్యక్షుడిని ప్రపంచం కనీవినీ ఎరుగదు. సొంత వ్యాపారం, వాణిజ్యం పెంచుకోవడంపైనే ట్రంప్ సర్కార్ దృష్టిపెడుతుందని అందరూ అంటారు. మరి అలాంటప్పుడు భారత్ వంటి దేశాలు రష్యా వంటి దేశాలతో వాణిజ్యం చేస్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏంటి?. మీరు చేస్తున్న పనిని వేరొకరు చేయొద్దనడం హాస్యాస్పదం. సొంతింటిని గాలికొదిలేసి పక్కింట్లో ఏం జరుగుతుందా అని ట్రంప్ యంత్రాంగం తొంగి చూస్తుంటే నవ్వొస్తోంది. ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి''అని ట్రంప్‌కు జైశంకర్ చురకటించారు.

మధ్యవర్తిత్వం ఉత్తిదే

''మేలో ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్, భారత్ యుద్ధంలో మునిగిపోకుండా తాను ఆపానని బీరాలు పలుకుతున్న ట్రంప్ మాటల్లో ఆవగింజంత అయినా నిజం లేదు. అసలు మధ్యవర్తిత్వాన్ని భారత్ ఏనాడూ ప్రోత్సహించలేదు. గతంలోనూ తగాదా తీర్చమని ఎవ్వరినీ పెద్ద మనిషిగా పిలవలేదు. 1970వ దశకం నుంచి చూసినా గత అర్ధశతాబ్దకాలంలో పాకిస్తాన్‌తో పొరపొచ్చాలకు సంబంధించి ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించకూడదని భారత్ ఏనాడో నిర్ణయించుకుంది''అని అన్నారు.

అన్నింట్లో వైఖరి సుస్పష్టం

''ప్రతి అంశానికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన విధానముంది. అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించినాసరే ఎలాంటి వాణిజ్య ఒప్పందాల్లోనైనా మన రైతుల ప్రయోజనాలే భారతప్రభుత్వానికి అత్యున్నతం. వ్యూహాత్మక వాణిజ్యం మొదలు రక్షణ, టారిఫ్‌లు, మధ్యవర్తిత్వం దాకా ప్రతి అంశంలో భారత్ స్వీయప్రయోజనాలకే విలువ ఇస్తుంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి సంబంధించి అమెరికా ప్రతినిధి బృందంతో ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. సాగు, డెయిరీ ఉత్పత్తుల విషయంలో రైతుల ప్రయోజనాలు, సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణకు భారత్ పట్టుబట్టడంతో ఈ అంశాల్లో ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోంది''అని జైశంకర్ అన్నారు. పన్నుల భారం మోపడంతో అమెరికా సత్సంబంధాలు సన్నగిల్లి కొత్తగా చైనాతో బంధం కాస్తంత బలపడిందన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. ''ఒక సందర్భాన్ని వేరొక సందర్భంతో పోల్చిచూసి తుది నిర్ణయానికి, అంచనాకు రావడం సబబు కాదు''అని వ్యాఖ్యానించారు.

2047 నాటికి

స్పేస్ లీడర్ ఇండియా

అంతరిక్ష ప్రయోగాల్లో మనకు తిరుగులేదు

- 'గగన్‌యాన్' మిషన్ వ్యోమగాముల ధీమా
- అంతరిక్ష ప్రయోగాల్లో భారత్‌కిక స్వర్ణయుగమే
- శుభాంశు భవిష్యవాణి



భారతీయ అంతరిక్ష స్టేషన్ నమూనా వద్ద వ్యోమగాములు అంగద్ ప్రతాప్, శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్, అజిత్ కృష్ణన్

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సిద్ధమవుతోంది. స్వదేశీ వ్యోమగాములను స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. 2027లో ఈ మానవసహిత యాత్ర చేపట్టే అవకాశం ఉంది. అంతకంటే ముందు గగన్‌యాన్ యాత్ర(జీ1)లో భాగంగా ఈ ఏడాది డిసెంబర్‌లో మానవరహిత టెస్టు ఫ్లైట్‌ను ప్రయోగించబోతున్నారు. వ్యోమమిత్ర హ్యూమనాయిడ్ రోబోను అంతరిక్షంలోకి పంపిస్తారు. మానవసహిత యాత్రకు అవసరమైన సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానం, భద్రతా ప్రమాణాలను పరీక్షించడమే జీ1 యాత్ర ఉద్దేశం. మానవసహిత గగన్‌యాన్ యాత్రకు నలుగురు వ్యోమగాములు శుభాంశు శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్ ఎంపికయ్యారు. ఇస్రో ఆధ్వర్యంలో వారికి ఇప్పటికే శిక్షణ ప్రారంభమైంది. శుభాంశు శుక్లా ఇటీవల అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్)కు వెళ్లొచ్చిన సంగతి తెలిసిందే. జాతీయ అంతరిక్ష దినం సందర్భంగా నలుగురు వ్యోమగాములు శనివారం సమావేశమయ్యారు. తమ అనుభవాలు పంచుకున్నారు. ఐఎస్ఎస్ నుంచి మన భూమిని దర్శించడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని శుభాంశు పేర్కొన్నారు. అది అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మానవులకు భూమి ఎంతో విలువైన గ్రహం అని అర్థమైందని చెప్పారు. ఐఎస్ఎస్ యాత్ర తనకు అతి పెద్ద పాఠమని, ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. గగన్‌యాన్ యాత్ర కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని వ్యాఖ్యానించారు. భారతదేశ అంతరిక్ష ప్రయోగాల్లో ఇదొక స్వర్ణయుగమని, ఇందులో తాను భాగస్వామి అవుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఒక వ్యోమగామి దృష్టి ఎల్లప్పుడూ సరిహద్దులకు అతీతంగా ఉంటుందని గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్ అన్నారు. అంతరిక్ష రంగంలో పనిచేసే వారు ఇతర గ్రహాలపై ఆవాసాలు, భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని వెల్లడించారు. అంతరిక్ష ప్రయోగాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయన్నారు. గగన్‌యాన్ మిషన్ అనేది ఎన్నో ఇతర మిషన్ల సమ్మేళనం అని వివరించారు. 2047 నాటికి ఇండియా 'స్పేస్ లీడర్'గా ఎదగడానికి ఈ యాత్ర దోహదపడుతుందన్నారు. మరో 20 ఏళ్లలో మనం అగ్రస్థానానికి చేరుకోవడం ఖాయమన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలపై అంగద్ ప్రతాప్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇతర దేశాల్లో ఎన్నో పెద్ద అవకాశాలు వచ్చినప్పటికీ వదులుకొని మన దేశం కోసం వారు పని చేస్తున్నారని కొనియాడారు.

మానవ సహిత యాత్రల్లో ముందడుగు

అంతరిక్ష కార్యకలాపాలు ఏవైనా సరే అవి మన భూమికి, మనుషులకు లబ్ధి చేకూర్చేలా ఉండాలని అజిత్ కృష్ణన్ అభిప్రాయపడ్డారు. అలా లేకపోతే అవి వ్యర్థమేనని ఉద్ఘాటించారు. మానవ సహిత అంతరిక్ష యాత్రల్లో భారత్ ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో భారత్ మరెన్నో గొప్ప విజయాలు సాధించడానికి స్పేస్ సైంటిస్టులు, వ్యోమగాములు కలిసికట్టుగా పని చేయాలన్నారు. గత ఐదేళ్లలో ఎంతో సాధించామని, చంద్రుడిపైకి వెళ్లామని, డాకింగ్ ప్రక్రియను విజయవంతం చేశామని గుర్తుచేశారు. స్పేస్ సెక్టార్‌లో ఎన్నో స్టార్టప్‌లు వస్తున్నాయని చెప్పారు. అంతరిక్షంలో మన పరుగులు చూసి ఇతర దేశాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యానించారు. మన రోడ్‌మ్యాప్-2047 చాలా బలంగా ఉందన్నారు. అంతరిక్ష ప్రయోగాల్లో మనం ఇప్పటిదాకా సాధించింది తక్కువేమీ కాదని బాలకృష్ణన్ నాయర్ పేర్కొన్నారు.

'ధర్మస్థల' ఫిర్యాదుదారు అరెస్ట్

మంగళూరు: కర్ణాటకలోని ధర్మస్థలలో రెండు దశాబ్దాల కాలంలో వందలాదిగా హత్యలు, అత్యాచారాలు జరిగాయని బాధితులను పాతిపెట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేసి సంచలనం రేపిన ఫిర్యాదీదారును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఇప్పటివరకు ముసుగు ధరించి సిట్ విచారణకు హాజరైన ఇతడిని మాజీ పారిశుద్ధ్య కార్మికుడు సీఎన్ చెన్నయ్యగా గుర్తించారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా చెన్నయ్యను 10 రోజుల సిట్ కస్టడీకి అనుమతించారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేపట్టామని అధికారులు తెలిపారు. ప్రణబ్ మహంతీ సారథ్యంలోని సిట్ బృందం శుక్రవారం రాత్రి చెన్నయ్యను సుదీర్ఘంగా విచారణ జరిపింది. అతడు చెప్పేదానికి, ఆధారాలకు పొంతన లేకపోవడంతో అరెస్ట్ చేసి, వైద్య పరీక్షలకు తీసుకెళ్లారు. 1995–2014 సంవత్సరాల్లో ధర్మస్థలలో శానిటేషన్ కార్మికుడిగా పనిచేసిన సమయంలో మహిళలు, బాలికలు సహా పలువురి మృతదేహాలను బలవంతంగా పూడ్చి పెట్టినట్లు ప్రకటించాడు. కొందరిపై అత్యాచారం జరిగిన ఆనవాళ్లు కూడా కనిపించాయని మేజిస్ట్రేట్ ఎదుట ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నాడు. తీవ్ర సంచలనం రేపిన ఈ ఆరోపణలపై విచారణకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. అతడు చూపించిన పలు ప్రాంతాల్లో చేపట్టిన తవ్వకాల్లో ఏవో కొన్ని ఎముకలే తప్ప అస్థిపంజరాలు బయటపడలేదు. చెన్నయ్య ప్రకటనలు అబద్ధాలని తేలితే తగు చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, తదుపరి దర్యాప్తు ఏ దిశగా చేపట్టాలో నిర్ణయించాల్సింది సిట్ మాత్రమేనని పేర్కొంది.


సోదాల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలు (ఇన్‌సెట్) ఎమ్మెల్యే వీరేంద్ర

కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే 'పప్పీ' అరెస్ట్

- ఆన్‌లైన్ బెట్టింగ్‌పై నిషేధం నేపథ్యంలో ఈడీ పలు చోట్ల సోదాలు
- రూ.12 కోట్ల నగదు, రూ. 6 కోట్ల బంగారు ఆభరణాలు స్వాధీనం

బెంగళూరు/న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర 'పప్పీ'(50)ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)అధికారులు శుక్రవారం రాత్రి సిక్కింలో అరెస్ట్ చేశారు. చిత్రదుర్గ శాసనసభ్యుడిగా ఉన్న పప్పీపై అక్రమ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ కేసు నమోదైందని ఈడీ వర్గాలు తెలిపాయి. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టాక్‌లో ఉన్న కేసినోను లీజుకు ఇచ్చే విషయం మాట్లాడేందుకు ఆయన అక్కడికి వెళ్లినట్లు పేర్కొన్నాయి. శుక్రవారం రాష్ట్రంలోని వీరేంద్ర పప్పీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టిన ఈడీ అధికారులు రూ.కోటి విలువైన విదేశీ కరెన్సీ సహా రూ.12 కోట్ల నగదును, రూ.6 కోట్ల బంగారు నగలు, 10 కిలోల వెండి వస్తువులు, నాలుగు వాహనాలను సీజ్ చేశారు. కర్ణాటకలోని చిత్రదుర్గ, హుబ్బళ్లి, బెంగళూరుతోపాటు రాజస్తాన్‌లోని జోథ్‌పూర్, సిక్కిం, ముంబై, గోవా తదితర 31 ప్రాంతాల్లో సోదాలను శనివారం పూర్తి చేశామని ఈడీ తెలిపింది. గోవాలోని వీరేంద్ర పప్పీకి సంబంధించిన ఐదు కేసినోలపై దాడులు జరిపాం. ఇవి కాకుండా, కింగ్ 567, రాజా567, పప్పీ003, రత్నా గేమింగ్ తదితర పేర్లతో వీరేంద్ర ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్లను నడుపుతున్నాడు. వీటిని ఇతడి సోదరుడు తిప్పేస్వామి దుబాయ్ కేంద్రంగా నడిపిస్తున్నాడు. వీరేంద్ర సోదరుడు కేసీ నాగరాజ్, కుమారుడు పృథ్వీ ఎన్ రాజ్‌ల ఇళ్ల నుంచి ఆస్తులకు సంబంధించిన పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నాం. మొత్తం 17 బ్యాంకు అకౌంట్లతోపాటు, 2 లాకర్లను సీజ్ చేశాం. చిత్రదుర్గలో 003 రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లతో ఉన్న విలాసవంతమైన వాహనాలపైనా దర్యాప్తు చేపట్టాం'అని ఈడీ వర్గాలు వెల్లడించాయి.

భారత్‌లో అమెరికా రాయబారిగా

ట్రంప్ విధేయుడు సెర్గియో

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వీరవిధేయుడిగా పేరున్న సెర్గియో గోర్(38) భారత్ రాయబారిగా నియమితులయ్యారు. ప్రస్తుతం వైట్‌హౌస్ పర్సనల్ డైరెక్టర్‌గా బాధ్యతల్లో ఉన్న సెర్గియో భారత్–అమెరికాల మధ్య 'టారిఫ్' ఉద్రిక్తతలు చోటుచేసుకున్న వేళ రాయబారిగా బాధ్యతలు చేపట్టనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల్లో ప్రత్యేక దూతగా కూడా గోర్ వ్యవహరిస్తారని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. 'భారత రిపబ్లిక్‌కు యూఎస్‌ఏ తదుపరి రాయబారిగా సెర్గియో గోర్‌ను నియమితులైనట్లు ప్రకటిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశానికి, నా అజెండాను నెరవేర్చడానికి అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో మాకు సహాయపడటానికి నేను పూర్తిగా విశ్వసించే వ్యక్తి ఉండటం చాలా అవసరం' అని తన సొంత సామాజిక మాధ్యమ 'ట్రూత్ సోషల్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. భారత్ ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్‌లను విధించడం, ఇటీవల వాణిజ్య చర్చలకు భారత్ వెళ్లాల్సిన బృందాన్ని సైతం అమెరికా ప్రభుత్వం రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంతో రెండు దేశాల సంబంధాల్లో తీవ్ర అగాధం ఏర్పడింది.

ట్రంప్‌కు సన్నిహితుడు

2024 అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రచారం కోసం ఏర్పాటైన రాజకీయ కార్యాచరణ కమిటీ ఎంపికలో గోర్ కీలకంగా ఉన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక చేపట్టిన కీలక రాజకీయ నియామకాల్లోనూ ఆయన ముఖ్య భూమిక పోషించారు. ట్రంప్, బిలియనీర్ మస్క్ మధ్య సంబంధాలు దెబ్బతినడం వెనుక గోర్ హస్తం ఉందంటూ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నాసా అధిపతి నియామకం విషయంలో మస్క్ ఇటీవల గోర్‌ను 'పాము' అంటూ దూషించారు కూడా. బైడెన్ హయాంలో భారత్‌లో రాయబారిగా నియమితులైన ఎరిక్ గార్సెట్టి జనవరిలో ట్రంప్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాజీనామా చేయడం తెల్సిందే. అప్పటి నుంచి ఆ పోస్టు ఖాళీగా ఉంది. గోర్ నియామకాన్ని సెనేట్ ఆమోదించాల్సి ఉంది. అప్పటి వరకు వైట్‌హౌస్ బాధ్యతల్లోనే ఆయన కొనసాగుతారు.



మారిన అమెరికా వైఖరి

సెర్గియో గోర్‌కు అప్పగించిన బాధ్యతలను చూస్తే భారత్ పట్ల మారిన అమెరికా వైఖరి అర్థమవుతోందని విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వల్ సిబల్ వ్యాఖ్యానించారు. గోర్ భారత రాయబారిగా ఉంటూనే దక్షిణ, మధ్య ఆసియాలోని పాకిస్తాన్ వంటి దేశాల రాయబారులతోనూ సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దక్షిణాసియాలోని వేర్వేరు దేశాలకు వేర్వే విధానాలన్న వైఖరిని అమెరికా వదిలేసినట్లు తెలుస్తోందన్నారు. ఇకపై భారత్–పాకిస్తాన్‌లను ఒకే గాటనకడుతూ అమెరికా తీసుకువచ్చిన కొత్త విధానంలో భాగంగానే గోర్‌కు కొత్త రకం బాధ్యతలను ట్రంప్ అప్పగించారని ఆయన విశ్లేషించారు. దౌత్య పరమైన ఎటువంటి అనుభవం లేని వ్యక్తి గోర్ అని విమర్శకులు అంటున్నారు.

ఒకప్పుడు డీజే

పూర్వపు సోవియెట్ రిపబ్లిక్‌గా ఉన్న ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో పుట్టిన గోర్ 1999లో కుటుంబంతోపాటు అమెరికాకు వలస వచ్చారు. వాషింగ్టన్‌లోని జార్జి వాషింగ్టన్ యూనివర్సిటీలో చదివారు. కొంతకాలం పెళ్లిళ్లలో డీజేగా పనిచేశారు. క్యాంపస్‌లో ఉండగానే రాజకీయాల వైపు మళ్లారు. ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్‌కు దగ్గరైన తర్వాత క్రమంగా ఈయన పలుకుబడి పెరిగిపోయింది.

రష్యాకు రెండు వారాల గడువిస్తున్నా: ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు రెండు వారాల అల్టిమేటం ఇచ్చారు. అప్పటి వరకు తగు రీతిలో స్పందించకుంటే రష్యాపై ఆంక్షలు విధించాలా లేదా సుంకాలతో బాదాలా అనేది నిర్ణయిస్తామని తెలిపారు. ఉక్రెయిన్‌లోని అమెరికాకు చెందిన ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీపై రష్యా క్షిపణి దాడి నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరిక జారీ చేయడం గమనార్హం. ఇటీవల అమెరికాలోని అలాస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయంటూ ప్రకటించిన ట్రంప్ తాజాగా ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రష్యా దాడితో తాను సంతోషంగా లేనని, పరిస్థితిని మరోసారి సమీక్షిస్తానని ట్రంప్ అన్నారు. తదుపరి చర్యలను రెండు వారాల్లో ప్రకటిస్తానని పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య సంక్షోభం తెలివితక్కువైంది. వారానికి 7 వేల మంది, అంతకంటే ఎక్కువ మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ పోరాటాన్ని ఆపాలనుకుంటున్నా, అయితే, ఇప్పుడది కష్టతరంగా మారింది'అని ట్రంప్ అన్నారు.


అంతరిక్ష రహస్యాలు ఛేదించాలి

- యువత వ్యోమగాములుగా మారాలి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

న్యూఢిల్లీ: అంతరిక్ష రహస్యాలు ఛేదించడమే లక్ష్యంగా మరింత లోతైన ప్రయోగాలకు సిద్ధం కావాలని స్పేస్ సైంటిస్టులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి ప్రయోగాలు మానవాళి భవిష్యత్తుకు ఉపకరిస్తాయని తెలిపారు. డీప్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. 'జాతీయ అంతరిక్ష దినం'సందర్భంగా మోదీ శుక్రవారం ఒక వీడియో విడుదల చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే అంతరిక్ష మిషన్ల కోసం ఇప్పటి నుంచే వ్యోమగాముల బృందాన్ని సిద్ధం చేస్తున్నామని, యువత ఇందులో భాగస్వాములు కావాలని సూచించారు. చంద్రుడిపైకి, అంగారకుడిపైకి చేరుకున్నామని, ఇకపై అంతరిక్షం లోతుల్లోకి వెళ్లాల్సి ఉందని అన్నారు. స్పేస్ సెక్టార్‌లో ఒక విజయం తర్వాత మరో విజయం సాధించడం మన దేశానికి, మన సైంటిస్టులకు సహజమైన అలవాటుగా మారిందని ప్రధానమంత్రి హర్షం వ్యక్తంచేశారు. మన విశ్వానికి సరిహద్దు అంటూ లేదని, మన ప్రయోగాల్లోనూ సరిహద్దులు ఉండకూడదని చెప్పారు. ఎలక్ట్రిక్ ప్రొపల్షన్, సెమీ-క్రయోజెనిక్ ఇంజన్ల వంటి అధునాతన సాంకేతికతను మనం సాధించామని తెలిపారు.

ఆ తీర్పు నా ఒక్కడిది కాదు

- సుప్రీం కోర్టు 'సల్వాజుడుం'తీర్పు విషయంలో అమిత్‌షాతో వాదించబోను
- విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ



న్యూఢిల్లీ: సాయుధ సల్వాజుడుం వ్యవస్థను సుప్రీం కోర్టు వ్యతిరేకించడం వల్లే నక్సలిజం ఇంకా ఉనికిలో ఉందని, దీనికి పరోక్షంగా సుదర్శన్‌రెడ్డి కారణమని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా చేసిన విమర్శలపై విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి విభేదించారు. శనివారం పీటీఐకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ''సిద్ధాంతాలకు అతీతంగా ప్రజలందరి ప్రాణాలు, ఆస్తులు కాపాడే హోం మంత్రి అమిత్ షాతో నేరుగా వాగ్వాదం పెట్టుకోదల్చుకోలేదు. 2011 డిసెంబర్‌లో సల్వాజుడుంను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగా ఆ తీర్పు కాపీని నేనే రాశాను. కానీ ఆ అభిప్రాయం నాది కాదు. అది సుప్రీంకోర్టు అభిప్రాయం. తీర్పు పూర్తిపాఠం అమిత్ షా చదవి ఉండకపోవచ్చు. అందుకే ఆయన నన్ను విమర్శిస్తున్నారు. 40 పేజీల ఆ తీర్పు మొత్తాన్నీ చదివితే సుప్రీంకోర్టు తీర్పు సారాంశం ఆయనకు ఖచ్చితంగా అవగతమవుతుంది. ఇంతకు మించి నేనేమీ చెప్పదల్చుకోలేదు. ఇంతటితో ఈ అంశంపై చర్చ ముగిస్తే బాగుంటుంది''అని సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. నక్సలిజాన్ని అంతంచేయాలనే ఏకైక లక్ష్యంతో ఆనాటి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గిరిజన యువతకు తుపాకులిచ్చి సల్వా జుడుం(కోయ కమెండోలు) పేరితో సాయుధ వ్యవస్థను అమలుచేయగా, ఇది చట్టవిరుద్ధమని ఈ సాయుధ పౌర మిలటరీ వ్యవస్థను వెంటనే నిర్వీర్యం చేయాలని సుప్రీంకోర్టు ఆనాడు చరిత్రాత్మక తీర్పు చెప్పింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నారు. దీంతో నక్సలిజం పట్ల సుదర్శన్ రెడ్డికి సానుభూతి ఉందని, అందుకే అలా తీర్పిచ్చారని అమిత్ షా శుక్రవారం ఆరోపించడం తెల్సిందే.

ప్రజాస్వామ్యంలో లోటు

''రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. సవాళ్లతో సతమతమవుతున్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తా. పార్లమెంట్‌లో సభ్యుల నిరసన కారణంగా సభా కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలగడం సహజం. నిరసన అనేది అత్యావశ్యకం. కానీ అదే పనిగా నిరసన తెలపడం అనేది సమస్యాత్మకంగా మారుతుంది. గతంలో వాణిజ్యలోటు గురించి జనం మాట్లాడుకునేవాళ్లు. ఇప్పుడు మన ప్రజాస్వామ్యంలో సైతం లోటు కన్పిస్తోంది. మొదట్నుంచీ భారత్ రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంగా పరిఢవిల్లినప్పటికీ నేడు కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి సందర్భాల్లో రాజ్యాంగంపై దాడి అనే అంశంపై ఖచ్చితంగా చర్చించాల్సిందే. ప్రజాస్వామ్యం అంటే వ్యక్తుల మధ్య పోటీ కాదు. సిద్ధాంతాల మధ్య పోటీ మాత్రమే. ఎప్పుడైనా సరే ప్రభుత్వం, విపక్షం మధ్య సఖ్యత చెడిపోకూడదు. జాతి ప్రయోజనాల దృష్ట్యా అది చాలా ముఖ్యం. విపక్షాలు ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్నుకోవడం నిజంగా నాకు దక్కిన గొప్ప గౌరవం. నా ఎంపిక అనేది మూడు అంశాలను స్పష్టంచేస్తుంది. ఒకటి వైవిధ్యం. విపక్షంలోని వివిధ పార్టీలు నన్ను ఎన్నుకున్నాయి. రెండో ఏకగ్రీవ ఎన్నిక. ఇక మూడోది దీటైన ఓటింగ్ సామర్థ్యం. ఒకరంగా విశ్లేషిస్తే దేశ జనాభాలో దాదాపు 63 శాతం జనాభాకు ఈ పార్టీలు ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. ఇంతకుమించిన గౌరవం ఏముంటుంది''అని ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. ''ఉపరాష్ట్రపతి పదవికి దేశంలో ఎలాంటి పోటీ లేకుండా ఎకగ్రీవంగా ఎన్నిక పూర్తవ్వాలి. కానీ రాజకీయాల్లో విబేధాలు సహజం. అందుకే అధికార, విపక్షాల మధ్య ఇలా పోటీ అనివార్యమైంది''అని అన్నారు. ''కులగణనకు మద్దతిస్తా. ఎందుకంటే ఎవరైతే వెనుకబడ్డారో, అభ్యున్నతికి నోచుకోలేదో వాళ్లను గుర్తించి ఎదిగేందుకు సాయపడాలంటే కులగణన చేయాల్సిందే''అని ఆయన వ్యాఖ్యానించారు.


జర్మనీతో పీ-75ఐ సబ్‌మెరీన్ ఒప్పందానికి కేంద్రం ఓకే

న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ 75 ఇండియా(పీ–75ఐ)కింద ఆరు అత్యాధునిక జలాంతర్గాములను సమకూర్చుకునేందుకు జర్మనీతో చర్చలు జరిపేందుకు రక్షణ శాఖకు అనుమతి మంజూరు చేసింది. జాతీయ భద్రతా విభాగం, రక్షణ శాఖ అధికారుల మధ్య జరిగిన భేటీ అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జర్మనీ సంస్థతో ఈ నెలాఖరులోనే చర్చలు మొదలయ్యే అవకాశాలున్నాయని సమాచారం. కొత్తగా సమకూర్చుకునే ఆరు సబ్‌మెరీన్లలో ఎయిర్ ఇండిపెండెంట్ పొపల్షన్(ఏఐపీ)వ్యవస్థలుంటాయి. దీనివల్ల ఈ జలాంతర్గాములు కనీసం మూడు వారాలపాటు నీటి అడుగునే ఉండే సామర్థ్యముంటుంది. జర్మనీ సంస్థతో సంప్రదింపులను 8 నెలల్లో పూర్తి చేసి, ఒప్పందం ప్రతిపాదనలను కేంద్రానికి పంపాలని రక్షణ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణ శాఖ, మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్(ఎండీఎల్)లు నిర్మించతలపెట్టిన తరువాతి తరం సబ్‌మెరీన్లకు ఏఐపీ సాంకేతికతే కీలకం. జర్మన్ సంస్థ నుంచి అందే ఈ సాంకేతికతతో దేశీయంగా సబ్‌మెరీన్లను డిజైన్ చేసుకుని, నిర్మించనున్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత వ్యూహాత్మక అవసరాల రీత్యా ఇటువంటి జలాంతర్గాముల అవసరం ఎంతో ఉందని నిపుణులు అంటున్నారు. వచ్చే పదేళ్లలో నేవీ నుంచి కనీసం పది పాతబడిన జలాంతర్గాములను విధుల నుంచి తప్పించే అవకాశముంది.



అక్రమ ఆస్తుల కేసులో శైలేంద్ర అరెస్టు

అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై పరిశ్రమలశాఖ డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ చల్లరపు శైలేంద్రకుమార్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. -8లో▸



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: ఎగువ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు 3,82,100 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 3,81,655 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుతం నీటి మట్టం 33.1400 టీఎంసీలు.

డీఎస్సీ ఎస్జీటీలో జిల్లా ఫస్ట్



తిరువూరు: మెగా డీఎస్సీలో ఎ.కొండూరు మండలం రేపూడి తండాకు చెందిన భూక్యా జాన్సన్ 100కు 95 మార్కులు సాధించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎస్జీటీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. జాన్సన్‌ను గ్రామస్తులు అభినందించారు.

న్యూస్‌రీల్


సెప్టెంబర్ 7న చంద్రగ్రహణం



8 ఉదయం ఆర్జిత సేవలు రద్దు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని కవాట బంధనం(తలుపులు మూసివేయడం) జరుగుతుందని దేవస్థాన వైదిక కమిటీ పేర్కొంది. 7వ తేదీ రాత్రి 9–56 గంటల నుంచి అర్ధరాత్రి 1.26 గంటల వరకు గ్రహణ కాలంగా పేర్కొన్నారు. చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని 7వ తేదీ మధ్యాహ్నం 3–30 గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు మల్లేశ్వర స్వామి వారి ఆలయం, ఇంద్రకీలాద్రిపై ఇతర ఉపాలయాల తలుపులు మూసివేస్తారన్నారు. 8వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి సంప్రోక్షణ, స్నపనాభిషేకం, అనంతరం అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఉదయం 8–30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారన్నారు. స్నపనాభిషేకాన్ని పురస్కరించుకుని 8వ తేదీ తెల్లవారుజామున సుప్రభాత సేవ, వస్త్ర సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతిహోమం, గణపతి హోమాలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 7–30 గంటలకు ప్రారంభం కావాల్సిన లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కల్యాణం, చండీహోమాలను గంట ఆలస్యంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

సముద్రంలోకి 3,75,125 క్యూసెక్కులు వరద



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి 3,75,125 క్యూసెక్కుల వరద సముద్రంలోకి వదిలివేస్తున్నారు. ఎగువ నుంచి బ్యారేజ్‌కు 3,92,920 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దీనిలో 3,75,125 క్యూసెక్కులు సముద్రంలోకి, మిగిలిన 17,795 క్యూసెక్కుల వరద డెల్టాలోని కాల్వలకు విడుదల చేశారు. శుక్రవారం రాత్రి నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు వరద తగ్గుముఖం పట్టింది.

ఉచిత బస్సులో ఘర్షణకు దిగిన మహిళలపై కేసు

జగ్గయ్యపేటఅర్బన్: ఉచిత బస్సులో సీటు కోసం సిగపట్లు పట్టుకున్న మహిళలపై జగ్గయ్యపేట పోలీసులు కేసు నమోదు చేశారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకంలో భాగంగా ఇటీవల ఎన్టీఆర్ జిల్లా విజయవాడ–జగ్గయ్యపేట రూటు బస్సులో సీటు విషయమై మహిళల మధ్య చెలరేగిన గొడవలో ఒకరినొకరు పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఎంత చెప్పినా వారు వినకపోవడంతో డ్రైవర్ నేరుగా బస్సును జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లాడు. జగ్గయ్యపేట పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన మేఘావత్ ఉషారాణి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుగంచిప్రోలుకు చెందిన బండారు ఆదిలక్ష్మి, తురకా లావణ్య అనే తల్లీకూతుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జి.రాజు శనివారం తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో అనుచితంగా ప్రవర్తించడంపై బీఎన్ఎస్ సెక్షన్ 3,126(2), ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడంపై 115(2), పబ్లిక్ న్యూసెన్స్ కింద 351(2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు తెలిపారు.

సింహశయన బుద్ధ ప్రాజెక్టు పూర్తికి సహకరించండి

మంత్రి దుర్గేష్‌ను కోరిన ఘంటసాల బౌద్ధ గురువు భంతే ధమ్మ ధజ థెరో



ఘంటసాల: ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఘంటసాల అభివృద్ధి చెందేందుకు చేపట్టిన సింహశయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను ఘంటసాలకు చెందిన బౌద్ధ గురువు భంతే ధమ్మ ధజ థెరో కోరారు. రాజమండ్రిలోని పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌ను భంతే ధమ్మ ధజ థెరో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యార్థులకు మానవ విలువలు, ఒత్తిడి లేని ధ్యానం, గొప్ప వ్యక్తిత్వ వికాసం, విద్య గురించి మంత్రితో చర్చించి పాఠశాలల్లో అమలు చేసేలా చూడాలని కోరినట్లు చెప్పారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిస్తానని మంత్రి చెప్పారన్నారు. బుద్ధ సర్క్యూట్‌లో భాగంగా ఘంటసాల ప్రాజెక్టును గోదావరి పుష్కరాల్లోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం శిక్షణకు సంబంధించిన కరపత్రాలను మంత్రితో అనుచరులకు అందించారు.

టీడీపీ బీజేపీ బాహాబాహీ

- పాతబస్తీలో టీడీపీ దోపిడీపై బీజేపీ తిరుగుబాటు
- బీజేపీ ఆటోస్టాండ్‌ను అడ్డుకున్న టీడీపీ నేత
- పార్కింగ్ పేరుతో అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న టీడీపీ నేతలు
- టీడీపీ అక్రమదందాకు మాజీ ఎమ్మెల్సీ మద్దతు?



బాహాబాహీకి దిగిన టీడీపీ, బీజేపీ నేతలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): బెజవాడ దుర్గమ్మ ఆలయం సమీపంలో ఆటో స్టాండ్ వ్యవహారం కూటమి పార్టీల నేతల మధ్య రగడకు దారి తీసింది. ఆ పార్టీ నేతలు రోడ్డుపైన బాహాబాహీకి దిగి బహిరంగంగానే ఒకరిపై ఒకరు దాడి చేసుకునే దాకా వెళ్లింది. సాక్షాత్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అతని అనుచరులపై టీడీపీ నేత మైలవరపు వీరబాబు దాడికి తెగబడటంపై నగర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దిగువన రథం సెంటర్ సమీపంలో రహదారులను ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న హాకర్లను ఇటీవల అధికారులు తొలగించారు. హాకర్ల వలన భక్తుల రాకపోకలకు సైతం ఇబ్బందులు తలెత్తడంతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. హాకర్లతో పాటుగా అక్కడ ఉన్న ఆటోస్టాండ్‌ను సైతం తొలగించారు. అయితే ఆటో డ్రైవర్లు తమకు న్యాయం చేయాలని అడ్డూరి శ్రీరామ్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే సుజనాచౌదరిని కలిసి అభ్యర్థించారు. సుజనాచౌదరి ఆదేశాలతో అడ్డూరి శ్రీరామ్ ఇతర బీజేపీ నేతలు అధికారులతో సంప్రదించి రథం సెంటర్‌కు అవతల వైపు కెనాల్‌ను ఆనుకొని ఉన్న బొడ్డు బొమ్మ వద్ద ఆటోస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

టీడీపీ నేతలు అక్రమ వసూళ్లు చేస్తున్నారు

టీడీపీ నేత మైలవరపు వీరబాబు టెండర్ ఫాంలో ఆ ప్రాంతం లేకపోయినా అక్రమంగా దుర్గగుడికి వచ్చే భక్తుల నుంచి పార్కింగ్ పేరుతో వందలాది రూపాయలు వసూలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. దీనిపై తాము నగరపాలకసంస్థ అధికారులను సంప్రదించామని, వీరబాబు పాడుకున్న టెండర్‌లో ఈ ప్రాంతం లేదని చెప్పినట్లు వారు చెబుతున్నారు.

దాడి ఘటనపై బీజేపీ అధిష్టానం సీరియస్

సాక్షాత్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పైనే టీడీపీ నేత దాడికి తెగబడటం నగరంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. బీజేపీ అధిష్టానం సైతం దీనిని సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. బీజేపీకి చెందిన సుజనాచౌదరి ఎమ్మెల్యేగా ఉన్న వెస్ట్ నియోజకవర్గంలో స్థానికంగా టీడీపీ నేతలు అధికారాన్ని చెలాయిస్తూ వివిధ రూపాల్లో డబ్బులు దండుకోవటం తదితర అంశాల నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య అంతర్గతంగా గొడవలు సాగుతున్నాయి. అక్రమ పార్కింగ్ వసూళ్ల వెనుక మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత ఉన్నారని, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు.

వాటాల పంపకంలో తేడాతోనే వివాదం

వాటాల పంపకంలో కూటమి పార్టీల నేతల మధ్య చోటు చేసుకున్న వివాదం వలనే వారి మధ్య ఈ రగడ చోటు చేసుకుందనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. ప్రధానంగా సుజనాచౌదరి స్థానికంగా లేకపోవటంతో నగరపాలకసంస్థ వ్యవహారాలను బీజేపీకి చెందిన సీనియర్ నేతలు చూస్తున్నారు. ఆ క్రమంలో పార్కింగ్ టెండర్ల విషయంలో టీడీపీ నేతలు వాటాలు పంచుకోవటం, అక్రమ వసూళ్ల వ్యవహారంలో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయనే ప్రచారం రావటంతో బీజేపీ నేతలు రగిలిపోతున్నారు. తాజాగా వాటాల పంపకంలో తేడాలు రావటంతో రోడ్డుపైనే బాహాబాహీకి దిగారనే మాటలు వినిపిస్తున్నాయి.

బీజేపీ జెండా తీసేయండి..!

బొడ్డుబొమ్మ సమీపంలో భారతీయ జనతా పార్టీకి చెందిన ట్రేడ్ యూనియన్ సంఘం బీఎంఎస్ జెండా, ఆటో స్టాండ్ బోర్డును ఏర్పాటు చేసేందుకు అడ్డూరి శ్రీరామ్ సూచనలతో ఆటోడ్రైవర్లు సమాయత్తమయ్యారు. వాటిని ఆవిష్కరించే సమయంలో మైలవరపు వీరబాబు అడ్డూరి శ్రీరామ్‌కు ఫోన్ చేశాడు. ''అక్కడ నేను నగరపాలకసంస్థ నుంచి పార్కింగ్ పాడుకున్నాను, నాకు నష్టం వస్తుంది. ఆ డబ్బులు మీరిస్తారా...?'' అంటూ ప్రశ్నించాడు. దానికి 'శ్రీరామ్ ఫోన్‌లో వద్దు ఇక్కడకు రా...' అని సమాధానం ఇచ్చాడు. మైలవరపు వీరబాబు అక్కడకు వచ్చి ఇక్కడ బీజేపీ జెండా ఎలా పెడతారు? తీసేయండి అంటూ తీసేందుకు ప్రయత్నించాడు. దీంతో అడ్డూరి శ్రీరామ్ ఇతర బీజేపీ నేతలు వీరబాబును అడ్డుకునే క్రమంలో వారి మధ్య బాహాబాహీ చోటు చేసుకుంది. కాసేపటికి టెండర్ ఫారంలో హద్దులు చూపించి అప్పుడు మాట్లాడతామని సర్ది చెప్పటంతో వీరబాబు వెనుకకు వెళ్లాడు.

జి.కొండూరులో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన

జి.కొండూరు: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సభ్యుల బృందం శనివారం జి.కొండూరు గ్రామంలో పర్యటించింది. పది రాష్ట్రాలకు చెందిన 90 మంది సభ్యుల బృందం ఈ పర్యటనలో పాల్గొంది. ఈ బృందానికి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు బాలు, వీరేంద్రసింగ్ నేతృత్వం వహించారు. పర్యటనలో భాగంగా ఈ బృంద సభ్యులు జి.కొండూరు గ్రామంలో గతేడాది పులివాగు వరద ఉధృతికి ముంపునకు గురైన ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. పులివాగును సందర్శించి వాగులో నీటి ప్రవాహ సామర్థ్యం గురించి తెలుసుకున్నారు. వరదల సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు, పంట నష్టం, ప్రాణ నష్టం, బాధితులకు అందిన పరిహారం వంటి అంశాలను స్థానిక తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు బృందానికి వివరించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాలులో మండల అధికారులు, స్థానిక ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను బృందం సభ్యులు వివరించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల అరుణ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు పాల్గొన్నారు.



జి.కొండూరు అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో ముచ్చటిస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సభ్యుల బృందం

యువత భవిష్యత్ అందరి బాధ్యత

మచిలీపట్నంఅర్బన్: ఎయిడ్స్‌పై అవగాహన పెంచి యువత భవిష్యత్‌ను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సాల్మన్ రాజు పేర్కొన్నారు. ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 5కె మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత జీవన శైలిని అనుసరించడం ద్వారా ఎయిడ్స్‌ను పూర్తిగా నివారించవచ్చన్నారు. స్థానిక చిలకలపూడి సెంటర్ నుంచి నోబుల్ కళాశాల వరకు జరిగిన ఈ మారథాన్‌లో 75మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో బి.పవన్ కళ్యాణ్ (నోబుల్ కళాశాల), కారే కార్తికేయ (రుద్రపాక జూనియర్ కళాశాల), బి.లోకేష్ (మొవ్వ జూనియర్ కళాశాల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో షేక్ అయేషా (నోబుల్ కళాశాల), టి. చైతన్యలక్ష్మి (మొవ్వ జూనియర్ కళాశాల), చింతగుంట కళ్యాణి (రుద్రపాక జూనియర్ కళాశాల)వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.



మారథాన్ విజేతలతో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సాల్మన్‌రాజు

విజేతలకు నగదు బహుమతులుగా వరుసగా రూ.10వేలు, రూ.7వేలు, 5వేలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. జిల్లాస్థాయి విజేతలను రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ వెంకటరావు, జిల్లా నోడల్ ఆఫీసర్ మధుసూదనరావు, సీఎస్‌వో సాక్షి గోపాల్, నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జె. ఎర్నెస్ట్, లెక్చరర్లు పి.వి.నరసింహారావు, రంగనాయకులు, ఎన్జీఓల ప్రతినిధులు పాల్గొన్నారు.

మురుగునీటి పారుదలకు చర్యలు తీసుకోవాలి

స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్రలో కలెక్టర్ లక్ష్మీశ

వీరులపాడు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున గ్రామీణ ప్రాంతాలలో మురుగునీరు పారుదలయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మండలంలోని జయంతి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛత కార్యక్రమాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగు నీటి పారుదల, చెత్త నిర్వహణ విధానాలు తదితర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించటంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే చర్యలపై అధికారులు కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో ఖాళీ ప్రదేశాలలో, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అనంతరం గ్రామంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో అధికారులు, గ్రామస్తులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రపై అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. డీఎంహెచ్‌వో సుహాసిని, ఆర్డీవో బాలకృష్ణ, డీహెచ్‌వో మోతీబాబు, డీవైఈవో సాంబశివరావు, డీపీవో లావణ్యకుమారి, సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, మాజీ చైర్మన్ జంగా కోటిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



జయంతి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఎట్టకేలకు డీఎస్సీ ఫలితాలు

- ఉమ్మడి జిల్లాలో 1208 పోస్టులు
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు బందరు నోబుల్ కాలేజీలో ఏర్పాట్లు
- గందరగోళంలో అభ్యర్థులు
- ఫలితాల ప్రకటన తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎట్టకేలకు డీఎస్సీ ఫలితాలను ప్రభుత్వ విడుదల చేసింది. అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించి రాష్ట్ర, జోన్, జిల్లా స్థాయి మెరిట్ జాబితాలను ప్రకటించింది. వివిధ కేటగిరి పోస్టులకుగాను జోన్ ఆఫ్ కన్సిడరేషన్‌లోకి వచ్చిన అభ్యర్థులకు వారి వ్యక్తిగత మెగా డీఎస్సీ లాగిన్ ఐడీల ద్వారా కాల్ లెటర్లు అందజేస్తారని అధికారులు ప్రకటించారు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ కేటగిరీలు, సబ్జెక్ట్‌లకు సంబంధించి 1208 పోస్టులకు ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించింది. దానికి గాను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 19,953 మంది అభ్యర్థులు డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్నారు. వారివారి అర్హతలను బట్టి కొంతమంది రెండు, మూడు పోస్టులకు సైతం దరఖాస్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఉమ్మడి జిల్లా నుంచి 35,220 దరఖాస్తులు వచ్చాయి.

నోబుల్ కళాశాలలో వెరిఫికేషన్‌కు ఏర్పాట్లు

ఉమ్మడి జిల్లాలో డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను మచిలీపట్నం నోబుల్ కళాశాలలో నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుందని అధికారులు తెలిపారు. ఆది, సోమవారాల్లో ఈ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వెరిఫికేషన్‌కు వచ్చే అభ్యర్థులు ఏమేం తీసుకురావాలనే సమాచారాన్ని వారి కాల్ లెటర్లలో ఉన్న సమాచారానికి అనుగుణంగా ఆయా సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని అధికారులు చెబుతున్నారు.

ప్రకటనపై గందరగోళం

డీఎస్సీ ఫలితాల ప్రకటనపై అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. ప్రధానంగా మెరిట్ లిస్ట్ చూసుకోవటం, పరిశీలించటం తదితర అంశాలపై చాలామంది గందరగోళానికి లోనవుతున్నారు. గతంలో ఫలితాలు ప్రకటించే విధానానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని విద్యార్థి సంఘాలు అంటున్నాయి. దీనివలన పారదర్శకత లోపిస్తోందని, పలు అనుమానాలకు కూడా తావిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

అనారోగ్యానికి పచ్చజెండా

- నగరంలో విపరీతంగా పెరిగిన వ్యక్తిగత వాహనాలు
- ట్రాఫిక్‌లో ప్రయాణంతో అనారోగ్య సమస్యలు
- రక్తపోటు అధికమవుతుంది అంటున్న వైద్యులు
- యాంగ్జయిటీ, నిద్రలేమి సమస్యలు ఎక్కువే
- కాలుష్యంతో రక్తం చిక్కపడి స్ట్రోక్‌కు దారితీయొచ్చు



విజయవాడ నగర రోడ్లపై కాలుష్యం(ఫైల్)

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలో ఒక అర్ధగంట బైక్‌పై ప్రధాన రోడ్లపై తిరిగితే చాలు అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లే. టన్నుల కొద్దీ కాలుష్యాన్ని వెదజల్లే కాలం చెల్లిన బస్సులు, ఇతర వాహనాల నుంచి వచ్చే పొల్యూషన్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతుంది. అనేక ప్రాణాంతక వ్యాధులకు సైతం కారణంగా నిలుస్తుంది. నిత్యం నగర రోడ్లపై ప్రయాణించే వారిలో శారీరక, మానసిక సమస్యలు పెరుగుతున్నట్లు వైద్యులు చెపుతున్నారు. రక్తం చిక్కపడి గుండెపోటు, మెదడు పోటుతో పాటు, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు. నిద్రలేమి సమస్యతో పాటు, అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు వెల్లడిస్తున్నారు.

ఇవే నిదర్శనం

- పోరంకికి చెందిన ఉద్యోగి గొల్లపూడిలోని కార్యాలయంలో పనిచేస్తుంటాడు. అక్కడి నుంచి కార్యాలయానికి 18 కిలోమీటర్లు దూరం ఉంటుంది. కానీ ఆయన వెళ్లేందుకు గంట పడుతుంది. అంతేకాదు ట్రాఫిక్‌లో డ్రైవింగ్ వత్తిడితో పాటు కాలుష్యం కారణంగా ఇటీవల తీవ్రమైన రక్తపోటుకు గురయ్యాడు.
- పటమటకు చెందిన ఉద్యోగి గన్నవరంలో పనిచేస్తుంటాడు. ప్రతిరోజూ తన బైక్‌పై కార్యాలయానికి వెళ్తుంటాడు. ఇటీవల హైపర్‌టెన్షన్‌తో పాటు, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. పొల్యూషన్ కూడా కారణమేనని వైద్యులు తేల్చారు.

ఇలా వీరిద్దరే కాదు. నగరంలోని ట్రాఫిక్‌తో అనేక మంది అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు.

వైద్యులు గుర్తించిన సమస్యలివే...

- ట్రాఫిక్‌లో ప్రయాణించే వారు యాంగ్జయిటీకి గురవుతున్నారు. అప్పటికే యాంగ్జయిటీ ఉన్న వారు తీవ్రమైన వత్తిళ్లకు గురవుతున్నారు.
- యాంగ్జయిటీకి గురయ్యే వారు కార్యాలయానికి వెళ్లిన గంట వరకూ పనిపై దృష్టి పెట్టలేక పోతున్నారు.
- నిత్యం ట్రాఫిక్‌లో డ్రైవింగ్ చేసే వారికి పొల్యూషన్ వలన రక్తం చిక్కపడి గుండెపోటు, మెదడుపోటు వచ్చే అవకాశం ఉంది.
- నిత్యం ట్రాఫిక్‌లో డ్రైవింగ్ చేసే వారు చిన్న వయస్సులోనే హైపర్‌టెన్షన్ బారిన పడే అవకాశం ఉంది.
- ట్రాఫిక్‌లో ప్రయాణంతో నిద్ర సమస్యలు తలెత్తుతున్నాయి.
- ఎక్కువ సేపు డ్రైవింగ్ చేసే వారిలో స్పైన్(వెన్నెముక) సమస్యలు వస్తున్నాయి.
- ట్రాఫిక్ చిక్కులతో కోపం, ఆవేశం, చిరాకు పెరుగుతుంది.

ట్రాఫిక్‌లో డ్రైవింగ్‌తో సమస్యలు



ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయడం ద్వారా కొందరు యాంగ్జయిటీకి గురవుతారు. యాంగ్జయిటీ ఉన్న వారు చికాకుతో రాష్ డ్రైవింగ్ చేస్తుంటారు. నిద్రలేమి, హైపర్‌టెన్షన్ భారినపడుతున్న వారు ఉంటున్నారు. ముఖ్యంగా కాలుష్యం ప్రభావంతో రక్తం చిక్కపడి బ్రెయిన్‌స్ట్రోక్, హార్ట్‌స్ట్రోక్‌కు దారితీయొచ్చు. వెన్నెముక సమస్యలతో బాధ పడుతున్న వారు మా వద్దకు వస్తున్నారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును వినియోగించడం మేలు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.

– డాక్టర్ డి.అనిల్‌కుమార్, న్యూరాలజిస్ట్, విజయవాడ

ఏం చేయాలి...

- బైక్‌పై ప్రయాణించే వాళ్లు మాస్క్ ధరించడం మేలు, పొల్యూషన్ ప్రభావం చూపదు.
- వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించి, పబ్లిక్ వాహనాల్లో ప్రయాణిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.
- నిత్యం ప్రయాణించే వారు యోగా, మెడిటేషన్ చేయాలి.
- పొల్యూషన్ బారిన పడకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

ఆర్జిత సేవలకు డిమాండ్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రావణ అమావాస్య నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమాలలో ఉభయదాతలు అధిక సంఖ్యలో పాల్గొని తమ నామగోత్రాలతో పూజలు జరిపించుకున్నారు. ఇక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక కుంకుమార్చనలు శనివారంతో ముగిశాయి. శనివారం కూడా పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక కుంకుమార్చనలు జరిపించుకున్నారు. సాయంత్రం పంచ హారతుల సేవ, పల్లకీ సేవలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడాయి.

నూతన అన్నదాన భవన పరిశీలన

రాజగోపురం ఎదుట నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనాన్ని ఈవో శీనానాయక్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. దసరా ఉత్సవాల నాటికి అన్నదాన భవనం అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. క్లోక్‌రూమ్, సెల్‌ఫోన్ కౌంటర్‌ను తనిఖీ చేసిన ఈవో సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కనకదుర్గనగర్‌లో నిర్మిస్తున్న సమాచార కేంద్రాన్ని పరిశీలించారు. ఈవో వెంట ఈఈ రాంబాబు, ఏఈ మస్తాన్, సునీల్ ఇతర అధికారులు ఉన్నారు.

క్లుప్తంగా

3 వేల మందితో గణపతి మట్టి విగ్రహాల తయారీ



పెనమలూరు: మూడు వేల మంది విద్యార్థులు వినాయకుడి మట్టి విగ్రహాలు తయారు చేశారు. కానూరు సిద్ధార్థ యూనివర్సిటీలో శనివారం ఎకో క్లబ్, పీవీపీ సిద్ధార్థ, లిటిల్ హ్యాండ్స్ ఆర్గనేజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధార్థ కాలేజీ మైదానంతో మూడు వేల మంది విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలు రూపొందించారు. అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్(ఐబీఆర్)లో నమోదు ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ్ డాక్టర్ కొల్లా నరేంద్ర, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ చాగర్లమూడి కవిత తెలిపారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రారంభించారు. ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రవిచంద్, డీన్ వెంకట్రావు పాల్గొన్నారు.

యూజీఎస్ టైమ్ ఆపర్చునిటీ పరీక్షల ఫలితాలు విడుదల

కోనేరుసెంటర్(మచిలీపట్నం): కృష్ణా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలకు సంబంధించి యూజీఎస్ టైమ్ ఆపర్చునిటీ ఫలితాలను శనివారం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ విడుదల చేశారు. 1,658 మంది విద్యార్థులు 2,408 పేపర్లు రాశారు. 1,329 పేపర్లలో ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి.వీరబ్రహ్మచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.ఉష తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను జాగ్రత్తగా పరిశీలించాలి

కృష్ణా డీఈఓ రామారావు



డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనపై ఓరియంటేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ రామారావు

మచిలీపట్నంఅర్బన్: తమ సర్టిఫికెట్లు అన్నీ సక్రమంగా ఉంటే డీఎస్సీ అభ్యర్థుల సొంత లాగిన్‌లోనే అప్‌డేట్ చేయాలని, తమ లాగిన్‌లో మార్పులు చేయకూడదని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె.రామారావు సూచించారు. స్థానిక నోబుల్ కళాశాలలో శనివారం డీఎస్సీ–2025 ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి సర్టిఫికెట్ల పరిశీలనపై విద్యాశాఖ అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ రామారావు మాట్లాడుతూ.. అభ్యర్థి రెండు లేదా అంతకంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేస్తే అన్ని పోస్టులకూ ఒకేసారి సర్టిఫికెట్ల పరిశీలన చేయాలన్నారు. ఈ ప్రక్రియలో గోప్యతను కచ్చితంగా పాటించాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్ప మరే కాపీలను అంగీకరించరాదని, కలర్ జిరాక్స్ లేదా ఫొటో స్టాట్ కాపీలను తిరస్కరించాలని స్పష్టంచేవారు. నకిలీ సర్టిఫికెట్లు, నకిలీ కుల ధ్రువీకరణ, నకిలీ యూనివర్సిటీ డిగ్రీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అప్లికేషన్ సమయంలో సమర్పించిన కుల ధ్రువీకరణ పత్రం మాత్రమే చెల్లుబాటవుతుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలనకు 23 బృందాలను నియమించామని, ప్రతి బృందం రోజుకు 50 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలన చేయాలని సూచించారు. వివరాల నమోదులో తప్పులు జరిగితే సంబంధిత కమిటీ సభ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల ధ్రువీకరణ సంబంధిత అంశాలపై రెవెన్యూ అధికారులను ప్రత్యేకంగా భాగస్వామ్యం చేశామన్నారు. హిందీకి సంబంధించిన పాత, కొత్త అర్హతల మధ్య తేడాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అప్లికేషన్ సమయానికి ఉన్న కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ మాత్రమే చెల్లుబాటు అవుతుందన్నారు. ఎలిజిబుల్, నాన్ ఎలిజిబుల్ అభ్యర్థులను స్పష్టంగా నోట్ చేయాలన్నారు. అభ్యర్థి వద్ద 2025 మే 15వ తేదీ లోపు సర్టిఫికెట్లు పొంది ఉండాలన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన విధులకు ఉద్యోగులు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం వీఆర్వో ఆత్మహత్యాయత్నం

జగ్గయ్యపేట: మండలంలోని అన్నవరం వీఆర్వోగా పని చేస్తున్న బి.వరలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వరలక్ష్మి అన్నవరం గ్రామంలో కొంత కాలంగా వీఆర్వోగా పని చేస్తున్నారు. శనివారం ఉదయం ఆటోలో గ్రామానికి విధులకు వస్తూ పాలేటి సమీపంలోని కోళ్ల ఫారం వద్దనున్న పొలాలకు వెళ్లారు. ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవటంతో తన వెంట తెచ్చుకున్న పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. కొంత సేపటికి ఆమెను గమనించిన రైతులు, స్థానికులు హుటాహుటిన జగ్గయ్యపేటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అయితే మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించారు. విధులకు సంబంధించి ఉన్నతాధికారులు వత్తిడి చేయటంతో పాటు అదనపు పనులను అప్పగిస్తున్నారన్న మనస్తాపంతోనే వరలక్ష్మి ఆత్మహత్యకు యత్నించారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.



యువ మేధకు చుక్కాని.. ఆర్‌టీఐహెచ్



నియామక పత్రాలు అందజేస్తున్న జేసీ ఇలక్కియ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): యువ మేధస్సుకు పదునుపెట్టి, ప్రోత్సహించి పరిశ్రమల స్థాపన దిశగా చేయిపట్టి నడిపించడంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) కీలకపాత్ర పోషిస్తుందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. యువ మేధకు ఆర్‌టీఐహెచ్ చుక్కాని వంటిదని పేర్కొన్నారు. విజయవాడ స్పోక్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో టీమ్ – ఆర్‌టీఐహెచ్ కొత్త ఉత్సాహంతో కృషి చేయాలని జేసీ సూచించారు. ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ కార్యాలయానికి సంబంధించి సీఈఓగా జి.కృష్ణన్, ఇంక్యుబేషన్ హెడ్‌గా డి.రవితేజకు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శనివారం నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానంగా విజయవాడతో పాటు రాష్ట్రంలో మొత్తం ఐదు ప్రాంతాల్లో స్పోక్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు నున్నలో సాఫ్ట్ బాల్ జట్ల ఎంపిక

నున్న(విజయవాడరూరల్): ఉమ్మడి కృష్ణాజిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళలు, సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక ఈ నెల 25వ తేదీన నున్న గ్రామంలోని విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో జరుగుతుందని నిర్వహణ కార్యదర్శులు గమిడి సాంబశివరావు, గరికపాటి మారుతి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన మహిళల జట్టు ఈ నెల 30, 31 తేదీల్లో పల్నాడు జిల్లాలో జరిగే అంతర్ రాష్ట్ర పోటీల్లో, బాలబాలికల జట్లు వచ్చే నెల 20, 21, 22 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే అంతర్ రాష్ట్ర పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయని పేర్కొన్నారు. సబ్ జూనియర్ జట్టుకు 2011 జన వరి ఒటో తేదీ తరువాత పుట్టినవారు మాత్రమే అర్హులని స్పష్టంచేవారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పెనమలూరు: కొద్ది నెలల క్రితం పెనమలూరులో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ వెంకటరమణ కథనం మేరకు.. పెనమలూరు మహిళా మండలి కాలువ కట్టపై ఉంటున్న డేరంగుల పిచ్చయ్యకు ఓ మహిళతో వివాదం తలెత్తింది. ఆ మహిళకు మద్దతుగా వేల్పుల రమణ (అఖిల్), ముగ్గురు బిహార్ యువకులు పిచ్చయ్యతో గొడవపడి దాడి చేసి హత్య చేశారు. ఈ కేసులో నలుగురు నిందితుల్లో అఖిల్‌ను పోలీసులు ఘటన జరిగిన వెంటనే అరెస్టు చేశారు. మిగితా నిందితులు బిహార్‌కు చెందిన వారు కావటంతో వారు దొరకలేదు. నిందితుల్లో ఒకరైన బిహార్ రాష్ట్రానికి చెందిన విపిన్ సహానీని పోలీసులు పెనమలూరులో శనివారం అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచగా నెల్లూరు జైలుకు రిమాండ్ విధించారు. ఈ కేసులో నిందితులను పట్టుకునే విష యంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మృతుడి బంధువులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఒక ఎస్ఐపై బదిలీ వేటు కూడా పడింది. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.

భార్య కేసుపెట్టిందనే మనస్తాపంతో భర్త ఆత్మహత్య



రామకృష్ణ మృతదేహం

జగ్గయ్యపేట అర్బన్: భార్య ఫిర్యాదుతో తనపై పోలీసులు కేసు నమోదు చేశారనే మనస్తాపంతో భర్త ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణ శివారులోని తొర్రగుంటపాలెంలో శనివారం జరిగింది. పట్టణ ఎస్ఐ జి.రాజు కథనం మేరకు.. తొర్రగుంటపాలెంలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న రామకృష్ణ(34)కు నాలుగేళ్ల క్రితం సత్తెనపల్లికి చెందిన యువతితో వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో కొంత కాలంగా రామకృష్ణ భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఇటీవల భార్య ఫిర్యాదు మేరకు మాచర్ల పోలీసులు రామకృష్ణపై కేసు నమోదు చేశారు. విచారణకు వస్తున్నామని పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఆందోళనకు గురైన రామకృష్ణ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

చోరీ కేసుల్లో నిందితుడి అరెస్టు



నిందితుడితో డీఎస్పీ, సీఐ, ఎస్ఐ

గన్నవరం: వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని శనివారం ఉంగుటూరు పోలీసులు అరెస్ట్ చేసి సుమారు రూ.7 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ సీహెచ్. శ్రీనివాసరావు ఈ కేసు వివరాలను శనివారం విలేకరులకు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. ఈ నెల మూడో తేదీ అర్ధరాత్రి ఉంగుటూరు మండలం వెన్నూతుల గ్రామానికి చెందిన వృద్ధురాలు బొమ్మి సింహాచలంను ఓ దుండగుడు కత్తితో బెదిరించి ఆమె మెడలోని మూడు కాసుల బంగారు గొలుసు చోరీచేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఉంగుటూరు పోలీసులు సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా చోరీకి పాల్పడింది విజయవాడకు చెందిన పాతనేరస్తుడు బుగత శివగా గుర్తించారు. ఈ నెల 22వ తేదీన గారపాడు వద్ద అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా నేరానికి పాల్పడినట్లుగా అంగీకరించాడు. ఇతనిపై గతంలో చేబ్రోలు, తాడేపల్లి గూడెం, గండేపల్లి, ఏలూరు రూరల్, విజయవాడ జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీస్ స్టేషన్లలో 20కి పైగా చోరీ కేసులు నమోదయ్యాయని పోలీసులు గుర్తించారు. తాడేపల్లిగూడెం పీఎస్‌లో అతనిపై ఓ హత్య కేసు కూడా ఉంది. ఈ ఏడాది జూన్ ఆరో తేదీన ఏలూరు జిల్లా జైలు నుంచి విడుదలైన శివ తన పద్ధతి మార్చుకోకుండా తిరిగి చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అతడి నుంచి మూడు కాసుల బంగారు గొలుసుతో పాటు బాదంపూడి పీఎస్ పరిధిలో చోరీ చేసిన బంగారు ఆభరణాలు, ఏలూరు మూడో టౌన్ పీఎస్, వీరవల్లి పీఎస్ పరిధిలో అపహరించిన మూడు మోటారు సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు శివను కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును సీఐ బి.వి.శివప్రసాద్ నేతృత్వంలోని త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ యు.గోవిందు, సిబ్బంది మట్టా నవీన్‌బాబు, నిమ్మకూరి దిలీప్‌కుమార్‌ను డీఎస్పీ అభినందించారు.

బుడమేరు వద్ద 'ఆడశిశువు'ను వదిలేసింది కన్నతండ్రే..

భార్యతో గొడవల నేపథ్యంలో అఘాయిత్యం



స్థానికుల నుంచి చిన్నారిని తీసుకుంటున్న పోలీసులు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): బుడమేరు కాలువ వెంబడి శుక్రవారం రాత్రి లభ్యమైన మూడు నెలల పసికందు కుటుంబ సభ్యుల ఆచూకీని పోలీసులు గుర్తించారు. భార్యతో ఏర్పడిన విభేదాల నేపథ్యంలో కన్నతండ్రే ఆ చిన్నారిని బుడమేరు పొదల్లో వదిలివెళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆ పాపను తల్లికి అప్పగించి తండ్రిపై కేసు నమోదు చేశారు.

పోలీసుల కథనం మేరకు.. న్యూరాజరాజేశ్వరిపేటకు చెందిన పోలమ్మకు వించిపేటకు చెందిన కానూరు వెంకటస్వామి (38)తో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. చిత్తుకాగితాలు ఏరుకునే వారికి ఎనిమిది మంది సంతానం. ఎనిమిదో సంతానంగా అంజమ్మ మూడు నెలల క్రితం జన్మించింది. ఆ తరువాత పెద్ద ఆపరేషన్ చేయించుకున్న పోలమ్మ న్యూ ఆర్‌ఆర్‌పేటలోని తన పుట్టింటి వద్దకు వచ్చి ఉంటోంది. వెంకటస్వామి వించిపేటలోని ఇంటికి వచ్చేయాలంటూ భార్యతో గొడవ పడ్డాడు. పోలమ్మ ఆరోగ్యం బాలేదని, పిల్లని ఎలా చూసుకుంటానని ఆమె పుట్టింటివారు ప్రశ్నించడంతో మూడు నెలల పాప అంజమ్మను బలవంతంగా తీసుకొని ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. న్యూఆర్‌ఆర్‌పేట నుంచి సింగ్‌నగర్ వైపు వెళ్లే షష్ము ఖసాయి నగర్‌లో వద్ద బుడమేరు కాలువ వెంబడి ఆ పాపను వదిలిపెట్టి వెళ్లిపోయాడు. ఆ పాప ఏడుపు విన్న స్థానికులు ఆ చిన్నారని రక్షించి పోలీసులకు అప్పగించారు. ఈ కేసు విషయమై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఓ మహిళ రోడ్డుపై హడావుడిగా వెదకడాన్ని గుర్తించి, ఆమెను విచారించగా తన కుమార్తె కనిపించడం లేదని, తన భర్తే పాపను తీసుకొని వెళ్లిపోయాడని తెలిపింది. చిన్నారిని బుడమేరు వద్ద వదలివెళ్లిన వెంకటస్వామిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. చిన్నారి తల్లిదండ్రుల మధ్య ఎందుకు వివాదాలు వస్తున్నాయి? చంటిబిడ్డను బుడమేరు వెంబడి వదిలేయడానికి కారణాలేంటి? ఎనిమిది మంది పిల్లలను ఎలా పెంచుతున్నారు? వంటి వివరాలు, పాప తల్లి పూర్తి ఆధారాలు తీసుకున్నాక చిన్నారిని తల్లికి అప్పగిస్తామని చైల్డ్ వెల్ఫేర్ అధికారులు తెలిపారు.

నేటి యువతకు స్ఫూర్తి టంగుటూరి



టంగుటూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్యమంలో చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఎన్టీఆర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కార్తీక్, డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

అక్రమ ఆస్తుల కేసులో శైలేంద్రకుమార్ అరెస్టు



సోదాల్లో పట్టుబడిన నగదు బంగారం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అక్రమ ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై పరిశ్రమలశాఖ డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ చల్లరపు శైలేంద్రకుమార్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. శైలేంద్ర కుమార్ విజయవాడ పరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయంలో డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌గా పని చేస్తున్నారు. ఆయన అక్రమ ఆస్తులు కూడబెట్టారనే సమాచారంతో ఒంగోలు ఏసీబీ అధికారులు అతని ఇళ్లలో సోదాలు జరిపారు. శైలేంద్ర కుమార్ బంధువుల ఇళ్లలో ఏడు చోట్ల రెండు రోజులపాటు తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద మొత్తంలో ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు, బంగారపు బిస్కెట్లు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, పెద్దమొత్తంలో నగదు, వాహనాలను గుర్తించారు. ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోదాల అనంతరం శైలేంద్ర కుమార్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆదివారం ఉదయం శైలేంద్రకుమార్‌ను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నారు.

బీమా మొత్తాన్ని వడ్డీతో చెల్లించండి

చిలకలపూడి(మచిలీపట్నం): ఖాతాదారుడికి వడ్డీతో బీమా మొత్తాన్ని చెల్లించాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు నందిపాటి పద్మారెడ్డి, సభ్యురాలు శ్రీలక్ష్మీరాయల శనివారం తీర్పు చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గం అశ్వారావుపాలెం గ్రామానికి చెందిన విశ్వనాథుని యువకిషోర్‌కు అవనిగడ్డ ఎల్‌ఐసీ బ్రాంచ్‌లో 15 ఇన్సూరెన్స్ పాలసీలున్నాయి. వీటికి ఆయన తండ్రి వెంకటేశ్వరరావు నామినీ. 2023 జూన్ ఏడో తేదీన కిషోర్ మేడపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు. క్లయిమ్ కోసం కిషోర్ తండ్రి వెంకటేశ్వరరావు అవనిగడ్డ ఎల్‌ఐసీని సంప్రదించగా ప్రమాదవశాత్తు మరణం బదులు, సాధారణ మృతిగా బీమా పరిహారం చెల్లించారు. దీంతో వెంకటేశ్వరరావు న్యాయం కోసం వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం కిషోర్ తీసుకున్న 15 ఇన్సూరెన్స్ పాలసీలకు యాక్సిడెంటల్ క్లయిమ్ మొత్తం రూ.5.50 లక్షలు ఫిర్యాదుదారునికి 9 శాతం వడ్డీతో తిరస్కరించిన తేదీ నుంచి చెల్లించా లని, మానసిక వేదనకు రూ.30 వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు కలిపి తీర్పు వెలువడిన 30 రోజుల్లోగా అందజేయాలని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది.

కృష్ణానదిలోకి దూకి మహిళ ఆత్మహత్య



విజయభార్గవి మృతదేహం



మృతురాలి కుమార్తె అనేక్య

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా తాడేపల్లి సీతానగరం పరిధిలో ప్రకాశం బ్యారేజీ వద్ద ఓ మహిళ కృష్ణానదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతానగరం ఘాట్ వద్దకు శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో విజయభార్గవి (28) అనే మహిళ తన కుమార్తె అనేక్యతో కలసి వచ్చింది. భార్గవి కృష్ణానదిలోకి దూకడంతో స్థానికులు గమనించి సమాచారం అందించారని తెలిపారు. పోలీసులు వెళ్లి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పాప తన తండ్రి పేరు నరేష్ అని మాత్రమే చెబుతోందని, ఊరు పేరు చెప్పలేకపోయిందని తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ఫోను నంబర్లు 86888 31361, 81438 73409, 97034 52206లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ పేర్కొన్నారు. అనేక్యను విజయవాడలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు.



క్లుప్తంగా

200 మందికి ఉచిత కంటి పరీక్షలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నగరంలోని ఓ ప్రముఖ ఆస్పత్రికి చెందిన నేత్ర వైద్యుడు నిషాంత్ జనార్దన్ రాజు ఇన్‌స్టిట్యూట్‌లోని సిబ్బంది, ఉద్యోగులకు కంటి పరీక్షలు చేశారు. సుమారు 200 మంది పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



విజయవాడ కల్చరల్: పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. దాతలు దుర్గావెంకట సుబ్బారావు, చెక్కా పుష్పలత, మణిలక్ష్మి రుషిత, వెంకట సత్య ప్రసాద్, రమామణి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ లలితా రమాదేవి మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ చేయాలనుకునే వారు టీటీడీ కల్యాణ మండపంలోని అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయంలో పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యుత్ లైన్‌ల నిర్వహణ నేపథ్యంలో మొగల్రాజపురంలోని ఎంజీ ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ కాలనీ, ఏఎస్ రామారావు రోడ్డు, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ రోడ్డు, కోనేరు లక్ష్మయ్య వీధి, కాంధారీ రోడ్డు, పార్క్ రోడ్డులో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

పేలుడుతో మహిళకు గాయాలు

పెనమలూరు: పాత ప్లాస్టిక్ గ్రేడింగ్ చేస్తున్న సమయంలో పేలుడు జరగటంతో మహిళకు గాయాలైన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్‌కు చెందిన బి.వాసు తన ఫిర్యాదులో వివరాలు తెలుపుతూ తన తల్లి పద్మ సనత్‌నగర్ సాల్వెంట్ రోడ్డులో మురళీ ప్లాస్టిక్ దుకాణంలో ప్లాస్టిక్ గ్రేడింగ్ పని చేస్తుంది న్నారు. ఆమె శుక్రవారం పాత ప్లాస్టిక్ వస్తువులు గ్రేడింగ్ చేస్తున్న సమయంలో హఠాత్తుగా పేలుడు సంభవించిందని చెప్పారు. ఈ ఘటనలో ఆమెకు గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బీజేపీ ప్రోగ్రామ్స్, ప్రొటోకాల్ ఇన్‌చార్జిగా నాగభూషణం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీజేపీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఇన్‌చార్జ్‌గా ఆ పార్టీ సీనియర్ నేత పాతూరి నాగభూషణం నియమితులయ్యారు. పాతూరి నాగభూషణం గతంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జిగా పనిచేశారు. తనను నియమించిన అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి



విజయవాడ కల్చరల్: శ్రీసద్గురు సంగీత సభ నెల వారీ కార్యక్రమంలో భాగంగా లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో శనివారం యువ రాగం పేరుతో నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి అలరించింది. యువ సంగీత విద్వాంసురాలు డాక్టర్ ప్రయాగ పూర్ణ చంద్రిక వాగ్గేయకార కీర్తనలు సరసుడా, సిద్ధి వినాయకం, రామచంద్రం, భావయామి, బ్రోచేవారెవరురా, విడజాలదురా, బంటురీతి, కందరప్ప జనక తదితర కీర్తనలను ఆలపించారు. చావలి శ్రీనివాస్ వయోలిన్‌పై, కె.జగన్మోహిని మృదంగంతో సహకరించారు. కార్యదర్శి గౌరీనాథ్ మాట్లాడుతూ యువరాగం పేరుతో యువ సంగీత విద్వాంసులకు వేదిక కల్పిస్తున్నట్లు తెలిపారు. నవంబరు 24 నుంచి 30వ తేదీ వరకు సద్గురు సంగీత సభ 32వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంగీత కార్యక్రమాలతోపాటు, కవి పండిత సత్కారం ఉంటుందని చెప్పారు. సంస్థ అధ్యక్షుడు బీవీఎస్ ప్రకాష్, సంగీత విద్వాంసురాలు గాయత్రి గౌరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ పచ్చదనం ప్రమాదకరం!

- బందరు కాల్వగట్లపై దట్టంగా చెట్లు
- పాములు తిరుగుతుండటంతో భయాందోళనలో ప్రజలు
- పక్కనే నివాస ప్రాంతాలు ఉన్న వైనం
- అసాంఘిక శక్తులకు సైతం అడ్డాగా..



బందరు కాల్వ ఒడ్డున రెండు వైపులా దట్టంగా పెరిగిన మొక్కలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): బందరు కాల్వగట్లపై చెట్లు దట్టంగా పెరిగి అడవులను తలపిస్తున్నాయి. వాటి నుంచి పాములు సంచరిస్తూ ఇళ్లలోకి వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నివాస ప్రాంతాల మధ్య పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారినా నగర పాలక సంస్థ సిబ్బంది చోద్యం చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. దట్టంగా పెరిగిన చెట్లు మధ్య అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పలువురు చెబుతున్నారు. దీంతో చీకటి పడితే లబ్బీపేట బందరు కాల్వగట్టున ఉన్న రోడ్డు పైకి వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇళ్లలోకొస్తున్న పాములు

లబ్బీపేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఫకీరుగూడెం వరకూ బందరు కాల్వ ఒడ్డున మొక్కలు దట్టంగా పెరిగాయి. ముఖ్యంగా దేవస్థానం నుంచి పిచ్చయ్యవీధి చివరి వరకూ అడవిని తలపిస్తున్నాయి. కాల్వ ఒడ్డున్న ఉన్న రోడ్డుకు మరోవైపు ఇళ్లు ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండే క్వార్టర్లు కూడా ఉన్నాయి. దీంతో రాత్రి వేళల్లో బయటకు రావాలంటేనే ఆందోళన చెందుతున్నారు. పగలు సైతం పాములు సంచరిస్తున్నట్లు చెపుతున్నారు. నగర పాలక సంస్థ సిబ్బంది దట్టంగా పెరిగిన మొక్కలను తొలగించి గ్రీనరీని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలు

బందరు కాల్వ ఒడ్డున దట్టంగా మొక్కలు పెరిగి ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినట్లు చెబుతున్నారు. ముఖ్యంగా పంపింగ్ స్టేషన్ పక్కన కాల్వ ఒడ్డున తరచూ పేకాటతో పాటు మద్యం సేవించి, గంజాయి బ్యాచ్‌లు వస్తున్నట్లు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో చెట్ల మదుగులో ఏమి చేసినా ఎవరికీ కనిపించే అవకాశం లేక పోవడంతో అసాంఘిక శక్తులు అడ్డాగా మలచుకున్నాయి. తరచూ అక్కడ వివాదాలు కూడా జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు చెబుతున్నారు.

పార్కుగా అభివృద్ధి చేయండి

బందరు కాల్వ ఒడ్డున దట్టంగా పెరిగిన మొక్కలను తొలగించి గ్రీనరీని అభివృద్ధి చేయాలి. అంతేకాకుండా కాల్వ ఒడ్డున వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉపయోకరంగా ఉంటుంది. నగర పాలక సంస్థ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

–ముఖ్తార్, లబ్బీపేట

మారిస్ స్టెల్లాలో జాతీయ అంతరిక్ష దినోత్సవం



డాక్టర్ తాయారమ్మను సన్మానిస్తున్న స్టెల్లా కళాశాల యాజమాన్యం

పటమట(విజయవాడతూర్పు): అంతరిక్ష పరిశోధన రేపటి ప్రపంచాన్ని మలచడంలో పోషించే కీలక పాత్ర అని ఇస్రో శాస్త్రవేత్త పుష్పవల్లి తాయారమ్మ అన్నారు. స్టెల్లా కాలేజీ భౌతిక శాస్త్ర విభాగం ఇన్‌స్పైర్ క్లబ్ ఆధ్వర్యాన జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం సాధించిన విజయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించారు. బెంగళూరు ఇస్రో ప్రయోగశాల శాస్త్రవేత్త తాయరమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాయరమ్మ మాట్లాడుతూ ఉపగ్రహ సాంకేతికతలోని పురోగతులు, వినూత్న ఆవిష్కరణలు, కమ్యూనికేషన్, ప్రపంచ అనుసంధానానికి ఎలా దోహదపడతాయో ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జసింతా క్వాడ్రస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ జి.ఉష కుమారి, భౌతిక శాస్త్ర విభాగాధిపతి శ్రీమతి పద్మలత మాట్లాడుతూ పలు కీలక మిషన్లను వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఆశ, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కొత్త పార్కులను అభివృద్ధి చేయండి



పార్కులను పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): నగరంలో కొత్త పార్కులను అభివృద్ధి చేయాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం తన పర్యటనలో భాగంగా ఎంజీ రోడ్, బృందావన్ కాలనీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్త పార్కులను ఎల్‌బీఎస్ నగర్, సీ కాలనీ, వాంబే కాలనీలో ఏ, జీ, ఎఫ్ బ్లాక్‌ల వద్ద కొత్త పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించబోతున్నారని, కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. నగర డివైడర్లలో మొక్కలు పెట్టాలని, కాలుష్యం తగ్గించడానికి రోడ్లకు రెండువైపులా మొక్కలునాటడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై సూక్ష్మజీవుల ప్రభావం అధికం

ప్రొఫెసర్ వైవీ నాంచారయ్య



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు, సిద్ధార్థ కళాశాల ప్రతినిధులు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): మానవ ఆరోగ్యంపై సూక్ష్మజీవుల ప్రభావం అధికంగా ఉంటుందని బాబా అణు పరిశోధన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ నాంచారయ్య చెప్పారు. సిద్ధార్థ కళాశాల జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, జీవసాంకేతిక శాస్త్ర విభాగాల సంయుక్త నిర్వహణలో లైఫ్ సైన్సెస్ ఇన్ ట్రెల్‌బ్లేజింగ్ పాత్ వేస్ (థింక్ ఏహెడ్) అంశంపై సదస్సును సిద్ధార్థ కళాశాల ఆవరణలోని వెబినార్ హాలులో శనివారం జరిగింది. నాంచారయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్యం, నీటి విషయాల్లో మరింత జాగ్రత్త అవసరమన్నారు. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు పటిష్టంగా ఉండాలని లేనిపక్షంలో సూక్ష్మజీవుల ప్రభావం మరింత ఎక్కువ అవుతుందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రయాగరాజ్‌లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని, జన సంచారం ఎక్కువగా ఉండే టూరిజం, పుణ్యక్షేత్రాల్లో వద్ద అధునాతన మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు సరఫరా చేసే ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లోని బిట్స్ పిలానిలో ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగమోహన్ మాట్లాడుతూ స్కిజోఫ్రీనియా, క్యాన్సర్ వంటి వ్యాధుల వ్యాప్తి వెనక జన్యు కారణాలను అన్వేషించాల్సి ఉందన్నారు. సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మనోరంజని, డీన్ రాజేష్ సి. జంపాల, అతిథులు సదస్సు సావనీర్ ఆవిష్కరించారు. అధ్యాపకులు డాక్టర్ పువ్వాడ శ్రీనివాసరావు, డాక్టర్ సాంబానాయక్, డాక్టర్ కె.రత్నకుమారి, సీహెచ్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొండా ఇంటి ముందు పొంగుతున్న డ్రెయిన్



నిమ్మతోట సెంటర్‌లో ఉమా ఇంటి ఎదుట రోడ్డుపై మురుగు నీరు



ఆ రోడ్డులోని ఆస్పత్రి ఎదుట నిలిచిన డ్రైనేజీ నీరు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు):స్థానిక నిమ్మతోట సెంటర్‌లోని ఆస్పత్రి రోడ్డు మొదట్లో (సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమా ముందు) ఉన్న భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు బయటకు వచ్చి రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ రోడ్డులో ఆస్పత్రితోపాటు ప్రైవేటు కళాశాలలు, కార్యాలయాలు ఉండటంతో ఈ నీటిలో నుంచే విద్యార్థులు, వాహనచోదకులు రాకపోకలు సాగిస్తున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

వినోదాత్మక చిత్రం సుందరకాండ



మీడియాతో మాట్లాడుతున్న నారా రోహిత్, చిత్రంలో శ్రీదేవి, వృతి వాఘాని తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సమాజంలో ప్రతి వ్యక్తికి సాధారణ జీవితంలో ఎదురయ్యే సన్నివేశాలతో ఆద్యంతం ప్రేక్షకుల్ని అలరించే వినోదాత్మక చిత్రం సుందరకాండ అని ఆ చిత్ర హీరో నారా రోహిత్ అన్నారు. నారా రోహిత్ హీరోగా, శ్రీదేవి, వృతి వాఘానీలు హీరోయిన్‌లుగా నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆ చిత్ర ప్రమోషన్‌లో భాగంగా యూనిట్ సభ్యులు శనివారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారా రోహిత్ మాట్లాడుతూ వినాయకచవితి చేసుకుని ప్రతి ఒక్కరూ సుందరకాండ చిత్రం చూడాలన్నారు. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు ముగిసిన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 చిత్రాన్ని చూస్తానని చెప్పారు. కార్యక్రమంలో హీరోయిన్‌లు శ్రీదేవి, వృతి వాఘాని, నిర్మాత సంతోష్ పాల్గొన్నారు.

క్లాత్ బ్యాగులతో ప్లాస్టిక్ రహిత సమాజం



మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి చిత్రంలో జిల్లా ఇన్‌చార్జ్ ఆఫీసర్ జయలక్ష్మి

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలో డీ సిల్టింగ్, వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా మాన్సూన్ రెస్పాన్స్ టీంల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర అభినందనీయులని జిల్లా ఇన్‌చార్జి ఆఫీసర్ జయలక్ష్మి పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో 47వ డివిజన్ పరిధిలోని సర్కిల్-1 కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ వద్ద క్లాత్, జ్యూట్ బ్యాగులు ఉంచుకోవాలని, అవి ప్లాస్టిక్ రహిత సమాజానికి దోహదం చేస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయకుండా తమ వద్ద ఉన్న బ్యాగుల్లో వేసుకుని డస్ట్‌బిన్ ఉన్న చోట వెయ్యాలని సూచించారు.

-మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర భౌగోళిక విధానం మిగతా నగరాల్లా ఉండదని, ఒక వైపు కొండ మరో వైపు కాలువలు ఉండటంతో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. అటువంటి నగరం పారిశుద్ధ్య నిర్వహణలో దేశంలోనే అత్యంత ఉత్తమ పురస్కారమైన సూపర్ స్వచ్ఛ లీగ్, గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవన్ స్టార్ రేటింగ్ సాధించామని గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వర్షా కాలంలో క్రిమికీటకాలతో వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే కచ్చితంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ చంద్రశేఖర్, చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, యూసీడీ పీఓ పీ వెంకట నారాయణ, ఇన్‌చార్జ్ జోనల్ కమిషనర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెడికల్ క్యాంపు

ఆటోనగర్(విజయవాడతూర్పు): కానూరు మసీదు కమిటీ, జమాఅతె ఇస్లామి హింద్ విజయవాడ నార్త్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు సనత్‌నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు జహిరుద్దీన్ తెలిపారు. షుగర్, బీపీ, గుండె తదితర వ్యాధులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించండి



కృష్ణలంక(విజయవాడతూర్పు): రైతుబజార్‌లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని మార్కెటింగ్ శాఖ సంచాలకులు విజయసునీత సూచించారు. కృష్ణలంక పీఎస్ సమీపంలోని కృష్ణలంక రైతుబజార్‌లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విజయసునీత రైతుబజార్ సిబ్బందితో కలిసి రైతుబజార్ పరిసరాలను ఊడ్చి శుభ్రం చేశారు. రైతులు, వినియోగదారులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్, రైతుబజార్ నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం రైతులు, డ్వాక్రా మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు కె.శ్రీనివాసరావు, డీఈ ప్రసాద్, ఈఓ విక్టర్ జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ డ్రెయిన్ పరిశీలన



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పాతబస్తీలో ముంపు నివారణ చర్యలు చేపట్టేందుకు నగర పాలకసంస్థ అధికారులు స్థానిక ప్రధాన అవుట్ ఫాల్ డ్రెయిన్‌ను శనివారం పరిశీలించారు. చీఫ్ ఇంజినీర్ శ్రీధర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ ప్రాజెక్టు సత్యవతి, ఈఈ బసివరెడ్డి తదితరులు స్థానిక 53వ డివిజన్ కార్పొరేటర్ అప్పాజీరావుతో కలిసి పర్యటించారు. గాంధీ హిల్ వద్ద డ్రెయిన్ పరిస్థితి పరిశీలించారు. అనంతరం వెహికిల్ డిపో వద్ద మురుగునీరు, వర్షం నీరు ఎంత వస్తుంది, మోటార్ల ద్వారా ఎంత బయటకు పోతుంది, ఎక్కువగా వర్షం పడితే ఏర్పడే పరిస్థితిపై చర్చించారు. ముంపు నివారణ చర్యల్లో భాగంగా మోటార్లు కెపాసిటీ పెంచాలని నిర్ణయించారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు డ్రెయిన్లలో చెత్త వేయొద్దని, సమస్యలు పెరుగుతున్నాయని సూచించారు.

వేధింపుల భర్తపై ఫిర్యాదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): భార్యను వేధిస్తున్న భర్తపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టైలర్‌పేట జయరాం వీధికి చెందిన పంజాబి పర్వీన్, అర్జున్ భార్యాభర్తలు. వీరికి రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె. కొంత కాలంగా అర్జున్ పనికి వెళ్లకుండా వ్యాపారం చేస్తానంటూ ఇంట్లో ఉన్న బంగారం అమ్ముకున్నాడు. కొంత కాలం తర్వాత నష్టం వచ్చిందని వ్యాపారం తీసేశాడు. పాపను, తనను పట్టించుకోకుండా వేధిస్తున్నాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



బీఎస్ఎన్ఎల్ భవన్‌లో క్యారమ్స్ పోటీలు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ బుంగ రవికుమార్ అన్నారు. చుట్టుగుంట బీఎస్ఎన్ఎల్ భవన్‌లో శనివారం టెలికాం రిక్రియేషన్ క్లబ్‌లో ఎస్.అంజారావు మెమోరియల్ ఎన్టీఆర్ జిల్లా ప్రథమ క్యారమ్స్ ర్యాంకింగ్ పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కృష్ణా జిల్లా జనరల్ మేనేజర్ మురళీకృష్ణతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులకు క్రీడలతో ఒత్తిడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వేణుగోపాల్, కె.హరిబాబు, మురళీకృష్ణ, సీనియర్ క్రీడాకారులు, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎస్.కె. అజ్మతుల్లా వ్యవహరించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు



వైద్య కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు, ఇతర వైద్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం కలుగుతుందని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు అన్నారు. ఆ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆహారం, నీటి భద్రత, రోగ నిరోధక శక్తి, సాధారణ ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ విజయశ్రీ, డాక్టర్ ప్రశాంతి, కమ్యునిటీ మెడిసిన్ వైద్యులు సత్యకిషోర్, డాక్టర్ గోవింద్, డాక్టర్ శ్రీనివాస్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు.

వైద్య సిబ్బంది ర్యాలీ

విజయవాడ రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆర్‌బీఎస్‌కే అధికారి డాక్టర్ మాధవీనాయుడు మాట్లాడుతూ ఇంటితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవీపై జిల్లాస్థాయి క్విజ్ పోటీలు



క్విజ్ పోటీల్లో విజేతలతో నిర్వాహకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థుల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించేందుకు గానూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన హెచ్ఐవీ ఎయిడ్స్‌పై శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల, ఆంధ్ర లయోల కళాశాల, పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిద్ధార్థ జూనియర్ కళాశాల, మేరీస్ స్టెల్లా కళాశాల, శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ, నారాయణ జూనియర్ కళాశాల, వికాస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఆంధ్ర లయోల కళాశాలకు చెందిన డారెన్, ఫయాజ్ ప్రథమ స్థానం, నారాయణ జూనియర్ కళాశాలకు చెందిన కె.జాహ్నవి నాగతేజ, ఎస్.చర్మిష్ట ద్వితీయ స్థానం, శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీకు చెందిన ఎం.పూజ, సాయి ప్రసన్న తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతి రూ. 4వేలు, తృతీయ బహుమతి రూ. 3వేలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా త్వరలో అందజేయనున్నట్లు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భానునాయక్ తెలిపారు. అలాగే ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఈనెల 26వ తేదీన కేఎల్‌యూలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ శ్యాంసన్, శ్రీవిద్య, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాజనీతిజ్ఞుడు టంగుటూరి



టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న డీసీపీ సరిత



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీఎంసీ సిబ్బంది

లబ్బీపేట(విజయవాడతూర్పు): స్వాతంత్య్ర సమర యోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయ వేత్తగా రాణించిన రాజనీతిజ్ఞుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని డీసీపీ కేజీవీ సరిత కొనియాడారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో శనివారం టంగుటూరి ప్రకాశంపంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీపీ సరిత మాట్లాడుతూ స్వాతంత్య ఉద్యమంలో సైమన్ కమిషన్‌కు ఎదురు నిలిచి తన గుండెలు చూపించిన ధీరుడు, ధైర్యశాలి.. టంగుటూరి ప్రకాశం పంతులు అని కొనియాడారు.

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీఎంసీ అదనపు కమిషనర్(ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటీష్ పాలకులతో పోరాడిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని కొనియాడారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును

కేంద్ర ప్రభుత్వం అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఏఐఎమ్) కింద దేశ వ్యాప్తంగా 2016 నుంచి ఇప్పటివరకు 10,000 అటల్ టింకరింగ్ ల్యాబులు (ఏటీఎల్) ఏర్పాటు చేసింది. విద్యార్థులు తమ ఆలోచనలకు పదునుపెట్టి, నూతన ఆవిష్కరణలు చేసేలా ఇవి ప్రోత్సహిస్తాయి.



రాష్ట్రం	ఏటీఎల్‌ల సంఖ్య
మహారాష్ట్ర	1,033
తమిళనాడు	975
యూపీ	955
కర్ణాటక	798
ఆంధ్రప్రదేశ్	713
గుజరాత్	615

ఆధారం : కేంద్ర ప్రణాళికా మంత్రిత్వ శాఖ

శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



తిరుమల ఆలయం వెలుపల సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్

తిరుమల: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేయగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలను అందించారు. అలాగే, జస్టిస్ సంజయ్ కరోల్ శ్రీకాళహస్తిలోని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని, మండలంలోని తొండమానుపురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామిని, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కూడా దర్శించుకున్నారు.

దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను శనివారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గోపాలకృష్ణారావు, జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు.



జస్టిస్ గోపాలకృష్ణారావుకు అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఈవో





అమ్మవారి చిత్రపటం అందుకుంటున్న జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి

రాసలీలల మంత్రి ఎవరు అనగా..!

తిరుపతిలో అమాత్యుడి కామకేళిపై విస్తృత చర్చ

- పనుల కోసం వచ్చే మహిళలను లోబరుచుకుని ఫైవ్, సెవెన్ స్టార్ హోటళ్లలో సరసాలు
- సదరు మంత్రి లీలలను ఎల్లో మీడియా సాక్షిగా బయట పెట్టింది టీడీపీ నేతే
- మంత్రులు, ఎమ్మెల్యేలు వరుసగా అరాచకాలు
- పనుల కోసం, పథకాల కోసం వచ్చిన వారికి వేధింపులు.. లోబరుచుకోవడాలు
- మొన్న ఆదిమూలం.. నిన్న నసీర్ అహ్మద్, కూన రవికుమార్
- ఇలా పలువురి బండారాలు బట్టబయలైనా చర్యలు తీసుకోని సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వంలోని ఒక టీడీపీ మంత్రి తిరుపతిలో తరచూ రాసలీలు సాగిస్తుండటంపై రాష్ట్రంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. సదరు మంత్రి కామకలాపాలపై ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే ఆ లీలలను బయట పెట్టింది ఆ పార్టీకి చెందిన నేత కాబట్టే. అదీ ఎల్లో చానల్ వేదికగా. టీడీపీ అధికార ప్రతినిధి ఎస్‌బీ సుధాకర్‌రెడ్డి సదరు మంత్రిపై చేసిన సంచలన ఆరోపణలు ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆ మంత్రి తరచూ తిరుపతికి వస్తూ ఫైవ్, సెవెన్ స్టార్ హోటళ్లలో దిగి రాసలీలలు సాగిస్తున్నారంటూ ఓ ఎల్లో మీడియా చానల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో కుండ బద్దలు కొట్టడంతో 'ఇంతకూ ఆ మంత్రి ఎవరు అనగా..' అంటూ సర్వత్రా చర్చ మొదలైంది.

హైదరాబాద్‌లోనూ మంత్రి నీచపు పనులు

''ఆ మంత్రి తరచూ తిరుపతికి వస్తారు. ఆయన వస్తే ఫైవ్, సెవెన్ స్టార్ హోటళ్లలోనే బస చేస్తారు. ఆయన పక్క గదినే ఓ మహిళకు కేటాయిస్తారు. ఆమె చెబితేనే మంత్రి అపాయింట్‌మెంట్ దొరుకుతుంది. నాకు కూడా ఆ మంత్రి అపాయింట్‌మెంట్ దొరకడం లేదు. ఆయన ఉన్నన్ని రోజులూ మహిళలతో రాసలీలలు సాగిస్తారు. ఆ మంత్రి గురించి టీడీపీలో అందరికీ తెలుసు. పేరు చెప్పను. ఆ మంత్రి తీరు చూస్తూ ఊరుకోలేక కడుపు మండి ఈ విషయాలు చెప్పాల్సి వస్తోంది' అంటూ సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యానించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకరరెడ్డి కూడా స్పందించారు. టీడీపీ అధికార ప్రతినిధి చెబుతున్న ఆ మంత్రి హైదరాబాద్‌లోని ఖరీదైన హోటళ్లలో నికృష్టపు చేష్టలు చేస్తుంటాడని విమర్శించారు. అతనే పవిత్ర ఆధ్యాత్మిక నగరి తిరుపతిలోనూ రాసలీలలు సాగిస్తున్నాడని, పదవులు ఇప్పిస్తానని చెప్పి మహిళలను ప్రలోభ పెడుతున్నాడని ధ్వజమెత్తారు. ఈయన హైదరాబాద్‌లో సాగించే ఘన కార్యాలపై గతంలోనూ ఎల్లో మీడియాలోనే కథనాలు వచ్చాయని గుర్తు చేశారు. అటువంటి మంత్రిపై సీఎం చంద్రబాబు వెంటనే చర్యలు తీసుకోవాలని భూమన డిమాండ్ చేశారు. మంత్రులే ఇలా బరితెగిస్తే, ఇక ఎమ్మెల్యేలు మరీ పేట్రేగిపోరా అని టీడీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

సన్నిహితులు పిలిచే పేరు డార్లింగ్ మంత్రి

టీడీపీ అధికార ప్రతినిధి ఎస్‌బీ సుధాకర్‌రెడ్డి చెబుతున్న ఆ మంత్రిపై మరిన్నో ఆరోపణలు ఉన్నాయి. ఏపీ మంత్రిగా ఉంటూ.. శుక్ర, శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లోని స్టార్ హోటళ్లలో ఆయన గడుపుతారట. సన్నిహితుల కోసం గదులు బుక్ చేస్తారట. తెలంగాణ, ఏపీకి చెందిన వారితో అక్కడే సెటిల్‌మెంట్లు చేస్తారట. ఫైళ్లపై సంతకాలూ అక్కడేనట. వారంలో మూడు రోజులు రాసలీలలు, గానా బజానాలతో కాలం గడుపుతారట. తెలంగాణాలో ఏపీ మంత్రి సెటిల్‌మెంట్ల వ్యవహారం శ్రుతిమించుతోందని అక్కడి ప్రభుత్వం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఓ లేఖ కూడా రాసినట్లు గతంలో ఓ పచ్చపత్రిక కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఆ మంత్రే ఇప్పుడు విజయవాడ, తిరుపతిల్లోనూ రాసలీలలు సాగిస్తున్నట్టు సమాచారం. ఆయన సొంత నియోజకవర్గానికి వారంలో ఒక రోజు మాత్రమే వెళతారట. అక్కడ మాత్రం బుద్ధిమంతుడుగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. బాపట్ల జిల్లాలో అనుచరుల ద్వారా మంత్రి పేకాట స్థావరాలూ నడిపిస్తున్నట్టు భారీ విమర్శలు ఉన్నాయి. ఈ మంత్రిని ఆయన అనుచరులు, సన్నిహితులు 'డార్లింగ్ మంత్రి' అని పిలుచుకుంటుండడం కొసమెరుపు.

సీఎం గారూ మీ మంత్రిపై చర్యలు తీసుకోండి



పదవులు ఇప్పిస్తానంటూ మహిళలను ప్రలోభపెట్టి, హైదరాబాద్, తిరుపతిల్లోని ఖరీదైన హోటళ్లలో వారితో రాసలీలలకు పాల్పడుతున్నమంత్రిపై చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన మంత్రులే ఇలాంటి నికృష్టపు చేష్టలకు పాల్పడుతుంటే చంద్రబాబు ఎందుకు బోద్యం చూస్తున్నారు? టీడీపీ నేతే మంత్రి రాసలీలల గురించి మాట్లాడారు. ఈ మంత్రి హైదరాబాద్‌లో సాగించే ఘన కార్యాలపై గతంలో ఎల్లో మీడియా పత్రికలోనే కథనం ప్రచురితమైంది.

– భూమన కరుణాకరరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి.

కూటమి నేతల రాసలీలలు ఒక్కొక్కటిగా బట్టబయలు

- రాష్ట్రంలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేల రాసలీలలు, అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కొన్ని నెలల క్రితం సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం తనతో సన్నిహితంగా ఉన్న వీడియోను ఓ మహిళ బయటపెట్టి సంచలనం రేపింది.
- ఇటీవల గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వీడియో కాల్‌లో ఓ మహిళతో మాట్లాడుతూ ముద్దులు పెట్టిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.
- శ్రీకాకుళం జిల్లా ఆమదాలవస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అదే జిల్లాకు చెందిన పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్ రేజేటి సౌమ్యను వేధింపులకు గురిచేయడంతో ఆమె ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మహిళా ఉద్యోగులను రాత్రి 10 గంటల తర్వాత పార్టీ కార్యాలయానికి రావాలని అనుచరుల ద్వారా ఒత్తిళ్లు చేయించడం వెలుగులోకి వచ్చింది.
- పలు చోట్ల వివిధ పనుల కోసం వస్తున్న మహిళల బలహీనతలు, పేదరికాన్ని ఆసరాగా తీసుకుని టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు లోబరుచుకునే యత్నాలు పలు జిల్లాల్లో వెలుగు చూస్తున్నాయి. రాత్రిళ్లు ఫోన్ చేయడం, ఒత్తిడికి గురిచేయడం ద్వారా లొంగదీసుకునే యత్నాలు దారుణమని ప్రజల్లో చర్చ జరుగుతోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని, సీఎం చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాయం లేనిదే... అడుగెయ్యలేడు...!



శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం గుడిగుంట గ్రామానికి చెందిన ఎస్ రాజా పక్షవాతానికి గురయ్యాడు. మనిషి సాయం లేనిదే బాత్‌రూమ్‌కు సైతం వెళ్లలేని పరిస్థితి. అప్పట్లో సదరం క్యాంపులో డాక్టర్లు పరిశీలించి దివ్యాంగ సర్టిఫికెట్ జారీ చేశారు. ఏడాదిన్నరగా మంచంలోనే ఉంటూ పింఛన్‌తో జీవనం సాగిస్తున్నాడు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్ ఎందుకు నిలిపివేయకూడదంటూ నోటీసు పంపించారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురై తన పరిస్థితిని అధికారులకు స్వయంగా చెప్పుకునేందుకు అనంతసాగరం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చాడు. ఇతని పరిస్థితి చూసిన ఎవరైనా 'ఇతనికా పింఛన్ నిలిపివేసింది' అని అనక తప్పదు. మరోసారి సదరం క్యాంపునకు రమ్మని నోటీసు ఇచ్చారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

- సోమశిల

ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శిగా సుగుణారెడ్డి



సుగుణారెడ్డి

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శిగా ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ సుగుణారెడ్డి ఎన్నికయ్యారు. నైనిటాల్‌లో ఈ నెల 20వ తేదీన ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ప్రెసిడెంట్‌గా రాజీవ్ మెహతా, జాయింట్ కార్యదర్శిగా సుగుణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుగుణారెడ్డిని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి అభినందించారు. రాష్ట్రాన్ని ఫెన్సింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

నిరంతర కృషితోనే ఉన్నత స్థానం

లండన్ డిప్యూటీ మేయర్ ఉదయ్



ఆరేటిని సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: క్రమశిక్షణ, సాధన, పట్టుదల, నిరంతర కృషి తనను లండన్‌లోని రాయల్ బరో ఆఫ్ కింగ్ స్టన్ అండ్ చెల్సియాలో డిప్యూటీ మేయర్‌గా ఉన్నత స్థాయికి చేర్చిందని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం తుందుర్రుకు చెందిన ఆరేటి ఆర్యన్ ఉదయ్ అన్నారు. ఆయన శనివారం తన జన్మస్థలమైన భీమవరం ప్రాంతానికి వచ్చారు. కేజీఆర్ఎల్ కళాశాల పూర్వ విద్యార్థి కావడంతో భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ భారతదేశంలో నేర్చుకున్న విలువలు, నైతికత తనను ఎల్లప్పుడూ ముందుకు నడిపిస్తూనే ఉన్నాయన్నారు. ప్రతి విద్యార్థీ తన సామర్థ్యాన్ని నమ్ముకుని కష్టపడితే కచ్చితంగా విజయాన్ని సాధించవచ్చన్నారు.

అక్రమ ఎరువుల స్వాధీనం

పెదపాడు: బిల్లులు లేని అక్రమ ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు ఏలూరు జిల్లా పెదపాడు మండల వ్యవసాయ అధికారి షేక్ ఇమామీ ఖాసిమ్ శనివారం తెలిపారు. మండలంలోని వట్లూరులో ఎరువుల దుకాణాల తనిఖీలు నిర్వహించామన్నారు. శ్రీ కన్వెన్షన్‌కు ఎదురుగా ఉన్న రోడ్డులో ఎరువుల లోడుతో లారీ ఆగి ఉండటం గమనించి తనిఖీ చేయగా, బిల్లులు లేవని తేలిందన్నారు. దీంతో 300 బస్తాల (15 మెట్రిక్ టన్నులు) ఎరువులు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వాటి విలువ రూ.4,71,750 ఉంటుందన్నారు. తదుపరి విచారణకు పోలీసులకు సమాచారం ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కూన, అతని అనుచరుల వల్లే ఆత్మహత్యాయత్నం

కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్య



శ్రీకాకుళం: ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, అతని అనుచరులు తన పైన వ్యక్తిగతంగా తన కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్లే మన స్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని కేజీబీవీ ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య చెప్పారు. శ్రీకాకుళంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తనకు, ఎమ్మెల్యేకు కుటుంబ తగాదాలు ఏమీ లేవని, ఉద్యోగరీత్యా ఆరోపణలు చేస్తున్నప్పుడు అక్కడకే పరిమితం కావాలని అన్నారు. 'కుటుంబ సమస్యలు ఎమ్మెల్యేకు లేవా' అని ప్రశ్నించారు. ఆయనపై కూడా చాలా కేసులు ఉన్నాయని, తాను ఆయనపై గానీ, కుటుంబ సభ్యులపైగానీ ఆరోపణలు చేశానా అని ప్రశ్నించారు. తనపై ఆరోపణలు ఉంటే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, అయితే సమగ్రశిక్ష ఏపీసీ ఇవేమీ లేకుండా ఏకపక్షంగా వ్యవహరించారని తెలిపారు. తనను తొలుత ఉద్యోగం నుంచి తొలగించడమో, సస్పెండ్ చేయడమో చేయాలనుకున్నారని, అది కుదరక బదిలీ చేశారని తెలిపారు.


ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదు

జిల్లాలోని కేజీబీవీలో ఎస్ఓ బియ్యం అమ్మేసినట్లు, మరో కేజీబీవీలో విద్యార్థినులు మద్యం సేవించినట్టు ఆధారాలతో సహా నిరూపితమయ్యాయని, వీటికి బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సౌమ్య నిలదీశారు. వారు సమగ్ర శిక్ష ఏపీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతోనే చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రాత్రి వేళల్లో సమావేశం అంటూ పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యే పిలవడం దేనికని, తాను కొందరిలా కార్లలో రానని, ద్విచక్ర వాహనంపై తోటి సిబ్బందితో కలిసి వస్తుంటాననని చెప్పారు. ఈ కారణంగానే ఓ సమావేశానికి హాజరు కాలేకపోయాను తప్ప, రాత్రి 10 గంటల తర్వాత నిర్వహించిన రెండు సమావేశాలకు హాజరయ్యానని పేర్కొన్నారు. తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చేరినప్పుడు పోలీసులు తన వాంగ్మూలం తీసుకున్నా.. ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడానికి ఎవరి ఒత్తిడి కారణమో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే నియమించిన ఎస్ఎంసీ ఛైర్మన్‌కు బాలికల పాఠశాలకు వచ్చే అధికారం లేకపోయినా నిత్యం వచ్చి గలాటా సృష్టించే వారని, ఈ కారణంగానే అతనిపై పొందూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఇది ఎమ్మెల్యేకు గిట్టలేదని, ఈ కారణంగానే తనపై కక్ష పెంచుకున్నారని చెప్పారు. తన ఇంట్లో తనకు సౌలభ్యంగా ఉండే డ్రెస్సులు వేసుకుంటే దానిపై కూడా ఎమ్మెల్యే అభ్యంతరకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఓ విద్యార్థి తల్లి మాట్లాడుతున్నట్టు మాధ్యమాల్లో చూపిస్తున్నారని, ఆమె ఏ విద్యార్థికి తల్లో చెప్పాలని డిమాండ్ చేశారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల హింసపై ఎన్‌హెచ్ఆర్‌సీ దర్యాప్తు

తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

తిరుపతి మంగళం: తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా చోటుచేసుకున్న తీవ్ర గందరగోళం, హింసాత్మక ఘటనలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)కు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతోంది. ఆరు వారాల లోపల ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు నివేదికను తమకు సమర్పించాలని డీజీపీని మానవ హక్కుల కమిషన్ శనివారం ఆదేశించింది. 2025 ఫిబ్రవరి 3న జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కేలా ఉండటమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘనలకు, ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినడానికి కారణమయ్యాయని ఎంపీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల రోజున తమ పార్టీ కార్పొరేటర్లతో కలిసి తాను ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు దాడి చేసి, అద్దాలు పగలగొట్టి, డ్రైవర్‌పై దాడిచేసి, టైర్ల గాలి తీసేసిన ఘటన రికార్డుల్లోనూ ఉందని ఎంపీ వివరించారు. ఈ ఘటన పోలీసుల సమక్షంలోనే జరిగినప్పటికీ, కేసు నమోదు సమయంలో పలువురు నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేకపోవడం అనుమానాస్పదమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల అనంతరం ఎంపీ గురుమూర్తి సమర్పించిన ఆధారాలు, మీడియా రిపోర్టులు, హైకోర్టు ఆదేశాలను కూడా జాతీయ మానవ హక్కుల కమిషన్ పరిశీలనలోకి తీసుకుంది. ఎస్వీ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం.18/2025 నమోదైనప్పటికీ, దర్యాప్తు సక్రమంగా జరగడం లేదని ఎంపీ వాదించారు. ఈ నేపథ్యంలో కమిషన్ వరుసగా డీజీపీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి నివేదికలు కోరింది.



Address FLAT NO. 202, NARMADA APARTMENT, DR. B.D. MARG, NEW DELHI
District CENTRAL DELHI State DELHI (110001)

డీజీపీకి ఎన్‌హెచ్ఆర్‌సీ జారీ చేసిన ఆదేశాల కాపీ

మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని అధిరోహించిన డీఎస్పీ హర్షిత

చిత్తూరు అర్బన్: ప్రపంచంలోని అత్యంత ఎత్తయిన పర్వతాల్లో ఒకటైన మౌంట్ ఎల్బ్రస్ శిఖరాన్ని రైల్వే డీఎస్పీ హర్షిత అధిరోహించారు. చిత్తూరు ఎస్పీ మణికంఠ సతీమణి హర్షిత రేణిగుంట రైల్వే డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల సెలవు పెట్టిన వీరిద్దరూ యూరప్‌లో పర్యటించారు. ఈక్రమంలోనే హర్షిత ప్రపంచంలో ఎత్తయిన శిఖరాల్లో పదో స్థానంలో ఉన్న ఎల్బ్రస్ పర్వతాన్ని (5,642 మీటర్లు) అధిరోహించారు. శిఖరంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. దేశ మహిళలు అన్నింటా రాణిస్తున్నారని చాటి చెప్పారు.



కూటమి ప్రభుత్వంలో క్షత్రియులకు అన్యాయం

ఉప సభాపతి రఘురామకృష్ణరాజు వెల్లడి

సోషల్ మీడియాలో వీడియో హల్‌చల్

సాక్షి, టాస్క్‌ఫోర్స్: కూటమి ప్రభుత్వంలో క్షత్రియులకు అన్యాయం జరిగిందని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు వెల్లడించినట్టు సోషల్ మీడియాలో వీడియో ఒకటి హల్‌చల్ చేస్తోంది. రాష్ట్ర కేబినెట్‌లో కూడా క్షత్రియులు లేరని ఆయన పేర్కొన్నారు. క్షత్రియులు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఏర్పడిందన్నారు. దీనిపై క్షత్రియుల్లో అసంతృప్తి ఉందని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో క్షత్రియులకు స్థానం కల్పించారని వీడియోలో పేర్కొన్నారు. క్షత్రియుల సమావేశంలో కూడా తాను ఈ విషయం ప్రస్తావించానని, బహిరంగంగా జరిగిన సభలోనూ వెల్లడించానన్నారు.

మీ పాపాలే.. శాపాలుగా మారతాయి

కూటమి సర్కార్‌కు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరిక

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

కావలి (జలదంకి): కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాజ్యాంగేతర శక్తులుగా మారారని నెల్లూరు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. నేడు వారు చేస్తున్న పాపాలే, రేపు వారికి శాపాలుగా మారతాయని హెచ్చరించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ కార్యకర్త నుంచి మాజీ మంత్రుల వరకు అక్రమ కేసులు బనాయించడం విచారకరమన్నారు. 10 ఏళ్లు కావలి ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై బూటకపు 'హత్యాయత్నం' కేసు పెట్టడం దారుణమన్నారు. ''ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. కావలిలో అక్రమ మైనింగ్, మనీ స్కాం, అక్రమ గ్రావెల్, ఇసుక మాఫియా, రేషన్ దందాలను ఎప్పటికప్పుడు ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎండగడుతున్నారు. దీంతో అక్రమ కేసులతో డైవర్షన్ పాలిటిక్స్‌కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై రౌడీలు దాడులు చేస్తే, ఇంత వరకు వారి పేర్లు కూడా కనిపెట్టలేకపోవడాన్ని చూస్తుంటే, రెడ్ బుక్ రాజ్యాంగానికి సెల్యూట్ చేస్తూ, పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తోందో తేలిగ్గా అర్థమవుతోంది. టీడీపీ శ్రేణులు కావలిలో మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మలు దహనం చేస్తే కేసు పెట్టని పోలీసులు, అక్రమ కేసులకు నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకులు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ చేస్తే కేసులు పెడుతున్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వమే ఉండదని పోలీసులు గుర్తించాలి. మాకున్న ధైర్యం మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి. ఆయన బాటలో ప్రజలకు అండగా ఉంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు పెడుతూనే ఉంటాం.'' అని కాకాణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందింటి కామరాజు, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆత్మహత్య



యోహాను (ఫైల్)



గిరిబాబు (ఫైల్)

చినలింగాయపాలెం (కాకుమాను): గుంటూరు జిల్లా కానుమాను మండలం చినలింగాయపాలెం గ్రామ సర్పంచ్ గురవిందపల్లి యోహాను (43), ఉప సర్పంచ్ గిరిబాబు మూడు రోజుల కిందట వేర్వేరు ప్రదేశాల్లో మద్యంలో గడ్డిమందు కలుపుకుని తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గమనించిన గ్రామస్తులు యోహాను, గిరిబాబును పొన్నూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గిరిబాబును గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి ఇద్దరూ మృతి చెందారు. సర్పంచ్ కుటుంబ సమస్యలతోను, ఉప సర్పంచ్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.

ఆలోచనాత్మకం

అవును.. దయ్యాలు ఉన్నాయి... ఇవిగో...



పల్లెటూళ్లలో దెయ్యాల పుకార్లు మామూలే. కర్నాటకలోని ఆ పల్లెలో కూడా హఠాత్తుగా దయ్యాల గోల మొదలయ్యింది. నేను చూశానని ఒకరంటే అటు పోయింది అని మరొకరంటారు. దెయ్యాలు లేవు.. కాని ఒంటరి స్త్రీ కనిపిస్తే చాలు ఆమెను వేధించే మగాళ్లు దెయ్యాలు కాకపోతే మరెవరు అని ప్రశ్నిస్తూ తీసిన చిన్న సినిమా 'సు ఫ్రమ్ సో' కన్నడ నాట సూపర్‌హిట్ అయ్యింది. 5 కోట్లతో తీస్తే 125 కోట్లు సంపాదించింది. స్త్రీలను గౌరవించమని చెప్పిన మెసేజే కారణం.

దయ్యం కనపడినా భయపడతారు. దయ్యం ఎవరి ఒంటి మీదకు వచ్చినా భయపడతారు. అసలు దయ్యం మాటెత్తితేనే భయం. ఉన్నాయేమోనని భయం. ఉండే ఉంటాయని భయం. దయ్యాన్ని ఎవరైనా చూశారా? చూసినవారు లేరు. అయినా భయమే. అన్నట్టు దెయ్యాలు ఉన్నాయా? ఏమో... చూద్దాం...

• • •

కర్నాటక తీరప్రాంతంలో మంగళూరుకు దగ్గరగా ఉన్న చిన్న పల్లె 'మర్లూరు'. ఈ ఊళ్లో అందరూ చిన్న చిన్న పనులు చేసుకు బతికేవారే. పెళ్ళిళ్లు, దినకర్మలు ఆర్భాటంగా చేస్తూ డాబుసరికి తగ్గని మనుషులే అందరూ. సరే... ఊరన్నాక వయసొచ్చిన అమ్మాయిలు, అబ్బాయిలు ఉండకుండా ఉంటారా. పెయింట్ పని చేసుకు బతికే ఒక కుర్రాడికి ఆ ఊళ్లో ఒకమ్మాయితో మనసవుతుంది. ఇద్దరూ ప్రేమలో ఉండగా ఒక అర్ధరాత్రి ఆ అమ్మాయి ఇంటి గోడ దూకి దొరికిపోయే ప్రమాదానికి చేసుకుంటాడు పెయింటర్. దొరికితే తోలు వొలిచేస్తారు. పైగా పరువు పోతుంది. అందుకే అతడు తప్పించుకోవడానికి ఒంటి మీదకు దెయ్యం వచ్చినట్టుగా నటిస్తాడు. ఒంటి మీదకు దెయ్యం రావడం వల్లే అర్ధరాత్రి ఊళ్లో తిరుగుతున్నాడని అనుకునేలా చేస్తాడు. ఇంకేముంది. ఊళ్లోకి దయ్యం వచ్చేసినట్టే.

• • •

మనుషులకు రకరకాల నమ్మకాలు. బొట్టు పెడితే దయ్యాలు పోతాయని, కొరివి చూపిస్తే పోతాయని,... మామూలు దయ్యాలైతే పారిపోవచ్చు గాని నటించే దయ్యాలు ఎక్కడికి పోతాయి?



పెయింటర్‌కు దయ్యం పట్టిన సంగతి ఊరంతా తెలుస్తుంది. అతణ్ణి చూస్తే చాలు ఊరంతా పరుగే. పాపం ఆ పెయింటర్ తల్లిదండ్రులు ఇంట్లో ఉండలేక బయటకు పోలేక నానా బాధలు పడుతుంటారు. ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు అప్పడం కర్రమన్నా, టైరు తుస్సుమన్నా దయ్యమేమోనని దడుచుకోవడమే. ఊళ్లోకి దయ్యం వస్తే దయ్యాన్ని వదలగొట్టే మంత్రగాడు రావడం ఆనవాయితీ. వచ్చి 'నువ్వెవరు?' అని అడుగుతాడు పెయింటర్ వొంటి మీదున్న దయ్యాన్ని. పెయింటర్‌కు ఏం చెప్పాలో అర్థం కాదు. 'కాంచన' సినిమా పోస్టర్ కనిపిస్తే 'కాంచన' అంటాడు. తలుపు బయట ఉన్న వారికి 'సులోచన' అని వినిపిస్తుంది. 'ఎక్కణ్ణుంచి వచ్చావు' అని అడుగుతాడు మంత్రగాడు. పెయింటర్ ఏమీ చెప్పకముందే 'సోమేశ్వరం నుంచి అట' అని జనమే అనుకుంటారు. ఊళ్లోకి వచ్చిన దెయ్యం 'సోమేశ్వరం సులోచన... సు ఫ్రం సో'... అదే సినిమా టైటిల్ 'సు ఫ్రమ్ సో'...

• • •

ఇక ఊళ్లో వాళ్లంతా 'సోమేశ్వరం నుంచి వచ్చిన సులోచన' ఏం చేస్తే పెయింటర్‌ను వదిలి వెళుతుందో అనే అన్వేషణ సాగిస్తారు. ఆ ఊరికి దాపునే ఉన్న సోమేశ్వరంలో సులోచన అనే పేరున్న ఆమె ఎవరైనా మరణించిందేమోనని కనుక్కుంటారు. ఇటీవల ఆ పేరుతో ఉన్న ఒక పెద్దామె మరణించిందని తెలుస్తుంది. ఆ ఇంటికి వెళితే ఆమె ఒక్కగానొక్క కూతురు కటిక పేదరికంలో ఉంటుంది. వయసొచ్చిన అమ్మాయి. ఇంకా పెళ్లి కాలేదు. ఒక్కత్తే నివసిస్తోంది. ఈ కూతురి ద్వారా తల్లి ఆత్మకి ఏం కావాలో తెలుసుకుందామని ఊరివాళ్లు ప్రయత్నిస్తారు. తల్లి ఆత్మను ఎలా శాంతింపచేయాలో ఆ అమ్మాయినే కనుక్కొని చెప్పమంటారు.

కాని ఈ ప్రాసెస్‌లో ఆ అమ్మాయి కష్టాలు తెలిసేకొద్దీ అసలు దయ్యాలు ఎక్కడ ఉన్నాయో అందరికీ తెలుస్తుంది. ఆ అమ్మాయిని ఆమె బాబాయి చెరబట్టడానికి ప్రయత్నిస్తుంటాడు. తల్లి చనిపోయాక అతని ఆగడాలు మరీ శ్రుతి మించితే తలుపుకు అడ్డాలు పెట్టి రాత్రిళ్లు నిద్ర కాస్తూ ఉంటుంది. ఆ బాధ ఒకటైతే ఊళ్లోని పోరంబోకు కుర్రాళ్లు రాత్రిళ్లు గోడ దూకి తలుపు కొడుతుంటారు. ఒంటరి స్త్రీ మర్యాదగా బతుకుదామంటే దయ్యాల్లా మగాళ్లు పీక్కుతింటున్నారని ఆ అమ్మాయి కష్టాలు వింటే తెలుస్తుంది. పెయింటర్‌కు పట్టిన దయ్యం కంటే ఈ అమ్మాయి చుట్టూ ఉన్న దయ్యాలను ఒదిలించడమే ముఖ్యమని భావించిన ఊరు ఆ దుర్మార్గులకు దేహశుద్ధి చేయడంతో 'సు ఫ్రం సో' సినిమా ముగుస్తుంది. దుర్మార్గులకు బుద్ధి చెప్పడం వల్ల పెయింటర్‌కు పట్టిన సోమేశ్వరం సుశీల అనే అబద్ధపు దయ్యం కూడా నిష్క్రమిస్తుంది. ఊరంతా హాయిగా ఊపిరి పీల్చుకోడమే కాదు ఆ ఒంటరి అమ్మాయిని తమ ఊరికి కోడలిగా తెచ్చుకుంటుంది.

రాజ్ బి.శెట్టి నిర్మాతగా కొత్త దర్శకుడు జె.పి.తుమినాడ్ తీసిన కన్నడ చిత్రం 'సు ఫ్రమ్ సో' బలమైన సందేశాన్ని విపరీతమైన హాస్యంతో, జనం సెంటిమెంట్లతో, మూఢత్వాన్ని తెలివినీ మానవత్వాన్ని జోడించి చెప్పడం వల్ల ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అయ్యింది. జూలై 25న విడుదలై ఇప్పటికి 125 కోట్లు సంపాదించింది. ఖర్చుపెట్టింది 5 కోట్లే!

• • •

ఒంటరిగా ఉన్న స్త్రీ అంటే మగాడికి ఎందుకు లోకువ. వితంతువు, పెళ్లి కాని స్త్రీ, విడాకులు పొందిన స్త్రీ, పెళ్లి వద్దనుకున్న స్త్రీ... ఈమె తన మానాన తాను బతుకుదామనుకుంటే ఆమెను వేధించడానికి దయ్యాల్లా ఎందుకు వెంటపడతారు. ఆమె లోబరుచుకోవడానికి ఎంత పాశవికంగానైనా ఎందుకు ప్రయత్నిస్తారు? మానవత్వం లేని ఇలాంటి మగాళ్లు దయ్యాల కంటే భయానకమైన వాళ్లు అని దర్శకుడు చెప్పడం జనానికి బాగా నచ్చింది.

మగాళ్లు దయ్యాలుగా మారవద్దని, సంస్కారమనే రక్షను వాళ్లు కట్టుకుని ఉండాలని కోరుకుందాం. ఈ సినిమా డబ్బింగ్ వెర్షన్ తెలుగులో కూడా ఉంది.

వద్దనుకున్న బిడ్డ నవ్వుల రాణి అయింది



భారతీ సింగ్.. హాస్యప్రియులకు సుపరిచితమైన పేరు!

దేశంలోని తొలి తరం మహిళా స్టాండప్ కమేడియన్లలో ఒకరు.. ద గ్రేట్ ఇండియన్ లాఫ్టర్ చాలెంజ్ ఫేమ్, రియాలిటీ షోస్ పార్టిసిపెంట్ అండ్ హోస్ట్.. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... తన పేరుకు ముందు ఇన్ని విశేషణాలున్న భారతీ సింగ్ వాళ్లింట్లో అన్‌వాంటెడ్ చైల్డ్ అట. ఆమెకు ఇద్దరు తోబుట్టువులు. అన్న, అక్క తర్వాత ఆమె. మనసులో మాట విన్నట్టుగా దేవుడు ఒక కొడుకు, కూతురుని ఇచ్చాడు.. ఇంక సంతానం చాలు అనుకుందట భారతీ వాళ్లమ్మ. కానీ మూడోసారీ గర్భం దాల్చింది. మూడో నెల వచ్చేదాకా ఆమెకు తెలీలేదు. తెలియగానే గాభరా పడిందట. ఎందుకంటే భారతీ సింగ్ తండ్రి ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో చిరుద్యోగి. ముగ్గురు పిల్లలను పెంచేంత ఆర్థిక స్తోమత లేదని ఇద్దరు పిల్లలే చాలనుకుంది భారతీ సింగ్ వాళ్లమ్మ. అందుకే మూడో బిడ్డ కడుపులో పడిందని తెలియగానే గర్భస్రావం కోసం చెట్ల మందుల నుంచి, బొప్పాయి, ఖర్జూర పళ్లను తెగ తిన్నదట. బరువైన పనులు చేస్తే గర్భస్రావం అవుతుందని ఉదయం నుంచి రాత్రి దాకా వంచిన నడుము ఎత్తకుండా పనిచేసిందట. అయినా గట్టి పిండం.. భూమ్మీద పడింది. ఆసుపత్రికి వెళితే ఖర్చని.. ఇంట్లోనే కన్నదట. బొడ్డుతాడు కత్తిరించడానికి మంత్రసానిని మాత్రం పిలిపించిందట. అందుకు ఆ మంత్రసాని అరవైరూపాయలు తీసుకుందట అంతే! అందుకే భారతీ సింగ్ అంటుంది 'కేవలం అరవై రూపాయల ఖర్చుతో నేను పుట్టాను' అని... రానీయకుండా చేద్దామనుకుంది కానీ.. పుట్టాక నన్నే ఎక్కువ గారంగా చూసింది. నా రెండో ఏటనే నాన్న చనిపోయాడు. అయినా మా ముగ్గురికీ ఏ లోటూ తెలియనివ్వలేదు. తల్లీతండ్రీ తానై కష్టపడి పెంచింది. అందుకే అమ్మంటే నాకు చాలా ఇష్టం' అని చెబుతుంది భారతీ సింగ్. ప్రముఖ పాడ్‌కాస్టర్ రాజ్ శమానీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలన్నీ పంచుకుంది అమృత్‌సర్ వాసి భారతీ. 'మూడో సంతానం వద్దనుకున్న అమ్మ .. అబార్షన్‌తో నన్ను భూమ్మీదకు రాకుండా చేద్దామనుకుంది. నా జోకులతో జనాలను చావగొట్టే రాత రాసుంది కాబట్టి.. వచ్చాను. వద్దనుకున్న బిడ్డకు ఆసుపత్రి ప్రసవం ఎందుకని కేవలం 60 రూపాయల ఖర్చుతో నాకు జన్మనిచ్చింది. కానీ నేను అమ్మకు ఇప్పుడు కోటీ అరవై లక్షల రూపాయల ఖరీదు చేసే ఇల్లును గిఫ్ట్‌గా ఇచ్చాను.. నన్ను కన్నందుకు కృతజ్ఞత గా... అని సగర్వంగా చెబుతుంది.



• వికాసం

పఠనానికి గ్రేస్ మార్కులు

స్క్రీన్‌కు కళ్లప్పగించడం తప్ప పుస్తక పఠనం అనేది ఈరోజుల్లో అరుదైపోయింది. పిల్లల విషయానికి వస్తే పుస్తకాలు చదవడం అంటే పాఠ్యపుస్తకాలు చదవడం మాత్రమే అన్నట్టుగా ఉంది. ఈ నేపథ్యంలో పిల్లల్లో పఠనాసక్తిని పెంచడానికి కేరళప్రభుత్వం 'గ్రేస్ మార్కులను ప్రవేశపెట్టనుంది. స్కూల్లో ఒక క్లాస్‌ను పూర్తిగా పఠనం కోసమే కేటాయిస్తారు. గ్రేడ్ 1-4లో తేలికపాటి పఠనం ఉంటుంది. గ్రేడ్ 5-12లలో న్యూస్‌పేపర్లు, పుస్తకాలు చదివిస్తారు. పఠనంలో ముందున్న పిల్లలకు 'గ్రేస్ మార్కులు' ఇస్తారు. పిల్లల్లో పఠనాసక్తి పెంచే కార్యక్రమాల కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పిల్లల్లో పఠనాసక్తి కోసం వివిధ కార్యక్రమాలను రూపొందించడానికి కేరళ విద్యాశాఖ 'కళోత్సవం' పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.'కళోత్సవం'లో భాగంగా పుస్తక పఠనానికి సంబంధించి విద్యార్థులకు రకరకాల పోటీలు నిర్వహిస్తారు.

హెల్త్

ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లలో ఇటీవల కురిసిన భారీ భారీ వర్షాల తర్వాత ఇరు రాష్ట్రాలు జలమయం కావడం, రోడ్లు మునిగిపోవడంతో పాటు అవి ప్రజల ఆరోగ్యానికీ ముప్పు తెచ్చిపెడుతున్నాయి. ఈ వర్షాల తర్వాత చాలా ఆసుపత్రులూ, క్లినిక్స్‌లో నిమోనియా, ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. సాధారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసేటప్పుడు, కురిశాక ఉండే తేమతో కూడిన వాతావరణంలో ఈ కేసులు పెరగడం సాధారణం. ఇలాంటి సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించాల్సిన చికిత్స వంటి అనేక అంశాలపై అవగాహన కోసం ఈ కథనం.

వాన వెలిసినా... ముసిరే వ్యాధులు



వర్షాల అనంతరం నిమోనియా, ఇన్‌ఫ్లుయెంజా (ఫ్లూ) కేసులు విపరీతంగా పెరుగుతుండటంతో అంతటా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇవి అన్నిరకాలుగా ఆరోగ్యంగా ఉండే యువతతో పోలిస్తే... వ్యాధి నిరోధక శక్తి కాస్త తక్కువగా ఉండే వయోవృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణుల్లో ఎక్కువగా కనిపిస్తుంటాయి. అలాగే అప్పటికే అనారోగ్యాలతో బాధపడేవారిలో రోగనిరోధకత తక్కువగా ఉండటంతో వాళ్లు నిమోనియా, ఫ్లూ వంటి వర్షాకాలపు సమస్యల బారిన వేగంగా పడే అవకాశముంది. అంతేకాదు... వ్యాధి నిరోధకత తక్కువగా ఉండే ఇమ్యూనో కాంప్రమైజ్‌డ్ వ్యక్తుల్లో ఇది ఒక్కోసారి ప్రాణాపాయం లాంటి తీవ్రమైన ముప్పునకూ దారితీసే ప్రమాదం లేకపోలేదు.

వర్షాకాలంలో ముప్పు ఎందుకు ఎక్కువంటే...

వర్షాకాలంలో ఉండే అధిక తేమ, తడి వాతావరణం వంటివి ఫంగస్ పెరుగుదలకు తోడ్పడతాయి. దాంతో ఆ పెరుగుదల వల్ల అవి శ్వాసనాళాల్లోకి ప్రవేశించినప్పుడు ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులకు అవకాశం పెరుగుతుంది.

● **క్రౌడింగ్** : వర్షాల కారణంగా ప్రజలు గుంపులు గుంపులుగా చాలా దగ్గరి దగ్గరిగా ఉంటారు. అదీగాక ఇక లోతట్టు ప్రాంతాల వాళ్లనందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించి ఒకేచోట గుంపులుగా ఉంచడంతో ప్రజలు మరింత దగ్గరిదగ్గరిగా ఉండాల్సి వస్తుంది. పైగా మూసినట్టుగా ఉన్న గదుల్లో (క్లోజ్‌డ్ ఇన్-డోర్స్ మధ్యన, వెంటిలేషన్ సరిగా లేని చోట్లలో) ఉండటం వల్ల వైరస్‌లు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశాలెక్కువ.

● **ఉపరితలాలను తాకడం వల్ల** : తలుపులు తీసేటప్పుడు డోర్స్ హ్యాండిల్స్‌ను తప్పక తాకుతూ తీయాల్సి వస్తుంది. ఒకరి చేతులనుంచి డోర్స్ నాబ్స్, డోర్ హ్యాండిల్స్‌పై చేరుకున్న వైరస్‌లు మరొకరు వాటిని ముట్టుకోగానే వారికీ అంటుతాయి. పైగా వర్షాకాలం లాంటి చల్లటి తడి వాతావరణంలో డోర్‌నాబ్స్‌పై ఉండే సూక్ష్మజీవులు మరింత ఎక్కువ కాలం జీవించి ఉంటాయి. ఇలా ఈ మార్గంలో వైరస్‌లూ, బ్యాక్టీరియా వ్యాపించడాన్ని 'ఫొమైట్ ట్రాన్స్‌మిషన్' అని కూడా అంటారు.

● **రొటీన్ దెబ్బతినడం వల్ల (డిస్‌రప్టెడ్ రొటీన్):** బయట వర్షం కురుస్తుండటం వల్ల తాము వెళ్లాల్సిన పనులకు వెళ్లలేకపోవడంతో రొటీన్ దెబ్బతింటుంది. దీనివల్ల రోజులో తినేవేళలూ, నిద్రవేళలూ ఇవన్నీ క్రమం తప్పుతాయి. దాంతో

డాక్టర్లను ప్రజలు ఎక్కువగా అడుగుతుండే ప్రశ్నలు...

● **ప్రశ్న :** మా అబ్బాయికి జలుబు చేసి (ఫ్లూ వచ్చి) తగ్గినప్పటికీ దగ్గు ఎందుకిలా వారాల తరబడి ఉంటోంది?
డాక్టర్ జవాబు : వైరస్ వచ్చి తగ్గాయ (పోస్ట్-వైరల్ సెన్సిటివిటీ) లేదా నిమోనియాలాంటి ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుండవచ్చు.

● **ప్రశ్న :** మాస్కులు తొడగడం తప్పనిసరా?
డాక్టర్ జవాబు
మాస్కులు తొడుక్కోవడం, చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా అనుసరించాలి.

● **ప్రశ్న :** అల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లు తాగడం లాంటి చిట్కాల వల్ల ప్రయోజనం ఉంటుందా?
డాక్టర్ జవాబు : ఇలాంటి ఇంటి చిట్కాలు లక్షణాలను కొంతవరకు తగ్గించవచ్చు. కానీ వ్యాక్సిన్ వేయించుకోవడం / వైద్య చికిత్స తీసుకోవడమే పూర్తి రక్షణ ఇస్తాయి.



డాక్టర్ గంగాధర్ రెడ్డి మల్లు
సీనియర్ పల్మనాలజిస్ట్ & స్లీప్ మెడిసిన్ స్పెషలిస్ట్

● **కొత్త వైరస్‌లు రూపొందే ముప్పు:** వానాకాలం లాంటి సీజన్లలో ప్రజలు దగ్గర దగ్గరగా ఉన్నప్పుడు వైరస్‌ల తాలూకు కొత్త స్ట్రెయిన్‌లూ, బ్యాక్టీరియల్, ఫంగల్ తాలూకు దుష్ప్రభావాలు పెరుగుతాయి. సాధారణంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే పెద్దవయసు వారిలో, చిన్న పిల్లల్లో ఈ స్ట్రెయిన్స్ వ్యాపించాక... వారి నుంచి ఇంకొన్ని స్ట్రెయిన్స్ రూపొందడం... ఇలా సరికొత్తగా రూపొందిన వైరస్‌లు చాలా చురుగ్గా (విరులెంట్‌గా) ఉండటం వల్ల అవి వేగంగా వ్యాపిస్తూ మరింత నష్టం కలగజేస్తాయి.

ఎవరెవరిలో ముప్పు ఎక్కువంటే...

● వయోవృద్ధులు (65+), చిన్నపిల్లలు, గర్భిణులు. ● గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు, డయాబెటిస్, హైబీపీ లేదా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ● తడి వాతావరణంలో, గదుల్లో గుంపులుగా ఉండేవాళ్లూ / తాత్కాలిక ఆశ్రయాల్లో ఉన్నవారు ● వ్యాక్సిన్ తీసుకోని పెద్దవయసు వాళ్లలో... ఈ సీజన్ అనంతర వ్యాధుల ముప్పు ఎక్కువ.

ఫ్లూ/న్యుమోనియాలను గుర్తించడమెలా?

● **ఫ్లూ లక్షణాలు:** ఇది వైరస్‌లో వచ్చే సమస్య కాబట్టి ఆకస్మికంగా తీవ్ర జ్వరం (హైఫీవర్); ఒళ్లు నొప్పులు; గొంతు నొప్పి; తీవ్రమైన అలసట / నీరసం / నిస్సత్తువ; ఎడతెరిపి లేకుండా దగ్గు. అయితే కొన్ని కేసుల్లో ఇది నిమోనియా వంటి సెకండరీ ఇన్ఫెక్షన్‌కు దారితీసే అవకాశం.

● **నిమోనియా లక్షణాలు:** విపరీతంగా దగ్గు వస్తూ కళ్లె (మ్యూకస్) పడుతూ ఉండటం; ఛాతీలో నొప్పి, ఆయాసంతో ఎగ శ్వాస తీసుకుంటూ ఉండటం; తీవ్రమైన అలసట, నీరసం, నిస్సత్తువ; పెద్దవయసు వారిలో పరిస్థితులు మరింత తీవ్రమవుతుండటం; అయోమయానికి గురికావడం; ఆకలిలేకపోవడం

తక్షణం వైద్యుడిని సంప్రదించాల్సిన పరిస్థితులు..

●శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది; పెదవులు నీలంగా మారడం, ఛాతీ లేదా కడుపులో తీవ్రమైన నొప్పి, అయోమయం, నీళ్లు తాగలేకపోవడం / ద్రవపదార్థాలు తీసుకోలేకపోవడం.

● **కొన్ని వైద్య పరీక్షలు** : వ్యక్తిగతంగా పరీక్షించడం (క్లినికల్ ఎగ్జామినేషన్స్), కొన్ని రక్తపరీక్షలు, ఛాతీ ఎక్స్‌రే లేదా అవసరమైతే కొన్ని ఇమేజింగ్ పరీక్షలు.

వానాకాలపు జాగ్రత్తలు / నివారణలు...

● **వ్యాక్సిన్:** ప్రతి ఏడాదీ ఫ్లూ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవడం; వయోవృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోకోకల్ వ్యాక్సిన్ తీసుకోవడం.

● **హైజీన్ :** వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఇల్లు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, కిటికీలు, తలుపులు తెరచి గదులు తేమ లేకుండా పొడిగా ఉంచుకోవడం, ఇళ్లలో (ఆ మాటకొస్తే బయట కూడా) పొగతాగకుండా/ ఇల్లు పొగ చూరకుండా చూసుకోవడం ● తరచూ చేతులు కడుక్కోవడం, ఇంట్లో ఎవరు అనారోగ్యంగా ఉన్నా అందరూ మాస్కులు వాడటం.

చికిత్స...

వయోవృద్ధులు, పెద్దవాళ్లు, గర్భిణులు, చిన్నారులు... వీళ్లు ఎవరైనా జబ్బుపడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం.

పోషకాహారం తీసుకోవడం; తగినంత నీరు తాగుతూ ఒంటిని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం; తగినంత విశ్రాంతి; కంటినిండా నిద్ర, డాక్టరు సూచించిన మందుల్ని (యాంటీ వైరల్, యాంటీ బయాటిక్స్ వంటివి) క్రమం తప్పకుండా వాడటం. అవసరాన్ని బట్టి ఆక్సిజన్ మాస్క్ లేదా నెబ్యులైజేషన్ పెట్టడం.

పై జాగ్రత్తలతో ఈ వానాకాలంలో ఫ్లూ, నిమోనియా, సెకండరీ నిమోనియా రిస్కులను విజయవంతంగా ఎదుర్కోవడమే కాకుండా, నివారణ పద్ధతులు అనుసరిస్తూ, ముందుజాగ్రత్తలు తీసుకుంటూ ఇంటిల్లిపాదీ వ్యాధులకు దూరంగా కూడా ఉండవచ్చు.

నిర్వహణ: యాసీన్



పిల్లల్లో జ్ఞాపకశక్తి పెంపొందాలంటే..?

కొంతమంది పిల్లలు ఎంత చదివినా మరచిపోతుంటారు. ఫలితంగా పరీక్షలలో అడిగిన ప్రశ్నలకు సరిగా జవాబులు రాయలేరు. కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి పెంపొందేలా చేయవచ్చు. దీనికి అనుసరించాల్సిన పద్ధతులూ చాలావరకు వినోదాత్మకంగానే ఉంటాయి. ఉదాహరణకు గళ్లనుడికట్టు పజిల్స్ నింపడం, సుడోకు వంటివి సాల్వ్ చేయడం వంటివి చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెంపొందించడానికి బాగా ఉపయోగపడతాయి. వాటితో పాటు ఈ కింద పేర్కొన్న ప్రక్రియలూ బాగానే పనిచేస్తాయి. అవి...

● **మంచి ఆహారం తీసుకోవడం:** అన్ని రకాల పోషకాలు కలిగి ఉన్న మంచి ఆహారం కూడా జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఉదాహరణకు చేపలు, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు, సోయాబీన్స్ వంటి ఆహారాల్లో ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. వాటితో పాటు ముదురాకుపచ్చ రంగులో ఉండే తాజా ఆకుకూరలు తీసుకోవడం, ఆయా సీజన్‌లలో లభ్యమయ్యే తాజా పండ్లను తీసుకోవడం జ్ఞాపకశక్తిని పెంచుతాయి.

● **గాఢనిద్ర :** పిల్లలు కంటినిండా గాఢంగా నిద్రపోవడం అవసరం. దీంతో వాళ్లలో సమస్యను ఛేదించే శక్తి (ప్రాబ్లమ్ సాల్వింగ్ కెపాసిటీస్) పెరుగుతుంది. పైగా కేవలం నిద్రపోతుండే సమయంలోనే జ్ఞాపకముంచుకోవాల్సిన విషయాలను మెదడు తన జ్ఞాపకముంచుకునే కేంద్రాల (మెమరీ సెంటర్స్)లో సుస్థిరం చేసుకుంటుంది.

● **ఎక్కడి వస్తువులు అక్కడే పెట్టడం:** మనం ఎక్కడినుంచి తీసిన వస్తువులను అక్కడే పెడుతుండటం వల్ల... ఆయా వస్తువులు అవే స్థానాల్లో ఉంటాయి. అవసరం వచ్చినప్పుడు అక్కణ్నుంచే తీయడమూ సులువవుతుంది. ఒకసారి ఒక వస్తువు ఫలానా చోట ఉంటుందంటూ మెదడులో రిజిస్టర్ అయ్యాక పిల్లలు ఆ విషయం మరచిపోయేందుకు అవకాశం తక్కువ.

● **ఆటలు:** పిల్లలు తమ మెదడుకు రక్తసరఫరా బాగా జరిగేలా ఏరోబిక్స్ చేయడం, శరీరానికి శ్రమ కలిగించే ఆటలు ఆడటం వల్ల కూడా వారిలో జ్ఞాపకశక్తి మరింతగా పెంపొందుతుంది. చెస్ (చదరంగం) ఆడటం కూడా జ్ఞాపకశక్తిని పెంచుతుంది.

● **హాస్యరసభరితమైన సినిమాలు చూడటం:** హాస్యపూరితమైన సినిమాలు చూసేప్పుడు పిల్లలు గట్టిగా నవ్వుతుంటారు. ఈ ప్రక్రియలో మెదడు కణాలకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంటుంది. అది చిన్నారుల మెదడు కణాలను మరింత శక్తిమంతం చేస్తుంది.

● **ధ్యానం:** రోజూ పది నుంచి పదిహేను నిమిషాల పాటు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రతా, దృష్టికేంద్రీకరణశక్తితో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.



ప్రజ్ఞానందకు మరో 'డ్రా'

సెయింట్ లూయిస్ (అమెరికా): సింక్‌ఫీల్డ్ కప్ గ్రాండ్ చెస్ టూర్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద 'డ్రా'ల పరంపర కొనసాగుతోంది. శనివారం మాక్సిమి లాగ్రెవ్ (ఫ్రాన్స్)తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌ను ప్రజ్ఞానంద 26 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. ఈ టోర్నీలో ప్రజ్ఞానందకు ఇది వరుసగా నాలుగో 'డ్రా'. ఇక ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్... జాన్ క్రిస్టాఫ్ డూడా (పోలాండ్)తో గేమ్‌ను 45 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. సామ్ సెవియాన్ (అమెరికా), నొదిర్బెక్ అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్)... అరోనియన్ (అమెరికా), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్) మధ్య మ్యాచ్‌లు కూడా 'డ్రా'గా ముగిశాయి. మొత్తంగా శనివారం జరిగిన అన్నీ మ్యాచ్‌లు 'డ్రా'గానే ముగిశాయి. ఐదు రౌండ్లు ముగిసేసరికి ఫాబియానో కరువానా (అమెరికా) 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రజ్ఞానంద, అరోనియన్ చెరో 3 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. గుకేశ్, మాక్సిమి లాగ్రెవ్, వెస్లీ సో, అలిరెజా 2.5 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. గ్రాండ్ చెస్ టూర్ లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ప్లేయర్లు ఫైనల్లో తలపడతారు.

వైజాగ్‌లో భారత మహిళల జట్టు

రేపటి నుంచి ప్రపంచ కప్ శిక్షణా శిబిరం • వారం రోజుల పాటు ప్రాక్టీస్



శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో స్మృతి

సాక్షి, విశాఖపట్నం: సొంత గడ్డపై జరిగే వన్డే వరల్డ్ కప్‌లో సత్తా చాటాలని భారత మహిళల జట్టు పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో టోర్నీకి నెల రోజుల ముందునుంచి జట్టు **సన్నాహకాలు మొదలు కాను**న్నాయి. ఇందులో **భాగంగా ఆగస్టు 25 నుంచి** హర్మన్ ప్రీత్ కౌర్ బృందానికి **ప్రత్యేక శిక్షణా శిబిరం** నిర్వహిస్తున్నారు. **విశాఖపట్నంలోని ఏసీఏ-**వీడీసీఏ స్టేడియంలో **వారం రోజుల పాటు టీమ్** సాధన చేస్తుంది. ఫిట్‌నెస్, **ట్రెనింగ్‌లాంటి అంశాల** గురించి కాకుండా **పూర్తిగా బ్యాటింగ్, బౌలింగ్,** ఫీల్డింగ్‌లపైనే దృష్టి పెడుతూ 'స్కిల్ బేస్డ్' కండిషనింగ్ క్యాంప్ నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. సాధన కోసం బోర్డు వ్యూహాత్మకంగానే వైజాగ్‌ను ఎంపిక చేసింది. జట్టులోని ముగ్గురు సభ్యులు హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, స్నేహ రాణాలకు ఎప్పుడో 2014లో మాత్రమే ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. మిగతా ప్లేయర్లు ఎవరూ వైజాగ్‌లో గతంలో ఒక్క సారి కూడా మ్యాచ్ ఆడలేదు. ప్రాక్టీస్‌తో ఇక్కడి పిచ్, పరిస్థితులను అంచనా వేసేందుకు ఈ క్యాంప్ ఉపయోగపడనుంది. వరల్డ్‌కప్‌లో భారత జట్టు రెండు అత్యంత కీలక మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాతో (అక్టోబర్ 9న), ఆస్ట్రేలియాతో (అక్టోబర్ 12)న విశాఖలోనే ఆడనుంది. రిజర్వ్ ప్లేయర్లు సహా భారత జట్టు సభ్యులంతా ఈ ప్రత్యేక క్యాంప్‌లో పాల్గొంటారు. భారత 'ఎ' జట్టు సభ్యులు కూడా దీనికి హాజరవుతారు. రెగ్యులర్ సాధనతో పాటు డే అండ్ నైట్‌లో రెండు ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లు కూడా జరుగుతాయి.

నువ్వా... నేనా?

మరో గ్రాండ్‌స్లామ్ వేటలో అల్‌కరాజ్, సినెర్

- గాఫ్, కీస్ మధ్య పోటీ
- నేటి నుంచి యూఎస్ ఓపెన్ సింగిల్స్



న్యూయార్క్: పురుషుల టెన్నిస్‌లో 2023నుంచి జరిగిన గత 11 గ్రాండ్‌స్లామ్‌లలో 8 టైటిల్స్‌ను యానిక్ సినెర్, కార్లోస్ అల్‌కరాజ్ పంచుకోగా...మరో మూడు ట్రోఫీలు జొకోవిచ్ ఖాతాలో చేరాయి. అయితే ఈ ఏడాది తాజా ఫామ్‌ను, గత రెండు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ప్రదర్శనను బట్టి చూస్తే సినెర్, అల్‌కరాజ్ మరో టైటిల్ వేటలో హోరాహోరీగా తలపడేందుకు సిద్ధమయ్యారు. మరో వైపు తన 25వ గ్రాండ్‌స్లామ్ కోసం తీవ్రంగా పోరాడుతున్న జొకోవిచ్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌లో సింగిల్స్ పోటీలకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే 2025 చివరి గ్రాండ్‌స్లామ్‌ను ఎవరు సొంత చేసుకుంటారనేది ఆసక్తిరం. అల్‌కరాజ్ (స్పెయిన్) తొలి రౌండ్‌లో భారీ సర్వీస్‌లకు పెట్టింది పేరయిన 7 అడుగుల రీలీ ఒపెల్కా (యూఎస్)ను ఎదుర్కోనున్నాడు. ఇటీవలే జొకోవిచ్, డి మినార్, రూన్‌లను ఓడించిన రికార్డు ఒపెల్కాకు ఉంది. ఆ తర్వాత ముందంజ వేస్తే అల్‌కరాజ్‌కు ప్రీక్వార్టర్స్‌లో 2021 చాంప్ మెద్వెదెవ్ ఎదురయ్యే అవకాశం ఉంది.

తొలి రౌండ్‌లో విట్ కొప్రివా (చెక్ రిపబ్లిక్)తో సినెర్ (ఇటలీ) తలపడతాడు. క్వార్టర్స్ వరకు వెళితే జేక్ డ్రేపర్ (యూకే) అతనికి ఎదురు పడతాడు. ఈ టాప్ ప్లేయర్లతో పాటు తాజా సీజన్‌లో అద్భుతంగా ఆడుతున్న ఇతర ఆటగాళ్లు జాకబ్ మెన్‌సిక్, హోల్గర్ రూన్, కాస్పర్ రూడ్, టియాఫో, ఫ్రిట్జ్, బబ్లిక్ తదితరులు కూడా తమ తొలి గ్రాండ్‌స్లామ్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సబలెంకా జోరు సాగేనా...

మహిళల విభాగంలో టైటిల్ వేటలో డిఫెండింగ్ చాంపియన్ సబలెంకా (బెలారస్) మరోసారి తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమైంది. రెబెకా మసరోవా (స్విట్జర్లాండ్)తో జరిగే తొలి రౌండ్ మ్యాచ్‌తో ఆమె తన పోరును మొదలు పెడుతుంది. అయితే ఈ సారి సొంతగడ్డపై ట్రోఫీని గెలిచేందుకు అమెరికా అమ్మాయిల మధ్యే గట్టి పోటీ ఉంది. కోకో గాఫ్, మాడిసన్ కీస్, జెస్సికా పెగులా సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. 2023లో గాఫ్ ఇక్కడ విజేతగా నిలిచింది. వరల్డ్ నంబర్ 2 స్వియాటెక్ (పోలండ్) తొలి రౌండ్‌లో ఎమీలియానా అరాంగో (కొలంబో)ను ఎదుర్కొంటుంది. ఇదే క్రమంలో ముందంజ వేస్తే ఆమెకు తాను వింబుల్డన్ ఫైనల్లో చిత్తు చేసిన అనిసిమోవా (అమెరికా) ఎదురవుతుంది. జాస్మిన్ పావొలిని, మిరా ఆంద్రీవా, ఎమా నవరో కూడా సంచలనాన్ని ఆశిస్తున్నారు. వైల్డ్ కార్డ్ ద్వారా ఈ టోర్నీలో ఆడే అవకాశం దక్కించుకున్న సీనియర్ ప్లేయర్, మాజీ చాంపియన్ వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌లో కరోలినా ముకోవాను ఎదుర్కొంటుంది.

'హాల్ ఆఫ్ ఫేమ్'లో షరపోవా



ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ టెన్నిస్ 'హాల్ ఆఫ్ ఫేమ్'లో మాజీ స్టార్ మారియా షరపోవాకు చోటు దక్కింది. ఆమెతో పాటు పురుషుల డబుల్స్‌లో ఆల్‌టైమ్ గ్రేట్‌గా నిలిచిన 'బ్రైన్ బ్రదర్స్'ను ఇందులో చేరుస్తున్నట్లు ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రకటించింది. రష్యాకు చెందిన 38 ఏళ్ల షరపోవా కెరీర్‌లో ఐదు సింగిల్స్ గ్రాండ్‌స్లామ్‌లను గెలుచుకుంది. నాలుగు గ్రాండ్‌స్లామ్‌లను కూడా సాధించిన 10 మంది మహిళా ప్లేయర్లలో షరపోవా కూడా ఉంది. డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నంబర్‌వన్ కు చేరిన తొలి రష్యా మహిళగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె తన ఆటతో పాటు అందంతో ప్రపంచ టెన్నిస్‌లో స్టార్‌గా వెలిగింది. 2020లో ఆమె ఆటనుంచి రిటైరైంది. అమెరికాకు చెందిన కవల సోదరులు బాబ్ బ్రైన్, మైక్ బ్రైన్ టెన్నిస్ ప్రపంచంలో 'బ్రైన్ బ్రదర్స్'గా ఆడిన సంచలన రికార్డులను నెలకొల్పారు. వీరిద్దరు జోడీగా 119 డబుల్స్ టైటిల్స్ గెలవగా...ఇందులో 16 గ్రాండ్‌స్లామ్‌లు ఉన్నాయి. ప్రతీ గ్రాండ్‌స్లామ్‌ను కనీసం రెండు సార్లు నెగ్గి వీరు డబుల్ కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను సాధించారు. ఈ జంట ఏకంగా 438 వారాలు వరల్డ్ నంబర్‌వన్‌గా కొనసాగడం విశేషం.



ఇలవేనిల్-అర్జున్ పసిడి ధమాకా

- మిక్స్‌డ్‌లో భారత జోడీకి స్వర్ణం
- ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్

షిమ్‌కెంట్ (కజకిస్తాన్): ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా షూటర్ ఇలవేనిల్ వలారివన్ డబుల్ ధమాకా సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో శుక్రవారం బంగారు పతకం చేజిక్కించుకున్న ఆమె మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ మరో పసిడి నెగ్గింది. తమిళనాడుకు చెందిన ఈ యువ షూటర్... శనివారం జరిగిన పోటీల్లో అర్జున్ బబుతాతో కలిసి స్వర్ణంపై గురిపెట్టింది. చైనీస్ జంట డింగ్‌కె లూ-జిన్ లూ పెంగ్‌తో పోటీ ఎదురైనప్పటికీ చివరకు భారత జోడీ 17-11తో విజేతగా నిలిచింది. మొదట్లో చైనా జోడీ ఆధిక్యంలో నిలిచినప్పటికీ ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా ఇలవేనిల్-అర్జున్ ద్వయం లక్ష్యంపై గురి పెట్టడంలో సఫలమైంది. ఇటు తమిళ షూటర్ ఇలవేనిల్‌కు, అటు పంజాబ్ షూటర్ బబుతాకు ఇది రెండో స్వర్ణం కావడం విశేషం. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో అర్జున్ బబుతా తొలి పసిడి పతకం నెగ్గాడు. రుద్రాంక్ష్ పాటిల్, కిరణ్ జాదవ్, అర్జున్‌లతో కూడిన భారత బృందం విజేతగా నిలిచింది. జూనియర్ ఈవెంట్‌లోనూ శాంభవి శ్రవణ్-నరేన్ ప్రణవ్ జంట బంగారం గెలుచుకుంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో భారత జంట 16-12తో చైనా జోడీపై విజయం సాధించింది. క్వాలిఫికేషన్‌లో చైనాకే చెందిన రెండు జట్లు 632.3 స్కోరు, 630 స్కోర్లతో శాంభవి- నరేన్ ప్రణవ్ (629.5) జోడీ కంటే ముందు వరుసలో నిలిచాయి. కానీ అసలైన పతకం రేసులో భారత ద్వయం పుంజుకుంది. గురి తప్పని షాట్లతో స్వర్ణం చేజిక్కించుకుంది. భారత్‌కే చెందిన ఇషా తక్షలే-హిమాన్షు జోడీ (628.6 స్కోరు) క్వాలిఫికేషన్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. జూనియర్ పోటీల్లో శాంభవికిది రెండో స్వర్ణం. మహిళల టీమ్ ఈవెంట్‌లో ఆమె హృదయశ్రీ, ఇషా అనిల్‌లతో కలిసి తొలిరోజే బంగారు పతకం గెలిచింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

కేరళకు మెస్సీ సేన



కొచ్చి: ప్రపంచ ఫుట్‌బాల్ చాంపియన్ అర్జెంటీనా జట్టు భారత్‌లో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఫిఫా) ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో భాగంగా లయోనల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా జట్టు ఈ ఏడాది మొత్తం మూడు మ్యాచ్‌లు ఆడాల్సివుంది. ప్రత్యర్థి జట్లు, నగరాలు ఖరారు కానప్పటికీ ఏ ఏ దేశాల్లో జరిగేవి వెల్లడించారు. ముందుగా మెస్సీ సేన అమెరికాలో ఒక ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 6 నుంచి 14వ తేదీల మధ్యలో అర్జెంటీనా... అమెరికాలో ఈ మ్యాచ్ ఆడుతుంది. తర్వాత నవంబర్ 10 నుంచి 18వ తేదీల మధ్యలో లువాండా (అంగోలా), కేరళ (భారత్) రెండు ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో మెస్సీ జట్టు తలపడుతుంది. ఈ మేరకు అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్ఏ) సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అర్జెంటీనా ఎదుర్కోబోయే జట్ల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అందులో పేర్కొంది. అయితే మొరాకో, కోస్టా రికో, ఆస్ట్రేలియాలతో పాటు ఆసియా మేటి జట్టు జపాన్‌లతో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఘనమైన ఆతిథ్యానికి ఏర్పాట్లు చేస్తోంది. కొన్నాళ్లుగా సాకర్ స్టార్ మెస్సీని కేరళకు తీసుకొచ్చేందుకు కేరళ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సిద్ధమైంది. మొత్తానికి అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్ఏ) షెడ్యూల్‌లో కేరళను చేర్చడంలో సఫలమైంది. మెస్సీ నవంబర్‌లో గనక జట్టుతో పాటు వస్తే నెల వ్యవధిలో ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మళ్లీ డిసెంబర్లో భారత్‌కు రానున్నాడు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను ఆర్గనైజర్లు ఇటీవలే ప్రకటించారు. అంతా అనుకున్నట్లు జరిగితే భారత్‌లోని సాకర్ ప్రియులకు, మెస్సీని ఆరాధించే అభిమానులకు ఇది పెద్ద పండగే.

సాక్షి సినిమా

సూపర్ యోధ పోరాటం



• తేజ

తేజ సజ్జా హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రియా శరణ్, జయరాం, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శనివారం (ఆగస్టు 23) తేజ సజ్జా బర్త్ డే. ఈ సందర్భంగా 'మిరాయ్' సినిమా నుంచి తేజ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. కూలిపోతున్న వంతెనపై కేవలం ఒక స్టిక్‌తో నిలబడి ఓ సూపర్ యోధాలా హీరో పోరాటం చేస్తున్నట్లుగా ఈ పోస్టర్ స్పష్టం చేస్తోంది. ''ఈ చిత్రంలో ఓ సూపర్ యోధ అవతార్‌లో తేజ కనిపిస్తారు. అతని పాత్రలో పట్టుదల, ధైర్యం కనిపిస్తాయి. ఆల్రెడీ విడుదలైన టీజర్, ఫస్ట్ వైబ్ సాంగ్‌లకు మంచి స్పందన వచ్చింది. అలాగే నార్త్‌లో 'మిరాయ్' సినిమా హక్కులను కరణ్ జోహార్ దక్కించుకున్నారు. ఈ సినిమాను 2డీ, 3డీ ఫార్మాట్స్‌లో ఎనిమిది భాషల్లో సెప్టెంబరు 5న విడుదల చేస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గౌర హరి.

ఫ్రమ్ రాయలసీమ: 'మిరాయ్' సినిమా తర్వాత తేజ సజ్జా హీరోగా టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ మరో సినిమాను నిర్మిస్తున్నారు. శనివారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి, కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. అలాగే ఈ చిత్రాన్ని పాన్-ఇండియా స్థాయిలో 2027 సంక్రాంతికి రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ తెలిపారు. 'ఫ్రమ్ రాయలసీమ టు ది ఎండ్ ఆఫ్ ది వరల్డ్' అనే ట్యాగ్‌లైన్ ఈ కాన్సెప్ట్ పోస్టర్‌పై ఉంది.

పదిహేడేళ్ల తర్వాత...



• అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్

పదిహేడేళ్ల తర్వాత హీరోలు అక్షయ్ కుమార్-సైఫ్ అలీ ఖాన్ 'హైవాన్' సినిమా కోసం మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఈ హిందీ థ్రిల్లర్ సినిమాకు ప్రియదర్శన్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిల్మ్స్ పతాకాలపై వెంకట్ కె. నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శనివారం కొచ్చిలో ఆరంభమైంది. ఊటీ, ముంబైలలో ఈ సినిమా చిత్రీకరణ జరపుకోనుంది. ఇక విజయ్ కృష్ణ ఆచార్య దర్శకత్వంలోని హిందీ చిత్రం 'తషాన్' (2008)లో అక్షయ్ కుమార్-సైఫ్ అలీఖాన్ నటించారు. మళ్లీ ఇప్పుడు 'హైవాన్'లో ఈ ఇద్దరు స్టార్స్ కలిసి నటిస్తున్నారు.

హాట్‌గా... బోల్డ్‌గా?



• తమన్నా

ఇప్పటివరకూ తమన్నా చేసిన పాత్రలన్నీ ఒక ఎత్తు... ఇప్పుడు చేయనున్న పాత్ర మరో ఎత్తు అనేలా ఆమె ఓ క్యారెక్టర్ ఒప్పుకున్నారట. 'రాగిణి ఎంఎంఎస్ 2' (2014) చూసినవాళ్లకు ఆ చిత్రంలో రాగిణి పాత్రలో సన్నీ లియోన్ ఎంత బోల్డ్‌గా రెచ్చిపోయారో తెలుసు కదా... తమన్నా కూడా రాగిణిలా కనిపించనున్నారట. 'రాగిణి ఎంఎంఎస్ 3' రూపొందించడానికి నిర్మాత ఏక్తా కపూర్ సన్నాహాలు చేస్తున్నారని బాలీవుడ్ టాక్. ఈ హారర్ థ్రిల్లర్ కామెడీ మూవీలో కథానాయికగా నటించాలంటూ తమన్నాని సంప్రదించారట ఏక్తా. తమన్నా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఈ వార్త నిజమైతే ఇప్పటివరకూ కనిపించనంత హాట్‌గా తమన్నా కనిపిస్తారని ఊహించవచ్చు. ఇక 'రాగిణి ఎంఎంఎస్' తొలి భాగానికి పవన్ క్రిపలానీ, మలి భాగానికి వినయ్ ఎనగుండ్ల దర్శకత్వం వహించగా మూడో భాగానికి ఏక్తా ఇంకా దర్శకుణ్ణి ఖరారు చేయలేదని సమాచారం. ఈ చిత్రం గురించిన వార్త ప్రచారంలోకి రావడంతో తొలి భాగంలో కైనాజ్ మోతీవాలా, మలి భాగంలో సన్నీ లియోన్ నటించినంత బోల్డ్‌గా తమన్నా నటిస్తుందా? వాళ్లు కనిపించినంత హాట్‌గా కనిపిస్తుందా? అనే చర్చ మొదలైంది. ఈ ఏడాది చివర్లో ఈ చిత్రాన్ని ఆరంభించాలనుకుంటున్నారట. త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం.

నేను రెడీలో ఇలా...



• కావ్యా థాపర్

'నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్' వంటి చిత్రాల్లో నటించిన హవీష్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'నేను రెడీ'. నక్కిన త్రినాథ రావు దర్శకత్వంలో హార్నిక్స్ ఇండియా ఎల్‌ఎల్‌పి బ్యానర్ పై నిఖిల కోనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శనివారం కావ్య పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమాలో ఆమె ఇలా కనిపించనున్నారంటూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ''నేను రెడీ' కావ్య కెరీర్‌లో ఓ బెస్ట్ మూవీగా నిలుస్తుంది. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుతున్నాం'' అని యూనిట్ పేర్కొంది.

ప్రపంచాన్నే కొనిచ్చేయాలన్నంత..!




• అంకిత్, నీలఖి

'కన్నా... మన పేరెంట్స్‌కి మన మీద ప్రపంచాన్నే కొనిచ్చేయాలన్నంత ప్రేమ ఉంటుంది' అనే డైలాగ్‌తో ప్రారంభమైంది 'బ్యూటీ' సినిమా టీజర్. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటిస్తున్న సినిమా ఇది. వానర సెల్యులాయిడ్, జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్ పతాకాలపై జె.ఎస్.ఎస్. వర్ధన్ దర్శకత్వంలో అడిదల విజయపాల్ రెడ్డి, ఉమేశ్ కుమార్ బన్సల్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబరు 19న విడుదల కానుంది. శనివారం 'బ్యూటీ' టీజర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 'బ్యూటీని కన్నావ్ అమ్మా నువ్వు, అలేఖ్య కనపడటం లేదండీ..., కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది... దాని కోసం కొంచెం కష్టపడాలే... పడతాను' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి.

ఈ సినిమా కొత్తదనం అదే

- దర్శకుడు మోహన్



సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ .ఎన్ సింహా, 'సత్యం' రాజేశ్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకత్వంలో దర్శక-నిర్మాత మారుతి సమర్పణలో అడిదెల విజయ్‌పాల్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో మోహన్ శ్రీవత్స మాట్లాడుతూ- ''దర్శకుడిని అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. కానీ ఇండస్ట్రీలో మనుగడ సాగించాలని సంగీతం నేర్చుకుని, ఎన్నో ఈవెంట్స్‌లో పాటలు పాడాను. ఇన్ని రోజులు నాకు సంగీతమే తిండి పెట్టింది. దర్శకుడిగా 'త్రిబాణధారి బార్బరిక్' నా తొలి చిత్రం. నేను కథను అద్భుతంగా నరేట్ చేయగలను. అలా మారుతిగారికి చెబితే, ఆయన ఆశ్చర్యపోయారు. ఓ పాప చుట్టూ తిరిగే కథే ఈ చిత్రం. ఆగస్టు 15 సాయంత్రం ఆరు గంటల నుంచి మర్నాడు ఉదయం 6 గంటల వరకు ఇంట్రవెల్, ఆగస్టు 15 తర్వాత పది రోజులకు జరిగే మరో కథతో సెకండాఫ్ ఉంటాయి. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలకు మైథలాజికల్ టచ్ ఇచ్చాను. ఈ సినిమాలో విలన్ అంటూ ఎవరూ ఉండరు. అన్ని పాత్రల్లోనూ అంతర్గత యుద్ధం జరుగుతుంటుంది. ఈ సినిమా కొత్తదనం అదే. బార్బరికుడు త్రిబాణంతో కురుక్షేత్రాన్ని ఆపగలడు. అలాంటి బార్బరికుడిని కృష్ణుడు ఓ వరం అడిగి యుద్ధం జరిగేలా చేస్తాడు. నార్త్‌లో బార్బరికుడికి చాలా ఫాలోయింగ్ ఉంటుంది. ఆయనకు హైదరాబాద్‌లోనూ నాలుగు టెంపుల్స్ ఉన్నాయి. ఈ చిత్రంలో సత్యరాజ్‌గారు బార్బరికుడిలా కొన్ని చోట్ల కనిపిస్తారు. నా తర్వాతి చిత్రం మారుతిగారి బ్యానర్‌లోనే ఉండొచ్చు'' అన్నారు.

కామెడీ రాయడం కష్టం

- దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి



నారా రోహిత్ హీరోగా నటించిన తాజా చిత్రం 'సుందరకాండ'. ఈ చిత్రంలో వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ హీరోయిన్లుగా నటించారు. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్ నిమ్మలపూడి మాట్లాడుతూ- ''దర్శకుడిగా నాకు 'సుందరకాండ' తొలి చిత్రం. పూర్తి వినోదాత్మక చిత్రం ఇది. ఈ రోజుల్లో ఓ అబ్బాయికి 30 ఏళ్ల వయసు దాటాక పెళ్లి కాకపోవడమే పెద్ద పంచాయితీ అనుకుంటే, ఆ అబ్బాయి నాకు ఫలానా ప్రత్యేక లక్షణాలు ఉన్న అమ్మాయే కావాలని పట్టుబడితే ఏంటి? అన్నదే ఈ సినిమా కథ. రెండు డిఫరెంట్ ఏజ్ గ్రూపు ఉన్న లవ్ స్టోరీ ఇది. హీరో పాత్రకు ఎక్కువ వయసు ఉన్న అమ్మాయి పాత్ర కోసం శ్రీదేవి విజయ్‌కుమార్‌గారిని, హీరో కంటే తక్కువ వయసున్న పాత్ర కోసం వృతి వాఘానిని తీసుకున్నాం. నాకు కామెడీ కథలంటే ఇష్టం. అయితే కామెడీ రాయడం కష్టం. ఈ సినిమాలో క్లీన్ కామెడీ ఉంటుంది. లక్కీగా ఈ సినిమాలో అందరూ కామెడీ బాగా చేయగలిగినవారే ఉన్నారు. బాగా చేశారు'' అని అన్నారు.

ఆమెతో నటించడం మరచిపోలేను

- నటుడు చైతన్యా రావు



''ఘాటి' చిత్రంలో నా పాత్ర రెగ్యులర్ విలన్‌లా ఉండదు. 'ఈ సినిమాలో నీ పాత్రను నేను విలన్‌లా చూడట్లేదు. ఒక మెయిన్ పాత్రగానే చూస్తున్నాను' అని క్రిష్‌గారు చెప్పారు. ఈ మూవీలో నా పాత్ర కీలకంగా ఉంటుంది. నా కెరీర్‌లో ఇదొక ఐకానిక్ క్యారెక్టర్ అవుతుందనే నమ్మకం ఉంది'' అని చైతన్యా రావు చెప్పారు. అనుష్క, విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఘాటి'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబరు 5న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో కీలక పాత్ర చేసిన చైతన్యా రావు విలేకరులతో మాట్లాడుతూ- ''నిర్మాత రాజీవ్‌గారు క్రిష్‌గారిని కలవమన్నారు. ఆయన 'ఘాటీ' కథ, నా పాత్ర గురించి చెప్పారు. ఆ పాత్రలో నన్ను ఎలా ఊహించుకున్నారో అర్థం కాలేదు. సీరియస్ అండ్ వైలెంట్ రోల్ నాది. అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా కోసం ఒక జలపాతం వద్ద సీన్ తీయాలి. అది ప్రమాదకరమైనా అనుష్కగారు చేశారు. ఈ సీన్ చూసినప్పుడు ప్రేక్షకులు థ్రిల్ అవుతారు. నేను అనుష్కగారికి చాలా పెద్ద ఫ్యాన్‌ని. ఆమెతో నటించడం మరచిపోలేను. యూవీ క్రియేషన్స్‌లో పని చేయడం గొప్ప అనుభూతి. సత్యదేవ్, ఫాహద్ ఫాజిల్‌లా నేను కూడా అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నాను. ప్రస్తుతం క్రాంతి మాధవ్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను'' అని చెప్పారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/85000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529, 9676995093 [HA-16065]

SC మాల & క్రిస్టియన్/కట్నం ప్రసక్తి లేదు / B.Tech/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 18 Lakhs PA/5'8"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-16065]

SC మాల / B.Tech / C.Govt. బ్యాంక్ మేనేజర్ / SBI / 80,000/-PM / 5'10" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-16065]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు / C.A / అకౌంటెంట్/90,000/-PM/5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 7075953400, 8897457038 [HA-16065]

SC మాల /కట్నం ప్రసక్తి లేదు/ M.Tech / సివిల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-PM/ 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8897457038, 7075953400. [HA-16065]

ఆర్యవైశ్య డైవర్సీ 42, 5'6" B.Com (బిజినెస్ నెలసరి ఆదాయం 2 లక్షలు) గల ఫిట్‌నెస్ వరునికి Any Caste దైవ గుణాలు కలిగిన అందమైన వధువు కావలెను. 8341742398 (డైరెక్ట్) [H-804900]

క్రిస్టియన్ మాల 5.3, 32 విహెచ్ఎం నది వారం 40,000/- పిఎం వరునికి ఉద్యోగం చేయుచున్న వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్ : 94404 74342 [B-1170281]

వధువు కావలెను. Intercast : (SC/Reddy) B.Tech., MS (USA), 31 Yr/ 6'/125K, HIB, I 140, Well Settled వరునికి USAలో జాబ్ చేస్తున్న వధువు (అర్జెంట్) సంప్ర॥ 8106501199, 9248494810 [M-111]

కాపు/63/5'7"/M.Sc/Govt.Job.Gazzited (Retaired) / 1L-PM గల వరుడికి తగిన రెండవ పెళ్లి వధువు కావలెను Direct Contact: 95503 95951 [SCA25007089]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Contact : K.C. Reddy, Hyderabad. Ph : 9849321309 / 9347807015. Please Check my Whatsapp Status. Email: kcreddy43@gmail.com, Facebook.com / Subscribe Telegram Channel - kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Divorcee /MBBS / MD / DM/ Very Handsome Boy/1988/5'9"/ 80Cr - Needs any Good Alliance. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/BBA / Builder / 1999 / 5'9"/ 150Cr. * Cont: K.C. Reddy-Mar Bureau Pvt Ltd - Hyd. Ph: 9849321309 / 9347807015

Reddy / IIT / Dual Degree /(B.Tech M.Tech)/ 1997 / 5'6" / 300K / 20Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Pvt Ltd. Ph: 9347807015/ 9849321309

Reddy/BE / BITS / MS / H1 / USA / 1991 / 5'10"/ 210K / 20Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Pvt Ltd-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/BE /BITS / MBA (IIM) / 1994 / 5'11" / 60L/yr / 25Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau Pvt Ltd- Hyd-Cont: 9347807015/ 9849321309

Reddy/BE / MBA(IIM) / 1996 / 5'6"/ 45L/yr / 20Cr. * Cont: K.C. Reddy-Mar- Bureau- Pvt- Ltd-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech(NIT)MBA(ISB)/ MBA/ USA / 1993 / 6'/400K / 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau Pvt Ltd-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/BE(BITS)/MS/USA/H1/1989/5'10"/190K/Rich Family. * Cont: K.C.Reddy-Mar-Bureau-Pvt Ltd-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ MBBS / MD /1996 / 6'/ 50Cr* Cont: K.C. Reddy - Mar-Bureau -Pvt Ltd - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/IIT / B.Tech / MS /H1 / USA/ 1994 / 5'11" / 450K / 30Cr. * Cont: K.C. Reddy - Mar-Bureau-Pvt Ltd-Hyd. Ph: 9849321309/9347807015 [D-577]

వరుడు కావలెను

Reddy/ B.Tech (CBIT) Merit / MS/ USA/H1/2000/5'3"/60K/Very Rich. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/ B.Tech / MBA / 1995 / 5'4"/ 20Cr. * Cont: K.C. Reddy - Mar - Bureau - Pvt Ltd - Hyd - Ph: 9849321309/ 9347807015

Reddy/ Divorcee/USA-Green Card /B.Tech/MS/1991/5'3" / 140K /25Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau Pvt Ltd-Hyd-Ph: 9849321309

Reddy / MBBS / MD /1998 / 5'5"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Burea - Pvt Ltd - Hyd - Ph: 9347807015/9849321309

Reddy/BDS /MDS/1995/5'8"/20Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau-Mar- Bureau - Pvt-Ltd-Hyd - Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Own Business / 1995 /5'5" / 50Cr. * Cont: K.C. Reddy -Mar-Bureau-Pvt-Ltd-Hyd-Ph: 9347807015 / 9849321309

Reddy/BE(OU-Campus) MBA (IIM) 1997 / 5'4"/35L/yr/6Cr. * Cont: K.C. Reddy- Mar- Bureau-Pvt-Ltd- Hyd-Ph: 9849321309 / 9347807015

Reddy/USA - Citizen / BBA / MS / 1996 / 5'3"/ 115K / 30Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd-Ph: 9347807015 / 9849321309

Reddy/B.Tech/Not Working/ 1995 / 5'5"/100Cr. * Cont: K.C. Reddy - Mar-Bureau - Pvt -Ltd - Hyd- Ph: 9849321309 / 9347807015

Reddy/B.Tech / MS / USA / 1998 / 5'2" / 100K/15Cr- only daughter-Hyd. * Cont: K.C. Reddy -Hyd-Ph: 9347807015/9849321309

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, MBA, 28, 6' 2", 120 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6' 1", Data Engineer, 200 K, 80 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Europe, BE, MS, 30, 5' 11", 57 K Euros, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE (IIIT), MS, 31, 5' 10", 34 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 6', SWE, TCS, 10 L P/A, 7 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 6', Doctor, Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 35, 5' 10", Product Manager, 50 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, BS, 28, 5' 3", Doctor, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 5' 2", Sr. HR, 10 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 27, 5' 3", Doctor, 50 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", 10 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 7", SWE, 22 L P/A, 6 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 3", Doctor, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MBA, 27, 5' 5", 12 L/A 25 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

రెడ్డి : Reddy Groom / Divorced / MBBS / MD / Own Practice / 1994 / 5'9"/ Rich. Seeks Reddy/ Preferably PG Doctors / Rich. Contact : 9148780607. Brokers Excuse. [M-13870]


★★

SC మాల హిందూ M.Tech, Civil, SWE ఎత్తు 5'6", 33 సం॥ వరునికి సాంప్రదాయ కుటుంబం గల వధువు కావలెను. E/W గోదావరి జిల్లాలవారికి ప్రాధాన్యత. డైరెక్ట్ 9441286029 [H-783637]

రెడ్డి – కుల పట్టింపులేదు / 39Y / బ్యాంకు Hyd 20 Cr. స్థిర చరాస్థి కలిగిన వరునకు లేట్ 2nd డిగ్రీ చదివిన మిడిల్ క్లాస్ వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర : 73869 75560 [B-1271178]

క్రిస్టియన్. 2nd మ్యారేజ్ కులం పట్టింపులేదు వయస్సు 49, 5'8"H, B.Tech., Engg. 80 వేలు శాలరీ (వైజాగ్), వరుడుకి ఏ బాదరబందీలేని వధువు కావలెను. డైరెక్ట్ ✆ : 96189 33555 [R-1256351]

వరుడు కావలెను



మా వద్ద 1 కోటి నుండి 50 కోట్లపైన ప్రాపర్టీ గల 21 సం॥ నుండి 50 సం॥ వరకు 1వ, 2వ వధువులు కలరు. వారికి త్వరగా చేసుకునే వరులు కావలెను. ఇల్లరికం OK. ముఖాముఖి కల్పించబడును. 9676096314 [H-783638]

రెడ్డి 2nd మ్యారేజ్ (కుల/ఆస్తి) పట్టింపు లేదు. డిగ్రీ Age: 31, Own Business & Land Sites గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. Ph: 8125222667. [H-783638]

కుల, ఆస్తి పట్టింపు లేకుండా/అన్ని వయస్సుల వారికి 1st, 2nd, ఇల్లరికము, సంబంధాలు మా వద్దన కలవు. (మంచి స్థిరఆస్తి, బిజినెస్‌లు, Govt. Jobs Profiles. Ph: 9121516873. [H-783638]

రెడ్డి 2nd విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 34/ B.Com. Pvt Job గల అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా OK) 1&2nd అన్ని కులాల వారికి వివాహాలు చూడబడును. Ph: 8074131208 [H-783638]

రెండో పెళ్లి/విడో/ 50y/గుంటూరు/ లెక్చరర్ /Own House (రెంట్స్) కోట్ల ప్రాపర్టీ పిల్లలులేని ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-783638]

రజక/B.Tech / C.Govt. క్లర్క్ & క్యాషియర్/SBI / 45000/-PM /5'4"ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-16065]

క్రిస్టియన్ మాల/ ఏకైక కుమార్తె / 25/ 5'4" / B.Tech / C.Govt. బ్యాంక్ P.O/ SBI / 60,000/- / అందమైన వధువుకు వరుడు కావలెను. 9963150162 [HA-16065]

రెడ్డి/విడో, 35Y, డిగ్రీ, 8 ఎకరాల పొలం, సొంత ఇల్లు గల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి, కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. Ph: 9885492498 [HA-16065]

రజక/B.Tech / SWE / 60,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7075953400, 8897457038 [HA-16065]

బలిజ కాపు/31/MBBS PG OBG/5'5"/ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ తిరుపతి అందమైన అమ్మాయికి తగిన కాపు, బలిజ కాపు, మున్నూరుకాపు, వరుడు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S.రాములు గౌడ్ 8790690309 [H-821208]

తెలగ కాపు/ 50 / టీచర్/ట్యూషన్ సెంటర్ / సొంత ఇల్లు గల వధువుకి కుల ప్రసక్తి లేని స్నేహపూర్వకమైన వరుడు కావలెను. 8125382843 [H-821208]

రెడ్డి/విడో/50y/Govt. Job/సొంత ఇల్లు & రెంట్స్/ఏ బాదరబందీలేని వెల్ సెటిల్డ్ సంప్రదాయ వధువుకి మంచి వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. 8297484478 [H-821208]


నాయుడు/ 45y / విడో / సొంత గ్రానైట్ బిజినెస్ ఫ్యామిలీ పెన్షనర్/Hydలో సొంత ఇల్లు ల్యాండ్స్ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. 9542445581 [H-821208]

కమ్మ/ 50y / విడో / Duputy MRO Finance Office / 50 Acres Land/30 Lac Income కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC వరుడు కావలెను. 8179946747 [H-821208]

★★

మాదిగ (కేథలిక్)/1993/5'3"/MBA-Pune/ సాఫ్ట్‌వేర్ జాబ్ / 12 L. PA/ చెన్నై/ఫెయిర్ / సంప్రదించండి ✆ 63024 82279, 77948 10469 [B-1170276]

వేదికలు



కమ్మ, కాపు, రెడ్డి & అన్ని కులాల దేశ విదేశ, డాక్టర్, సాఫ్ట్‌వేర్ & హై. రిచ్ 1వ, 2వ, లేటు వధువు, వరుల కోసం సంప్ర. గడ్డిపాటి ప్రభాకర రావు. BE.హైదరాబాద్. వాట్సాప్: 7893841849 [HA-16065]

కావ్య మ్యారేజ్ లింక్స్! 1వ, 2వ లేట్ మ్యారేజెస్ డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులములవారికి సంబంధములు త్వరగా చూపబడును (స్త్రీలకు ఫ్రీ). Ph: 7702526428 [H-821053]

బ్రాహ్మణ పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-16071]

కమ్మ, కాపు, రెడ్డి పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032018248 /Blue Trend Matrimonial (P) Ltd. [HA-16071]

Divorcee & Widowed పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-16071]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-16071]

మాదిగ-మాల పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. * Shyam. 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-16071]

కళ్యాణం మ్యారేజ్ బ్యూరో : కమ్మ, కాపు, రెడ్డి అన్ని ఇతర కులాలు, దేశ, విదేశాల, సాఫ్ట్‌వేర్, ప్రొఫెషనల్స్, బిజినెస్ వారు హైప్రొఫైల్స్, 1వ, 2వ, లేట్, పెన్షనర్లు కొరకు వాట్స్: 83746 21886, krishnahrs@yahoo.com [B-1272803]

ఆరోగ్యానికి హానికరం

కాఫీ, టీలు వేళ్లకాలేలా తాగితే కేన్సర్ ముప్పు!

వేడి మితిమీరితే అన్నవాహికకు పుండ్లు పడే ప్రమాదం

దీర్ఘకాలంలో కేన్సర్‌గా వృద్ధి చెందే అవకాశం

వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడి



వేడివేడి టీలో మనం రంగు, రుచి, వాసనల్ని ఆస్వాదిస్తాం. పొగలు కక్కే కాఫీ ఘుమఘుమలకు మైమరిచిపోతాం. అందుకు కారణం, వేడి కూడా ఒక రుచిలా మనకు అలవాటై ఉండటం! అయితే ఈ పానీయాల వేడి.. పరిమితికి మించితే దీర్ఘకాలంలో కేన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ తాజాగా హెచ్చరించింది!

వేడి పానీయాలు వేడిగానే కదా ఉండాలి! వాటిని వేడిగానే కదా తాగాలి! కాకపోతే, ఎవరి ఇష్టాన్ని బట్టి వారు కాస్త వేడి తక్కువగానో, కొంచెం వేడి ఎక్కువగానో తాగుతారు. మరి వేడి వల్ల కేన్సర్ రావటం ఏంటి? వస్తే ఏ రకం వస్తుంది? గొంతుకు వస్తుందా? ఉదరానికి వస్తుందా? నిజానికి వేడి పానీయాలకు, గొంతు కేన్సర్‌కు సంబంధం ఉన్నట్లు ఇంతవరకు ఏ ఆధారాలూ లేవు. అలాగే వేడి పానీయాలకు కడుపు కేన్సర్‌కు మధ్య సంబంధం కూడా అస్పష్టంగానే ఉంది. ఇదంతా నిజమే కానీ, మితి మీరిన వేడి ఉన్న పానీయాలను సేవించటం వల్ల అన్నవాహిక కేన్సర్ వచ్చే అవకాశం ఉన్నట్లు తాము గుర్తించామని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు.

65 డిగ్రీలు దాటితే డాటే!

2016లో 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్' జంతువులపై చేసిన ప్రయోగాల్లో.. వేడి పానీయాలను అతి వేడిగా తాగటం వల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు గుర్తించింది. 70 డిగ్రీల వేడి వద్ద ఎలుకలకు పట్టించిన నీరు, అలా వేడి నీటిని పట్టించని ఎలుకలతో పోల్చి చూస్తే, అధిక వేడి నీటిని పట్టించిన ఎలుకల అన్నవాహికలో ముందస్తుగా కేన్సర్ సంకేతాలు కనిపించాయి.

వేడికి ఆమ్లాలు తోడౌతాయి!

పానీయాల వేడికి, 'గ్యాస్ట్రిక్ ఆసిడ్ రిఫ్లెక్స్' (కడుపులో ఉత్పత్తి అయ్యే ఆమ్లాలు తిరిగి అన్నవాహికలోకి వెనక్కి తన్ని, వాపును కలుగజేసే పరిస్థితి) తోడై అన్నవాహిక కేన్సర్ అవకాశాలు పెరగడాన్ని కూడా తాజా అధ్యయనంలో పరిశోధకులు గమనించారు. అలా బయటి ద్రవాల వేడి, లోపలి ఆమ్లాలు కలిసి కేన్సర్ వృద్ధికి కారకాలు అవుతున్నట్లు వారు భావిస్తున్నారు.

- సాక్షి, స్పెషల్ డెస్క్

'గుటక' మోతాదూ విలనే!

ఒకేసారి ఎంత వేడిగా తాగుతారు, ఎంత త్వరగా తాగుతారు అనే దానిపైనే కేన్సర్ ప్రమాదం ప్రధానంగా ఆధారపడి ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. వారి అధ్యయనం ప్రకారం.. వేడివేడి పానీయాలను ఒకేసారి ఎక్కువగా తాగితే ఆ వేడి తీవ్రత వల్ల అన్నవాహికకు పుండ్లు పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మరొక అధ్యయనంలో.. వేర్వేరు ఉష్ణోగ్రతలలో వేడి వేడి కాఫీ, టీలు తాగే వ్యక్తుల అన్నవాహిక లోపల ఉష్ణోగ్రతను కొలిచినప్పుడు వారు తీసుకున్న 'గుటక' మోతాదు, వేడి కంటే కూడా ఎక్కువ దుష్ప్రభావం చూపుతున్నట్లు కనుగొన్నారు. 65 డిగ్రీల వేడి ఉండే కాఫీలో ఒక పెద్ద గుటక (20 మిల్లీ లీటర్లు) అన్నవాహిక లోపల ఉష్ణోగ్రతను 12 డిగ్రీల వరకు పెంచటాన్ని వారు గుర్తించారు. అందువల్ల టీ, కాఫీల వంటి వేడి పానీయాలను త్వరత్వరగా కాకుండా.. కాస్త వేడి చల్లారే వరకు ఉండి, నింపాదిగా తాగాలని సూచిస్తున్నారు.

సుఖోష్ణం ఆహ్లాదకరం



టీ, కాఫీ వంటి వేడి పానీయాలను అందరూ వేడివేడిగానే తాగుతారు. వీటిలో ఉండే కెఫినస్, థియోఫిలిన్ అనే రసాయనిక పదార్థాల వల్ల కేన్సర్ రాదు. బాగా వేడివేడిగా తాగడం వ్యాధికారకమని కొందరు అంటున్నారు. ఇక్కడో విషయం గమనించాలి. మన నాలుక, నోరు భరించలేని వేడిని మనం తాగలేం. టీగానీ, కాఫీగానీ నోటిలోని లాలాజలంతో కలిసినప్పుడు మనం తట్టుకోగలిగే వేడి మాత్రమే ఉంటుంది. ఆ మార్పు యాంత్రికంగా జరిగిపోతుంది. జంతువుల మీద ప్రయోగాలు చేసేటప్పుడు 'గొట్టాల ద్వారా' వాటి కడుపులోకి వేడి పానీయాలు పంపుతారు. కాబట్టి అధిక వేడి సాధ్యపడవచ్చు. ఇక రెండో విషయం.. ఎంత ప్రమాణంలో తాగాలి, రోజుకి ఎన్నిసార్లు తాగవచ్చు? అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు అతిగా ఏదైనా ప్రమాదకరమే. అతివేడి, అతి చలవ పదార్థాలు వెంటవెంటనే శరీరానికి తగిలినా, నోటిలోకి వెళ్లినా.. మన కణజాలాలు కాలిపోయి చర్మరోగాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఆ వ్యాధులు ముదిరితే కేన్సర్‌కు దారితీసే అవకాశం ఉంటుంది. పేపర్ కప్పుల్లో కాఫీ, టీలు తాగటం చాలా ప్రమాదకరం. ఆ పేపరు పొర కెమికల్స్‌తో కూడినది. దానికి ఏమాత్రం వేడితగిలినా.. రసాయనిక చర్య సంభవించి, అవి మన నోట్లోంచి కడుపులోకి వెళ్లి కేన్సర్ వంటి అనేక రోగాలకు దారితీయవచ్చు.

- ప్రొఫెసర్ డాక్టర్ వృద్ధుల లక్ష్మీనరసింహశాస్త్రి, విశ్రాంత అదనపు సంచాలకులు, ప్రిన్సిపాల్, ఆయుష్ విభాగం, సంయుక్త ఆంధ్రప్రదేశ్

జీవో-3పై మాట తప్పిన కూటమి

- ఎన్నికల ముందు గిరిజనుల భావోద్వేగాలు రెచ్చగొట్టి లబ్ధిపొందిన నేతలు
- ఏడాదైనా అమలు చేయకపోవడంపై ఉద్యమించిన గిరిజనం
- తాజాగా జీవో-3 పునరుద్ధరణ సాధ్యం కాదని తేల్చేసిన మంత్రి సంధ్యారాణి

సాక్షి, అమరావతి: షెడ్యూల్డ్ ఏరియా (ఏజెన్సీ)లో నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇచ్చేలా జీవో నంబర్-3 పునరుద్ధరణ విషయంలో కూటమి ప్రభుత్వం మాట తప్పింది. ఎన్నికల ముందు జీవో నంబర్-3 విషయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందిన కూటమి నేతలు ఇప్పుడు అవకాశవాద వైఖరి అవలంబించడంపై గిరిజనుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అప్పట్లో చంద్రబాబు, లోకేశ్, సంధ్యారాణి గిరిజన ప్రాంతాల్లో పర్యటించి తాము అధికారంలోకి వస్తే జీవో-3 పునరుద్ధరిస్తామంటూ నమ్మబలికారు. అధికారంలోకి వచ్చిన అనంతరం గతేడాది ఆగస్టు 9న నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు జీవో-3 పునరుద్ధరిస్తామన్న ప్రకటన సైతం అమలుకు నోచుకోకపోవడంతో గిరిజనులు మళ్లీ ఉద్యమ బాట పట్టారు. దీంతో జీవో-3కు ప్రత్యామ్నాయం తెస్తామంటూ గిరిజన ఉద్యమాన్ని తాత్కాలికంగా కూటమి ప్రభుత్వం చల్లార్చింది. ఇటీవల పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) సమావేశంలో పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జీవో-3 పునరుద్ధరణ జరగదని కుండ బద్దలు కొట్టారు. ప్రత్యామ్నాయంగా ఏం చేయాలో ఆలోచిస్తున్నామని తెలిపారు.

మీనమేషాలెందుకు...?



జీవో నంబర్-3ను పునరుద్ధరిస్తామని, గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహిస్తామని, గిరిజన నిరుద్యోగ యువతకు షెడ్యూల్డ్ ధ్రువపత్రాలు ఇచ్చి ఆదుకునే చర్యలు చేపడతామని కూటమి నేతలు ఎన్నికల ముందు హామీలు ఇచ్చారు. వీటిని నమ్మిన గిరిజనులు తమకు మేలు జరుగుతుందని ఆశలు పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మభ్యపెట్టే మాటలు చెబుతున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. హామీలు అమలు చేయకుంటే గిరిజన పోరాటాలు ఉధృతం చేస్తాం. - పీడిక రాజన్నదొర, మాజీ ఉపముఖ్యమంత్రి

ఏయూ పరువు గంగపాలు!

జనవరిలో గుర్తింపు మూల్యాంకనానికి వర్సిటీని సందర్శించిన ఎన్‌బీఏ బృందం

సహకరించని అధికారులు... అవసరమైన పత్రాల సమర్పణలో జాప్యం



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్ట మసకబారుతోంది. రాజకీయ అనాలోచిత నిర్ణయాలతో పూర్వ వైభవాన్ని కోల్పోతూ వర్సిటీ పరువు గంగపాలు అవుతోంది. శతాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్న యూనివర్సిటీపై 'నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్' (ఎన్‌బీఏ) తాజాగా సంచలన ఆరోపణలు చేసింది. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి ఎన్‌బీఏ గుర్తింపు మూల్యాంకనం కోసం వచ్చిన ఎన్‌బీఏ నిపుణుల బృందానికి ఏయూ అధికారులు సహకరించలేదని తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. అంతేకాక.. రెండు కవర్లతో బహుమతులు ఎర వేసినట్లు ఆరోపిస్తూ లేఖ రాయడం ఏయూలో ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై ఏయూ పాలకులు సుదీర్ఘ వివరణ ఇచ్చుకున్నారు.

సహకరించని ఏయూ..

ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ (స్వయం ప్రతిపత్తి) నేషనల్ బోర్డు ఆఫ్ అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేయగా.. ఎన్‌బీఏ నిపుణుల బృందం ఈ ఏడాది జనవరి 17 నుంచి 19 వరకు ఏయూని సందర్శించింది. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగాలతో పాటు విద్యార్థుల వివరాలు, ఫీజులు, ఫ్యాకల్టీ, ఇతర వివరాలను పరిశీలించే ప్రయత్నం చేసింది. అయితే, ఏయూ అధికారులు బృందం సభ్యులకు సరైన పత్రాలు సమర్పించలేదు. దీంతో.. ఎన్‌బీఏ బృందం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. అలాగే, ఈ బృందం సభ్యులకు రెండేసి కవర్లతో బహుమతుల ఎరవేశారు. అనంతరం.. ఏయూ నుంచి వెళ్లిపోయిన ఆ బృందం ఎన్‌బీఏకు నివేదికను సమర్పించే సమయంలో ఏయూ అధికారుల తీరును వెల్లడించింది. దీంతో వివరణ కోరుతూ ఏయూ పాలకవర్గానికి ఎన్‌బీఏ లేఖ రాసింది.

కవర్లలో పెన్నులు, పెన్సిళ్లు ఉన్నాయంట..!

ఎన్‌బీఏ లేఖపై ఏయూ అధికారులు సుదీర్ఘ వివరణ ఇచ్చారు. పత్రాల సమర్పణలో జాప్యానికి సరైన కమ్యూనికేషన్ లేకపోవడమే కారణమని అందులో పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పుకాదని, బృందాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయలేదన్నారు. ఇంకా ఏదైనా డాక్యుమెంట్లు అవసరమైతే వెంటనే సమర్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అలాగే, ఫ్యాకల్టీ విషయంలో కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నియామకాలు చేపట్టామని తెలిపారు. బృందానికి ఇచ్చిన ఆ రెండు కవర్లలో ఏయూకు సంబంధించిన గుర్తింపు పత్రాలు, నోట్ ప్యాడ్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఉన్నాయని, దీనిని తప్పుగా అర్థం చేసుకున్నందుకు చింతిస్తున్నామని ఏయూ అధికారులు ఆ లేఖలో వివరణ ఇచ్చారు.

దిగజారుతున్న ఏయూ ప్రతిష్ట..

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏయూ అభివృద్ధిలో దూసుకుపోయింది. నూతన ఆవిష్కరణలకు వేదికగా మారింది. సరికొత్త విభాగాలు, చైర్‌లు, ఇన్నోవేషన్ హబ్‌లు ఇలా అనేక సంస్కరణలకు అడుగులు పడ్డాయి. ఏయూ చరిత్రలోనే ఎన్నడూలేని విధంగా నాక్ ఏ++ గుర్తింపు లభించింది. అటువంటి ఆంధ్రా యూనివర్సిటీ ప్రస్తుతం రాజకీయ ప్రేరేపిత దాడులు, ప్రొఫెసర్లపై విచారణలకు పరిమితమైంది. దీంతో ఏయూ పూర్వవైభవం తగ్గుతూ వస్తోంది. ప్రతిష్టాత్మక ఎన్‌బీఏ బృందం ఏయూలో సందర్శించిన సమయంలో వారికి సరైన డాక్యుమెంట్లు అందించకపోవడం ఏయూలో అధికారుల పనితనానికి అద్దం పడుతోంది. మూడ్రోజుల పాటు మూల్యాంకనం జరిగితే.. కనీసం వారికి అవసరమైన సమాచారం అందించకపోవడం ఏయూలో చతికిలపడ్డ పరిపాలనకు నిదర్శనం. ఫలితంగా.. ఎన్‌బీఏ నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఏయూ అధికారుల సుదీర్ఘ వివరణతో ఎన్‌బీఏ బృందం మరోసారి మూల్యాంకనానికి ఏయూను సందర్శించాలని నిర్ణయించింది.

వ్యవసాయ ఫీడర్ల సోలరైజ్ ప్రభుత్వ లక్ష్యం

- 1,162.8 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడి

సాక్షి, అమరావతి: పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ప్రభుత్వం 2.93 లక్షల వ్యవసాయ పంపుసెట్లు, 1,156 వ్యవసాయ ఫీడర్ల సోలరైజ్(సౌర విద్యుత్‌కి మార్పు) చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లను సీఎస్ ఆదేశించారు. ఫీడర్ లెవెల్ సోలరైజేషన్‌పై చీఫ్ సెక్రటరీ క్యాంపు కార్యాలయం నుంచి డిస్కంల అధికారులతో సీఎస్ శనివారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఫీడర్లు సోలరైజేషన్ చేయడం ద్వారా 1,162.8 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, ఇందుకోసం ప్రభుత్వం 5,842 ఎకరాల భూమిని గుర్తించిందని తెలిపారు. జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న దాదాపు 1,700 ఎకరాల భూములను త్వరగా నెడ్‌క్యాప్ కు అందజేసేలా డిస్కంలు చర్యలు తీసుకోవాలని, ఎంపికైన డెవలపర్లతో పవర్ పర్చేజ్ ఒప్పందాలు, ల్యాండ్ లీజ్ ఒప్పందాలు వెంటనే కుదుర్చుకోవాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టులు ఏడాదిలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో 49,533 పంపుసెట్లకు సంబంధించి 220.3 మెగావాట్ల ప్రాజెక్టులకు, ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 76,602 పంపుసెట్లకు సంబంధించి 191.5 మెగావాట్ల ప్రాజెక్టులకు ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 1,35,346 పంపుసెట్లకు సంబంధించి 610 మెగావాట్ల ప్రాజెక్టులకు, కుప్పం రెస్కో పరిధిలో 32,106 పంపుసెట్లకు సంబంధించి 141 మెగావాట్ల ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ పూర్తయి, ఎల్‌ఐలు జారీ చేసినట్లు సీఎండీలు సీఎస్‌కు తెలిపారు. ఈ సమీక్షలో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, డిస్కంల సీఎండీలు ఐ పృథ్వీ తేజ్, పి.పుల్లారెడ్డి, కె.సంతోషరావు, ట్రాన్స్‌కో డైరెక్టర్ ఏకెవి భాస్కర్, నెడ్‌క్యాప్ ఎండీ ఎం.కమలాకర్‌బాబు, సీనియర్ అధికారులు, డెవలపర్లు పాల్గొన్నారు.

మూడు నెలల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకిచ్చిన హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. విజయవాడలో శనివారం ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. బొప్పరాజు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల్ని మూడు నెలల్లోగా పరిష్కరించాలని లేకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. మళ్లీ మూడు నెలల్లో తమ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తామని ఈలోపు సమస్యలపై నిర్ణయం తీసుకుని ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఉపసంఘం చర్చించాలని కోరారు. ట్రెజరీ ఆమోదం పొందగానే ఏ ఉద్యోగికి, ఏ పెన్షనర్‌కి ఎంతెంత బాకీ ఉంది, ఆ మొత్తం సీఎఫ్ఎంఎస్, పే స్లిప్పుల్లో విధిగా వచ్చేలా చూడాలని కోరారు. తక్షణమే ఐఆర్ ప్రకటించాలని, 12వ పీఆర్సీని నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో నేతలు పలిశెట్టి దామోదరరావు, టీవీ ఫణి పేర్రాజు, కె. సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు లేనిచోట రిజర్వేషన్లు మార్చండి

సాక్షి, అమరావతి: డీఎస్సీ పోస్టుల్లో రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులు లేనిచోట ఆ పోస్టును మరో వర్గానికి ఇవ్వాల్సిందిగా ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ విద్యాశాఖ మంత్రిని కోరింది. ఈ మేరకు మంత్రికి లేఖ రాసినట్టు ఆప్టా అధ్యక్ష, కార్యదర్శులు గణపతిరావు, ప్రకాశరావు ఓ ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం పోస్టులు కేటాయించినా కొన్నిచోట్ల నిర్ణీత కేటగిరీ అభ్యర్థులు లేకపోవడంతో ఆ పోస్టులు భర్తీ కావడం లేదన్నారు.

ఎంబీబీఎస్ యజమాన్య కోటా వెబ్ ఆప్షన్లకు అవకాశం

సాక్షి, అమరావతి: ఎంబీబీఎస్ యజమాన్య కోటా ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్స్ నమోదుకు శనివారం ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నోటిఫికేషన్ ఇచ్చింది. సోమవారం మధ్యాహ్నం 3 నుంచి విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చు. ఈనెల 29 మధ్యాహ్నం 2 గంటల వరకు గడువు విధించారు. ఆరు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 240 సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లు, ఎన్ఆర్ఐ కోటాలో 101 సీట్లు ఉన్నాయి. ప్రైవేటు వైద్య కళాశాలల్లో బీ కేటగిరీలో 986 సీట్లు, సీ కేటగిరీ సీట్లు 114 ఉన్నాయి. పద్మావతిలో ఎన్ఆర్ఐ కోటాలో మరో 23 సీట్లు ఉన్నాయి.

నెల్లూరులో తెలుగు భాషా ఉత్సవాలు

సాక్షి, అమరావతి: గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా నెల్లూరులో తెలుగు భాషా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు 'సేవ' సాహితీ సంస్థ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో పట్టణంలోని టౌను హాలులో జరిగే ఈ ఉత్సవాలకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ప్రముఖ రచయితలు, కవులు, విద్యావేత్తలు, కళాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఉద్యోగులపై ఎమ్మెల్యేల దాడి గర్హనీయం

- ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు దళిత ఉద్యోగులపై దాడులు, వేధింపులకు పాల్పడడం గర్హనీయమని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేయడం, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దళిత ప్రిన్సిపల్ సౌమ్యపై వేధింపులు వంటి ఘటనలు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల్లో అభద్రతా భావాన్ని కలిగించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్జీవో, ఇతర జేఏసీ నేతలు దళిత ఉద్యోగులపై జరుగుతున్న వేధింపులు, దాడులపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.

డా.శ్రీనివాసరావుకు బిహార్ ప్రభుత్వ పురస్కారం

- అందజేసిన ఆ రాష్ట్ర సీఎం నితీశ్ కుమార్



బిహార్ సీఎం నితీశ్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న కె.ఎస్.రావు

సాక్షి, అమరావతి: కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావుకు బిహార్ ప్రభుత్వ రాజభాషా పురస్కారం లభించింది. శనివారం పాట్నాలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కె.ఎస్.రావుకు 'బాబూ గంగా శరణ్ సింహ్ హిందీ భాషా సాహిత్య పురస్కారం', రూ.లక్ష నగదు బహుమతిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రదానం చేశారు. హిందీ భాష సాహిత్యాలకు విశేషంగా సేవ చేసిన వివిధ రంగాల ప్రముఖులకు బిహార్ ప్రభుత్వం ఏటా ఈ పురస్కారాలను అందిస్తుంది. ఏపీ ప్రభుత్వం డాక్టర్ శ్రీనివాసరావును కళారత్న పురస్కారంతో సన్మానించింది.

ఏపీఎల్ విజేత తుంగభద్ర వారియర్స్

- రన్నరప్‌గా అమరావతి రాయల్స్




విశాఖ స్పోర్ట్స్: ఏపీఎల్ సీజన్–4 విజేతగా తుంగభద్ర వారియర్స్ నిలిచింది. అమరావతి రాయల్స్‌పై టైటిల్ పోరులో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని అందుకుంది. క్వాలిఫైయిర్ మ్యాచ్‌లో వారియర్స్‌పై రాయల్స్ విజయం సాధించగా.. టైటిల్ పోరులో అమరావతి రాయల్స్‌పై తుంగభద్ర వారియర్స్ విజయభేరి మోగించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

అధికారిక లాంఛనాలతో నేడు సురవరం అంతిమయాత్ర



నివాళులు అర్పిస్తున్న సీపీఐ అగ్రనేతలు

సాక్షి, హైదరాబాద్/గచ్చిబౌలి: సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్ర ఆదివారం నిర్వహించనున్నారు. అమెరికా నుంచి ఆయన పెద్దకుమారుడు రావాల్సి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కేర్ ఆస్పత్రి నుంచి సురవరం భౌతిక కాయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూంభవన్‌కు తరలిస్తారు. ప్రజల సందర్శనార్థం అక్కడే ఉంచుతారు. సాయంత్రం అక్కడి నుంచే సురవరం అంతిమయాత్ర గాంధీమెడికల్ కాలేజీ వరకు సాగుతుంది. సురవరం అంతిమయాత్రకు ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఏర్పాట్లు చేస్తోంది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో సుధాకర్‌రెడ్డి భౌతికకాయానికి శనివారం పలువురు సీపీఐ జాతీయ, రాష్ట్ర నేతలు సుధాకర్‌రెడ్డికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి పాల్గొన్నారు. మాజీ ఎంపీ కేవీపీ.రామచందర్‌రావు కూడా సురవరం కుటుంబసభ్యులను పరామర్శించారు. సురవరం సుధాకరరెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఐ, సీపీఎం ఏపీ కార్యదర్శులు కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు.



అంతరాలు!

వృద్ధులు, యువత మధ్య పెరుగుతున్న దూరం

గౌరవంతోపాటు చులకన భావమూ ఉంటోంది

'డిజిటల్'కు దూరంగా ఉంటున్న పెద్దలు

హెల్పేజ్ ఇండియా తాజా అధ్యయనం వెల్లడి

సాధారణంగా తరాల మధ్య అంతరం ఉంటుంది. కానీ, ఇటీవల వ్యక్తుల మధ్యే కాదు.. మనసుల మధ్య కూడా ఎడం ఉంటోంది. జనరేషన్–జెడ్.. పెద్దలను గౌరవిస్తారు. కానీ ఒంటరి వారని, తమపై ఆధారపడతారన్న చులకన భావమూ ఉంటోందని సుప్రసిద్ధ ఎన్జీవో 'హెల్పేజ్ ఇండియా' దేశవ్యాప్తంగా చేపట్టిన అధ్యయనం చెబుతోంది. పెద్దలతో యువతరానికి ఉన్న పరిమిత బంధాలు, కుటుంబాల్లో మూస పద్ధతులు.. వెరసి అభిమానం ఉన్నా ఇరువురి మధ్య దూరం ఉంటోందని వివరించింది. తరాలున్న కుటుంబాల్లో 18–24 ఏళ్ల వయసున్న యువతకు.. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలతో ఆత్మీయ అనుబంధం ఎక్కువ.

మనసుల మధ్య ఎడం

వృద్ధులతో యువత ఎలా మమేకం అవుతున్నా రంటే..

- ఒంటరివారని: 56%
- తెలివైనవారని: 51%
- తమపై ఆధార పడ్డారని: 48%
- గౌరవం ఉంది కాబట్టి: 43%

కుటుంబమే దిక్కు..

- వయసు మళ్లిన తరువాత కుటుంబంతో నివసించాలని 88% యువత భావిస్తున్నారు.
- వృద్ధుల్లో 83% మంది ప్రస్తుతం కుటుంబంతో నివసిస్తున్నారు.

డిజిటల్‌కు దూరంగా పెద్దలు... (శాతాల్లో)

బేసిక్ ఫోన్ వాడుతున్నవారు	71
స్మార్ట్‌ఫోన్ వాడుతున్నవారు	41
ఇంటర్నెట్/సామాజిక మాధ్యమాలు	13
ఆన్‌లైన్ బ్యాంకింగ్, హెల్త్ యాప్స్	5
డిజిటల్‌కు దూరంగా	14
టెక్నాలజీ గందరగోళం సృష్టిస్తుందని భావిస్తున్నవారు	66
తప్పులు చేస్తామన్న భయం ఉన్నవారు	51

వృద్ధులు - పిల్లలు - యువత

- కొడుకుల వద్ద ఉంటున్న పెద్దలు: 50%
- గ్రాండ్ పేరెంట్స్‌తో ఎక్కువగా కలిసిపోయే యూత్: 49%
- తల్లిదండ్రులతో ఉండే పిల్లలు: 45%
- మనవలతో ఉండే పెద్దలు: 40%

మెట్రోయేతర నగరాల్లోనే విలువెక్కువ

వృద్ధులంటే 63.6% మంది యువతకు విలువ, గౌరవం ఉన్నాయి. ఇది మెట్రోయేతర నగరాల్లో 65.2%, మెట్రోల్లో 62.5%గా ఉంది.

కీలక ప్రతిపాదనలు

పెద్దలు మన సంపద. వారి అనుభవం ఎన్నో పాఠాలు నేర్పుతుంది. వారిని గౌరవించడం మన సంప్రదాయం. అందువల్ల వారి గురించి శ్రద్ధ తీసుకోవాలని హెల్పేజ్ ఇండియా సూచించింది. ఇందుకోసం ఏం చేయాలని చెప్పిందంటే..

- వృద్ధాప్యం గురించి పాఠశాలల్లో అవగాహన
- యూత్ ఆధ్వర్యంలో వృద్ధుల సంరక్షణ, డిజిటల్ వినియోగం పెంపునకు కార్యక్రమాలు
- మలివయసులో ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం

ఎవరు ఏమనుకుంటున్నారంటే..

డిజిటల్ వినియోగం పెరగకపోవడానికి వృద్ధుల గురించి యువత ఆలోచన ఎలా ఉందంటే...

- వారికి ఆసక్తి లేదు: 78%
- మతిమరుపు: 66%

యువతపట్ల వృద్ధుల ఆలోచన

- సహనం లేదు: 71%
- మతిమరుపు: 49%

బిజీ బిజీ

బిజీ కారణంగానే కలవలేకపోతున్నామని ఇరువురూ ఒప్పుకొంటున్నారు: వృద్ధులు 76%, యూత్ 74%

తరాల మధ్య అంతరం ఉందనే వారు: యువతరం 51%, వృద్ధులు 45%

వైద్యావసరాలు

వైద్యం అవసరమైతే వైద్యుల వద్దకు పెద్దలను తీసుకెళ్లాలని భావిస్తున్నవారు: వృద్ధులు 81%, యూత్ 82%

మందులు తేవడం, ఇంటి వద్ద సహాయం చేయాలన్న అంశానికి మద్దతు ఇస్తున్నవారు: వృద్ధులు 65%, యువతరం 65%

ఆర్థిక సాయం

- యూత్ నుంచి ఆర్థిక సాయం అందుతోందన్న వృద్ధులు: 94%
- వృద్ధులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్న యూత్: 71%

పోస్టులు పరిమితం.. పోటీ అధికం!

డీఎస్సీలో మొత్తం 16,347 పోస్టులు

రేపటి నుంచి ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు సమాచారం

సాక్షి, అమరావతి: డీఎస్సీ– 2025 ఫలితాలు వెలువడ్డాయి. మెరిట్ లిస్ట్‌లను సైతం విడుదల చేశారు. దీంతో సర్టిఫికెట్ల పరిశీలనకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. పరిమితమైన పోస్టులకు పోటీ అధికంగా ఉండడం గమనార్హం. ప్రభుత్వం ప్రకటించిన 16,347 పోస్టులకు సంబంధించి కొన్ని ముఖ్యాంశాలు పరిశీలిస్తే...

- ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ విభాగంలో 11,652, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లో 1,540, గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో 881, జైళ్ల శాఖ 15, వికలాంగుల సంక్షేమశాఖ స్కూళ్లలో 31 మొత్తం 14,119 జిల్లా స్థాయి పోస్టులు ఉండగా, వీటిలో 6,614 ఎస్జీటీ, 7505 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు.
- రాష్ట్ర స్థాయి, జోనల్ స్థాయి పోస్టులైన ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులు మరో 2,228 ఉన్నాయి. వీటిలో రాష్ట్ర స్థాయి పోస్టుల్లో ఏపీ మోడల్ స్కూళ్లలో టీజీటీ 248, పీజీటీ 23, ప్రిన్సిపల్ 15 మొత్తం 286, ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లలో టీజీటీ 120, పీజీటీ 53, పీఈటీ 3, ప్రిన్సిపల్ 14 మొత్తం 190, బీసీ గురుకులాల్లో టీజీటీ 66, పీజీటీ 81, ప్రిన్సిపల్ 23.. మొత్తం 170, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో టీజీటీ 392, పీఈటీ 47 మొత్తం 439 పోస్టులు ఉన్నాయి. గిరిజన గురుకులాల్లో మొత్తం 1,143 పోస్టులు ఉన్నాయి.
- అన్ని పోస్టులకు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 3,36,307 మంది 5,77,694 దరఖాస్తులు సమర్పించారు. మెరిట్‌లో భారీగా అభ్యర్థులు ఉండడంతో వారికి అధికారులు ప్రాధాన్యతా క్రమంలో కాల్ లెటర్లు పంపించనున్నారు. జిల్లాకు మొత్తం ఎన్ని పోస్టులు ఉన్నాయి, ఓపెన్ కేటగిరీ, రిజర్వు కేటగిరీలో ఎన్ని ఉన్నాయో లెక్కలు వేస్తున్నారు. ఇప్పటికే జిల్లాల వారీగా మెరిట్ లిస్టు వెల్లడించడంతో పాటు రిజర్వేషన్ ప్రకారం వివరాలు ప్రకటించారు. దీంతో ఎవరికి పోస్టు దక్కుతుందో అభ్యర్థులు కూడా ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.
- వికలాంగుల సంక్షేమశాఖ పాఠశాలల్లోని (వినికిడి, దృష్టి లోపం–హెచ్‌హెచ్, వీహెచ్) పోస్టులకు సంబంధించిన ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ), ఎస్జీటీ పోస్టుల మెరిట్ లిస్ట్‌ను శనివారం విడుదల చేసింది. పీఈటీ మెరిట్ లిస్ట్‌ను శుక్రవారం రాత్రి విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ విభాగంగా మొత్తం 31 పోస్టులు ఉన్నాయి. ఈ కేటగిరిలో పీఈటీ వినికిడి సమస్య ఒకటి, దృష్టి లోపం విభాగంలో రెండు పోస్టులు, ఎస్జీటీ పోస్టులు 15, టీజీటీ తెలుగు, హిందీ, మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, బయాలజీలో 13 పోస్టులు ఉన్నాయి.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

తగ్గుతున్న గోదావరి వరద



పోలవరం రూరల్: గోదావరి వరద శాంతిస్తోంది. దీంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. సుమారు 12 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు చేరడంతో దిగువన వరద ఉధృతంగా ప్రవహించింది. క్రమేపీ ఎగువ రాష్ట్రాల నుంచి వచ్చే నీరు తగ్గుముఖం పట్టడంతో వరద తగ్గుతోంది. శనివారం సాయంత్రానికి పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద 32.270 మీటర్లకు నీటిమట్టం చేరుకుంది. స్పిల్‌వే 48 గేట్ల నుంచి 9.14 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు చేరుతోంది. ఎగువ భద్రాచలం వద్ద కూడా వరద పూర్తిగా తగ్గి 36.20 అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి వరద తగ్గుముఖం పట్టడంతో దిగువ ప్రవాహం కూడా తగ్గుతోంది.

ఉద్యోగం రాలేదని మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

చీరాల అర్బన్: ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం బాపట్ల జిల్లా చీరాల ఐక్యనగర్‌లో చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఐక్యనగర్‌కు చెందిన డి.వెంకటేశ్వర్లు (36) ఎమ్మెస్సీ బయోకెమిస్ట్రీ చేశాడు. హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుని గ్రూప్స్, కానిస్టేబుల్ పోస్టులకు ప్రయత్నించినా ఉద్యోగం రాలేదు. ఉద్యోగం రాలేదని మనస్తాపానికి గురై శనివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు టూటౌన్ ఎస్‌ఐ నాగశ్రీను తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు

ఒంగోలు టౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, వారి సమస్యలను పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంగోలులోని అంబేడ్కర్ భవనంలో శనివారం అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి అగ్రిగోల్డ్ బాధితులు కూటమికి ఓటు వేసి గెలిపించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా మారిందన్నారు. ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధితుల సమస్యలపై స్పందించకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ వ్యవస్థకు 'సైబర్' భద్రత

కొత్త నిబంధనలతో చట్టం రూపొందిస్తున్న కేంద్ర విద్యుత్ అథారిటీ

- పవర్ గ్రిడ్‌ల రక్షణకు ప్రత్యేక సాంకేతికత
- అన్ని రాష్ట్రాల్లో పవర్ ఐలాండ్ సిస్టమ్‌ల ఏర్పాటుకు సన్నద్ధం
- దక్షిణాది గ్రిడ్‌కు గత ప్రభుత్వంలో అభివృద్ధి చేసిన జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సాయం



సాక్షి, అమరావతి: పవర్ గ్రిడ్‌లకు సైబర్ దాడుల నుంచి ముప్పు పొంచి ఉండటంతో వాటి భద్రతకు కొత్త నిబంధనలతో ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తున్నట్టు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ–సీఈఏ) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రక్రియ ఇప్పటికే కొలిక్కి వచ్చిందని, తుది మెరుగులు దిద్ది త్వరలోనే చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించింది. కొంతకాలం క్రితం దేశ ఆర్థిక రాజధాని ముంబైలో పవర్ గ్రిడ్ పనితీరులో అంతరాలను సైబర్ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్ వ్యవస్థను సైబర్ దాడుల నుంచి కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉందని కేంద్రం భావించింది. సెక్యూరిటీ ఇన్సిడెంట్ రెస్పాన్స్ టీమ్(సీఎస్ఐఆర్‌టీ)ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. సీఈఏ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేటు సంస్థల్లో శిక్షణ పొందిన సైబర్ (ఇంటర్నెట్) నిపుణులు ఈ బృందంలో ఉంటారు. ఇటువంటి నిర్ణయాలకు చట్టబద్ధత కల్పిస్తూ సీఈఏ తాజాగా విద్యుత్ రంగంలో సైబర్ సెక్యూరిటీపై కొత్త నిబంధనలను తీసుకువస్తోంది.

ఇవీ నిబంధనలు

దేశంలో నార్తరన్, వెస్టర్న్, సదరన్, ఈస్టర్న్, నార్త్ ఈస్టర్న్ అనే ఐదు ప్రాంతీయ పవర్ గ్రిడ్‌లు ఉన్నాయి. వీటన్నిటినీ 'ఒన్ నేషన్.. ఒన్ గ్రిడ్' కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ గ్రిడ్‌కు అనుసంధానించారు. వీటి కార్యకలాపాలన్నీ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలో జరుగుతుంటాయి. ఇంత పెద్ద గ్రిడ్‌కు సంబంధించిన సమాచార వ్యవస్థను శత్రువులు చేజిక్కించుకుంటే దేశం మొత్తం చీకటైపోతుంది. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఈ నేపథ్యంలో పవర్ గ్రిడ్ వంటి మౌలిక సదుపాయాలపై సైబర్, ఉగ్ర దాడులను ఎదుర్కోవటానికి పవర్ ఐలాండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని సీఈఏ ప్రతిపాదించింది. ఇది విద్యుత్ వ్యవస్థలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం. గ్రిడ్‌లో ఏదైనా అంతరాయం ఏర్పడితే విద్యుత్ వ్యవస్థను వెంటనే దానినుంచి వేరు చేయడాన్ని పవర్ ఐలాండింగ్ సిస్టమ్ అంటారు. దీనివల్ల పవర్ గ్రిడ్‌లు కుప్పకూలకుండా నియంత్రించవచ్చు. అదేవిధంగా రాష్ట్ర విద్యుత్ రంగంలో కచ్చితంగా చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్(సీఐఎస్ఓ)ను నియమించాలి. భారత పౌరసత్వం కలిగిన సీనియర్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులను సీఐఎస్ఓగా నియమించాలి. వారు సంస్థ ఉన్నతాధికారికి మాత్రమే జవాబుదారీగా ఉండాలి. అలాగే ప్రతి విద్యుత్ సంస్థ సైబర్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ ప్లాన్(సీసీఎంపీ)ని అభివృద్ధి చేసుకోవాలి. విద్యుత్ రంగంలోని కంప్యూటర్లలో సాఫ్ట్‌వేర్‌లు హ్యాకింగ్‌కు గురికాకుండా అడ్వాన్స్ ఫైర్‌వాల్స్, డిటెక్షన్ సిస్టమ్, ప్రివెన్షన్ సిస్టమ్‌ను తయారు చేయాలి. ట్రస్టెడ్ వెండర్ సిస్టమ్‌ను కూడా కచ్చితంగా పెట్టుకోవాలి. ఇది థర్డ్ పార్టీ అప్లికేషన్స్ ద్వారా మాల్‌వేర్ కంప్యూటర్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకుంటుంది. వీటన్నిటిపైనా ఐటీ, టెక్నాలజీ విభాగాల్లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలి. అలాగే విద్యుత్ సంస్థల్లో ఎక్కువ మంది సిబ్బంది విద్యుత్ కార్యకలాపాలను తమ సెల్‌ఫోన్ల ద్వారానే నియంత్రిస్తున్నారు. వారిని మోసగించి వారి ఫోన్లలో హానికర సాఫ్ట్‌వేర్ పంపి విలువైన సమాచారాన్ని దొంగిలించే అవకాశం ఉందని కేంద్రం హెచ్చరించింది.

పునరుత్పాదక విద్యుత్‌కు ప్రత్యేక రక్షణ

దేశ విద్యుత్ అవసరాల్లో దాదాపు 40 శాతం పునరుత్పాదక ఇంధనమైన గాలి, నీరు, సౌర విద్యుత్ నుంచే సమకూరుతోంది. ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ప్రాజెక్టులు సైబర్ దాడులకు గురవుతాయనే హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దిగుమతి చేసుకున్న విద్యుత్ సరఫరా విడి భాగాలపై సైబర్ భద్రతా చర్యలను మంత్రిత్వ శాఖ తప్పనిసరి చేసింది. మాల్వేర్, ట్రోజన్లు వంటి ఏదైనా సైబర్ బెదిరింపుల కోసం దిగుమతి చేసుకున్న అన్ని విద్యుత్ సరఫరా విడి భాగాలను నేరస్తులు వాడుకునే అవకాశం ఉండటంతో హానికరమైన ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ ఉందేమోనని తప్పనిసరిగా తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. మన రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలోనే విద్యుత్ భద్రతకు సంబంధించి ప్రత్యేక పరిశోధన, చర్యలు చేపట్టారు. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) అనేది అప్పుడే రూపొందింది. దీనివల్ల ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంల మొత్తం ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను జియో ట్యాగింగ్ చేయడం తేలికైంది. దీంతో సదరన్ రీజినల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఆర్ఎల్‌డీసీ) మొత్తం దక్షిణాది రాష్ట్రాల్లో పవర్ గ్రిడ్‌ను పర్యవేక్షించడానికి ఏపీ ట్రాన్స్‌కో జీఐఎస్ మోడల్‌ను తీసుకుంది.

వైద్యుల పదోన్నతుల్లోనూ అక్రమాలు

- నిబంధనలకు విరుద్ధంగా కౌన్సెలింగ్
- పోస్టులు బ్లాక్ చేశారని ఆరోపణలు
- సాధారణ బదిలీల్లోనూ పెద్ద ఎత్తున పోస్టులు బ్లాక్
- డబ్బులు ఇచ్చినోళ్లకు పోస్టింగులు



సాక్షి, అమరావతి: రాష్ట్ర ఆరోగ్య శాఖలో వైద్యుల ప్రమోషన్లు, బదిలీ ప్రక్రియను చంద్రబాబు ప్రభుత్వం అవినీతిమయంగా మార్చేసింది. డిమాండ్ అధికంగా ఉండే ఆస్పత్రుల్లో పోస్టులను ప్రభుత్వ పెద్దలు బ్లాక్ చేసి అమ్మేస్తున్నారని వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2024–25 ప్యానల్ సంవత్సరానికి వైద్యులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్(ఏపీవీవీపీ) పరిధిలో పదోన్నతిపై సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (సీఎస్ఎస్) పోస్టింగుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. డోన్, పుంగనూరు, గుంతకల్లు ఆసుపత్రుల్లో గైనకాలజిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, కౌన్సెలింగ్‌లో చూపించలేదని పదోన్నతి పొందిన వైద్యులు వెల్లడించారు. ఎమ్మిగనూరులో అనస్థీషియా పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రదర్శించ లేదన్నారు. ఖాళీగా ఉన్న స్థానాలను ఎందుకు చూపలేదని కౌన్సెలింగ్ జరుగుతున్న సమయంలో వైద్యులు నిలదీస్తే అధికారులు పొంతన లేని సమాధానం చెప్పారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల కేసులో ఇటీవల కొందరు కేజీహెచ్ వైద్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, పోలీసులు అరెస్ట్ చేసిన ఓ డాక్టర్‌ను డీఎంఈ అధికారులు కౌన్సెలింగ్‌కు పిలవడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

సాధారణ బదిలీల్లోనూ ఇదే తంతు

జూన్ నెలలో చేపట్టిన సాధారణ బదిలీల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయి. డీఎంఈ పరిధిలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అవసరాలను సాకుగా చూపి, పాత వైద్య కళాశాలల్లో పోస్టులను ప్రభుత్వ పెద్దలు బ్లాక్ చేశారు. బదిలీలు ముగిశాక సీఎం ప్రత్యేక అనుమతులతో బ్లాక్ చేసిన పోస్టుల్లో వారికి ఇష్టం వచ్చిన వారిని నియమించారు. అప్పట్లో గుంటూరు, విజయవాడ, కాకినాడ, విశాఖ వంటి ప్రాంతాల్లో పోస్టింగ్స్ కోసం ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వసూళ్లు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. స్పౌజ్ (భార్యాభర్తలు) కేటగిరీలో ఒకరికి ఐదేళ్లలోపు సర్వీస్ ఉంటే ఇద్దరికీ బదిలీల నుంచి మినహాయింపు ఇచ్చారు. వైద్య దంపతులతో పెద్ద ఎత్తున డబ్బు వసూళ్లు చేసి ఈ నిబంధనను ప్రవేశ పెట్టారని వైద్య వర్గాల్లో చర్చ నడుస్తోంది. బదిలీలు ముగిశాక వసూళ్ల పర్వం వెలుగులోకి వచ్చింది.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు



తిరుమల : తిరుమలలో శనివారం భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 72,067 మంది స్వామి వారిని దర్శించుకోగా 25,212 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.75 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం అవుతోంది. ఇదిలా ఉంటే సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. కేటాయించిన సమయాని కంటే ముందు వెళ్లిన భక్తులను క్యూలోకి అనుమతించరని స్పష్టం చేసింది.

శాస్త్రోక్తంగా ఊంజల్ సేవ



రాపూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పెంచలకోనలో శనివారం సాయంత్రం ఆదిలక్ష్మి, చెంచులక్ష్మీదేవి సమేత శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామికి శాస్త్రోక్తంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులను అలంకార మండపంలోకి వేంచేపు చేసి అక్కడ తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం సహస్రదీపాలంకరణ మండపంలో ఊంజల్‌సేవను నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం నిత్యకల్యాణ మండపంలో స్వామి అమ్మవార్ల కల్యాణం ఆగమోక్తంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించి పునీతులయ్యారు.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



కాణిపాకం: వరసిద్ధి వినాయకస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవానికి సిద్ధమవుతోంది. ఈనెల 27వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయాన్ని సర్వంగా సుదరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆలయానికి పెయింటింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. భక్తులు ఉండేందుకు తాత్కాలిక షెడ్లు, విద్యుత్ కటౌట్లు, రంగువల్లులతో ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో ఈ పనులను పూర్తి చేయనున్నారు. బ్రహ్మోత్సవాలకు రెండు రోజులకు ముందే అన్ని ఏర్పాట్లను వందశాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ పనులను ఈఓ పెంచల కిషోర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

బాబోయ్.. ఇంత బంగారమా!

- పదేళ్లలో అక్రమంగా తరలిస్తున్న 31,772 కిలోల బంగారం సీజ్
- 35,888 కేసుల నమోదు
- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి



సాక్షి, అమరావతి: దేశవ్యాప్తంగా గత పదేళ్లలో భారీగా అక్రమంగా తరలిస్తున్న బంగారం స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. 2015–16 నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు పదేళ్లలో అక్రమంగా తరలిస్తున్న 31,772.34 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఇందుకు సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వివరించింది. అత్యధికంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.

పదేళ్లలో స్వాధీనం చేసుకున్న బంగారం, నమోదు చేసిన కేసుల వివరాలు

ఆర్థిక సంవత్సరం	కేసుల సంఖ్య	సీజ్ చేసిన బంగారం (కిలోల్లో)
2015-16	2,815	2,972.07
2016-17	1,573	1,520.24
2017-18	3,131	3,329.46
2019-19	5,092	4,292.29
2019-20	4,784	3,626.85
2020-21	2,034	1,944.39
2021-22	2,236	2,172.11
2022-23	4,619	4,342.85
2023-24	6,599	4,971.68
2024-25	3,005	2,600.40

అడవిలో అన్నీ ఔషధాలే

ప్రతి మొక్కలో ఆరోగ్య గుణాలు

- ఆయుర్వేద వైద్యంలో వినియోగం
- వాటితో స్వల్ప, దీర్ఘకాలిక వ్యాధులు నయం

బుట్టాయగూడెం: ప్రకృతిలో లభించే వస్తువులకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. అందంగా కనిపించే మొక్కలు, నోరూరించే పండ్లు, ఇంటికి వినియోగించే కలప ఇలా ఒకటేంటి అన్నీ మనకు ఉపయోగపడేవే. అడవిలో దర్శనమిచ్చే చెట్లు ఆహ్లాదాన్ని పంచడంతో పాటు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు పేర్కొంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సహజసిద్ధంగా లభిస్తున్న ఔషధ మొక్కలు, చెట్లు ఎన్నో ఆరోగ్య గుణాలను కలిగి ఉంటాయంటున్నారు. పూర్వం మన మహర్షులు మనుషుల్లో వ్యాధులను నివారించే మొక్కలు, వాటి ఔషధ గుణాలను వివరిస్తూ రుగ్వేదంలో పొందుపరిచారు. నేటి ఆధునిక కాలంలో ఎన్నో రకాల యాంటీబయాటిక్‌లు మందులు తయారవుతున్నప్పటికీ వాటికి నయం కాని రోగాలు ఆయుర్వేదం ద్వారా తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో విరివిగా లభించే ఆయుర్వేద మొక్కలు వాటి ప్రత్యేకతలను తెలుసుకుందాం.



రక్తశుద్ధి, నులిపురుగుల నివారణకు ఉపయోగపడే సుగంధ వేరు తీగ



ఔషధ మొక్క పసుపు తంగేడు చెట్టు

పొత్తి దుంప



పొత్తిదుంప మొక్క సైంటిఫిక్ పేరు గ్లోరియాసిస్ సుపర్బ. ఈ మొక్క కేవలం అటవీ ప్రాంతంలోనే కనిపిస్తుంది. ఐదువేళ్ల ఆకారంలో ఐదు రంగుల్లో ఉంటుంది. దీనిపూత వినాయక చవితికి ముందు పూస్తుంది. ఈ మొక్క విత్తనాల నుంచి తీసే మందు కీళ్ల నొప్పులకు ఎక్కువగా వాడుతుంటారు. ఈ మొక్కకు కింద గడ్డం ఉంటుంది. గిరిజనులు అడవిలోకి వెళ్లినప్పుడు జెర్రి, తాడి జెర్రిలాంటి విషపురుగులు కుడితే మొక్క కింద గడ్డ తీసి గాయంపై పెడితే విష ప్రభావం, మంట, నొప్పి కూడా తగ్గుతుంది. అలాగే పశువుల్లో వచ్చే జబ్బువాపు రోగానికి గడ్డను దంచి పెడితే ఆ వ్యాధి తగ్గుతుంది.

సీతమ్మ జడ గంటలు

ఇది అడవిలో విరివిగా కనిపించే మొక్క. ఈ మొక్క రసం పాముకాటుకు, కాళ్లపై వచ్చే ఇన్ఫెక్షన్‌కు ఉపయోగపడుతుంది. శరీరంపై వచ్చే గడ్డలను కూడా నివారిస్తుంది. ఈ మొక్కలు ఎక్కువగా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి.

రామారావు కాడ



ఇది పూర్తి ఔషధ గుణాలు కలిగిన మొక్క. ఈ మొక్క విరిగిన కాళ్లకు, పుచ్చిపోయిన పళ్లకు, కాలి గాయాల నివారణకు ఉపయోగపడతాయి. ఇది అటవీ ప్రాంతంలో అందరికీ కనిపిస్తుంటుంది. కానీ ఇది ఒక ఔషధ మొక్క అని మనం గ్రహించలేం. ఆయుర్వేద వైద్యులు మాత్రం సమస్య వచ్చినప్పుడు ఆ మొక్కను చూపిస్తే అందరూ ఆశ్చర్యపోతారు.

పులివావిలి




ఏజెన్సీ ప్రాంతంలో మాత్రమే లభించే పులివావిలి చెట్టులో ఆరోగ్య వైద్య గుణాలు ఎక్కువగా ఉన్నాయి. కీళ్ల నొప్పులతో పాటు జ్వరం, శరీరంలో నొప్పులను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఆకు దంచి వేడి చేసి నొప్పి ఉన్న చోట రుద్దడం, నీళ్లలో వేసి వేడిచేసి స్నానం చేస్తే నొప్పులు తగ్గుతాయి.

శతావరి




ఆయుర్వేద శాస్త్రంలో శతావరిగా పేరొందిన మొక్కను పిల్లి పీచరగా పిలుస్తారు. ఈ మొక్కకు సన్నటి ఆకులు, ముళ్లు కూడా ఉంటాయి. ఇది తీగ జాతికి చెందిన మొక్క. ఈ మొక్క వేసవిలో సైతం పచ్చగా ఉంటుంది. ఎండాకాలంలో పచ్చగా ఉండేందుకు తన వేళ్లలో కొంతనీటిని దాచుకుంటుంది. అందుకు వేర్లు ఉబ్బి గడ్డలుగా తయారవుతాయి. ఆ గడ్డల్లో ఎన్నో విలువైన ఔషధ గుణాలు ఉన్నాయి. ఒక కంపెనీ శతవరెక్స్ పేరుతో గ్రాన్యుల్స్ విడుదల చేసిందంటే దీని విలువ అర్థం చేసుకోవచ్చు. బాలింతలకు పాలు రావడానికి, మూత్రంలో ఇన్ఫెక్షన్ తొలగించి సక్రమంగా పనిచేసేందుకు ఈ మొక్క ఉపయోగపడుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

సరస్వతీ ఆకు



సరస్వతీదేవితో పాటు సరస్వతీ ఆకు కూడా పూజ్యనీయమే. ఈ ఆకుకు అంతటి విలువ ఉంది. సరస్వతీ ఆకు మొక్కను చక్కని అలంకరణ మొక్కగా కూడా పెంచుకోవచ్చు. ఇది కేవలం పొకాల బుడుగు ప్రాంతాల్లో మాత్రమే లభిస్తుంది. ఈ ఆకులో ఉండే ఒక రకమైన యాసిడ్ జ్ఞాపక శక్తిని పెంపొందించడంలో, మెదడుకు సంబంధించిన వ్యాధులను నివారించేందుకు పనిచేస్తుంది.

ప్రతి మొక్కలో ఔషధాలు



అడవుల్లో లభించే ప్రతి మొక్కలో ఔషధాలు ఉన్నాయి. నేను గత 22 ఏళ్లుగా గిరిజన ప్రాంతంలో మూలికా వైద్యం చేస్తూ ఎంతో మందికి ఎన్నో జబ్బులను నయం చేశాను. సుగర్‌కు సంబంధించి 8 రకాల మొక్కలతో తయారు చేసిన ఔషధం ఎంతోమందికి ఉపయోగపడింది. ప్రతి మొక్క ఎంతో ప్రయోజనకరం.

– కుర్సం దుర్గారావు, మూలికా వైద్యుడు, ఎర్రాయిగూడెం, బుట్టాయగూడెం మండలం

సాక్షి ప్లస్
ఆదివారం । 24-8-2025



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టీజీఎఫ్‌డీసీఎల్ కార్యాలయంపై ఏర్పాటు చేసిన ప్లాంట్ వద్ద అధికారులు



ఖమ్మంలోని సమీకృత మార్కెట్ భవనంపై ప్లాంట్ ఏర్పాటుకు సర్వే చేస్తున్న అధికారులు

సర్కారు భవనాల్లో 'సౌర' కాంతులు

ప్లాంట్ల ఏర్పాటుకు మొదలైన సర్వే | ఆపై భవనాల అర్హత ఆధారంగా ఎంపిక.. ప్లాంట్ల ఏర్పాటు | ఇప్పటికే కొన్నిచోట్ల విజయవంతమైన ప్రయోగం

ఖమ్మం వ్యవసాయం: విద్యుత్ బిల్లుల సమస్యను అధిగమించడం.. సంప్రదాయ వనరుల వినియోగాన్ని పెంచేలా ప్రభుత్వం సౌర విద్యుత్‌ను ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు మండలాలు, గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా గృహ, వ్యవసాయానికి సౌర విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. అంతేకాక.. పోడు భూముల్లో సాగుకు ఇందిర గిరి జల వికాస పథకాన్ని అమలు చేయనుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ కార్యాలయాలకు బిల్లుల భారం తగ్గించేలా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వ కార్యాలయాల భవనాల్లో అత్యధికం సిమెంట్ కాంక్రీట్ రూఫ్‌టాప్ కలిగి ఉండటంతో.. ప్లాంట్ల ఏర్పాటుకు అనువుగా ఉంటాయని భావిస్తున్నారు. రాష్ట్రంలోని టీజీ ఎన్పీడీసీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్ డిస్కంల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలకు 1,09,155 విద్యుత్ సర్వీసులు ఉన్నాయి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి కేజీబీవీ భవనంపై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్

భవనాల సర్వే ప్రారంభం



సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వ భవనాల సర్వే ప్రారంభమైంది. ప్లాంట్ల ఏర్పాటు, విద్యుదుత్పత్తితో కార్యాలయాలకు ప్రయోజనం ఉంటుంది. సర్వే ఆధారంగా అర్హత కలిగిన భవనాలను గుర్తించి ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశముంది. ప్లాంట్ల ఏర్పాటుపై విధివిధానాలు ఖరారు కావాల్సి ఉంది.

– పాలిశెట్టి అజయ్‌కుమార్,
రెడ్‌-కో, మేనేజర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా

ఇప్పటికే పలు భవనాలపై ఏర్పాటు

పలు ప్రభుత్వ శాఖలు ఇప్పటికే కార్యాలయాలపై సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1,831 ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై 53.663 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్లు ఉన్నాయి. ఇంకా 828 ప్రభుత్వ భవనాలపై 82.948 మెగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది. భవనంపై 5 కిలోవాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన సౌర ప్లాంట్ ఏర్పాటుకు సుమారు రూ.2.5 లక్షల వ్యయమవుతుంది. ఈ ప్లాంట్ నుంచి ఏటా 7 వేల యూనిట్ల విద్యుదుత్పత్తి చేయవచ్చు. తద్వారా ఏటా సుమారు రూ.70 వేలు ఆదా కానుండగా.. నాలుగేళ్ల తర్వాత 20–25 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతుంది.

చకచకా సర్వే

ప్రభుత్వ కార్యాలయాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సర్వే బాధ్యతలను విద్యుత్, మండల పరిషత్ అధికారులకు అప్పగించారు. ఇందుకోసం ప్రొఫార్మాను రూపొందించారు. ఇందులో విద్యుత్ సర్వీస్ నంబర్లు, సూర్య కిరణాల ప్రభావం, భవన స్థితిగతులను పొందుపరచాలి. ప్రధానంగా భవన వయసును గుర్తించాల్సి ఉంటుంది. అనంతరం అర్హత కలిగిన కార్యాలయాల భవనాలను సోలరైజేషన్‌కు ఎంపిక చేస్తారు. పాతికేళ్ల కాలపరిమితితో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. అర్హతల ఆధారంగా ప్రభుత్వం అనుమతించే అవకాశం ఉంది. అనంతరం రెడ్‌-కో సంస్థ ద్వారా భవనాలపై సౌర ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు.

రెండు డిస్కంల పరిధిలో జిల్లాల వారీగా విద్యుత్ సర్వీసులు, వినియోగం

జిల్లా	సర్వీసుల సంఖ్య	లోడ్ (హెచ్‌టీ + ఎల్‌టీ) (కేడబ్ల్యూ/కేవీఏ)
టీజీ ఎన్పీడీసీఎల్ పరిధి		
ఆదిలాబాద్	3,269	12,500
ఆసిఫాబాద్	1,780	9,652
భద్రాద్రి కొత్తగూడెం	4,580	83,358
భూపాలపల్లి	2,480	74,386
హనుమకొండ	2,271	21,253
జగిత్యాల	3,220	11,700
జనగామ	1,741	6,843
కామారెడ్డి	3,018	10,340
కరీంనగర్	3,169	40,188
ఖమ్మం	4,727	29,364
మహబూబాబాద్	2,406	9,067
మంచిర్యాల	1,730	57,732
నిర్మల్	1,703	8,524
నిజామాబాద్	4,293	22,307
పెద్దపల్లి	2,574	1,32,607
వరంగల్	2,327	13,723
టీజీ ఎస్పీడీసీఎల్ పరిధి		
జోగులాంబ గద్వాల	1,542	8,203
హైదరాబాద్	8,233	2,39,707
మహబూబ్‌నగర్	2,563	13,171
మెదక్	2,202	6,334
మేడ్చల్ మల్కాజ్‌గిరి	21,327	74,146
నాగర్‌కర్నూల్	2,182	10,189
నల్లగొండ	4,043	1,25,980
నారాయణపేట	1,383	5,782
రంగారెడ్డి	3,982	1,44,189
సంగారెడ్డి	3,386	50,433
సిద్దిపేట	4,196	55,954
సూర్యాపేట	2,749	10,347
వికారాబాద్	2,136	26,502
వనపర్తి	1,615	7,745
యాదాద్రి భువనగిరి	2,328	10,932
మొత్తం	**1,09,155**	**13,33,158**

ఎక్కడ చూసినా చెత్తే

ఎమ్మెల్సీ రవీందర్‌రావు



సాక్షి, హైదరాబాద్: పల్లె నుంచి పట్నం వరకు.. ఎక్కడ చూసినా చెత్తే కనిపిస్తోందని, పల్లెల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో.. కార్పొరేషన్ మాజీ చైర్మన్లు వాసుదేవ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత రాఘవలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చెత్త సేకరణ కోసం పంచాయతీలకు ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ లేక సరెండర్ చేస్తున్నారని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు అప్పులపాలై సమ్మె బాట పడుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని.. గ్రామాలకు కేంద్ర నిధులు రావడం లేదన్నారు. పల్లెల్లో దారుణ పరిస్థితులను చక్కదిద్దకపోతే.. బీఆర్‌ఎస్ ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు.

నేటినుంచి సుదర్శన్‌రెడ్డి రాష్ట్రాల పర్యటన

నేడు తమిళనాడు, రేపు లక్నోలో ఎంపీలతో భేటీ



సాక్షి, న్యూఢిల్లీ: ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. రాష్ట్రాల పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన సోమవారం నుంచి పలు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ముందుగా ఆదివారం తమిళనాడు, సోమవారం లక్నోలో పర్యటిస్తారు. సుదర్శన్‌రెడ్డి వెంట ఎంపీ డాక్టర్ మల్లు రవి, డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్‌లు ఉంటారు. తమిళనాడు పర్యటనలో.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆధ్వర్యంలో డీఎంకే ఎంపీలతో భేటీ కానున్నారు. లక్నో పర్యటనలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు, ప్రతిపక్ష నేతలతో సమావేశమవుతారు. తన గెలుపునకు కృషి చేయాలని ఆయా పార్టీల ఎంపీలను జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కోరనున్నారు.



వినాయక చవితిని పురస్కరించుకుని భారీ గణనాథుల విగ్రహాలను నిర్వాహకులు మండపాలకు తరలిస్తున్నారు. శనివారం బషీర్‌బాగ్ మీదుగా మండపానికి తరలుతున్న గణేశుడి విగ్రహం..

శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద



శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్ల నుంచి విడుదల అవుతున్న నీరు

దోమలపెంట/నాగార్జునసాగర్: ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతోంది. శనివారం రాత్రి 7 గంటల సమయంలో జూరాల ప్రాజెక్టు నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 4,16,629, సుంకేసుల నుంచి 53,313, హంద్రీ నుంచి 250 మొత్తం 4,70,192 క్యూసెక్కుల నీటి ప్రవాహం శ్రీశైలంకు వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పది గేట్లు ఒక్కొక్కటి 18 అడుగుల మేర ఎత్తి.. స్పిల్‌వే ద్వారా 4,19,314 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. మరోవైపు ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,315, ఏపీ జెన్‌కో పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 26,087.. మొత్తం 61,402 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 881.7 అడుగుల వద్ద 197.4617 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 24 గంటల వ్యవధిలో పోతిరెడ్డిపాడు ద్వారా 30,000, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2,818, ఎంజీకేఎల్‌ఐ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో 16.480 మిలియన్ యూనిట్లు, కుడిగట్టు కేంద్రంలో 13.750 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేశారు. కాగా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా స్పిల్‌వే మీదుగా 3,61,322 క్యూసెక్కులు, విద్యుదుత్పాదనతో 33,414 క్యూసెక్కులు మొత్తం 3,94,736 క్యూసెక్కుల వరద నీటిని అధికారులు దిగువ కృష్ణా నదిలోకి విడుదల చేస్తున్నారు.



సాగర్ గేట్ల నుంచి కృష్ణమ్మ పరవళ్లు


శివపార్వతుల కోసం..

● రామప్ప గార్డెన్‌లో నాగలింగం, కదంబ పూల చెట్లు ● ఈ పూలతో రామలింగేశ్వరుడికి పూజలు

వెంకటాపురం(ఎం): శివపార్వతులకు ప్రీతికరం నాగలింగం, కదంబ పూలు.. నాగలింగం పుష్పంలో శివుడు కొలువై ఉంటాడని భక్తుల నమ్మకం. నాగలింగం పూలతో శివుడికి పూజ చేయడం ప్రతీ శివభక్తునికి ఒక వరం లాంటిది. ఈ పూలను శివలింగం పుష్పాలుగా, మల్లికార్జున పుష్పాలుగా కూడా పిలుస్తారు. దక్షిణ భారతదేశంలోనే అరుదుగా లభించే నాగలింగం చెట్లు.. ములుగు జిల్లా వెంకటాపురం(ఎం) మండలంలోని చారిత్రాత్మక రామప్ప దేవాలయం పరిసర ప్రాంతంలోని గార్డెన్‌లో ఉన్నాయి. ఈ చెట్టు శాస్త్రీయ నామం కౌరొపిటా గియానెన్సిస్. ఆంగ్ల పరిభాషలో కేనన్ బాల్ ట్రీ అంటారు. నాగలింగం చెట్టు నాటిన పదేళ్ల తర్వాతే పూలు పూస్తాయి. ఈ పూలు చెట్టుకొమ్మలకు కాకుండా.. కాండానికి పూయడం విశేషం. పువ్వులో నాగలింగం ఆకారంతో.. లోపల శివలింగాకృతి ఉంటుంది. ఇవి ఎంతో సువాసనను వెదజల్లుతాయి. రామప్ప గార్డెన్‌లోని రెండు చెట్లకు పూసిన నాగలింగం పూలను చూసేందుకు పర్యాటకులు, భక్తులు ఆసక్తి చూపుతున్నారు. మరి కొంతమంది నాగలింగం పూలను తెంపి.. అందులోని నాగ పడగ ఆకారం, శివలింగాకృతిని చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ పూలను రామలింగేశ్వరస్వామికి సమర్పించి భక్తిశ్రద్ధలను చాటుకుంటున్నారు. ఆషాఢమాసం నుంచి కార్తీకమాసం వరకు మాత్రమే నాగలింగం పూలు పూయడం మరో విశిష్టతగా చెప్పవచ్చు.

కోరికలు తీర్చే కదంబ వృక్షం: అమ్మవారి స్వరూపమైన కదంబ వృక్షాన్ని ఆరాధిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కదంబ వృక్షానికి పసుపు, కుంకుమతో పూజ చేయడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. ఇవి బంతి ఆకారంలో ఉంటాయి. నీలి, పసుపు రంగుల్లోకి మారి పూస్తాయి. ఒక కదంబ పువ్వుతో పూజిస్తే 108 పూలతో పూజించినట్లు భక్తులు భావిస్తారు. ఈ పూలలో 108 ఆకృతులు ఉంటాయి. కదంబ పూలతో పార్వతీదేవికి పూజచేసి సమర్పిస్తే సకల దోషాలు పోతాయనేది భక్తుల విశ్వాసం. కాశీ, మధురై, త్రిపురాంతకం ప్రాంతాల్లోని కదంబ వృక్షాలు.. రామప్ప ప్రధానగేటు వద్ద గల గార్డెన్‌లో ఉండడం మరో ప్రత్యేకత.





రామలింగేశ్వరస్వామికి కదంబ పూలను సమర్పిస్తున్న దృశ్యం ● రామప్ప గార్డెన్‌లోని నాగలింగం చెట్టు



చెట్టు కాండానికి కాస్తున్న నాగలింగం పూలు



నాగలింగం పుష్పంలో నాగ పడగ ఆకారం, శివలింగాకృతి


● రష్మికా మందన్నా


● తమన్నా


● సమీరా రెడ్డి


● ఆండ్రియా


● అనూ ఇమ్మాన్యుయేల్


● నోరా ఫతేహి


● నిధీ అగర్వాల్


● పూజా హెగ్డే

హీరోయిన్లు అంటే తెరపై అందంగా కనిపించడం... హీరోలతో పాటల్లో ఆడి పాడటం... అనే ధోరణి ప్రేక్షకుల్లో ఉంది. అయితే ఇటీవల ట్రెండ్ మారింది. తామేమీ తక్కువ కాదంటూ లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు పచ్చజెండా ఊపుతున్నారు కథానాయికలు. యాక్షన్ సినిమాల్లోనే కాదు... ప్రేక్షకులను భయపెట్టే హారర్ చిత్రాల్లో నటించేందుకు కూడా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం రష్మికా మందన్నా, తమన్నా, పూజా హెగ్డే, నిధీ అగర్వాల్, అనూ ఇమ్మాన్యుయేల్, ఆండ్రియా, సమీరా రెడ్డి... వంటి పలువురు అందమైన భామలు థియేటర్లలో ప్రేక్షకులను భయపెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఆ విశేషాలు...

భయపెట్టే అందాల భామలు

● డబుల్ ధమాకా

'ఛలో' (2018) సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు హీరోయిన్ రష్మికా మందన్నా. తొలి చిత్రంతోనే హిట్ అందుకున్న ఈ కన్నడ బ్యూటీ టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. అంతేకాదు... తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటున్న రష్మిక నేషనల్ క్రష్‌గా మారారు. ఇప్పటివరకూ తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించిన రష్మిక ఒకేసారి రెండు చిత్రాల ద్వారా ప్రేక్షకులను భయపెట్టనున్నారు. 'థామా, మైసా' వంటి హారర్ సినిమాల ద్వారా ఆడియన్స్‌కి డబుల్ ధమాకా ఇవ్వనున్నారామె. రష్మికా మందన్న లీడ్ రోల్‌లో 'మైసా' అనే సినిమా రూపొందుతోంది. డైరెక్టర్ హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. అజయ్, అనిల్ సయ్యపు రెడ్డి ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఇటీవల తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఒకేసారి విడుదల చేశారు. గోండు తెగల ప్రపంచాన్ని ఆధారంగా చేసుకుని ఎమోషనల్, హారర్, యాక్షన్ థ్రిల్లర్‌గా 'మైసా' రూపొందుతోంది. ఈ చిత్రంలో రష్మిక గోండు మహిళగా కనిపించనున్నారు. అదే విధంగా రష్మికా మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న బాలీవుడ్ చిత్రం 'థామా'. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన 'స్త్రీ' యూనివర్స్‌లో నాలుగో చిత్రంగా 'థామా'ని నిర్మిస్తున్నారు దినేష్ విజయన్. గతంలో వచ్చిన 'భేడియా, స్త్రీ, ముంజ్య' చిత్రాలు ప్రేక్షకులను బాగా అలరించడంతో 'థామా'పై భారీ అంచనాలున్నాయి. అతీంద్రియ శక్తులతో కూడిన ఈ హారర్ రొమాంటిక్ చిత్రంలో తడ్కా పాత్రలో రష్మిక నటిస్తున్నారు. హారర్, మిస్టరీ అండ్ లవ్‌స్టోరీగా రూపొందుతోన్న 'థామా' దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

● సిద్ధంగా ఉండండి

ఓ వైపు హీరోయిన్‌గా, మరోవైపు లీడ్ రోల్స్ చేస్తూనే ప్రత్యేక పాటల్లోనూ సందడి చేస్తుంటారు తమన్నా. తెలుగులో ఆమె లీడ్ రోల్‌లో నటించిన 'ఓదెల 2' సినిమా ఈ ఏడాది ఏప్రిల్ 17న విడుదలైంది. ఆ తర్వాత ఆమె మరో తెలుగు చిత్రానికి పచ్చజెండా ఊపకపోయినా బాలీవుడ్‌లో మాత్రం వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాల్లో తమన్నా నటిస్తుండగా అందులో 'వి వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారామె. అరుణాభ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధార్థ్ మల్హోత్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మైథలాజికల్ హారర్, జానపద థ్రిల్లర్ జానర్‌లో అడవి నేపథ్యంలో ఈ చిత్రాన్ని బాలాజీ మోషన్ పిక్చర్స్, ది వైరల్ ఫీవర్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి. ఆ మధ్య ఈ సినిమా టీజర్ విడుదలైంది. రాత్రి వేళ ఎర్రటి చీర ధరించిన తమన్నా కారు దిగి అడవిలోకి వెళ్లి, అక్కడ ఓ దీపం వెలిగించడం, అక్కడ ఏదో దృశ్యాన్ని చూసి కళ్లు పెద్దవి చేయడం వంటి విజువల్స్ ఈ వీడియోలో కనిపించాయి. 'అడవి పిలిచింది. నేను సమాధానం చెప్పాను. 'వి వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్'లో భాగం కావడం థ్రిల్లింగ్‌గా ఉంది. ఆ అడ్వంచర్‌ను బిగ్ స్క్రీన్‌పై చూసేందుకు సిద్ధంగా ఉండండి' అంటూ తమన్నా పేర్కొన్న విషయం విదితమే. ఈ సినిమా 2026 మే 15న విడుదల కానుంది.

● తొలిసారి హారర్ చిత్రంలో...

'మజ్ను, అజ్ఞాతవాసి, శైలజారెడ్డి అల్లుడు, ఊర్వశివో రాక్షసివో, రావణాసుర' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు అనూ ఇమ్మాన్యుయేల్. ఇప్పటివరకూ కమర్షియల్ సినిమాల్లో సందడి చేసిన ఈ బ్యూటీ తొలిసారి 'బూమరాంగ్' అనే హారర్ చిత్రంలో నటిస్తున్నారు. అనూ ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లండన్ గణేశ్, డా. ప్రవీణ్ రెడ్డి ఊట్ల ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హారర్ నేపథ్యంలో ఈ మూవీ రూపొందుతోంది. ఈ సినిమా షూటింగ్‌ని లండన్‌లోని పలు ప్రదేశాల్లో జరిపారు. ''సైకలాజికల్ థ్రిల్లర్, హారర్ నేపథ్యంలో రూపొందుతోన్న చిత్రం 'బూమరాంగ్'. కర్మ సిద్ధాంతం ఆధారంగా ఈ చిత్రకథ సాగుతుంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది'' అని మేకర్స్ తెలిపారు. ఇప్పటివరకు కమర్షియల్ హీరోయిన్‌గా సందడి చేసిన అనూ ఇమ్మాన్యుయేల్ 'బూమరాంగ్' ద్వారా ప్రేక్షకులను ఏ మేర భయపెడతారో వేచి చూడాలి.

● మొదటిసారి...

'సవ్యసాచి' (2018) సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు నిధీ అగర్వాల్. ఆ తర్వాత 'మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో, హరి హర వీరమల్లు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారామె. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే.. నిధీ అగర్వాల్ మొదటిసారి ఓ గ్రిప్పింగ్ హారర్ సినిమాలో నటించేందుకు పచ్చజెండా ఊపారు. ఈ సినిమా ద్వారా ఎస్. నిఖిల్ కార్తీక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పుప్పాల అప్పలరాజు నిర్మిస్తున్న తొలి చిత్రమిది. ఈ నెల 17న నిధీ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాని ప్రకటించి, ఓ స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ''నిధీ అగర్వాల్ నటిస్తున్న తొలి గ్రిప్పింగ్ హారర్ థ్రిల్లర్ సినిమా ఇది. ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతోంది. టాప్ టెక్నికల్ స్టాండర్డ్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ మూవీ ఆడియన్స్‌కి విజువల్లీ స్ట్రాంగ్, ఎమోషనల్‌గా ఇంటెన్స్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ సినిమా నిధీ కెరీర్‌లో ఓ మైలు రాయి అవుతుంది. మా ప్రొడక్షన్ హౌస్‌లో ఆమె జాయిన్ అవ్వడం మాకు ఆనందం కలిగిస్తోంది. బిగ్ స్క్రీన్‌పై ఆమె చూపించబోయే మేజిక్ కోసం మేమంతా ఎదురు చూస్తున్నాం. ఈ సినిమా టైటిల్ దసరాకి రివీల్ చేస్తాం'' అని చిత్రయూనిట్ తెలిపింది.

● రెండో పిశాచి ...

ఓ సినిమా హిట్ అయిందంటే చాలు... ఆ చిత్రానికి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మిస్కిన్ దర్శకత్వం వహించిన హారర్ చిత్రం 'పిశాచి' 2014లో విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ సినిమాకి సీక్వెల్‌గా తాజాగా 'పిశాచి 2' రూపొందించారు మిస్కిన్. ఈ మూవీలో ఆండ్రియా లీడ్ రోల్‌లో నటించారు. విజయ్ సేతుపతి, పూర్ణ, అజ్మల్ అమీర్ ఇతర పాత్రలు పోషించారు. మురుగానందం నిర్మించారు. ఇప్పటికే పలు హారర్ బ్యాక్‌డ్రాప్ మూవీస్‌లో నటించిన ఆండ్రియా 'పిశాచి–2'లోనూ తనదైన నటనతో ప్రేక్షకులను భయపెట్టనున్నారు. ఈ చిత్రంలో ఆమె పాత్ర గత చిత్రాలకు భిన్నంగా ఉంటుందని సమాచారం. అంతేకాదు... కథకు అవసరం రీత్యా ఈ సినిమాలో ఆండ్రియా బోల్డ్‌గా నటించారని, ఓ సన్నివేశంలో నగ్నంగా నటించారనే వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని డైరెక్టర్ మిస్కిన్ ధ్రువీకరించారు. ఈ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తి చేసుకుని, విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే రిలీజ్ విషయంలో పలు అడ్డంకులు రావడంతో 'పిశాచి 2' ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంపై స్పష్టత లేదు.

● హారర్ చిత్రంతో రీ ఎంట్రీ

'నరసింహుడు, జై చిరంజీవ, అశోక్' వంటి తెలుగు చిత్రాల్లో నటించి, ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్నారు సమీరా రెడ్డి. ఎన్టీఆర్ హీరోగా నటించిన 'అశోక్' (2006) చిత్రం తర్వాత ఆమె తెలుగులో నటించలేదు. అయితే క్రిష్ దర్శకత్వంలో రానా హీరోగా వచ్చిన 'కృష్ణం వందే జగద్గురుమ్' (2012) సినిమాలో మాత్రం ప్రత్యేక పాటలో చిందేశారామె. ఆ తర్వాత నటించలేదు. 2014లో అక్షయ్ వర్దేతో ఏడడుగులు వేసిన ఈ బ్యూటీ ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చారు. పెళ్లి, పిల్లలు కారణంగా నటనకు దూరమైన సమీర 13 సంవత్సరాల తర్వాత హిందీ చిత్రం 'చిమ్నీ'తో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అది కూడా ఓ హారర్ మూవీతో కావడం విశేషం. ఔట్ అండ్ ఔట్ హారర్ మూవీగా రూపొందుతోన్న 'చిమ్నీ'కి గగన్ పూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'చిమ్నీ' టీజర్ సినిమాపై ఉత్కంఠత పెంపొందించింది. ఈ సినిమా గురించి సమీరా రెడ్డి మాట్లాడుతూ– ''చిమ్నీ'లాంటి హారర్ సినిమాని నేనెప్పుడూ చేయలేదు. గతంలో 'డర్నా మనా హై'మూవీలో చేశాను. అయితే కేవలం అందులో నాది నెరేటర్ పాత్ర మాత్రమే. ఆ రకంగా నేను నటిస్తున్న తొలి హారర్ మూవీ 'చిమ్నీ' అనుకోవచ్చు. 13 సంవత్సరాల తర్వాత తిరిగి షూటింగ్‌లో పాల్గొనడం కాస్తంత నెర్వస్‌గా ఫీల్ అయ్యాను. కానీ కెమెరా ఆన్ కాగానే నాలోని పాత నటి తిరిగి బయటకు వచ్చేసింది'' అని తెలిపారు. ఇదిలా ఉంటే.. సమీరా రెడ్డి ఇరవై యేళ్ల క్రితం నటించిన 'నామ్' అనే హిందీ సినిమా గత యేడాది నవంబరు 22న విడుదల కావడం విశేషం.

● కాంచన 4లో...

అందం, అభినయంతో ఇప్పటి వరకూ కమర్షియల్ సినిమాల్లో హీరోల సరసన సందడి చేస్తూ ప్రేక్షకులను అలరించిన పూజా హెగ్డే తొలిసారి హారర్ నేపథ్యంలో రూపొందుతున్న 'కాంచన 4' సినిమాలో నటించనున్నారు. నాగచైతన్య హీరోగా 'ఒక లైలా కోసం' (2014) సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ప్రభాస్, మహేశ్‌బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్ వంటి స్టార్ హీరోలందరితో నటించారు. 'ఎఫ్ 3' (2022) సినిమాలో ప్రత్యేక పాటలో నటించిన ఆమె ఆ తర్వాత ఏ తెలుగు చిత్రంలోనూ నటించలేదు. అయితే హిందీ, తమిళ సినిమాల్లో మాత్రం నటిస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే... 'ముని, కాంచన' హారర్ సిరీస్‌లో రానున్న 'కాంచన 4' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఇప్పటివరకూ పోషించనటువంటి సరికొత్త పాత్రలో పూజ నటిస్తున్నారని కోలీవుడ్ టాక్. ఈ చిత్రంలో ఆమెది ఓ సవాల్‌తో కూడుకున్న పాత్ర అనే వార్తలు వినిపిస్తున్నాయి. మూగ, చెవిటి అమ్మాయి పాత్రలో కనిపించనున్నారట పూజా హెగ్డే. ఇంతకీ ఈ చిత్రంలో ఆమె పాత్ర ఏంటి? అన్నది తెలియాలంటే చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఫుల్ హారర్ నేపథ్యంలో వచ్చిన 'ముని, కాంచన, కాంచన 2, కాంచన 3' సినిమాలు మంచి విజయం సాధించడంతో 'కాంచన 4' కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

● హారర్ మూవీతో తమిళ్‌లో ఎంట్రీ...

నోరా ఫతేహి... పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, హిందీ, మలయాళ చిత్రాల్లో ప్రత్యేక పాటలతో తనదైన డ్యాన్సులతో కుర్రకారుని ఉర్రూతలూగించారామె. తెలుగులో 'టెంపర్, బాహుబలి: ది బిగినింగ్, కిక్, షేర్, లోఫర్, ఊపిరి' వంటి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేశారామె. కాగా 'కాంచన 4' వంటి హారర్ సినిమాతో నోరా ఫతేహి తమిళ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ''కాంచన 4'కి అవకాశం వచ్చినప్పుడు తమిళ ఇండస్ట్రీకి పరిచయం కావడానికి ఇదే సరైన ప్రాజెక్టు అనుకున్నా. స్క్రిప్టు బాగా నచ్చింది. పైగా 'కాంచన' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో గొప్ప ఆదరణ ఉంది. 'మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్' తర్వాత అలాంటి జానర్ మూవీ చేయాలనుకున్నప్పుడు 'కాంచన 4' అవకాశం దక్కింది. కొత్త భాషలో నటించడం సవాలే. కానీ, నేను సవాళ్లను ఇష్టపడతాను. హారర్ అండ్ కామెడీ సీన్స్‌లో నా నటనను, డాన్స్ స్కిల్స్‌ను ప్రదర్శించడానికి ఇది నాకు సరైన ప్రాజెక్ట్ అని నా అభిప్రాయం. 'కాంచన 4'లో లారెన్స్, పూజా హెగ్డేలతో నటించడం చాలా సంతోషంగా ఉంది'' అని నోరా ఫతేహి చెప్పారు.

పై తారలే కాదు... మరికొందరు హీరోయిన్లు కూడా హారర్ చిత్రాల ద్వారా ప్రేక్షకులను భయపెట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు.

- డేరంగుల జగన్ మోహన్



బాలీవుడ్‌లో లేడీ ఫైర్ బ్రాండ్ అనగానే హీరోయిన్ కంగనా రనౌత్ గుర్తొస్తారు. నటిగా, డైరెక్టర్‌గా, నిర్మాతగా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకున్న ఆమె ప్రస్తుతం బీజేపీ పార్టీ నుంచి లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొంది తనదైన శైలిలో దూసుకెళుతున్నారు. కాగా కంగనా రనౌత్ లీడ్ రోల్‌లో నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఈ మూవీ ఈ ఏడాది జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇకపోతే.. తాజాగా ఆమె 'బ్లెస్డ్ బై ది ఈవిల్' అనే ఓ హాలీవుడ్ సినిమాలో నటించనున్నారు. అనురాగ్ రుద్ర దర్శకత్వం వహించనున్న ఈ హారర్ డ్రామా సినిమాలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు. ఓ జంటని దుష్ట శక్తి ఎలాంటి తిప్పలు పెట్టిందనే కథాంశం చుట్టూ ఈ సినిమా ఉంటుందట. అతీంద్రియ శక్తులు, జానపద కథల నేపథ్యంలో అనురాగ్ రుద్ర తీర్చిదిద్దనున్నారని టాక్. టైలర్ పోసీ, స్కార్లెట్ రోజ్ వంటి వారు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించనున్నారు. లయన్ మూవీస్ సంస్థ నిర్మించనున్న ఈ సినిమా చిత్రీకరణ న్యూయార్క్‌లో మొదలు కానుందని సమాచారం. ఈ చిత్రం షూటింగ్ దాదాపు అమెరికాలోనే జరగనుంది. కంగనా రనౌత్ ఎంపీగా గెలుపొందిన తర్వాత ఒప్పుకున్న చిత్రం 'బ్లెస్డ్ బై ది ఈవిల్' కావడం విశేషం.

టాలీవుడ్‌కి రాషా రాక...

బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ టాలీవుడ్ ఎంట్రీ దాదాపు ఖరారు అయిందనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. ఘట్టమనేని జయకృష్ణ (ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు) హీరోగా 'ఆర్‌ఎక్స్ 100, మంగళవారం' చిత్రాల ఫేమ్ అజయ్ భూపతి డైరెక్షన్‌లో ఓ సినిమా రానుందనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు రాషా తడానీని మేకర్స్ సంప్రదించారని, కథ నచ్చడంతో ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారని సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ సంస్థలు ఈ సినిమాను నిర్మించనున్నాయని, అక్టోబరు నెలలో చిత్రీకరణ ప్రారంభం కానుందని టాక్. మరోవైపు అజయ్ దేవగన్ హిందీ చిత్రం 'అజాద్'లో ఓ కీలక పాత్రలో నటించి, మెప్పించారు రాషా. ఈ యంగ్ బ్యూటీ నటించిన ఈ చిత్రం ఈ ఏడాది జనవరిలో విడుదలైంది.


● రాషా తడానీ

స్టైలిష్ డ్యూడ్


● ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు

ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యూత్‌ఫుల్ సినిమా 'డ్యూడ్'. కీర్తీశ్వరన్ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ దీపావళికి ఈ సినిమా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలోని 'బూమ్ బూమ్' పాట లిరికల్ వీడియోను ఈ నెల 28న రిలీజ్ చేయనున్నట్లుగా వెల్లడించి, పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో ప్రదీప్, మమితా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం: సాయి అభ్యంకర్.

జటాధరలో సితార



సుధీర్‌బాబు హీరోగా నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ ద్విభాషా (తెలుగు, హిందీ) చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సోనాక్షీ సిన్హా మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాలో కీలకమైన సితార పాత్రలో దివ్య ఖోస్లా నటిస్తున్నట్లుగా వెల్లడించి, ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సల్, ప్రేరణా అరోరా సహకారంతో శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అరుణ అగర్వాల్, శిల్ప సింగాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుం అరోరా ఈ సినిమాకు సహ–నిర్మాతలు. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో థియేటర్స్‌లో విడుదలకానుంది.

● దివ్య ఖోస్లా

బిజినెస్ రీల్

థర్మో ఫిషర్‌కి కీలక మార్కెట్‌గా భారత్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలకు సంబంధించి అత్యంత వేగంగా ఎదుగుతున్న కీలక మార్కెట్లలో భారత్ కూడా ఒకటని థర్మో ఫిషర్ సైంటిఫిక్ ప్రెసిడెంట్ టోనీ యాక్సియారిటో తెలిపారు. దేశీయంగా 2024లో 8.1 బిలియన్ డాలర్లుగా ఉన్న బయోఫార్మా రంగం 2030 నాటికి 15.9 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందనుందని బయోఫార్మా సదస్సు 2025లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. ఈ నేపథ్యంలో తాము గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వేలీలో తలపెట్టిన బయోప్రాసెస్ డిజైన్ సెంటర్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఈ ఏడాది ఆఖరు నాటికి అందుబాటులోకి వస్తాయని టోనీ చెప్పారు. భారత బయోఫార్మా పరిశ్రమ ప్రస్తుతం అధునాతన టెక్నాలజీలు, నిపుణులపరంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఇవి తోడ్పడగలవని ఆయన వివరించారు.

తపాలా శాఖతో యాంఫి టై అప్

లక్ష మంది సిబ్బందికి ఫండ్స్‌పై శిక్షణ



ముంబై: తపాలా శాఖతో మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) ఒప్పందం చేసుకుంది. పోస్టల్ శాఖకు చెందిన లక్ష మంది పోస్ట్‌మ్యాన్‌లకు మ్యూచువల్ ఫండ్స్‌పై శిక్షణ ఇవ్వనుంది. దీంతో మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మ్యూచువల్ ఫండ్స్ సేవలను తపాలా శాఖ ద్వారా చేరువ చేయొచ్చన్నది యాంఫి లక్ష్యంగా ఉంది. యాంఫి 30వ వ్యవస్థాపక దినం సందర్భంగా తపాలా శాఖ, యాంఫి ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. మ్యూచువల్ ఫండ్స్ సేవలపై అవగాహనను విస్తృతం చేసేందుకు గాను నివేష్ కా సహీ కదమ్, భారత్ నివేష్ రైల్ యాత్ర తదితర కార్యక్రమాలను ఈ సందర్భంగా యాంఫి ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇన్వెస్టర్ క్యాంపుల నిర్వహణ, వందే భారత్ రైళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనుంది.

ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయం

- ఈ ఏడాది ముగిసేలోగా లావాదేవీ పూర్తి
- దీపమ్ కార్యదర్శి అరుణీష్ చావ్లా అంచనా



ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) ముగిసేలోగా ఐడీబీఐ బ్యాంక్‌లో వాటా విక్రయాన్ని పూర్తి చేసే వీలున్నట్లు దీపమ్ కార్యదర్శి అరుణీష్ చావ్లా పేర్కొన్నారు. అర్హతగల బిడ్డర్ల సాధ్యాసాధ్యాల పరిశీలనను దాదాపు పూర్తిచేసిన నేపథ్యంలో తాజా అంచనాకు వచ్చినట్లు వెల్లడించారు. ఫిక్కీ నిర్వహించిన క్యాపిటల్ మార్కెట్ సదస్సు సందర్భంగా చావ్లా విలేకరులతో ఈ అంశాలను ప్రస్తావించారు. ఆస్తుల మానిటైజేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 47,000 కోట్లు సమీకరించే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే రూ. 20,000 కోట్లు సమకూర్చుకున్నట్లు వెల్లడించారు. అర్హతకలిగి ఆసక్తి ప్రదర్శించిన పార్టీలు ఇప్పటికే బ్యాంక్‌పై ఒక అవగాహనకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ప్రశ్నలకూ జవాబులు సైతం లభించినట్లు తెలియజేశారు. బ్యాంక్‌కు సంబంధించిన అన్ని గణాంకాలు లేదా వివరాలను సమగ్రంగా అందించినట్లు తెలియజేశారు. ఐడీబీఐ బ్యాంక్‌లో బీమా రంగ పీఎస్‌యూ దిగ్గజం ఎల్‌ఐసీకి 95 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్‌లో భాగంగా దీనిలో 60.72 శాతం వాటాను ఎల్‌ఐసీ విక్రయించనుంది. ఇక ఎల్‌ఐసీలో కొంతమేర ప్రభుత్వ వాటా విక్రయ అంశంపై దీపమ్‌తోపాటు.. మర్చంట్ బ్యాంకర్లు, ఎల్‌ఐసీ ఉమ్మడిగా అంతర్‌మంత్రిత్వ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

24-8-2025

విశాఖ	530-00
చిత్తూరు	558-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	530-00
విజయవాడ	535-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	495-00
వరంగల్	497-00
రిటైల్ ధర	5.55

ఐపీవో నిధుల సమీకరణకు కోత..!

పరిమాణాన్ని తగ్గించుకుంటున్న కంపెనీలు

- జాబితాలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఏథర్ ఎనర్జీ
- ష్లాస్ బెంగళూరు, మొబిక్విక్, ఎన్ఎస్‌డీఎల్
- మార్కెట్ల అనిశ్చితి, పలు పెట్టుబడి అవకాశాల ఎఫెక్ట్



ఇటీవల తిరిగి ప్రైమరీ మార్కెట్లు జోరందుకున్నప్పటికీ పలు కంపెనీలు ఐపీవో నిధుల సమీకరణకు కోత పెడుతున్నాయి. సెకండరీ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, పెట్టుబడులకు పలు అవకాశాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు సైతం అంతగా ఆసక్తి చూపకపోవడం వంటి అంశాలు ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు.

నిజానికి ప్రస్తుత కేలండర్ ఏడాది (2025)లో పలు అన్‌లిస్టెడ్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు క్యూ కడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేస్తున్నాయి. అనుమతులు సైతం పొందుతున్నాయి. అయితే జనవరి మొదలు ప్రపంచ దేశాలపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ అదనపు సుంకాలను విధిస్తుండటంతో సెంటిమెంటు బలహీనపడినట్లు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ప్రధానంగా భారత్ ఎగుమతులపై ఇటీవల 50 శాతంవరకూ టారిఫ్‌లను ప్రకటించడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలియజేశారు. యూఎస్ టారిఫ్‌ల కారణంగా సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, లెదర్, జ్యువెలరీ, కెమికల్స్ తదితర పలు రంగాలు ప్రభావితంకావచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫార్మాపై సైతం సుంకాలు విధించే వీలున్నట్లు ట్రంప్ హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. ఫలితంగా కొద్ది నెలలుగా దేశీ స్టాక్ మార్కెట్లు కన్సాలిడేషన్ బాటలోనే సాగుతున్నట్లు నిపుణులు తెలియజేశారు. వీటికితోడు దేశీ కంపెనీల ఏప్రిల్–జూన్(క్యూ1) ఫలితాలు ఆకట్టుకోకపోవడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు సైతం దేశీ స్టాక్స్ నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పలు అన్‌లిస్టెడ్ కంపెనీలు ఐపీవో ద్వారా సమీకరించదలచిన నిధుల పరిమాణాన్ని తగ్గించుకుంటున్నాయి.

పునరాలోచనలో..

ఈ ఏడాది జనవరి నుంచి పలు కంపెనీలు లిస్టింగ్‌కు ఆసక్తి చూపుతున్నప్పటికీ సమీకరించతలపెట్టిన నిధుల పరిమాణంలో కోత పెట్టుకుంటున్నట్లు మార్కెట్ నిపుణులు తెలియజేశారు. వెరసి 2025లో ఇప్పటివరకూ సుమారు 15 కంపెనీలు ఇష్యూల పరిమాణాన్ని తగ్గించుకున్నాయి. ఈ జాబితాలో ఇటీవల లిస్టయిన దిగ్గజాలు ఎన్ఎస్‌డీఎల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్‌సహా.. ఏథర్ ఎనర్జీ, ఎస్‌కే ఫైనాన్స్, బ్లూస్టోన్, మొబిక్విక్, ష్లాస్ బెంగళూరు(లీలా హోటల్స్), ఇండిక్యూబ్, అర్బన్ కంపెనీ, స్మార్ట్ వర్క్స్, స్వస్తికా ఇన్‌ఫ్రా తదితరాలు చేరాయి.

వెనకడుగు తీరిదీ...

వివిధ ప్రతికూలతల కారణంగా తొలుత వేసిన ప్రణాళికలను సవరిస్తూ కొన్ని కంపెనీలు ఐపీవో నిధుల సమీకరణ పరిమాణంలో కోత పెడుతున్నాయి. జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ రూ. 4,000 కోట్ల విలువను రూ. 3,600 కోట్లకు సవరించగా.. ఏథర్ ఎనర్జీ రూ. 3,100 కోట్ల నుంచి రూ. 2,626 కోట్లకు తగ్గించుకుంది. ఈ బాటలో ఎస్‌కే ఫైనాన్స్ రూ. 2,200 కోట్లస్థానే రూ. 1,600 కోట్లు మాత్రమే సమీకరించగా.. బ్లూస్టోన్ రూ. 1,000 కోట్ల నుంచి రూ. 820 కోట్లకు వెనకడుగు వేసింది. లీలా హోటల్స్ రూ. 5,000 కోట్ల ప్రణాళికను రూ. 3,000 కోట్లకు కుదిస్తే.. మొబిక్విక్ రూ. 1,900 కోట్ల నుంచి రూ. 700 కోట్లకు భారీగా కోత పెట్టుకుంది.

48 కంపెనీల లిస్టింగ్

ఈ కేలండర్ ఏడాదిలో ఇప్పటివరకూ 48 కంపెనీలు ఐపీవోలు చేపట్టి స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యాయి. తద్వారా రూ. 64,135 కోట్లు సమకూర్చుకున్నాయి. అంతక్రితం ఏడాది అంటే 2024లో 90 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. తద్వారా ఏకంగా రూ. 1,67,535 కోట్లు(19.5 బిలియన్ డాలర్లు) సమీకరించాయి. ఇది రికార్డుకాగా.. ఈ ఏడాది ద్వితీయార్థంలోనూ పలు దిగ్గజాలు లిస్టింగ్ బాటలో సాగనున్నాయి.

పలు అవకాశాలు

ప్రైమరీ మార్కెట్లలో కొన్ని నెలలుగా చిన్న, మధ్యతరహా సంస్థలు(ఎస్ఎంఈ) సైతం సందడి చేస్తున్నాయి. దీంతో ఎన్ఎస్ఈ ఎమర్జ్, బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్స్ ద్వారా పలు చిన్న కంపెనీలు సైతం భారీ స్థాయిలో ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్నట్లు మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు కొద్ది నెలలుగా బంగారం, వెండి వంటి విలువైన లోహాలు ఆకర్షణీయ రిటర్నులు ఇవ్వడం, రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల ఐపీవోలు, మ్యూచువల్ ఫండ్ల సిప్ పథకాలు ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్నట్లు విశ్లేషకులు తెలియజేశారు. దీంతో మెయిన్ బోర్డ్ ప్రైమరీ మార్కెట్లో కొన్ని ఇష్యూలు మాత్రమే లిస్టింగ్‌లోనూ విజయవంతమవుతున్నట్లు వివరించారు.

పరిమాణంలో కోతలిలా.. (రూ. కోట్లలో)

కంపెనీ పేరు	తొలుత	తుదకు
మొబిక్విక్	1,900	700
ఎస్‌కే ఫైనాన్స్	2,000	1,600
ఏథర్ ఎనర్జీ	3,100	2,626
ష్లాస్ బెంగళూరు	5,000	3,500
జేఎస్‌డబ్ల్యూ సిమెంట్	4,000	3,600
అర్బన్ కంపెనీ	3,000	528
స్మార్ట్ వర్క్స్	550	445

– సాక్షి, బిజినెస్ డెస్క్

కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టానికి ఇన్‌ఫ్రా పాలసీలపై కసరత్తు

ట్రాయ్ చైర్మన్ ఏకే లాహోటీ వెల్లడి



న్యూఢిల్లీ: దేశీయంగా కీలకమైన కమ్యూనికేషన్ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సంబంధించిన పాలసీలను రూపొందించడంపై కసరత్తు జరుగుతోందని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చైర్మన్ ఏకే లాహోటీ తెలిపారు. సురక్షితమైన, సమగ్రమైన వ్యవస్థను తీర్చిదిద్దేందుకు విధానాలు, స్పెక్ట్రం, ప్రమాణాల రూపకల్పన ప్రక్రియ వేగవంతమైనట్లు బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బీఐఎఫ్) కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వివరించారు. టెలికం శాఖ సూచనల మేరకు రైల్వే భద్రత కోసం 700 మెగాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీలో 10 మెగాహెర్ట్జ్ కేటాయించాలంటూ రెండు వేర్వేరు నివేదికల్లో ట్రాయ్ సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. యూరప్‌వ్యాప్తంగా క్రిటికల్ కమ్యూనికేషన్ సిస్టమ్స్ ఏర్పాటుపై యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలు కృషి చేస్తున్నాయని బీఐఎఫ్ చైర్‌పర్సన్ అరుణ సౌందరరాజన్ తెలిపారు. భారీ పరిమాణం, వైవిధ్యం ఉన్న భారత ఉపఖండంలో కూడా అలాంటి ప్రయత్నమే జరగాలని ఆమె చెప్పారు.

కార్యాలయ ఉద్యోగ నియామకాలు పుంజుకోవచ్చు

94 శాతం కంపెనీలు సానుకూలం

- ద్వితీయార్థంపై నౌకరి అంచనా

ముంబై: కార్యాలయ ఉద్యోగ నియామకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ ఆరు నెలల్లో పెరగొచ్చని నౌకరీ 'హైరింగ్ సర్వే' తెలిపింది. కొత్త ఉద్యోగాల సృష్టి ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు 72 శాతం సంస్థలు సర్వేలో భాగంగా తెలిపాయి. మొత్తం మీద 94 శాతం కంపెనీలు ద్వితీయ ఆరు నెలల్లో నియమకాల పట్ల సానుకూలత వ్యక్తం చేశాయి. 1,300 కంపెనీల అభిప్రాయాలను సర్వేలో భాగంగా నౌకరీ తెలుసుకుంది. ఏఐ కారణంగా ఉద్యోగాల నష్టం ఏర్పడుతుందన్న ఆందోళనలు నెలకొన్నప్పటికీ.. 87 శాతం కంపెనీలు ఉపాధిపై ఏఐ ప్రభావం లేదని చెప్పాయి. ఇక 13 శాతం సంస్థలు ఏఐ కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రేరణగా పేర్కొన్నాయి. ఐటీ రంగంలో 42 శాతం, అనలైటిక్స్‌లో 17 శాతం, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో 11 శాతం మేర కంపెనీలు ఏఐ ఆధారిత కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నాయి. ప్రత్యేక నైపుణ్యాలున్న వారికి డిమాండ్ నియామకాలకు మద్దతుగా నిలుస్తున్నట్టు నౌకరీ తెలిపింది. సర్వేలో పాల్గొన్న కంపెనీల్లో 37 శాతం ఐటీ పోస్టులకు నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపాయి. సంప్రదాయ ఐటీ విధుల కంటే అత్యాధునిక టెక్నాలజీలకు సంబంధించి నిపుణుల నియామకాలకు కంపెనీలు సానుకూలంగా ఉన్నాయి. ముఖ్యంగా మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఏఐ నిపుణులకు డిమాండ్ నెలకొంది. 4–7 ఏళ్ల అనుభవం ఉన్న వారికి డిమాండ్ ఎక్కువగా ఉంది. ఎందుకంటే 47 శాతం కంపెనీలు సీనియర్లనే తీసుకోవాలని చూస్తున్నాయి. ఆరంభ స్థాయి ఉద్యోగుల నియామకాల పట్ల 29 శాతం కంపెనీలు సానుకూలంగా ఉన్నాయి. 8–12 ఏళ్ల అనుభవం ఉన్న వారి కోసం 17 శాతం సంస్థలు చూస్తున్నాయి.



కొత్త ఉద్యోగాల కల్పన సానుకూలం..

"72 శాతం కంపెనీలు ఖాళీలను భర్తీ చేసుకోవడం కంటే కొత్త ఉద్యోగాలను సృష్టించి, భర్తీ చేసుకోవాలని చూస్తుండడం ఉత్సాహాన్నిస్తోంది. ఇక 87 శాతం సంస్థలు ఏఐ కారణంగా ఉద్యోగాల నష్టం ఉండదని భావిస్తున్నాయి. ఏఐ ఉద్యోగ కోతలకు దారితీస్తుందంటూ అంతర్జాతీయంగా నెలకొన్న అభిప్రాయాలకు ఇది విరుద్ధంగా ఉంది''అని నౌకరీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయల్ వివరించారు.

మోసాలపై ఫండ్స్ కన్నేసి ఉంచాలి

సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే



ముంబై: మార్కెట్ పరమైన రిస్క్‌లే కాకుండా మోసపూరిత ఉపసంహరణల పట్ల మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ అప్రమత్తంగా ఉండాలని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే అన్నారు. అలాంటి చర్యలను అడ్డుకోకపోతే ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయన్నారు. ఫండ్స్ సంస్థలు సదా నిఘా వేసి ఉంచాలని, నేరస్థులు మరింత అధునాతనంగా మారుతున్నందున మోసాలను గుర్తించి, వేగంగా స్పందించాలని కోరారు. బ్లూచిప్ కంపెనీలకు వెలుపల వైవిధ్యం కోసమని సూక్ష్మ కంపెనీలు, డెట్ పత్రాల్లో ఇన్వెస్ట్ చేసే ముందు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్తమ పాలనను కొనసాగిస్తూనే బాధ్యాతయుతమైన వృద్ధిపై ఫండ్స్ సంస్థలు దృష్టి సారించాలని సెబీ హోల్‌టైమ్ సభ్యుడు అమర్‌జీత్ సింగ్ ఈ సందర్భంగా సూచించారు. స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ తదితర ఉత్పత్తుల సాయంతో ఇన్వెస్టర్ల సంఖ్యను పెంచుకోవచ్చన్నారు. ఫండ్స్ పరిశ్రమలో స్వీయ నియంత్రణ కూడా ముఖ్యమన్నారు. తీవ్రమైన పోటీ పరిస్థితుల్లో నిర్వహణ ఆస్తులను పెంచుకునేందుకు అడ్డదారులు తొక్కొద్దని హితవు పలికారు.

వివో నుంచి మిక్స్‌డ్ రియల్టీ హెడ్‌సెట్



న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్స్ సంస్థ వివో తమ 30వ వార్షికోత్సవం సందర్భంగా మిక్స్‌డ్ రియాల్టీ హెడ్‌సెట్ అయిన విజన్ డిస్కవరీ ఎడిషన్‌ను ప్రవేశపెట్టింది. ద్వారా ఇటు స్మార్ట్‌ఫోన్స్, అటు ఎంఆర్ ప్రోడక్టుల విభాగాల్లో మొదటిసారిగా మిక్స్‌డ్ రియాలిటీ ఉత్పత్తిని ప్రవేశపెట్టిన తొలి చైనా కంపెనీగా నిల్చింది. 398 గ్రాముల బరువు, 40 మి.మీ. మందంతో ఇది పరిశ్రమలో సగటు ఎంఆర్ ఉత్పత్తితో పోలిస్తే 26 శాతం చిన్నగాను, సౌకర్యవంతంగాను ఉంటుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ ఎక్స్ ఆర్2ప్లస్ జెన్ 21 ప్లాట్‌ఫాం, రెండున్నర రెట్లు అధికంగా జీపీయూ సామర్థ్యాలు, ఎనిమిది రెట్లు అధికంగా ఏఐ సామర్థ్యాలతో ఇది రూపొందింది. మరోవైపు, జియస్ ఫోటోనిక్స్ అండ్ ఆప్టిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వివో తెలిపింది. అటు వివో విజన్ ప్లస్ మొబైల్ ఫొటో అవార్డ్స్ విజేతలను కూడా ప్రకటించింది.

జీఎంఆర్ ఏరో అకాడమీలో సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రాం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జీఎంఆర్ గ్రూప్‌లో భాగమైన జీఎంఆర్ ఏరో అకాడమీ తాజాగా నేషనల్ సైబర్ సెక్యూరిటీ స్కాలర్ ప్రోగ్రాం (ఎన్‌సీఎస్ఎస్‌పీ)ను ప్రారంభించింది. ఇది ఏవియేషన్, సెక్యూరిటీ, సంబంధిత విభాగాలపై ప్రధానంగా దృష్టి పెట్టేలా ఉంటుందని సంస్థ తెలిపింది. నేషనల్ సెక్యూరిటీ డేటాబేస్ (ఎన్ఎస్‌డీ) ప్లాట్‌ఫాం కింద ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్–ఇన్), ఇన్ఫర్మేషన్ షేరింగ్ అండ్ అనాలసిస్ సెంటర్ (ఐఎస్ఏసీ)తో కలిసి దీన్ని ప్రారంభించినట్లు వివరించింది. ఈ ప్రోగ్రాం కాలవ్యవధి 18 వారాలుగా ఉంటుంది.

రిటైల్ రంగం రికార్డు రన్



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా వాణిజ్యపరమైన ఒడిదుడుకులు నెలకొన్నప్పటికీ, దేశీ మార్కెట్ ఆసరాగా నిలుస్తున్న నేపథ్యంలో వచ్చే అయిదేళ్లలో భారత రిటైల్ రంగం దాదాపు రెట్టింపు కానుంది. 2030 నాటికి ఏటా 10 శాతం వృద్ధితో 1.93 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరనుంది. 2024లో ఇది 1.06 లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో ఉంది. డెలాయిట్–ఫిక్కీ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం దేశీయంగా డిజిటల్ వినియోగం, ప్రీమియమీకరణ, వివిధ మార్కెట్ల వ్యాప్తంగా ఈ–కామర్స్ లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇలా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రిటైల్ రంగంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుండటం వల్ల దేశీయంగా డిమాండ్ స్థిరంగా కొనసాగుతుండటంతో పాటు, అంతర్జాతీయంగా కార్యకలాపాలు విస్తరించేందుకు బ్రాండ్లలో కూడా ధీమా పెరుగుతోంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ), టారిఫ్‌లపరమైన సర్దుబాట్ల వల్ల ఎగుమతి మార్కెట్లలో భారత్ మరింత మెరుగ్గా పోటీపడే అవకాశాలు దక్కుతున్నాయి. వాణిజ్య అవరోధాలు పెద్దగా లేకుండా, వ్యయాల భారం తక్కువగా ఉండే కొత్త మార్కెట్లకు మేడిన్ ఇండియా ఉత్పత్తులు చేరుకుంటున్నాయి. 'మధ్యతరగతి ప్రజలు, డిజిటల్ అవగాహన కలిగిన యువ జనాభా, ద్వితీయ..తృతీయ శ్రేణి పట్టణాల్లో ఆర్థిక సామర్థ్యాలు పెరుగుతున్నాయి. ఈ–కామర్స్ లావాదేవీల్లో ఇప్పుడు వీటి వాటా 60 శాతం పైగా ఉంటోంది. ఈ అంశాల దన్నుతో భారత వినియోగదారుల వ్యవస్థ ఒక విశిష్టమైన దశాబ్దంలోకి అడుగుపెడుతోంది' అని డెలాయిట్ సౌత్ ఏషియా పార్ట్‌నర్ ఆనంద్ రామనాథన్ చెప్పారు.

- అయిదేళ్లలో రెట్టింపు వృద్ధి
- 2030 నాటికి 1.93 లక్షల కోట్ల డాలర్లకు చేరిక
- ఏటా 10 శాతం అప్
- డెలాయిట్–ఫిక్కీ నివేదిక

నివేదికలో మరిన్ని ముఖ్యాంశాలు ..

- మారుతున్న వినియోగదారుల అలవాట్లు, ప్రాంతీయ పరిస్థితులను ముందుగా అంచనా వేసి, తదనుగుణంగా ఎఫ్ఎంసీజీ (వేగంగా అమ్ముడయ్యే వినియోగ ఉత్పత్తులు), రిటైల్, ఈ–కామర్స్ సంస్థలు స్పందించడంపై తదుపరి వృద్ధి ఆధారపడి ఉంటుంది.
- దూరదృష్టి, నిర్ణయాత్మకమైన చర్యలతో 2030 నాటికి భారత రిటైల్ మార్కెట్ దాదాపు రెట్టింపు స్థాయి అయిన 1.9 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుంది. అదే సమయంలో వినియోగ రంగంలో కొత్త ఆవిష్కరణలు, సుస్థిరతకు సంబంధించి అంతర్జాతీయంగా సరికొత్త ప్రమాణాలు నెలకొల్పనుంది.
- ప్రస్తుతం కొనుగోళ్లకు సంబంధించి 73 శాతం నిర్ణయాలను ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు ప్రభావితం చేస్తున్నాయి. యూట్యూబ్ రివ్యూలు 40 శాతం, తెలిసినవారిచ్చే సలహాలు 51 శాతం మేర ప్రభావం చూపుతున్నాయి. సంప్రదాయ ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్‌కి ఇవి విశ్వసనీయమైన ప్రత్యామ్నాయాలుగా ఉంటున్నాయి.
- 2024లో దేశీయంగా డైరెక్ట్ టు కన్జూమర్ (డీ2సీ) మార్కెట్ 80 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. 2025లో ఇది 100 బిలియన్ డాలర్ల స్థాయిని దాటేసే దిశగా ముందుకెళ్తోంది.
- మేడిన్ ఇండియా ఉత్పత్తులపై వినియోగదారుల్లో నమ్మకం పెరిగింది. ఫుడ్, బెవరేజెస్ విభాగంలో 68 శాతం మంది, హోమ్ డెకరేషన్ విభాగంలో 55 శాతం, వ్యక్తిగత సంరక్షణ విభాగంలో 53 శాతం మంది వినియోగదారులు భారతీయ బ్రాండ్స్‌వైపు మొగ్గు చూపారు.
- 80 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న క్విక్ కామర్స్ విభాగం, మార్కెట్లో ఉత్పత్తుల లభ్యత విషయంలో చాలా వేగవంతంగా మార్పులు తీసుకొచ్చింది. ఈ సెగ్మెంట్ ఏటా 70–80 శాతం మేర వృద్ధి చెందుతోంది.
- ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో బహుళ మాధ్యమాల ద్వారా రిటైల్ రంగం వృద్ధి చెందుతోంది. ఈ–కామర్స్ లావాదేవీల్లో 60 శాతం.. ఈ ప్రాంతాల నుంచే ఉంటున్నాయి.
- మాల్స్ కేవలం షాపింగ్‌కే కాకుండా లగ్జరీ అనుభూతి అందించే కేంద్రాలుగా కూడా మారుతున్నాయి. 2024లో రిటైల్ స్పేస్ లీజింగ్‌లో బెంగళూరు, హైదరాబాద్ 60 శాతం వాటాను దక్కించుకున్నాయి.



వాంఖెడే స్టేడియంలో గావస్కర్ విగ్రహావిష్కరణ

ముంబై: ప్రఖ్యాత వాంఖెడే స్టేడియంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సన్నీ 10 వేల పరుగుల మైలురాయిని అందుకున్న క్షణాన్ని ఈ విగ్రహంగా మలిచారు. ఐసీసీ మాజీ చైర్మన్ శరద్ పవార్ విగ్రహావిష్కరణ కూడా ఇదే కార్యక్రమంలో జరిగింది. స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న క్రికెట్ మ్యూజియంలో గావస్కర్‌తో పాటు వీటిని ఉంచుతారు. ఈ మ్యూజియం సెప్టెంబర్ 22 నుంచి అభిమానులకు అందుబాటులో ఉంటుంది.

విజేత నార్త్ ఈస్ట్

ఫైనల్లో డైమండ్ హార్బర్‌పై 6–1 గోల్స్ తేడాతో జయభేరి



- వరుసగా రెండోసారి డ్యూరాండ్ కప్ కైవసం
- మెరిసిన అలాద్దీన్, అషీర్ అక్తర్

కోల్‌కతా: సమష్టి ప్రదర్శనతో సత్తా చాటిన నార్త్ ఈస్ట్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) డ్యూరాండ్ కప్ ట్రోఫీ చేజిక్కించుకుంది. ఆసియా ఖండంలో అత్యంత పురాతనమైన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌గా గుర్తింపు సాధించిన దేశవాళీ వార్షిక టోర్నీ ఫైనల్లో శనివారం డిఫెండింగ్ చాంపియన్ నార్త్ ఈస్ట్ జట్టు 6–1 గోల్స్ తేడాతో డైమండ్ హార్బర్‌పై విజయం సాధించింది. తద్వారా 34 ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా నార్త్ ఈస్ట్ గుర్తింపు పొందింది. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ టోర్నీలో అరంగేట్రం చేసిన తొలి ఏడాదే ఫైనల్‌కు చేరి సంచలనం రేకెత్తించిన డైమండ్ హార్బర్ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. నార్త్ ఈస్ట్ జట్టు తరఫున అషీర్ అక్తర్ (30వ నిమిషంలో), ప్రతిభ్ సుందర్ గొగోయ్ (45+1వ నిమిషంలో), హంద్రోమ్ థోయ్ సింగ్ (50వ నిమిషంలో), జైరో సంపెరియో బుస్తారా (81వ నిమిషంలో), అండీ జోస్ రోడ్రిగ్స్ గైటాన్ (86వ నిమిషంలో), అలాద్దీన్ అజారై (90+4వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. డైమండ్ హార్బర్ జట్టు తరఫున లూకా మజ్సెన్ (69వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన నార్త్ ఈస్ట్ జట్టు... మ్యాచ్ ఆరంభం నుంచి పట్టు సాధించగా... తొలిసారి తుదిపోరుకు అర్హత సాధించిన డైమండ్ హార్బర్ జట్టు పెద్దగా పోటీనివ్వలేకపోయింది. దీంతో నార్త్ ఈస్ట్ సునాయాసంగా విజయం సాధించింది. తొలి అర్ధభాగం ఆరంభంలో ఇరు జట్లు హోరాహోరీగా పోరాడగా... 30వ నిమిషంలో అషీర్ అక్తర్ గోల్‌తో నార్త్ ఈస్ట్ జట్టు గోల్స్ బోణీ కొట్టింది. తొలి అర్ధ భాగం ముగియడానికి కాస్త ముందు ప్రతిభ్ సుందర్ గోల్ కొట్టడంతో నార్త్ ఈస్ట్ జట్టు ఆధిక్యాన్ని పెంచుకుంది. దీంతో డైమండ్ హార్బర్ జట్టు వెనుకబడి పోయింది. ద్వితీయార్థం ఆరంభంలో థోయ్ సింగ్ గోల్‌తో నార్త్ ఈస్ట్ ఆధిక్యం 3–0కు పెరగగా... 69వ నిమిషంలో లూకా మజ్సెన్ గోల్‌తో డైమండ్ హార్బర్ పోటీలోకి వచ్చింది. అయితే ఆ జోరు ఎక్కువసేపు నిలవలేదు. నార్త్ ఈస్ట్ జట్టు ఆటగాళ్లు తమ అనుభవాన్నంతా రంగరించి ఒత్తిడి పెంచడంతో... తిరిగి వెనుకబడి పోయింది. మరి కాసేపట్లో మ్యాచ్ ముగుస్తుందనగా... నార్త్ ఈస్ట్ జట్టు వరుస గోల్స్‌తో విజృంభించింది. జైరో సంపెరియా బుస్తారా, ఆండీ జోస్ రోడ్రిగ్స్ గైటాన్ గోల్స్‌తో నార్త్ ఈస్ట్ 5–1తో తిరుగులేని ఆధిపత్యం కనబర్చగా... చివర్లో అలాద్దీన్ ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. డ్యూరాండ్ కప్‌లో చివరగా... ఈస్ట్ బెంగాల్ జట్టు 1989, 1990, 1991లో వరుసగా మూడుసార్లు చాంపియన్‌గా నిలవగా... ఆ తర్వాత మరే జట్టు టైటిల్ నిలబెట్టుకోలేకపోయింది. ఇప్పుడు తాజాగా నార్త్ ఈస్ట్ జట్టు ఆ ఘనత తన పేరిట లిఖించుకుంది. గతేడాదితో పోల్చుకుంటే ఈ సారి టోర్నమెంట్ ప్రైజ్‌మనీని 250 శాతం పెంచగా... విజేత నార్త్ ఈస్ట్ జట్టుకు రూ. 1.21 కోట్లు దక్కాయి. రన్నరప్ డైమండ్ హార్బర్ జట్టుకు రూ. 60 లక్షల నగదు బహుమతి లభించింది. ఇక 'గోల్డెన్ బాల్', 'గోల్డెన్ బూట్', 'గోల్డెన్ గ్లవ్' అవార్డులు గెలుచుకున్న ఆటగాళ్లకు రూ. 3 లక్షల నగదు బహుమతితో పాటు ఒక మహీంద్ర ఎక్స్‌యూవీ కారు దక్కింది. టోర్నీలో 8 గోల్స్‌తో సత్తాచాటిన నార్త్ ఈస్ట్ స్ట్రయికర్ అలాద్దీన్ అజారైకు 'గోల్డెన్ బూట్'తో పాటు 'గోల్డెన్ బాల్' అవార్డు దక్కింది. వరుసగా రెండోసారి డ్యూరాండ్ కప్ కైవసం చేసుకున్న నార్త్ ఈస్ట్ జట్టును అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రత్యేకంగా అభినందించారు.

అవార్డు వీరులు

గోల్డెన్ బాల్ (ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ)
అలాద్దీన్ అజారై (నార్త్ ఈస్ట్)
గోల్డెన్ బూట్ (అత్యధిక గోల్ స్కోరర్)
అలాద్దీన్ అజారై (నార్త్ ఈస్ట్; 8 గోల్స్)
గోల్డెన్ గ్లవ్ (అత్యుత్తమ గోల్ కీపర్)
గుర్‌మీత్ సింగ్ (నార్త్ ఈస్ట్)



ప్రైజ్ మనీ
విజేత: నార్త్ ఈస్ట్ ఫుట్‌బాల్ క్లబ్ రూ. 1.21 కోట్లు
రన్నరప్: డైమండ్ హార్బర్ రూ. 60 లక్షలు

మెరిసిన రాఘ్వీ, షఫాలీ

- భారత మహిళల 'ఎ' జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 260/8
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 305 ఆలౌట్



బ్రిస్బేన్: తొలి ఇన్నింగ్స్‌లో చక్కటి ప్రదర్శన కనబర్చిన రాఘ్వీ బిస్త్ (119 బంతుల్లో 86; 13 ఫోర్లు) రెండో ఇన్నింగ్స్‌లోనూ రాణించడంతో ఆస్ట్రేలియా మహిళల 'ఎ' జట్టుతో ఏకైక అనధికారిక టెస్టులో భారత మహిళల 'ఎ' జట్టు మెరుగైన స్థితిలో నిలిచింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి రాధా యాదవ్ సారథ్యంలోని భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 73 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 260 పరుగులు చేసింది. రాఘ్వీ బిస్త్, షఫాలీ వర్మ (58 బంతుల్లో 52; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ శతకాలు సాధించగా... తేజల్ హసన్బిస్ (52 బంతుల్లో 39; 7 ఫోర్లు) రాణించింది. ఆస్ట్రేలియా మహిళల 'ఎ' జట్టు బౌలర్లలో అమీ ఎడ్గర్ 4 వికెట్లు పడగొట్టగా... జార్జియా 2 వికెట్లు తీసింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 158/5తో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా మహిళల 'ఎ' జట్టు... చివరకు 76.2 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. సియానా జింజర్ (138 బంతుల్లో 103; 12 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో కదం తొక్కగా... నికోల్ ఫాల్టుమ్ (91 బంతుల్లో 54; 6 ఫోర్లు) అర్ధ శతకంతో ఆకట్టుకుంది. భారత మహిళల 'ఎ' జట్టు బౌలర్లలో సైమా ఠాకూర్ 3 వికెట్లు పడగొట్టగా... రాధా యాదవ్, మిన్ను మణి చెరో రెండు వికెట్లు తీశారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 299 పరుగులు చేసింది. ప్రస్తుతం చేతిలో రెండు వికెట్లు ఉన్న భారత జట్టు... ఓవరాల్‌గా 254 పరుగుల ఆధిక్యంలో ఉంది. జోషిత (9 బ్యాటింగ్), టిటాస్ సాధు (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

ఫైనల్లో శ్రీయాన్షి, ఐక్య

సాక్షి, హైదరాబాద్: కొటక్ ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్‌లో వలిశెట్టి శ్రీయాన్షి, ఐక్య శెట్టి టైటిల్ పోరుకు అర్హత సాధించారు. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శనివారం జరిగిన అండర్-19 మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో శ్రీయాన్షి 21–17, 21–13తో తన్వీ పత్రిపై గెలుపొందగా, ఐక్య శెట్టి 21–19, 22–24, 21–11తో తన్వీ రెడ్డిపై విజయం సాధించింది. పురుషుల సింగిల్స్‌లో రౌనక్, జ్ఞానదత్తు ఫైనల్లోకి అడుగుపెట్టారు. సెమీఫైనల్లో టాప్‌సీడ్ రౌనక్ చౌహాన్ 21–18, 17–21, 21–14తో అన్ష్ నెగిపై, టంకర జ్ఞానదత్తు 21–17, 21–1తో ధ్యాన్ సంతోష్‌పై గెలుపొందారు. పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భవ్యఛాబ్రా-లాల్‌రామసంగ జోడీ 21–16, 19–21, 21–18తో అమన్ అనీశ్-ఆతిశ్ శ్రీనివాస్ జంటపై నెగ్గింది. నిరంజన్ నందకుమార్-యుధజీత్ రెడ్డి ద్వయం 14–21, 21–7, 21–17తో విష్ణు కేదార్-మిథిలేశ్ కృష్ణన్ జోడీపై గెలిచింది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లో అదితి-వృధి జోడీ 21–13, 20–22, 21–16తో అనన్య-అంజన జంటపై విజయం సాధించగా, కీర్తి-వర్ష ప్రభు జంట 21–15, 21–14తో లాల్ రెంపూ-జినీత్ ద్వయంపై నెగ్గింది. మిక్స్‌డ్ డబుల్స్ సెమీఫైనల్లో మిథిలేశ్ కృష్ణన్-వర్ష ప్రభు జంట 21–15, 21–16తో మొహమ్మద్-దీపిక జోడీపై, వన్ష్ దేవ్-శ్రావణి ద్వయం 21–15, 21–12తో రిషవ్-గుంజన్ దేవి జంటపై గెలుపొందాయి.

సెలక్షన్ కమిటీలో మార్పులు

తప్పుకోనున్న ఇద్దరు సెలక్టర్లు • ప్రజ్ఞాన్ ఓజా ఆసక్తి



న్యూఢిల్లీ: భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీలో త్వరలో మార్పులు జరిగే అవకాశం ఉంది. అజిత్ అగార్కర్ చైర్మన్‌గా ఉన్న ఈ బృందంలో ఐదు జోన్‌ల నుంచి ఐదుగురు సెలక్టర్లు ఉన్నారు. టీమిండియా సెలక్టర్ పదవి కోసం బీసీసీఐ తాజాగా దరఖాస్తులు కోరింది. చీఫ్ సెలక్టర్ అగార్కర్ కాంట్రాక్ట్ 2026 టి20 వరల్డ్ కప్ వరకు ఉండగా, అజయ్ రాత్రా గత అక్టోబర్‌లోనే ఇందులోకి వచ్చాడు. కాబట్టి మిగిలిన ముగ్గురు శివ్‌సుందర్ దాస్ (సెంట్రల్ జోన్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), ఎస్. శరత్ (సౌత్‌జోన్)లలో ఇద్దరు తప్పుకోనున్నారు. వీరిలో ఏ ఇద్దరు అనేది స్పష్టంగా తెలియకపోయినా... ఎస్. శరత్‌ను గతంలో అతను సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని బీసీసీఐ భావిస్తోంది. ప్రస్తుత జూనియర్ కమిటీ చైర్మన్ తిలక్ నాయుడు పనితీరుపై బోర్డు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. సీనియర్ కమిటీ నుంచి శరత్ తప్పుకుంటే సౌత్‌జోన్ నుంచి ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు మాజీ లెఫ్టార్మ్ స్పిన్నర్, హైదరాబాద్‌కు చెందిన ప్రజ్ఞాన్ ఓజా ఆసక్తిగా ఉన్నాడు. సెంట్రల్ జోన్ కోటాలో సెలక్టర్ పదవిని మాజీ పేసర్ ఆర్పీ సింగ్ కూడా ఆశిస్తున్నాడు. సెలక్టర్ ఎంపిక కోసం సెప్టెంబర్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలంటూ బోర్డు గడువు విధించింది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల క్రితం రిటైర్ అయిన వాళ్లు మాత్రమే దరఖాస్తు చేయాలి. కనీసం 7 టెస్టులు లేదా 30 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు...లేదంటే 10 వన్డేలు లేదా 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. మరోవైపు సీనియర్ మహిళల సెలక్షన్ కమిటీలో కూడా మార్పులు ఖాయమయ్యాయి. వన్డే వరల్డ్ కప్‌కు జట్టును ఎంపిక చేయడంతో ఈ కమిటీ పదవీకాలం ముగిసింది. నలుగురు సభ్యుల ఈ బృందంలో నీతూ డేవిడ్, ఆర్తి వైద్య, రేణు మార్గరెట్ తప్పుకోవడం ఖాయం కాగా... రెండేళ్ల క్రితమే కమిటీలోకి వచ్చిన శ్యామ షా మాత్రం కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

యువ రెజ్లర్ల ఫ్లాప్ షో

ప్రపంచ అండర్-20 చాంపియన్‌షిప్

సమోకొవ్ (బల్గేరియా): ప్రపంచ అండర్-20 చాంపియన్‌షిప్‌లో భారత గ్రీకో రోమన్ రెజ్లర్లు పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. ఒక్క సూరజ్ మినహా అందరూ మూకుమ్మడిగా విఫలమయ్యారు. 60 కేజీల విభాగంలో జరిగిన కాంస్య పతక పోరులో సూరజ్ విజయం సాధించాడు. 55 కేజీల కేటగిరీలో అనిల్ మోర్ కాంస్యం గెలుపొందడంలో విఫలమయ్యాడు. అతను 7–10తో జపాన్‌కు చెందిన డైసుక్ మొరిషిట చేతిలో కంగుతిన్నాడు. 63 కేజీల కేటగిరీలో మొదట జరిగిన క్వాలిఫయింగ్ బౌట్‌లో గౌరవ్ 2–2తో దుమిత్రు రాపెస్కో (మాల్డొవా)తో సమవుజ్జీగా నిలిచాడు. అయితే సాంకేతిక అంశాల ద్వారా పైచేయి సాధించి ముందంజ వేశాడు. కానీ ప్రిక్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించాడు. ఇక్కడ కూడా 1–1తో స్కోరు సమమైనప్పటికీ ఈ సారి అజార్‌బైజాన్‌కు చెందిన తురల్ అహ్మదోవ్‌కు టెక్నికల్ పాయింట్ అనుకూలించడంతో గౌరవ్ ఆట ముగిసింది. 77 కేజీల విభాగంలో అమన్ 7–0తో జపాన్‌కు చెందిన నవొకి కదొదేపై గెలిచి ప్రిక్వార్టర్స్ చేరాడు. కానీ అతను 1–8తో కజకిస్తాన్ రెజ్లర్ కిరిల్ వాలెస్కి చేతిలో ఓటమి పాలయ్యాడు. 87 కేజీల క్వాలిఫికేషన్ రౌండ్లోనే రోహిత్ 4–6తో రొమేనియాకు చెందిన గ్యాబ్రియెల్ ఎడొవర్డో చేతిలో కంగుతిన్నాడు. 130 కేజీల హెవీవెయిట్ కేటగిరీలో ఉత్తమ్ రాణా 1–8తో ఇవాన్ యంకోవ్స్కీ (ఉక్రెయిన్) చేతిలో ఓడిపోయాడు.



చాంపియన్ హరియాణా

జాతీయ జూనియర్ హాకీ

జలంధర్: జాతీయ జూనియర్ పురుషుల హాకీ చాంపియన్‌షిప్‌లో హరియాణా జట్టు విజేతగా నిలిచింది. శనివారం హోరాహోరీగా జరిగిన ఫైనల్లో హరియాణా 3–2తో ఒడిశా జట్టుపై గెలుపొందింది. తొలి క్వార్టర్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు అదేపనిగా ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడులు చేసినప్పటికీ ఏ జట్టుకు ఫలితం దక్కలేదు. కానీ రెండో క్వార్టర్ మొదలవగానే ఒడిశా అందివచ్చిన అవకాశాల్ని ఒడిసిపట్టుకొని 2 నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ చేసింది. దీపక్ ప్రధాన్ (17వ ని.), ప్రతాప్ టొప్పొ (19వ ని.) పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలిచారు. దీంతో ఒడిశా 2–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో క్వార్టర్‌లోనూ ఈ ఆధిక్యాన్ని కాపాడుకుంది. కానీ ఆఖరి క్వార్టర్ మ్యాచ్ ఫలితాన్నే తారుమారు చేసింది. హరియాణా ఆటగాళ్లు చిరాగ్ (50వ ని.), మరుసటి నిమిషంలోనే నితిన్ (51వ, 60వ ని.) స్కోరును 2–2తో సమం చేశారు. ఈ దశలో మ్యాచ్ ఉత్కంఠరేకెత్తించగా ఆఖరి నిమిషంలో నితిన్ గోల్ చేసి హరియాణాను విజేతగా నిలిపాడు. కాంస్య పతకం కోసం జరిగిన పోరులో పంజాబ్ 4–3తో షూటౌట్‌లో ఉత్తర ప్రదేశ్‌పై విజయం సాధించింది.



సీవర్ సారథ్యంలోనే...

లండన్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే ప్రపంచకప్ కోసం ఇంగ్లండ్ వేల్స్ బోర్డు (ఈసీబీ) బలమైన జట్టును ప్రకటించింది. గాయం కారణంగా కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్న మాజీ కెప్టెన్ హీథర్ నైట్ తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా... సారా గ్లెన్, డానీ వ్యాట్ కూడా పునరాగమనం చేశారు. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం గురువారం ఈసీబీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. భారత్, శ్రీలంకలో స్పిన్ పిచ్‌లు ఎదురయ్యే అవకాశం ఉండటంతో... నలుగురు స్పిన్నర్లకు జట్టులో చోటు కల్పించింది. హీథర్ నైట్ తిరిగి వచ్చినా... నటాలియా సీవర్ బ్రంట్‌నే కెప్టెన్‌గా కొనసాగించనున్నారు.

సాక్షి ప్లస్
ఆదివారం ၊ 24-8-2025


అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం పోప్ వ్యాలీలో అటవీ ప్రాంతాన్ని దహిస్తున్న అగ్ని జ్వాలలు


అమెరికాలోని హవాయిలో కిలోవే అగ్ని పర్వతం బద్ధలైంది. దీన్నుంచి పెల్లుబుకుతున్న లావాతో అలుముకున్న మంటలు, పొగలు

పని ఒత్తిడి.. పట్టరాని ఆవేశం

తీవ్రస్థాయి నిర్ణయాలకు జైకొడుతున్న యువత

క్రీట్ (గ్రీస్): తొమ్మిది నెలల క్రితం అమెరికాలో జరిగిన ఒక హత్య మిగతా అన్ని నేరాల మాదిరిగా ఒకటి, రెండు రోజులు మీడియాలో పతాకశీర్షికలకెక్కి, కనుమరుగుకాలేదు. హత్య చేసిన హంతకుడిని శిక్షించాలనే డిమాండ్లకు బదులు అతడిని కీర్తిస్తూ లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు పలకడం యావత్ ప్రపంచాన్ని విస్మయపరిచింది. హత్యను ఖండించాల్సిందిపోయి అతడికి బెయిల్ ఇవ్వాల్సిందేనని ఆన్‌లైన్‌లో ఒక ఉద్యమమే మొదలైంది. 2024 డిసెంబర్‌లో అమెరికాలో అత్యంత సంపన్న ఆరోగ్యబీమా సంస్థ అయిన 'యునైటెడ్ హెల్త్‌కేర్' సీఈఓ బ్రియాన్ థాంప్సన్‌ను షూట్‌చేసి చంపేసిన లిగి మాంజియోన్ అనే యువకుడి గురించే ఇదంతా. హత్య వంటి తీవ్రస్థాయి హింసను ఒక సగటు మనిషి తప్పుబట్టాల్సిందిపోయి వెనకేసుకురావడం వెనకున్న అంతరార్థం ఏమిటనే దానిపై ఇప్పుడు మానసిక వైద్యరంగంలో చర్చమొదలైంది. పనిచేసే చోట నెలకొన్న తీవ్రస్థాయి ఒత్తిడి వాతావరణమే యువత మానసిక అలసటకు గురై, పట్టరాని కోపం, అసహనం, ఉద్రేకం దిశగా పయనింపజేస్తోందని పలువురు మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. థాంప్సన్‌ను హత్యచేయడం సబబేనని ఆన్‌లైన్‌లో నిర్వహించిన సర్వేలో 41 శాతం యువత వ్యాఖ్యానించడం మారుతున్న యువత ఆలోచన ధోరణులకు అద్దంపడుతోందని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

అవినీతి, దురాశపై పట్టరాని కోపం

తాము పనిచేసే సంస్థలో జరిగే అవినీతి, సంస్థ ఉన్నతాధికారులు, యాజమాన్యం దురాశను నేటి యువత ఏమాత్రం సహించట్లేదు. తీవ్రస్థాయి పని ఒత్తిడి, అనుక్షణం మారుతున్న సంస్థలో పని విధానాలు, ఆధునిక పని వాతావరణం సైతం యువతలో అసంతృప్తి జ్వాలలను రాజేస్తూ చివరకు వారిలో పట్టరాని ఆవేశాన్ని మరింత ఎగదోస్తోంది. అన్ని రంగాలకు సంబంధించి యువ ఉద్యోగులు, కార్మికుల మనసులో గూడు కట్టుకుంటున్న అసంతృప్తి తాలూకు వివరాలతో ఏపీఏ 'సైకాలజీ ఆఫ్ వయలెన్స్' జర్నల్ 'హింసాత్మక పిడివాదం'పేరిట ప్రత్యేక సంచికను వెలువర్చింది. గ్రీస్‌లోని క్రైటే విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ అలెక్సియోస్ అర్వాంటిస్ సారథ్యంలో ఈ పరిశోధన జరిగింది.

ఎన్నింటికో దారి తీస్తున్న మానసిక అలసట

పనిప్రదేశంలో విపరీతమైన ఒత్తిడి కారణంగా మానసిక అలసట పెరిగిపోయి చివరకు భయం, బాధ, అసంతృప్తి, అసహనం కట్టలు తెంచుకుంటున్నాయి. తమకు అన్యాయం జరిగిపోతోందనే భావన యువతలో పెరిగిపోతోంది. దీంతో అన్యాయానికి హింసతోనే ముగింపు పలకాలనే ధోరణి ఎక్కువవుతోంది. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు వందలాది మంది యువ ఉద్యోగుల రోజువారీ మానసిక స్థితిని అంచనావేశారు. మానసిక అలసట, మానసిక స్థితి, హింసాత్మక ఆలోచన స్థాయిలను క్రోడీకరించారు. అతిగా మానసికంగా అలసిపోయినప్పుడు తీవ్రస్థాయి ఆలోచనలు మంచివేనన్న భావన వారిలో పెరిగిపోతోంది. అన్యాయాన్ని అంతమొందించాలంటే హింసే అత్యుత్తమ మార్గమని వాళ్లు భావిస్తున్నారు. ప్రతిరోజూ ఇలాగే మానసిక అలసటకు గురైతే ఆ స్థాయిలో వారిలో బాధ ఎక్కువవుతోంది. వీటిని మూడురకాల సిద్ధాంతాలతో వర్గీకరించవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు.

సాధారణ బాధ సైతం...

సాధారణ బడలిక సిద్ధాంతం ప్రకారం ప్రతిరోజూ అతిపనితో విసిగిపోయిన సందర్భాల్లో ప్రతికూల ఆలోచనలు వెల్లువెత్తుతాయి. ఇక రెండోసిద్ధాంతం ప్రకారం.. చేస్తున్న పనిలో సంతృప్తిలోపించినప్పుడు సైతం మానసిక అలసట, విసుగు పెరుగుతాయి. ఇక మూడో సిద్ధాంతం ప్రకారం తాము ఎంతగా కష్టపడుతున్నా సరైన ప్రాధాన్యత, ఉన్నతాధికారుల నుంచి ప్రశంస దక్కని సందర్భాల్లోనూ మానసి అలసట ఎక్కువై చివరకు హింసాత్మక ఆలోచనలు ఆ యువ ఉద్యోగులను చుట్టుముడుతున్నాయి. ఈ మూడు రకాల సందర్భాల్లోనూ మెజారిటీ యువత తమ వృత్తిలో తమకు సరైన గౌరవం దక్కనప్పుడు, తమ శ్రమకు తగ్గ ఫలితం లభించనప్పుడు తమకు నచ్చిన మార్గంలో సంతృప్తి సాధించేందుకు హింసాత్మక ఆలోచనలకు జై కొడుతున్నారని సర్వేలో తేలింది.

వ్యవస్థీకృత మార్పుతో..

ఈ పెడపోకడలపై బహుళజాతి అంతర్జాతీయ సంస్థలు తక్షణం మేల్కొనాలి. సంస్థ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కష్టపడుతున్న ఉద్యోగులకు తగు ప్రాధాన్యతనిస్తే తోటి ఉద్యోగుల్లో సైతం సంస్థ పట్ల గౌరవం, వారిలో అంకితభావం అనూహ్యంగా పెరుగుతాయి. అప్పుడు ఇలాంటి హింసాత్మక ఆలోచనల వైపు యువత అస్సలు మళ్లదు. అప్పుడు మానసిక అలసట అనే ఊసే ఉండదు. పనిచేసే చోట పారదర్శకత కనిపించేలా చేయడం సంస్థల విద్యుక్తధర్మం. తాము ఎంతగా సంస్థ కోసం కష్టపడినా గౌరవం దక్కట్లేదని భావించే వారిని మేనేజర్లు వీలైనంత త్వరగా గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడితే మొత్తం సంస్థలోనే ప్రతికూలవాతావరణం అనేది మటుమాయం అవుతుంది. ఆ మేరకు ఉన్నతాధికారులు, మేనేజర్లకు సైతం శిక్షణనివ్వాలి. కేవలం సంస్థలో ఉన్నప్పుడు ఉద్యోగి పడే ఆవేదనగా దీనిని తేలిగ్గా తీసుకుంటే మొత్తం సమాజంపైనే ఇది చాన్నాళ్ల తర్వాత ప్రతికూల ప్రభావం చూపుతుంది. సంస్థల దురాశపై ధ్వజమెత్తాలనే పెడపోకడలు ఎక్కువై విప్లవవాదం మరింతగా సమాజంలో వేళ్లూనుకుంటుంది. మానసిక అలసటకు గురైన ఉద్యోగి తమ సంస్థ నుంచే సాంత్వన కోరుకుంటాడు. అక్కడి అది దక్కని నాడు సంస్థ మాత్రమే కాదు సమాజం సైతం దాని దుష్ప్రభావాలను ఎదుర్కోక తప్పదని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

హింసాత్మకం.. సాధారణం

తమ పరిశోధనపై వైద్యనిపుణులు మరో స్పష్టతనిచ్చారు. ''యువతలో మానసిక అలసటకు గురైన ప్రతి ఒక్కరూ ఇలా హింసాత్మక మార్గంలో పయనిస్తున్నారని మేం చెప్పట్లేదు. కానీ ఆ దిశగా అడుగులేసే అవకాశాలు బాగా పెరుగుతున్నాయనేది సుస్పష్టం. ఇది చివరకు హింసాత్మకంగా వ్యవహరించం తప్పు కాదు అనే స్థాయికి యువత ఆలోచన ధోరణి నెమ్మది నెమ్మదిగా మారుతోంది. ఇది అత్యంత ఆందోళనకరం''అని నిపుణులు ఆవేదన వ్యక్తంచేశారు. ''నేడు ప్రతి నలుగురిలో ముగ్గురు అతి పనిఒత్తిడి బారిన పడుతున్నారు. దీంతో శ్రామికలోకంలో మెజారిటీ యువత తమకు తెలీకుండానే అతివాదానికి మద్దతుపలుకుతోంది. అధిక పనిఒత్తిడి కారణంగా మానసికఅలసటకు గురైన వారిలో చాలా మందిలో అసహనం పెరిగిపోతోంది. దీంతో విధ్వంసకర ఆలోచనలు మొగ్గ తొడుగుతున్నాయి. ఇవి ప్రజాస్వామ్యయువత విలువలు, చక్కటి, సుహృద్భావ పని వాతావరణానికి గొడ్డలిపెట్టుగా మారుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా చూస్తే పనిఒత్తిడి కారణంగా హింసాత్మక ఘటనలు చాలా అత్యల్పస్థాయిలో ఉన్నప్పటికీ వాటి దుష్ప్రభావాలు మాత్రం స్థిరంగా పెరుగుతూ పోతున్నాయి''అని మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు.

కశ్మీర్‌లోని 'జమాతె' స్కూళ్లు ప్రభుత్వ పరం

శ్రీనగర్: నిషేధిత జమాతె-ఇ-ఇస్లామీ(జేఈఎల్) ఆధ్వర్యంలో జమ్మూకశ్మీర్‌లో నడిచే పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. కశ్మీర్‌లోని 10 జిల్లాల వ్యాప్తంగా ఉన్న ఈ స్కూళ్లను శనివారం పోలీసులు వెంట రాగా అధికారులు పరిశీలించారు. విద్యార్థుల బోధనకు ఎటువంటి ఆటంకం కలగకుండా శాంతియుతంగా స్వాధీన ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. జమాతె-ఇ-ఇస్లామీ అనుబంధ ఫలాహ్-ఇ-ఆమ్ ట్రస్ట్ నడుపుతున్న 215 స్కూళ్లను విద్యార్థుల చదువులకు ఎటువంటి అంతరాయం కలగకుండా స్వాధీనం చేసుకోవాలంటూ పాఠశాల విద్యా శాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ పాఠశాలల్లో 51 వేల మంది విద్యార్థులు నమోదై ఉన్నారు. శనివారం స్కూళ్ల నిర్వహణ బాధ్యతలను చేపట్టిన అధికారులు ఆయా విద్యాసంస్థలకున్న మౌలిక వనరులు, ఇతర పత్రాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. ఈ స్కూళ్ల బాధ్యతను సమీపంలోని హై స్కూల్ లేదా హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రిన్సిపాళ్లు తాత్కాలికంగా చూసుకుంటారని విద్యా మంత్రి సకినా ఇటూ చెప్పారు.

తేజస్వీ యాదవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు

గడ్చిరోలి/కటిహార్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా అభ్యంతరకరమైన పోస్టును ఎక్స్‌లో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై బిహార్ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్‌పై మహారాష్ట్రలో కేసు నమోదైంది. గడ్చిరోలి బీజేపీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని పోలీసులు శుక్రవారం చెప్పారు. ఈ పరిణామంపై తేజస్వీ స్పందించారు. 'కేసులను చూసి భయపడను, ఇకపైనా నిజమే మాట్లాడుతా' అని ఆయన ప్రకటించారు. శుక్రవారం ప్రధాని మోదీ బిహార్ పర్యటన వేళ తేజస్వీ యాదవ్ 'ఎక్స్'లో బిహార్ ప్రజలకు మోదీ ఇచ్చిన హామీలన్నీ వట్టి భూటకమని విమర్శించారు. ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా తేజస్వీ కటిహార్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని హామీలను భూటకమనడం అభ్యంతరకరమైన మాటెలా అవుతుందంటూ ఎదురుదాడి చేశారు. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోనివ్వండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ.2,929 కోట్ల బ్యాంక్ ఫ్రాడ్.. అనిల్ అంబానీ నివాసంలో సీబీఐ సోదాలు

న్యూఢిల్లీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)ను రూ.2,929.05 కోట్ల మేర మోసం చేసిన వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) అధికారులు రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్(ఆర్‌కామ్) డైరెక్టర్ అనిల్ అంబానీ నివాసంలో శనివారం సోదాలు నిర్వహించారు. అనిల్ అంబానీపై ఇటీవలే కేసు నమోదయ్యింది. దర్యాప్తులో భాగంగా సోదాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ముంబైలో ఆర్‌కామ్ కార్యాలయంతోపాటు అనిల్ అంబానీ నివాసంలో ఈ సోదాలు జరిగాయి. ఎస్‌బీఐ ఫిర్యాదు మేరకు సీబీఐ గురువారం ఆర్‌కామ్-ముంబై, అనిల్ అంబానీతోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసింది. ఆర్‌కామ్‌తోపాటు దాని అనుబంధ సంస్థలు ఎస్‌బీఐతోపాటు వేర్వేరు బ్యాంక్‌ల నుంచి రూ.31,580 కోట్ల రుణాలు తీసుకున్నాయి. వాటిని దారి మళ్లించాయి. ఫలితంగా 2008లో ఎస్‌బీఐకి రూ.2,929.05 కోట్ల నష్టం జరిగింది.

జేపీసీలో చేరేందుకు టీఎంసీ విముఖత

సాక్షి, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు సహా ముఖ్య నేతలు ఐదేళ్ల జైలు శిక్ష విధించదగిన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు జైలుశిక్ష అనుభవిస్తే తమ పదవులను కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు బిల్లులపై ఏర్పాటుకానున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో చేరేందుకు తృణమూల్ కాంగ్రెస్ వ్యతిరేకత చూపింది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను ఉల్లంఘించేలా ఉన్న ఈ బిల్లుపై వేసే జేపీసీలో తమ పార్టీ ఉండదని ప్రకటించింది. 'మా దృష్టిలో జేపీసీ ఒక ప్రహసనం. అందుకే మా పార్టీ తరఫున జేపీసీకి ఎవరినీ నామినేట్ చేయడం లేదు'అని టీఎంసీ ప్రకటించింది. ఇండియా కూటమి పక్షాలన్నీ జేపీసీని బహిష్కరించాలని కూడా టీఎంసీ కోరుతున్నట్లు సమాచారం. అమిత్ షా ప్రకటించిన సమయంలో జేపీసీలో తాము చేరడం లేదని టీఎంసీ ఎంపీలు స్పష్టం చేశారు. అయితే, కొందరు విపక్ష ఎంపీలు ఈ నిర్ణయం సరికాదంటున్నారు. బిల్లులో పేర్కొన్న అంశాలకు ప్రత్యామ్నాయాలు సూచించడం, భిన్న అంశాలపై అసమ్మతిని తెలపడానికి జేపీసీనే మార్గమని వారంటున్నారు. తామెంతగా సర్ది చెప్పినా టీఎంసీ వినిపించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి అఖిల భారత స్పీకర్ల సదస్సు

న్యూఢిల్లీ: అఖిల భారత స్పీకర్ల సదస్సు ఆదివారం ఢిల్లీ అసెంబ్లీలో ప్రారంభం కానుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు. 29 రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోపాటు ఆరు రాష్ట్రాల శాసన మండళ్ల చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లు హాజరు కానున్నారు. 1925 ఆగస్టు 24న సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్‌గా ఎన్నికైన విఠల్‌భాయి పటేల్ స్మారకార్థం పోస్టల్ స్టాంప్‌ను అమిత్ షా విడుదల చేయనున్నారు. దేశంలో శాసనసభ చరిత్రను తెలియజేసే ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రసంగంతో స్పీకర్ల సదస్సు ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు.

పేదలకు అవకాశాలను దూరం చేసి.. ఇప్పుడు ఓట్లను చోరీ చేయాలనుకుంటున్నాయి

బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లపై రాహుల్ గాంధీ ఫైర్

కటిహార్: కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు అవకాశాలను దొరక్కుండా చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఇప్పుడు వారి ఓట్లను లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలను అనుకూలంగా మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా శనివారం రాహుల్ బిహార్‌లోని కటిహార్ జిల్లాలో జరిగిన ర్యాలీలో మాట్లాడారు. రాజ్యాంగ ప్రతిని ప్రదర్శిస్తూ ఆయన.. బీఆర్ అంబేడ్కర్ రచించిన ఈ పుస్తకంలోని ఆదర్శాలకు మరో వెయ్యేళ్లయినా విలువ తగ్గదన్నారు. దళితులు, వెనుకబడిన కులాలు, మహిళలను ముందుకు సాగకుండా అడ్డుకోవడమే బీజేపీ లక్ష్యమని, అందుకే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో దళితులు, ఈబీసీలు, మైనారిటీలకు మంచి ఉద్యోగాలు దొరికేవనీ, బీజేపీ సర్కారు ప్రైవేటీకరణతో ఇప్పుడా అవకాశం లేకుండా చేసిందని రాహుల్ ఆరోపించారు. ప్రతి వ్యక్తికీ ఓటు హక్కుంది. అందరి ఓట్లూ సమానమే. ఆర్ఎస్ఎస్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా కలిసి అమూల్యమైన ఆ ఓటును దొంగిలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కర్నాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఎన్నికల్లో వేలాది మంది ఓట్లను గల్లంతు చేశారని ఈసీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. వేలాదిగా చేర్చిన కొత్త ఓట్లన్నీ బీజేపీకే పడటంతో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వచ్చాయని చెప్పారు. ఇప్పుడు బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ మండిపడ్డారు. ఈ విషయం తెలిపేందుకే ఓటర్ అధికార్ యాత్ర చేపట్టామని వివరించారు. అయితే, మీడియా తమ ప్రయత్నాన్ని చాలా తక్కువ చేస్తోందని, లక్షలాది మంది ప్రజలు తమ యాత్రకు తరలివస్తున్నా చూపించడం లేదని ఆరోపించారు. ఈ నెల 17వ తేదీన సాసారంలో యాత్ర మొదలయ్యాక మొదటిసారిగా తాత్కాలిక వేదిక నుంచి రాహుల్ ప్రసంగించడం విశేషం. కార్యక్రమంలో బిహార్ ప్రతిపక్ష నేత తేజస్వియాదవ్ పాలుపంచుకున్నారు.


బిహార్‌లోని కటిహార్‌లో మఖానా రైతులతో సంభాషిస్తున్న రాహుల్ గాంధీ

కుక్కలకు ఆహారం పెడుతోన్న మహిళపై దాడి

40 సెకన్ల వ్యవధిలోనే 8 చెంపదెబ్బలు

ఘాజియాబాద్: తమ అపార్టుమెంట్ కాంప్లెక్స్ సమీపంలో వీధి కుక్కలకు ఆహారం పెడుతోందనే ఆగ్రహంతో ఓ మహిళను ఓ వ్యక్తి 40 సెకన్ల వ్యవధిలోనే 8 సార్లు చెంపదెబ్బలు కొట్టాడు. దేశ రాజధాని ఢిల్లీలోని ఘాజియాబాద్‌లో ఈ నెల 11న చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఢిల్లీలోని వీధి కుక్కలను వేరే చోటుకు తరలించాలనడం మరీ కఠినమంటూ సుప్రీం కోర్టు తన ఆదేశాలను సవరించుకుంటూ అదే రోజు ఆదేశాలను వెలువరించడం గమనార్హం. ఘాజియాబాద్‌కు చెందిన యశికా శుక్లా శుక్రవారం రాత్రి నిర్దేశిత ప్రాంతంలోనే వీధి కుక్కలకు ఆహారం వేస్తున్నారు. సమీప విజయనగర్ ప్రాంతంలోని బ్రహ్మపుత్ర ఎన్‌క్లేవ్ సొసైటీలో ఉండే కమల్ ఖన్నా వేగంగా ఆమె వైపు దూసుకువచ్చాడు. వచ్చీ రావడంతోనే శుక్లాపై చెంపపై ఎడాపెడా దెబ్బలు కొడుతూనే ఉన్నాడు. సుమారు 40 సెకన్ల వ్యవధిలోనే 8 సార్లు కొట్టినట్లు రికార్డయ్యింది. దీదీ, రికార్డు చేయండి, ఇతడు నన్ను కొడుతున్నాడు'అని శుక్లా అనడం, రికార్డు కావాల్సిందేనని ఖన్నా గట్టిగా అనడం కూడా సెల్‌ఫోన్ వీడియోలో రికార్డయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, కమల్ ఖన్నాను కస్టడీలోకి తీసుకున్నారు.

చైనాలో వంతెన కూలి 12 మంది మృతి

బీజింగ్: చైనాలో నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన కూలిన ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా మరో నలుగురు గల్లంతయ్యారు. స్టీల్ కేబుల్ వంతెనలోని ఆర్చి భాగం వేరుపడి ఎల్లో నదిలో పడిపోయిందని అధికార జిన్హువా వార్తా సంస్థ పేర్కొంది. దీంతో, అటూఇటూ ఉన్న రెండు భాగాలు నదిపై వేలాడుతూ కనిపిస్తున్నాయి. క్విన్‌ఘాయ్ ప్రావిన్స్‌లో శుక్రవారం తెల్లవారు జామున ఘటన చోటుచేసుకున్న సమయంలో 16 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

'చాలా దేశాల్లో మాకు ఆయుధ ఫ్యాక్టరీలు'

న్యూఢిల్లీ: ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదెహ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా దేశాల్లో తాము ఆయుధ ఉత్పత్తి కర్మాగారాలను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. వీటిని త్వరలోనే అధికారికంగా ప్రారంభించి, ఆ విషయాన్ని ప్రకటిస్తామన్నారు. తమ సైన్యానికి క్షిపణి అభివృద్ధి కార్యక్రమం ఇప్పటికీ చాలా ముఖ్యమైన అంశమేనని ఆయన చప్పారు. రెండు నెలల క్రితం ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంతో తమ ప్రాధామ్యాలను మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. క్షిపణులకు అవసరమైన వార్‌హెడ్లను గతేడాది అభివృద్ధి పర్చామని, వీటిని పరీక్షించడం కూడా పూర్తయిందని తెలిపారు. జూన్‌లో యుద్ధం మరికొన్ని రోజులపాటు కొనసాగిన పక్షంలో తమ క్షిపణులను ఇజ్రాయెల్ ఆర్మీ అడ్డగించలేకపోయేదన్నారు. యుద్ధం గనుక 15 రోజులపాటు సాగినట్లయితే, చివరి మూడు రోజులూ ఇజ్రాయెల్ బలగాలపై మా క్షిపణులతో పైచేయి సాధించి ఉండేవారమని చెప్పారు. ఈ సంక్షోభం సమయంలో తమ అత్యాధునిక ఆయుధాల్లో ఒకటైన కాసెమ్ బషీర్ మిస్సైల్‌ను వాడకుండా ఆగామన్నారు. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే సత్తా దీనికి ఉందన్నారు. ఇరాన్ అభివృద్ధి పర్చిన ఈ మధ్యశ్రేణి క్షిపణికి 1,200 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యముంది. ఈ నెల 21న ఇరాన్ నావికా విన్యాసాలను చేపట్టి క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించి వివిధ లక్ష్యాలను ఛేదించిన నేపథ్యంలోనే మంత్రి అజీజ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

అమెరికాలో ఘోర బస్సు ప్రమాదం

ఐదుగురు మృతి • 30 మందికి గాయాలు

న్యూయార్క్: అమెరికాలోని బఫెలో నగర సమీపంలో స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. డజన్ల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. బాధితులంగా ప్రఖ్యాత నయాగరా జలపాతాన్ని చూసి, తిరిగి వస్తున్న వారేనని పోలీసులు చెప్పారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు నయాగరాకు 40 కిలోమీటర్ల దూరంలోని పెంబ్రోక్ వద్ద ఇంటర్ స్టేట్ హైవేపై పల్టీలు కొట్టింది. దీంతో, బస్సులోని 52 మంది ప్రయాణికుల్లో సీటు బెల్టులు ధరించని కొందరు విసిరేసినట్లుగా బయటకు పడిపోయారు. వారి వస్తువులు సైతం రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్కువ మంది చైనా, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందిన ఇంగ్లిష్ అంతగా పరిచయం లేని వారు కావడంతో, అధికారులు అంబులెన్సులు, సహాయక సిబ్బందితోపాటు ప్రత్యేకంగా ట్రాన్స్‌లేటర్లను రంగంలోకి దించారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అంబులెన్సులతోపాటు హెలికాప్టర్లలో కనీసం 30 మందిని వేర్వేరు ఆస్పత్రులకు తరలించారు. ఒక చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. సాధారణ గాయాలైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం పంపించి వేశారు. బస్సు వేగంగా వెళ్తున్నప్పటికీ ఇతర వాహనాలను ఢీకొనలేదని అధికారులు వివరించారు. అదుపు తప్పి పడిపోయినట్లుగా భావిస్తున్నామన్నారు. బస్సు డ్రైవర్ మత్తులో ఉన్నాడా లేదా అనేది దర్యాప్తు తర్వాతే వెల్లడవుతుందని తెలిపారు. ప్రమాద తీవ్రతకు బస్సు తీవ్రంగా దెబ్బతింది. ప్రమాదంలో చిన్నారులెవరూ చనిపోలేదని స్పష్టం చేశారు. ఘటన నేపథ్యంలో ఇంటర్ స్టేట్ రహదారిని రెండు వైపులా మూసివేయడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కొద్ది గంటల తర్వాత తిరిగి రహదారిని రాకపోకలకు తెరిచారు. దెబ్బతిన్న బస్సును న్యూయార్క్‌కు పోలీసులు తరలించి, దర్యాప్తు చేపట్టారు.

అమెరికాలో వలసదార్లు తగ్గుముఖం

ఆరు నెలల్లోనే 15 లక్షలు తగ్గిన ఇమ్మిగ్రెంట్లు

5.33 కోట్ల నుంచి 5.19 కోట్లకు పడిపోయిన వలసదార్లు

'ప్యూ రీసెర్చ్ సెంటర్' నివేదికలో వెల్లడి

అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టమే అంటున్న నిపుణులు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వలసదార్లకు కష్టాలు మొదలయ్యాయి. ట్రంప్ సర్కార్ విధానాలతో విదేశీయులు బిక్కుబిక్కుమంటూ రోజులు లెక్కబెట్టుకొనే పరిస్థితి వచ్చింది. ఎవరిని ఎప్పుడు వెళ్లగొడతారో తెలియడంలేదు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే 'సామూహిక తరలింపులకు' తెరలేపారు. వేలాది మందిని బలవంతంగా స్వదేశాలకు పంపించారు. కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి మరీ విమానాల్లో తరలించారు. చట్టాలను ఉల్లంఘించారంటూ అభియోగాలు మోపి విదేశీయులను అరెస్టు చేస్తున్నారు. అమెరికాలోకి ప్రవేశంపై కొత్తకొత్త ఆంక్షలు విధిస్తున్నారు. వీసాలు రద్దు చేస్తున్నారు. ఈ పరిణామాలన్నీ వలసదార్లను బెంబేలెత్తిస్తున్నాయి. చాలామంది అమెరికాను వీడుతున్నారు. అమెరికాలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ దాకా.. కేవలం ఆరు నెలల్లో వలసదార్ల సంఖ్య ఏకంగా 15 లక్షలు తగ్గినట్లు 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజాగా ఒక నివేదికలో వెల్లడించింది. అగ్రరాజ్యంలో 1960వ దశకం తర్వాత ఇమ్మిగ్రెంట్స్ సంఖ్య ఈ స్థాయిలో తగ్గిపోవడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో దేశంలో మొత్తం వలసదార్లు 5.33 కోట్ల మంది ఉండగా, ప్రస్తుతం 5.19 కోట్లకు పడిపోయింది.

- వలసదార్లు వెనక్కి వెళ్లిపోతుండడం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు భారీగా నష్టం వాటిల్లుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- ఆరు నెలల్లో తగ్గిపోయిన ఇమ్మిగ్రెంట్లలో 7.50 లక్షల మంది కార్మికులే ఉంటారని అంచనా. కార్మికులు వెళ్లిపోతే లేబర్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు.
- అమెరికాలో జనాభాలో 'పనిచేసే సామర్థ్యం కలిగిన' వారి సంఖ్య పెరగడం లేదు. వర్కింగ్-ఏజ్ పీపుల్ సరిపడా లేకపోతే వలసదార్లపై ఆధారపడాల్సిందే.
- కొత్త వలసదార్లు రాకపోగా, ఉన్నవారే స్వదేశాలకు, ఇతర దేశాలకు వెళ్లిపోతుండడంతో ఆర్థిక వ్యవస్థ దిగజారుతుందని నిపుణులు తేల్చిచెబుతున్నారు. ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.
- నిజానికి వలసదార్లపై కఠిన ఆంక్షలు 2024లో జో బైడెన్ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయి. విదేశీయుల రాకను సరిహద్దుల్లో కట్టడిచేశారు. ట్రంప్ వచ్చాక ఆంక్షల మరింత తీవ్రమయ్యాయి. విదేశీయులను బయటకు వెళ్లగొట్టడమే ఏకైక లక్ష్యం అన్నట్లుగా ట్రంప్ ప్రభుత్వం పనిచేస్తోంది. ఇలాంటి పరిస్థితి గత 70 ఏళ్లలో ఎప్పుడూ లేదు.
- అమెరికాలో చట్టబద్ధమైన వలసదార్లే కాకుండా అక్రమ వలసదార్ల సంఖ్య కూడా వేగంగా తగ్గిపోతోంది.
- ప్రపంచవ్యాప్తంగా చూస్తే వలసదార్లు అత్యధికంగా ఉన్న దేశాల జాబితాలో అగ్రస్థానం ఇప్పటికీ అమెరికాదే. ఈ ఏడాది జనవరిలో దేశ జనాభాలో వలసదార్ల వాటా 15.8 శాతం కాగా, జూన్ నాటికి 15.4 శాతానికి పడిపోయినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- అమెరికాలోని టెక్సాస్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లోనే అత్యధికంగా ఇమ్మిగ్రెంట్లు ఉన్నారు.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని లోపం?

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వివిధ స్థాయిల్లో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. రాజకీయ పార్టీల ద్వారానే ఎన్నికల ప్రక్రియ, ప్రాతినిధ్యం, ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమవుతుంది. అయితే ఒక రాజకీయ పార్టీ తరఫున ఎన్నికైన సభ్యులు అధికారం కోసం తరచుగా మరో పార్టీలోకి మారుతున్నారు. విలువలకు తిలోదకాలిచ్చి అవకాశ వాదంతో పార్టీలను ఫిరాయించడం వల్ల రాజకీయ అస్థిరత్వం ఏర్పడటంతో పాటు ప్రజాభిప్రాయానికి భంగం వాటిల్లుతోంది. నానాటికీ జటిలమవుతున్న ఈ సమస్యను అరికట్టడానికి నిబంధనలను కఠినతరంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

పార్టీ ఫిరాయింపులను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో అనేక ప్రయత్నాలు జరిగాయి. తొలిసారిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం 1979లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించింది. 1985లో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రంలో మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రూపొందించారు. దీనికి సంబంధించి రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ను చేర్చారు. దీన్నే 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అంటారు. రాజ్యాంగంలోని 102 (2), 191 (2) ప్రకరణలు పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యుల అనర్హతకు సంబంధించినవి. ప్రకరణ 101,102(2), 190, 191(2) పార్లమెంటు, రాష్ట్ర శాసన సభల్లో ఖాళీలు, అనర్హతకు సంబంధించిన వివరాలను తెలియజేస్తాయి.

2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా 10వ షెడ్యూల్‌లోని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి మరికొన్ని సవరణలు చేశారు.

అనర్హత- కారణాలు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభ్యులు కింది సందర్భాల్లో అనర్హతకు గురవుతారు.

1. ఒక పార్టీ తరఫున టికెట్ పొంది ఎంపికైన శాసనసభ్యుడు ఆ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసినప్పుడు.
2. పార్టీ జారీ చేసిన విప్‌కు వ్యతిరేకంగా సభ్యులు గైర్హాజరైనా, అదేవిధంగా పార్టీ విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేసినా సభ్యత్వాన్ని కోల్పోతారు.
3. స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికైన శాసనసభ్యులు ఏదైనా పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది.
4. పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభలకు నామినేటైన సభ్యులు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దవుతుంది. నామినేటెడ్ సభ్యులు.. నామినేటైన రోజు నుంచి ఆరు నెలల్లోపు ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే వారి సభ్యత్వం రద్దు కాదు.

మినహాయింపులు:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పైన పేర్కొన్న అనర్హతలు కొన్ని సందర్భాల్లో వర్తించవు. అవి:

ఎ) ఒక రాజకీయ పార్టీ మొత్తం శాసనసభ్యుల్లో 2/3వ వంతు మంది మరో రాజకీయ పార్టీలో చేరినా లేదా స్వతంత్రంగా వేరొక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకున్నా.. వారికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని అనర్హతలు వర్తించవు.

బి) లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర విధానసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, విధాన పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లు తమ పదవికి రాజీనామా చేసినా లేదా పదవీకాలం ముగిసిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలోకి చేరినా వారి శాసన సభ్యత్వం రద్దు కాదు.

సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం:

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్ట ప్రాతిపదికన శాసన సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేసే అధికారం సభాధ్యక్షులకు ఉంటుంది. సంబంధిత పార్టీ అధ్యక్షుడి ఫిర్యాదు మేరకు సభాధ్యక్షులు సభ్యత్వాన్ని రద్దు చేస్తారు. సభాధ్యక్షులదే తుది నిర్ణయం.



ఈ నిర్ణయాన్ని ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు. కానీ 1993లో కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసులో సుప్రీంకోర్టు ఈ సెక్షన్‌ను కొట్టివేసింది. సభాధ్యక్షులదే తుది నిర్ణయం కాదనీ, అది న్యాయసమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీంకోర్టు నిర్ణయమే తుది నిర్ణయం అని తీర్పు చెప్పింది.

ప్రయోజనాలు:

- రాజకీయ సుస్థిరత సాధించవచ్చు.
- అవకాశవాద, అధికారపూరిత రాజకీయాలను అరికట్టవచ్చు.
- రాజకీయ పార్టీల్లో అవినీతి, అనైతిక ప్రవర్తనలను నిరోధించవచ్చు.
- రాజకీయ పార్టీల గురించి రాజ్యాంగంలో మొదటిసారిగా ఈ చట్టం ద్వారానే ప్రస్తావించారు.

91వ రాజ్యాంగ సవరణ

2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టారు.

కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో మంత్రిమండలితో పాటు సభ్యుల అనర్హతలకు సంబంధించి కొన్ని మార్పులు చేశారు.

- కేంద్రంలో ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రిమండలి సంఖ్య లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో 15 శాతానికి మించరాదు.
- రాష్ట్రాలకు కూడా ఇదే విధానం వర్తిస్తుంది. అయితే రాష్ట్రాల విషయంలో మంత్రి మండలి సంఖ్య 12కు తగ్గకూడదు.
- పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హులుగా ప్రకటించిన పార్లమెంటు లేదా శాసనసభ్యులు మంత్రులుగా నియమించడానికి అనర్హులు.
- పార్టీ ఫిరాయింపు చట్టం కింద అనర్హుడిగా ప్రకటించిన పార్లమెంటు/ రాష్ట్ర శాసన సభ్యులు ఆదాయ, లాభదాయక పదవుల్లో నియమించడానికి అనర్హులు.
- పదో షెడ్యూల్‌లో పార్టీ ఫిరాయింపు అనర్హతలకు మినహాయింపుగా పేర్కొన్న చీలిక (Split) అనే పదాన్ని తొలగించారు. ఈ సవరణ కంటే ముందు ఒక రాజకీయ పార్టీలో 1/3 వంతు సభ్యులు చీలిక ద్వారా బయటకి వచ్చి స్వతంత్రంగా ఉంటే వారి సభ్యత్వం రద్దయ్యేది కాదు. ప్రస్తుతం ఈ మినహాయింపును తొలగించారు.

పార్టీ ఫిరాయింపుల చట్టం - సుప్రీంకోర్టు తీర్పులు

కిహోటో హోలాహన్ Vs జాచీల్హు కేసు (1993)
సభ్యుల అనర్హతకు సంబంధించి సుప్రీం కోర్టుదే అంతిమ నిర్ణయం. పార్టీ ఫిరాయింపుల అనర్హత విషయంలో సభాధ్యక్షులు ఇచ్చిన రూలింగ్‌ను సుప్రీం కోర్టులో సవాలు చేయవచ్చు. కాబట్టి వారి నిర్ణయం సుప్రీంకోర్టు న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని స్పష్టీకరించారు. సభాధ్యక్షులు తీర్పులు కోర్టు తరహాలో (ట్రిబ్యునల్స్) ఉంటాయి. అందువల్ల వారి నిర్ణయాన్ని న్యాయస్థానంలో ప్రశ్నించడం రాజ్యాంగ బద్ధమేనని పేర్కొంది.

జి. విశ్వనాథన్ Vs తమిళనాడు స్పీకర్ (1996):
ఒక శాసనసభ్యుడుని ఒక పార్టీ నుంచి బహిష్కరించిన తర్వాత వేరొక రాజకీయ పార్టీలో చేరితే అతడు పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదలుకున్నట్లుగా భావించవచ్చు. కాబట్టి అతడి సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చు.

రాజేంద్రసింగ్ Vs స్వామి ప్రసాద్ కేస్ (2007)
సభాధ్యక్షుల నిర్ణయాన్ని న్యాయస్థానాలు ఏయే పరిస్థితుల్లో సమీక్షించవచ్చు అనే అంశానికి సంబంధించి సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ముఖ్యంగా ఫిర్యాదుపై సభాధ్యక్షులు తగిన నిర్ణయాన్ని తీసుకోనప్పుడు, ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా పార్టీ విలీనాలను అంగీకరించినప్పుడు, పదో షెడ్యూల్‌లో నిర్ణయించిన పద్ధతి ప్రకారం చర్యలు తీసుకోవడంలో విఫలమైన సందర్భాల్లో న్యాయస్థానంలో వారి చర్యలను ప్రశ్నించ వచ్చని పేర్కొంది.

మాదిరి ప్రశ్నలు

1. మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని 1979లో ఏ రాష్ట్రం రూపొందించింది?
ఎ) పశ్చిమ బెంగాల్
బి) ఆంధ్రప్రదేశ్
సి) జమ్మూ-కశ్మీర్ డి) కేరళ
2. ఫ్లోర్ క్రాసింగ్ అంటే?
ఎ) రాజకీయ లబ్ధి కోసం పార్టీలు మారడం
బి) శాసనసభలో అధికార పక్షానికి మద్దతు తెలపడం
సి) రాజకీయ లబ్ధి కోసం అధికార పార్టీలోకి మారడం
డి) పైవేవీ కావు
3. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హతపై అంతిమ అధికారం ఎవరిది?
ఎ) సభాధ్యక్షులు బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు
డి) కేంద్ర ఎన్నికల సంఘం
4. కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
ఎ) 52వ సవరణ బి) 91వ సవరణ
సి) పై రెండూ డి) పైవేవీ కాదు
5. పార్టీని మారాలనే ఉద్దేశంతో గుర్తింపదగిన ప్రయత్నాలు చేస్తే అవి పార్టీ ఫిరాయింపుల కిందకి వస్తాయని, అలాంటి వారిని అనర్హులుగా ప్రకటించవచ్చని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు చెప్పింది?
ఎ) తమిళనాడు శాసనసభ
బి) కర్ణాటక శాసనసభ
సి) ఆంధ్రప్రదేశ్ శాసనసభ
డి) కేరళ శాసన సభ
6. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని లోపం?
ఎ) చీలిక, కలయిక అనే పదాలకు సరైన నిర్వచనం లేదు
బి) సభాధ్యక్షులు నిర్ణీత సమయంలోనే తమ తీర్పును వెలువరించాల్సిన పరిమితి లేదు
సి) పై రెండూ సరైనవి
డి) పై రెండూ సరికావు
7. కిందివాటిలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని ప్రయోజనాన్ని గుర్తించండి.
ఎ) రాజకీయ సుస్థిరత
బి) అవకాశవాద రాజకీయాలను అరికట్టడం
సి) సభ్యుల అనైతిక ప్రవర్తనను నిరోధించడం
డి) పైవన్నీ
8. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అవిశ్వాస, విశ్వాస తీర్మాన సమయంలోనే పార్టీ విప్ జారీ చేయాలి - దినేష్ గోస్వామి కమిటీ నివేదిక
బి) ఎన్నికల ముందు ఏర్పడే రాజకీయ కూటములను కూడా రాజకీయ పార్టీలుగానే పరిగణించాలి - లా కమిషన్ నివేదిక
సి) ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ఓటు వేసినప్పుడే దాన్ని చెల్లని ఓటుగా పరిగణించాలి - రాజ్యాంగ సమీక్షా కమిషన్
డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) సి; 3) సి; 4) సి;
5) బి; 6) సి; 7) డి; 8) డి.

తోట మొత్తం అద్దె రూ.580 అయితే?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

గణితం

భాగస్వామ్యం

- భాగస్వామ్యం: ఒక వ్యాపారాన్ని ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉమ్మడిగా చేస్తే వారిని 'భాగస్వాములు' అని, ఆ వ్యాపారాన్ని 'భాగస్వామ్యం' అంటారు.
- భాగస్వాములందరి పెట్టుబడులు ఒకే కాలం వరకు ఉంటే, పెట్టుబడుల నిష్పత్తిలో లాభం లేదా నష్టం ఉంటుంది.
- వేర్వేరు పెట్టుబడులు వేర్వేరు కాలాల్లో ఉంటే పెట్టుబడి, వాటి కాలాల పరిమితి లబ్ధాల నిష్పత్తిలో లాభం లేదా నష్టం ఉంటుంది.

1. A, B అనే ఇద్దరు భాగస్వాములు వరుసగా రూ. 4,000, రూ. 6,000 పెట్టుబడులతో వ్యాపారం చేశారు. వారు సంవత్సరం వ్యాపారం చేయగా రూ.1500 లాభం వస్తే A, Bలకు వచ్చే లాభాల తేడా?
1) రూ.100 2) రూ.200
3) రూ.300 4) రూ.600

జ. వ్యాపారంలో పెట్టుబడులు పెట్టిన కాలాలు సమానం అయితే లాభాల నిష్పత్తి = పెట్టుబడుల నిష్పత్తి
= 4,000 : 6,000 = 2:3
మొత్తం లాభం = 2+3 →1500
⇒ 5 → 1500
$1 \rightarrow \frac{1500}{5} = 300$
A, B లకు వచ్చే లాభాల తేడా
= 3-2 = 1 → రూ.300

2. P, Q లు సమాన పెట్టుబడులతో వ్యాపారాన్ని ప్రారంభించారు. 9 నెలల తర్వాత Q వ్యాపారం నుంచి విరమించు కున్నాడు. ఏడాది చివర వచ్చిన లాభం రూ. 8540. అందులో Q వాటా?
1) రూ.1220 2) రూ.2440
3) రూ.4880 4) రూ.3660

జ. వ్యాపారంలో సమాన పెట్టుబడులు ఉంటే లాభాల నిష్పత్తి = కాలాల నిష్పత్తి
= 12 నెలలు : 9 నెలలు
= 4 : 3
వచ్చిన మొత్తం లాభం = 4+3 → రూ.8540
(సమస్య నుంచి)
7→ రూ.8540
$1 \rightarrow \frac{8540}{7} = Rs.1220$
Q వాటా = 3→ 3 × 1220 = రూ.3660

3. రూ.9000 పెట్టుబడితో A వ్యాపారం ప్రారంభించాడు. 5 నెలల తర్వాత రూ. 8000 పెట్టుబడితో B చేరాడు. ఏడాది చివర వారి లాభం రూ. 4100 అయితే A వాటా?
1) రూ. 2700 2) రూ. 1400
3) రూ. 4100 4) రూ. 1300

జ. వేర్వేరు పెట్టుబడులు, వేర్వేరు కాలాల్లో ఉండే లాభాల నిష్పత్తి =
పెట్టుబడి × కాలాల నిష్పత్తి
A, B ల లాభాల నిష్పత్తి =
9000 × 12 నెలలు : 8000 × 7 నెలలు
= 108:56 = 27:14
మొత్తం లాభం = 27+ 14 → 4100
41 → 4100
$1 \rightarrow \frac{4100}{41} = 100$
Aకు వచ్చే లాభం
27 → 27 × 100 = రూ. 2700

4. రూ. 8,000, రూ.4,000, రూ. 8,000 వరుస పెట్టుబడులతో రాజు, రమణ, రవిలు వ్యాపారం ప్రారంభించారు. 6 నెలల తర్వాత రాజు వ్యాపారం వదిలేశాడు. 8 నెలల తర్వాత రూ. 4005 లాభం వచ్చింది. దానిలో రమణ వాటా?
1) రూ. 890 2) రూ.1335
3) రూ. 1602 4) రూ. 1780

జ. లాభాల నిష్పత్తి
= పెట్టుబడి, కాలాల లబ్ధాల నిష్పత్తి
=(8000×6):(4000×8):(8000×8)
= 48:32:64 = 3:2:4
∴ రాజు, రమణ, రవిల లాభాల నిష్పత్తి
మొత్తం లాభం = 3+2+4 → రూ. 4005
9 → రూ. 4005
$1 \rightarrow \frac{4005}{9}$
రమణ వాటా $2 \rightarrow 2 \times \frac{4005}{9} = 890$

5. రాముడు వ్యాపారం ప్రారంభించిన కొద్ది మాసాలకు రహీమ్‌ను వ్యాపారంలో చేర్చుకున్నాడు. అప్పుడు వారి పెట్టుబడుల నిష్పత్తి 4:5. ఏడాది చివరన లాభంలో రాముడు, రహీంల వాటాలు వరుసగా రూ. 3300, రూ.2750 అయితే రహీం వ్యాపారంలో ఎప్పుడు చేరాడు?
1) 8 నెలల తర్వాత 2) 6 నెలల తర్వాత
3) 4 నెలల తర్వాత 4) 3 నెలల తర్వాత

జ. రాముడు పెట్టుబడి పెట్టిన కాలం 12 నెలలు
రహీం పెట్టుబడి పెట్టిన కాలం x నెలలు అనుకోండి.
పెట్టుబడుల నిష్పత్తి = 4: 5
లాభాల నిష్పత్తి = పెట్టుబడి, కాలాల లబ్ధాల నిష్పత్తి
3300 : 2750 = 4 × 12 : 5× x
$5x = \frac{2750 \times 4 \times 12}{3300} = 40$
$x = 40/5 = 8$
∴ రహీం పెట్టుబడి పెట్టిన కాలం = 8 నెలలు
అంటే 4 నెలల తర్వాత (12–8=4) రహీం వ్యాపారంలో చేరాడు.

6. A, B, Cలు కలిసి వ్యాపారంలో రూ. 50,000 మూలధనం సమకూర్చుకున్నారు. B కంటే A రూ. 4,000 ఎక్కువ, C కంటే B రూ. 5,000 ఎక్కువ పెట్టుబడి పెట్టారు. మొత్తం లాభం రూ. 35,000 అయితే A వాటా ఎంత?
1) రూ. 8,400 2) రూ. 11,900
3) రూ. 13,600 4) రూ. 14,700

జ. C పెట్టుబడి = x అనుకోండి
B పెట్టుబడి = x + 5000,
A పెట్టుబడి = (x + 5000) + 4000
A, B, C ల మొత్తం పెట్టుబడి
= x + (x + 5000) +
[(x + 5000) + 4000] = రూ. 50,000
(సమస్య నుంచి)
⇒ 3x+ 14,000= రూ. 50,000
⇒ x = రూ.12,000
A, B, Cల పెట్టుబడులు
= (12,000 + 5000) + 4000,
12,000 + 5000, 12,000
A, B, Cల పెట్టుబడుల నిష్పత్తి
= 21,000 : 17,000 : 12,000
= 21 : 17 : 12
మొత్తం లాభం = 21 + 17 + 12
→ 35,000
50→35,000
$1 \rightarrow \frac{35000}{50} = 700$
A వాటా 21 → 21 × 700
= రూ. 14,700

7. భాగస్వామ్య వ్యాపారంలో A, Cల పెట్టుబడి 2 : 1గా, A, B ల పెట్టుబడి 3:2గా ఉంది. సంవత్సరాంతాన మొత్తం లాభం రూ.3,900 అయితే A, C వాటాల తేడా ఎంత?
1) రూ.600 2) రూ.900
3) రూ.1200 4) రూ.1500

జ. A : C = 2:1, A : B = 3 : 2
$\frac{A}{C} = \frac{2}{1} = \frac{2 \times 3}{1 \times 3} = \frac{6}{3}$
$\frac{A}{B} = \frac{3}{2} = \frac{3 \times 2}{2 \times 2} = \frac{6}{4}$
A : B : C = 6 : 4 : 3(లేదా)
C : A = 1:2
A : B = 3:2
C : A : B = 1×3 : 2 ×3 : 2×2
= 3 : 6 : 4
మొత్తం లాభం
= 6 + 4 + 3 → 3,900
(సమస్య నుంచి)
13 → 3,900
$1 \rightarrow \frac{3900}{13} = 300$
A, C ల వాటాల తేడా = 6 – 3 = 3
→ 3 × 300 = రూ.900

8. డేవిడ్, గోపి పెట్టుబడుల మొత్తం రూ.40,400. ఏడాది చివర వచ్చిన మొత్తం లాభం రూ.10,000. పెట్టుబడుల నిష్పత్తిలో కాకుండా సమానంగా పంచుకుంటే డేవిడ్‌కు రూ. 50 నష్టం వస్తుంది. గోపి పెట్టుబడి?
1) రూ. 20,402 2) రూ. 19,998
3) రూ. 31,428 4) రూ. 26,868

జ. మొత్తం లాభం = రూ.10,000
సమానంగా పంచుకుంటే డేవిడ్, గోపిల లాభాలు రూ. 5,000 : రూ. 5,000
డేవిడ్‌కు రూ. 50 నష్టం వస్తుంది. కాబట్టి లాభాలను పంచాల్సిన విధానం
రూ.5050:రూ. 4950
లాభాల నిష్పత్తి = 5050 : 4950
= 101: 99
పెట్టుబడుల నిష్పత్తి = లాభాల నిష్పత్తి
= 101 : 99
పెట్టుబడుల మొత్తం
= 101+99 → రూ. 40,400
(సమస్య నుంచి)
200 → 40,400
$1 \rightarrow \frac{40,400}{200} = 202$
గోపి పెట్టుబడి
99 → 99 × 202 = రూ.19,998

9. అరుణ్, వరుణ్‌ల పెట్టుబడుల మొత్తం రూ. 65,000. సంవత్సర ఆదాయం రూ. 20,000. అందులో రూ.7,000 ఖర్చులకు పోనూ మిగిలింది పెట్టుబడుల నిష్పత్తిలో పంచుకోగా అరుణ్ కంటే వరుణ్‌కు రూ. 1,000 అధికంగా వచ్చింది. అయితే వరుణ్ పెట్టుబడి?
1) రూ. 30,000 2) రూ. 35,000
3) రూ. 25,000 4) రూ. 40,000

జ. సంవత్సర ఆదాయం = రూ. 20,000
ఖర్చులకు రూ. 7,000 పోను మిగిలిన
ఆదాయం = 20,000– 7000 = 13,000
రూ.13,000ను అరుణ్ కంటే వరుణ్‌కు రూ. 1000 అధికంగా వచ్చేట్లు పంచుకొనే విధానం
= రూ. 6,000, రూ. 7,000
= 6:7
పెట్టుబడుల మొత్తం = 6+7 → 65,000
(సమస్య నుంచి)
13→65,000
$1 \rightarrow \frac{65,000}{13} = 5000$
వరుణ్ పెట్టుబడి 7 → 7× 5,000
= రూ. 35,000

10. A, B, Cలు వరుసగా రూ. 2,500, రూ.1,800, రూ. 2,000 పెట్టుబడి పెట్టి ఒక వ్యాపారం ప్రారంభించారు. 4 నెలల తర్వాత A తన పెట్టుబడి నుంచి రూ. 700 తీసుకొన్నాడు. తమ పెట్టుబడికి B రూ. 400, C రూ.300 కలిపారు. సంవత్సరం చివర రూ. 945 లాభం వస్తే B, C లాభాల తేడా?
1) రూ. 10 2) రూ. 20
3) రూ. 30 4) రూ. 40

జ. A, B, Cల లాభాల నిష్పత్తి = పెట్టుబడి, కాలం లబ్ధాల నిష్పత్తి
= 2500×4 + (2500–700)×8 :1800×4 +(1800+400)×8:2000×4+(2000+300)×8
= 10000+14400:7200+17600:8000+ 18400 = 24400 : 24800 : 26400
= 61: 62: 66
మొత్తం లాభం= 61+62+66 →రూ.945
(సమస్య నుంచి)
$189 \rightarrow 945;\ 1 \rightarrow \frac{945}{189}$
B, Cల లాభాల తేడా = 66 – 62 = 4
$\frac{945}{189} \times 4$ = రూ.20

మాదిరి ప్రశ్నలు

1. గోపాల్, భూపాల్ వరుసగా రూ. 3,000, రూ. 5,000 పెట్టుబడితో వ్యాపారం చేశారు. సంవత్సరాంతమున వచ్చిన లాభం రూ. 1880 అయితే గోపాల్ వాటా?
1) 705 2) 1175 3) 1435 4) 1715
2. రాణి రూ. 2525 మూలధనంతో కూరల వ్యాపారం ప్రారంభించిన కొంతకాలానికి వాణి రూ. 1,200 పెట్టుబడితో వ్యాపారంలో చేరింది. సంవత్సరాంతాన వచ్చిన మొత్తం రూ. 1664 లాభంలో రాణి వాటా రూ.1212 అయితే వాణి ఎన్ని నెలల తర్వాత వ్యాపారంలో చేరింది?
1) 3 2) 4 3) 5 4) 6
3. లాల్ వర్తకం ప్రారంభించి కొంత కాలానికి పాల్‌ను భాగస్తునిగా చేర్చుకున్నాడు. వారి పెట్టుబడుల నిష్పత్తి 3:4. సంవత్సరాంతమున వారి లాభాల వాటాలు సమానంగా ఉన్న పాల్ వ్యాపారంలో ఉన్న కాలం ఎన్ని నెలలు?
1) 3 2) 6 3) 9 4) 12
4. ఒక వ్యాపారంలో A రూ.6,000ను 5 నెలలు, B రూ.10,000ను 4 నెలలు, C రూ.15,000ను 6 నెలలు పెట్టుబడిగా పెట్టారు. వారికి వచ్చిన లాభం రూ.8000 అయితే A వాటా?
1) రూ.4,500 2) రూ. 2,000
3) రూ. 1,500 4) రూ. 3,000
5. రూ.15,000లతో A వ్యాపారం ప్రారంభించాడు. 3 నెలల తర్వాత రూ.10,000లతో B వ్యాపారంలో చేరాడు. సంవత్సరాంతమున లాభం రూ.6,000 అయితే B వాటా?
1) రూ.2,000 2) రూ.3,000
3) రూ.4,000 4) రూ.5,000
6. రూ.30,000లతో A వ్యాపారం ప్రారంభించాడు. 3 నెలల తర్వాత B వ్యాపారంలో చేరాడు. సంవత్సరాంత మున లాభాలను సమానంగా పంచుకున్నారు. అయితే B పెట్టుబడి?
1) రూ.15,000 2) రూ.25,000
3) రూ.35,000 4) రూ.40,000
7. A, B వరుసగా రూ. 8000, రూ.12,000లతో వ్యాపారం ప్రారంభించారు. వారు 10 శాతం లాభాన్ని దానధర్మాలు చేశారు. సంవత్సరాంతమునకు A వాటా రూ. 5400 అయితే మొత్తం లాభం?
1) రూ.13,500 2) రూ.15,000
3) రూ.14,800 4) రూ.12,000
8. A,B వరుసగా రూ.20,000, రూ.30,000లతో వ్యాపారం ప్రారంభించారు. 6 నెలల తర్వాత రూ. 10,000లను A అదనంగా పెట్టుబడి పెట్టాడు. కానీ రూ. 5000లను B వెనక్కు తీసుకొన్నాడు. సంవత్సరాంతానికి వారికి వచ్చిన లాభం రూ. 8400 అయితే A వాటా?
1) రూ. 2,500 2) రూ. 4,000
3) రూ. 4,400 4) రూ. 5,200
9. A,Bలు 9:6 నిష్పత్తిలో వ్యాపారం ప్రారంభించారు. సంవత్సరం చివరలో వచ్చిన లాభం రూ. 6,800ను పొరపాటున 6:9 నిష్పత్తిలో పంచుకున్నారు. అయితే Bకు వచ్చిన అదనపు లాభం?
1) రూ.2,720 2) రూ.4,080
3) రూ.1,360 4) రూ.2,180
10. A, B, C లు 2:3:5 నిష్పత్తిలో పెట్టుబడులు పెట్టి వ్యాపారం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం తమ పెట్టుబడుల నుంచి ఒక్కొక్కరు వరుసగా 20%, 25%, 30% వెనక్కు తీసుకున్నారు. రెండో సంవత్సరం వారు పంచుకునే లాభాల నిష్పత్తి?
1) 32: 45: 70 2) 4: 5:6
3) 12:17:21 4) ఏదీకాదు
11. ముగ్గురు రైతులు ఒక తోటను అద్దెకు తీసుకొన్నారు. మొదటి వ్యక్తి 30 ఆవులను మూడు నెలలు, రెండో వ్యక్తి 20 ఆవులను 4 నెలలు, మూడో వ్యక్తి 15 ఆవుల్ని 8 నెలలు ఉంచారు. తోట మొత్తం అద్దె రూ.580 అయితే 3వ వ్యక్తి చెల్లించాల్సిన అద్దె?
1) రూ. 200 2) రూ. 240
3) రూ. 320 4) రూ. 360
12. ఉమ్మడి వ్యాపారంలో A, Bలు 3:5 నిష్పత్తి పెట్టుబడితో వ్యాపారం ప్రారంభిం చారు. B పెట్టుబడికి సమానంగా 6 నెలల తర్వాత C వాళ్లతో చేరాడు. ఒక సంవత్సరం చివర వచ్చిన లాభాన్ని వారు పంచుకొనే నిష్పత్తి?
1) 3: 5: 2 2) 1: 2 : 3
3) 3: 5: 5 4) 6: 10 : 5

సమాధానాలు

1) 1; 2) 1; 3) 3; 4) 3; 5) 1;
6) 4; 7) 2; 8) 2; 9) 3; 10) 1;
11) 2; 12) 4.

రబీ కాలంలో ప్రధాన పంట ఏది?



గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ జాగ్రఫీ

అనాదిగా భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. శ్రామిక శక్తిలో మూడింట రెండువంతులకు వ్యవసాయం, దాని అనుబంధ కార్యక్రమాల వల్లనే జీవనాధారం లభిస్తోంది. అంతేకాకుండా దాదాపు 70 శాతం జనాభా గ్రామాల్లో నివసిస్తూ వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉండటం, భారతదేశ జాతీయ ఆర్థికాభివృద్ధి.. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ఆధారపడి ఉండటం, పెరిగే జనాభాకు ఆహారాన్ని అందించడం, అనేక పరిశ్రమలకు ముడి సరుకులు అందించే దేశంగా ఉండటం, పెద్ద మొత్తాల్లో విదేశీ మారక ద్రవ్యం లభించడం మొదలైన అనేక కారణాల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయాన్ని 'వెన్నెముక' గా చెప్పొచ్చు.

భారతదేశం - వ్యవసాయం

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులు రుతుపవనాలు తెచ్చే వర్షంపైన ఆధారపడి ఉండటం వల్ల భారతదేశ ఆర్థికస్థితిని రుతుపవనాలతో 'జూద మాడటం'తో అనవచ్చు. భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అయిన వాటిలో ఎగుమతి అయ్యే ముఖ్యమైన సరుకులు.. టీ, కాఫీ, ఆముదాలు, వేరుశనగ, పండ్లు, సుగంధ ద్రవ్యాలు, పొగాకు, పత్తి, పంచదార, తోళ్లు, నూనెలు, జనపనార మొదలైనవి.

- 1900కి పూర్వం మన దేశ వ్యవసాయం మరీ పురాతన పద్ధతులలో సాగుతూ ఉండేది. 1908లో బిహార్‌లోని 'పూసా' వద్ద ఒక వ్యవసాయ కళాశాల, పరిశోధనా శాలను స్థాపించారు.
- 1937లో బ్రిటీష్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వ్యవసాయ శాఖల్ని ప్రారంభించింది.
- 1951 తర్వాత భారత వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అంటే 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను రూపొందించి, అందులో వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాధాన్యతను ఇచ్చారు.
- భారతదేశంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.
- వ్యవసాయోత్పత్తులను పెంచడానికి భారత ప్రభుత్వం 1963లో 'వ్యవసాయాభివృద్ధి బోర్డు' ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం మనదేశంలో విభిన్న ప్రాంతాల్లో వివిధ రకాలైన వ్యవసాయ పద్ధతులున్నాయి. వీటిని ఆరు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి..

1. విస్థాపన వ్యవసాయం
2. తోట వ్యవసాయం
3. సాంద్ర వ్యవసాయం
4. జీవనాధార వ్యవసాయం
5. విస్తృత వ్యవసాయం
6. మిశ్రమ వ్యవసాయం

1. **విస్థాపన వ్యవసాయం:** దీన్ని స్థలమార్పిడి వ్యవసాయం లేదా సంచార వ్యవసాయం అని కూడా అంటారు. ఇది సాధారణంగా కొండ ప్రాంతాల్లోని గిరిజనులు చేసే వ్యవసాయం.

రాష్ట్రాలు/ప్రదేశం	పోడు/విస్థాపన వ్యవసాయం పేర్లు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ	పోడు వ్యవసాయం
కేరళ	పోనమ్
హిమాలయ	ఖిల్
జార్ఖండ్	కురువా
అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు	జూమ్/ఝూం
మధ్యప్రదేశ్	బేవార్, పెండ
ఒడిశా	ధీటి
రాజస్థాన్	వాత్ర

- ఈ వ్యవసాయంలో చెట్లను నరికి, వాటిని కాల్చి వ్యవసాయ భూములుగా మారుస్తారు. కొన్నేళ్ల తర్వాత అంటే భూసారం తగ్గాక ఆ భూమిని వదిలి, మరొక ప్రాంతానికి వెళ్లి అక్కడ మళ్లీ వ్యవసాయం చేస్తారు. ఇది నిరంతరంగా కొనసాగుతుంది. అందుకే దీన్ని 'నరుకు - కాల్చు' వ్యవసాయం లేదా 'పోడు వ్యవసాయం' అని అంటారు.
- ఇటువంటి వ్యవసాయాన్ని మనదేశంలో వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు.

2. **తోట వ్యవసాయం:** దీన్ని వాణిజ్య వ్యవసాయం అని కూడా అంటారు.

- ఈ పద్ధతిని మనదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టారు.
- లాభం లేదా ధనాన్ని సంపాదించడం కోసం 'నగదు పంటల'ను పండిస్తారు.
- ఈ వ్యవసాయానికి ఎక్కువ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం, భూమి అవసరం.
- గోధుమలు, తేయాకు, కాఫీ, రబ్బరు, బార్లీ, పత్తి, చెరకు, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలు వాణిజ్య వ్యవసాయంలో సాగు చేస్తారు.

3. **సాంద్ర వ్యవసాయం:** అధిక జనసాంద్రత ప్రాంతాల్లో ఈ రకమైన వ్యవసాయం చేస్తారు. ఇది అధికంగా వ్యవసాయ శ్రామికులను, అత్యధిక జీవ రసాయనిక ఎరువులను, నీటి పారుదలను ఉపయోగించుకొని అధిక దిగుబడి సాధించే విధానం.

- తక్కువ భూవిస్తీర్ణంలో పురాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగిస్తారు.
- మనదేశంలో గంగానదీ పరీవాహక ప్రాంతం, కృష్ణా, గోదావరి, మహానది, కావేరి డెల్టా ప్రాంతాలు ఈ రకానికి ఉదాహరణగా చెప్పొచ్చు. దీనిలో సరాసరి దిగుబడి ఎక్కువ మోతాదులో ఉంటుంది.

4. **జీవనాధార వ్యవసాయం:** ఆహార అవసరాల కోసం రైతు కుటుంబం అంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి చేసే వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు.

- దీనిలో ఆహార పంటలు మాత్రమే పండిస్తారు. కాబట్టి దీనిలో లాభం ఉండదు.
- దీంతో ఎక్కువగా ప్రచ్ఛన్న నిరుద్యోగం ఏర్పడుతుంది.

5. **విస్తృత వ్యవసాయం:** ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూమిలో ఎక్కువ పెట్టుబడితో చేసేదాన్ని విస్తృత వ్యవసాయం అంటారు.

- ఈ పద్ధతిలో వ్యవసాయ కూలీలు తక్కువగా ఉంటూ, యంత్రాలను ఎక్కువగా వినియోగిస్తారు.
- ఇందులో సరాసరి దిగుబడి తక్కువ మోతాదులో ఉంటుంది.
- అమెరికా, కెనడా, రష్యా లాంటి దేశాల్లో ఈ పద్ధతి ఎక్కువగా అమల్లో ఉంది.

6. **మిశ్రమ వ్యవసాయం:** వ్యవసాయంతో పాటు పశుపోషణ లేదా కోళ్ల పెంపకం లేదా సెరికల్చర్ లేదా ఎపికల్చర్ వంటి కార్యకలాపాలు చేపడితే దాన్ని మిశ్రమ వ్యవసాయం అంటారు.

భారతదేశంలో పంట కాలాలు

వ్యవసాయ పంటలు రుతువుల మీద, సహజ వనరులైన మృత్తికలు, నీరు, సూర్యరశ్మిపై ఆధారపడి ఉంటాయి. వీటితోపాటు ఉష్ణోగ్రత, ఆర్ద్రత అంశాలు కూడా ప్రధాన మైనవి. ఏ ప్రాంతంలోనైనా రుతువులను బట్టి పంటలు మారుతూ ఉంటాయి.

భారతదేశంలో ప్రధానంగా మూడు రకాల పంటకాలాలు ఉన్నాయి. అవి..

1. ఖరీఫ్ 2. రబీ
3. జయాద్ లేదా జైద్

1. **ఖరీఫ్ (జూన్ నుంచి అక్టోబర్ మధ్య వరకు):**

- నైరుతి రుతుపవనాల రాకతో దాదాపు దేశమంతటా ఖరీఫ్ ప్రారంభమవుతుంది.
- జూన్, జూలైల్లో విత్తనాలు వేసే కాలం ప్రారంభమై సెప్టెంబర్, అక్టోబర్ మధ్య కాలంలో పంటకోతలు ప్రారంభమవుతాయి.
- వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, కందులు, పెసలు, మినుములు, పత్తి, జనుము, వేరుశనగ, సోయాబీన్ ముఖ్యమైన ఖరీఫ్ పంటలు.

2. **రబీ (అక్టోబర్ మధ్య నుంచి ఏప్రిల్ వరకు):**

- ఈశాన్య రుతుపవనాల రాకతో దేశంలో రబీ కాలం మొదలవుతుంది.
- ఈ కాలంలోని పంటలు పెరిగేటప్పుడు చల్లని వాతావరణం, కోసేటప్పుడు వెచ్చని వాతావరణం అవసరం.
- రబీ పంటను శీతాకాలంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో విత్తి, ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు పంటలు కోస్తారు.
- పశ్చిమ విక్షోభాల వల్ల శీతాకాలంలో సంభవించే కొద్దిపాటి వర్షపాతం రబీ పంటలకు అత్యంత ఉపయోగకరం.
- దీనిలో ముఖ్యమైన పంటలు గోధుమ, బార్లీ, బఠాణీ, శనగ, ఆవాలు, పప్పు. ధాన్యాలు మొదలైనవి.

3. **జయాద్/ జైద్ (మే నుంచి జూన్ వరకు):**

- రబీ, ఖరీఫ్ పంట కాలాల మధ్య స్వల్ప వ్యవధిలో ఉన్న పంట రుతువును 'జయాద్' అంటారు.
- నీటిపారుదల సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పుచ్చకాయలు, కర్బూజ, దోసకాయ, కూరగాయలు, పశువుల మేత వంటి స్వల్ప కాల పంటలు పండిస్తారు.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ప్రధానమైన పంట రుతువులు? (కానిస్టేబుల్ - 2009)
   1) ఖరీఫ్, రబీ 2) ఖరీఫ్, వేసవి
   3) ఖరీఫ్, రబీ, వేసవి
   4) రబీ, వేసవి
2. సాగు చేయడంలో కార్బనిక ఎరువు, సహజ క్రిమినాశనుల మందులను ఉపయోగించే వ్యవసాయం? (కానిస్టేబుల్ - 2009)
   1) జీవనాధార వ్యవసాయం
   2) పోడు వ్యవసాయం
   3) కార్బనిక వ్యవసాయం
   4) మిశ్రమ వ్యవసాయం
3. వ్యవసాయంలో ఖరీఫ్ రుతువు దేన్ని తెలుపుతుంది? (కానిస్టేబుల్ - 2009)
   1) రుతుపవనాల ఆగమనం (జూన్-జూలై)
   2) రుతుపవనాల ఉపసంహరణ (అక్టోబర్- నవంబర్)
   3) వేసవి ఆరంభం (ఏప్రిల్-మే)
   4) పైవేవీ కావు

సమాధానాలు: 1) 3; 2) 3; 3) 1.

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో ప్రధాన ఖరీఫ్ పంట?
   1) గోధుమ 2) వేరుశనగ
   3) వరి 4) పొగాకు
2. భారతదేశంలో రబీ కాలంలో ప్రధాన పంట ఏది?
   1) వరి 2) గోధుమ 3) పత్తి 4) సజ్జ
3. 1908లో మనదేశంలో ఎక్కడ వ్యవసాయ కళాశాల, పరిశోధనాశాలను స్థాపించారు?
   1) న్యూఢిల్లీ 2) కటక్
   3) పుణే 4) పూసా
4. కేరళలో పోడు లేదా విస్థాపన వ్యవసాయానికి ఉన్న మరో పేరు?
   1) కురువా 2) పోనమ్
   3) జూమ్ 4) వాత్ర

సమాధానాలు

1) 3; 2) 2; 3) 4; 4) 2.


భారతదేశంలో ముఖ్య పంటలు

భారతదేశంలో పంటలను ముఖ్యంగా నాలుగు విధాలుగా విభజించొచ్చు. అవి.. 1. ఆహార పంటలు; 2. నగదు లేదా వాణిజ్య పంటలు; 3. తోట పంటలు; 4. ఉద్యానవన పంటలు

1. **ఆహారపంటలు:** వరి, గోధుమ, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి, పప్పుధాన్యాలు.
2. **నగదు లేదా వాణిజ్య పంటలు:** పత్తి, పొగాకు, జనుము, చెరకు, నూనె గింజలు.
3. **తోట పంటలు:** కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి, రబ్బరు.
4. **ఉద్యానవన పంటలు:** కూరగాయలు, పండ్లు, పూలు మొదలైనవి.

Understand the Author's Tone..

Competitive exams have provided many aspiring candidates to get jobs in various public and private sectors. Candidates appearing for these exams are from various backgrounds and vernacular mediums. English remained a thing of concern for many as they find it as a stumbling block in getting through the exam. In many competitive exams it is mandatory to go through the English language paper and thus it comes out as a challenge for such candidates who lack in English language skills. Hence, it is essential for these candidates to put extra effort on their preparation to score well and be victorious. The English language part consists of questions pertaining to various sections like, grammatical skills, vocabulary knowledge and comprehension.



BANK EXAMS

General English

COMPREHENSION

The comprehension section demands a good reading and understanding capacity of the candidate. You are expected to go through the paragraph given, understand, analyze and derive meaning out of it. Before attempting any passage, skim it as it's very important to understand the tone of the author. It may be optimistic, pessimist, sarcastic, angry or contemplative. If you are able to understand what author is trying to say then there is high probability that you will mark right answers. The passage usually contains 10 questions related to the passage which include synonyms and antonyms of particular words from the paragraph that needs to be answered. If you find that questions are beyond the understanding you found from the passage, simply skip that question, never try to mark nearest answer. Mark the answer only if you are sure about it. Here are a few tips while attempting this section:

- Skim the passage that is given.
- Read the questions first which helps to have an idea as you will be focused.
- Casual reading is not advisable, stay focused and don't miss any detail while reading.
- Make a note of what you read which might help you while you come back in search of answers.
- If doubt persists re-read the passage to make sure you understand it well before answering.
- Understand the author's tone and answer the questions based on author's opinion rather than your opinion.

A methodical and well planned preparation always gives fruitful results. It is essential to have a basic foundation in English which can be acquired by regular reading habits. Time management is crucial during the test. Use time saving techniques. In order to accomplish this you must become familiarize with the directions prior to taking the exam, and practice all the given exercises from this section.

- Keep in mind that you need not dwell too long on any one question or become concerned that you have answered a previous question incorrectly.
- Answer all questions by applying the techniques; keep track of any question that you may want to return to if you have enough time.
- The most important thing is be confident and remember that you have prepared well. Relax and do the best you can.

Model Questions

Directions (Q. 1-15): Read the following passages carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

PASSAGE 1

"Let us laugh" says, W. Mathews, "it is the cheapest luxury man enjoys. It stirs up the blood, expands the chest, clears away the cobwebs from the brain and gives the whole system a healthy treatment," So is it not nice to laugh a lot? It is said, "Laughter is the best medicine." For those who dislike medicine, sweet or bitter. A good joke that provokes laughter is prescribed. It is nice to have a good laugh but a "guffaw" may sometime lock one's jaws and so it is suggested that those who enjoy a loud guffaw go slow and subside into a gurgle but the best thing is, as done in Hon'ble courts before a Hon'ble Judges, just titter. And be able to enjoy all jokes including ones directed at myself, but never making a laughing stock of myself in the process. Let us remember the wise saying, "He is not laughed at that laughs at himself."

1. It is said that laughter is the best medicine because
   1) It is the cheapest luxury man enjoys
   2) It is available free of cost
   3) It is cheaper whereas medicines in the shops are costly
   4) It is not mentioned
   5) It provides better treatment than costly medicines.
2. The writer says he would never make a laughing stock of himself. It means he should not
   1) let others ridicule him
   2) show disrespect to Judges
   3) laugh, but simply smile at others
   4) let others laugh
   5) laugh at others
3. The writer feels laughter is to be prescribed to those who
   1) are seriously ill
   2) dislike medicines
   3) cannot buy medicines
   4) who are happy
   5) do not need medicines
4. What may sometime lock one's jaws?
   1) Laughter 2) Mirth
   3) Guffaw 4) Gurgle
   5) Titter
5. By quoting a wise saying in the last line the writer
   1) Reiterates the point that laughter is the best medicine for us
   2) Pity on those who laugh
   3) Guides us about what we should do from being laughed at
   4) Cautions us as to how we should conduct ourselves in the Hon'ble Courts
   5) Censures those who cannot laugh at themselves

PASSAGE 2

I once saw a tigress stalking a month old kid. The ground was very open and the kid saw the tigress while she was still some distance away and started bleating, where on the tigress gave up her stalk and walked straight up to it. When the tigress has approached to within a few yards, the kid went **forward** to meet her, and on reaching the tigress **stretched** out its neck and put up its head to smell her. For the duration of a few heart beats the month-old kid and the queen of the forest stood nose to nose, and then the queen turned and walked off in the direction from which she came.

6. 'Stalking' in this context means
   1) Running threateningly
   2) Moving about in circles
   3) Attacking
   4) Targeting a victim
   5) Moving quietly without being seen or heard
7. The tigress walked straight up to the kid because
   1) It makes the kid joyous
   2) Running would frighten the kid
   3) Stalking was useless now
   4) The tigress was patient
   5) She was sure of her victim
8. The kid's behavior indicates that
   1) It was familiar with the sight of tigress
   2) It was attracted by the tigress's smell
   3) It was attracted to the tiger's food
   4) It took the tigress for a playmate
   5) It was not aware of the danger involved
9. The expression 'for the duration of a few heart beats' suggests
   1) The few seconds the tigress and the kid spent smelling each other
   2) The fear of the kid
   3) The excitement of the tigress
   4) The anxiety of the watcher
   5) The anxiety of the author
10. 'Queen' in the passage refers to
    1) The queen who came to see
    2) The lady 3) The kid
    4) The tigress 5) The author
11. The synonym of **forward** is
    1) Rearward 2) Onward
    3) Inward 4) Review
    5) Rejoice
12. The antonym of **'stretched'** is
    1) Expand 2) Prolong
    3) Lengthen 4) Elongate
    5) Contract

PASSAGE 3

India is not a backward country. It is the version of the outside world which is outdated. India is growing every day. It has a population of more than 100 million in the middle class, out of which a segment of 70 million is earning monthly wages more than that the average weekly pay of an Australian worker, which makes India an economic power as great as France.

13. What is meant by segment in the above paragraph
    1) The total population
    2) A large part of the population
    3) Some part of the population
    4) Half of the population
    5) Less than half of the population
14. What is the underlying theme of the paragraph?
    1) India is a great military power
    2) India is a backward country
    3) India is fast developing into a big power
    4) India has poor economy
    5) India can never develop
15. What is the meaning of the line "India is as great as France"?
    1) India is small as compared to France
    2) India is greater than France
    3) India is on the same level as France
    4) India cannot be compared with France
    5) No other country can be compared with India

ANSWERS

1) 1 2) 1 3) 2 4) 3
5) 3 6) 5 7) 5 8) 5
9) 4 10) 4 11) 1 12) 5
13) 3 14) 3 15) 3